II

No. 6

15th March, 1986

Saturday

24 Phalgun, 1907 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

		PAGES
	Oral Answers To Questions	724
	Business of the House	744
	Short Notice Questions and Answers	745
	Business of the House	755
	Matters Under Rule 304	
	re : Demolition of huts erected in Government Land in Vinukonda, Guntur District by the Revenue Officials	764
	re : Shortage of Drinking water in Rayalaseema area	772
	Calling Attention Matters	
	re : Losses in Hyderabad Chemicals and Fertilisers Limited.	795
	re : Death of a person in Osmania Hospital due to negligence of the Doctors	799
7.	Papers Laid on the Table	806
8.	Annual Financial Statement for 1986-87 (Budget) Demands for Grants Minor Irrigation Power Development Multipurpose River Projects Irrigation (Voted).	807

* * *

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF A. P.
AT JYOTHI PRINTERS, KANDUKUR - 523 105.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
PRINCIPAL OFFICERS

Speaker	:	Sri G. Narayana Rao
Deputy Speaker	:	Sri A. V. Suryanarayana Raju
Panel of Chairman	:	Sri H. B. Narse Gowd
	:	Sri C. Ananda Rao
	:	Smt. A. Bhanumati
	:	Sri K. Vivekananda
	:	Sri Shivrao Shetkar
	:	Sri CH. Vittal Reddy
Secretary	:	Sri E. Sadasiva Reddy
Deputy Secretaries	:	1. Sri A. V. G. Krishna Murthy
	:	2. Sri C. Venkatesan
	:	3. Sri N. Pattabhi Rama Rao
Assistant Secretaries	:	1. Sri P. Satyanarayana Sastry
	:	2. Sri P. V. K. L. N. V. Raghavasarma
	:	3. Sri V. V. Subramanyam
	:	4. Sri K. R. Gopal
	:	5. Sri T. Muralidhara Rao
	:	6. Sri V. V. Bhaskara Rao
	:	7. Sri S. Suryanarayana Murthy
	:	8. Sri B. K. Rama Rao
	:	9. Smt G. Sumitra Bai
	:	10. Sri A. Iswara Sastry
Chief Reporter	:	Smt M. V. S. Jayalakshmi

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES OFFICIAL REPORT

Seventeenth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SATURDAY The 15TH MARCH, 1986

The House met at Half-past Eight of the clock

(MR. SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS.

మిస్టర్ స్పీకర్ :- గౌరప సభ్యునియొక్క కోరికపై క్వశ్చన్ నం. 161 (*8061) పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

DROUGHT HIT AREAS

162-

* 2185 - Q.- Sarvasri A. Madhava Reddy (Bhongiri), V. Venkateswara Rao (Hanumakonda), H. B. Narase Goud, (Madakasira), M. Venkateswara Rao (Dichpalli), V. Chander Rao (Kodad), Y. Sreenivasa Reddy (Yellareddy) and T. Nageswara Rao (Sathupalli) :— Will the Minister for Revenueeb pleased to state :

(a) the districts that have been identified as drought hit; and

(b) the measures proposed to be taken by the Government in the matter ?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి)

ఎ. 1985-86లో ఈక్రింది 19 జిల్లాలలో కొన్ని భాగాలు అనావృష్టికి గురైనట్లు

An asterisk before the name indicates confirmation by the Member.

ప్రకటించడమయింది.

1.	విజయనగరం	11.	మహబూబునగర్
2.	విశాఖపట్టణం.	12.	నల్గొండ.
3.	తూర్పు గోదావరి.	13.	మెదక్.
4.	పశ్చిమ గోదావరి.	14.	అదిలాబాదు.
5.	ప్రకాశం.	15.	వరంగల్లు.
6.	నెల్లూరు.	16.	రంగారెడ్డి.
7.	కర్నూలు.	17.	కరీంనగర్.
8.	చిత్తూరు.	18.	నిజామాబాదు.
9.	అనంతపురం.	19.	హైదరాబాదు.
10.	కడప.		

బి) భూమిశిస్తు, ప్రభుత్వ రుణాలు, మురుగు పారుదల సెస్సుతో సహా సెస్సుల వసూళ్లను తాత్కాలికంగా ఆపుచేస్తూ ప్రభుత్వం సంబంధిత కలెక్టర్లు అందరికీ ఆదేశాలు జారీ చేసింది. గ్రామీణ, పట్టణ, మంచినీటి, సరఫరా, పశుగ్రాసం, వ్యవసాయ ఆగంతుక కార్యక్రమం, ఉపాధికల్పనపంటి సహాయకచర్యలు చేపట్టే నిమిత్తం నిధులుకూడా విడుదల చేసింది. సన్న కారు రైతులకు, పేద రైతులకు వాణిజ్యబ్యాంకులు ప్రాంతీయగ్రామీణబ్యాంకులు 10వేల రూపాయలవరకు ఇచ్చిన స్వల్పకాలిక పంట రుణాలపై వడ్డీని కూడ ప్రభుత్వం మాఫీ చేసింది. అంతే కాక అనావృష్టికి గురైన జిల్లాలలోని విద్యార్థులకు 9వ తరం ఫీజు, పరీక్ష ఫీజు చెల్లింపును మినహాయించింది. 1986 ఏప్రిల్ 1వ తేదీనుండి జూన్ 30వ తేదీ వరకు సహాయ చర్యలు చేపట్టడానికి రూ. 826 కోట్ల కేంద్ర సహాయాన్ని కోరుతూ మరో మెమోరాండంను కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- అనావృష్టికి గురైన జిల్లాలలో మొత్తం ఎంత నష్టం వచ్చిందో అంచనా వేసారా? అంచనా వేస్తే అనావృష్టికి గురైన జిల్లాలకు ఏ ఏ జిల్లాకు ఎంత డబ్బు కావాలో అంత డబ్బు కేటాయించారా? కేటాయించకపోతే దానికి ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- 1985-86లో జిల్లాలవారిగా కేటాయించిన డబ్బు వివరాలు చెప్పమంటే చెబుతాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:- జిల్లావారిగా ఎంతెంత నష్టపోయింది, మీరు ఎంతడబ్బు ఇచ్చింది ఆ వివరాలు టేబులుమీద పెట్టించండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- దానికి ఆభ్యంతరం ఏమీ లేదు.

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ :- కరువు పీడిత ప్రాంతాలలో సహాయానికి డబ్బు రిలీజు చేసినట్లు చెప్పారు. ఇంతవరకు రిలీజు చేసింది అప్పుడే ఖర్చు పెట్టడం జరిగింది. ఆ పనులు యధాతథంగా కొనసాగాలంటే మార్చి ఆపకుండా, సంవత్సరం ఆఖరు ఆపకుండా తక్షణమే అనంతపురం జిల్లాకు డబ్బు రిలీజు చేస్తే బాగుంటుంది. ఆక్కడ పశు కేంద్రాలను కూడా రన్ చేస్తున్నాము. పశుగ్రాస కొరత ఉంది. రు. 6 వేల నుంచి 9 వేల పరకు పశువులు వస్తున్నాయి. కనుక కనీసం రు. 2 కోట్లు అయినా రిలీజు చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- 1985-86వ సంవత్సరంలో అనంతపురం జిల్లాకు రు. 594 లక్షలు చిల్లర విడుదల చేయడం జరిగింది. అనంతపురం జిల్లాలో కోడూరు, పెన్నా అహోబిలంలో క్యాటిల్ క్యాంప్సు ఏర్పాటు చేయడం జరిగింది. కొడూరులో 4 వేల పశువులు, పెన్నా అహోబిలంలో 5 వేల పశువులు ఉన్నాయి. వీటికి గ్రాసం ఉచితంగా రాష్ట్రప్రభుత్వం ఇస్తున్నది. మంచినీటి సదుపాయంకూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. సర్కారు జిల్లాలనుంచి అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలకు పశుగ్రాసం తరలించడం జరుగుతున్నది. గత నెలనుంచి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇప్పటికి కొనసాగుతున్నది. వచ్చిన నిధులలో అనంతపురం జిల్లాకు ప్రాముఖ్యత ఇవ్వడంజరుగుతున్నది. ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి జూన్ నెలాఖరు వరకు ఖర్చు చేయడానికి 826 కోట్లు అయినా కావాలని, అది ఇమ్మని మూడు రోజులక్రితం ఇంకొక నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నర్సీపట్నం) :- రవి పంటలో కొన్ని జిల్లాలు పోయాయి. అప్పుడు ఆ విషయం కేంద్రప్రభుత్వం దృష్టికి ప్రభుత్వం తీసుకొని రాలేదు. వారు వచ్చి పరిశీలించలేదు. ఇప్పటికైనా ఆయా ప్రాంతాలలో అంచనాలువేసి అవి కేంద్ర ప్రభుత్వానికి పంపించి సహాయం అర్థిస్తారా? సన్నకారు రైతులకు, పేద రైతులకు వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 10 వేల రూపాయల వరకుఇచ్చిన స్వల్పకాలిక పంట రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వం మాఫీ చేసిందని చెప్పారు. ఆ జి. ఓ మేము చూడలేదు. ఆ బ్యాంకులకు వచ్చినట్లుకూడా ఎవరూ చెప్పలేదు. అందుచేత మీరు ఇచ్చిన జి ఓ లు సోమవారానికల్లా టేబులుమీద పెట్టిస్తారా? ఈ వడ్డీలు మాఫీచేసి రీషెడ్యూలుకు ఆర్డరు వేస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- ఇంట్రెస్టు సబ్సిడీకి సంబంధించి రెండు జి. ఓ లు - నె. 716 తేదీ 27-6-85 మరియు నె 1848 తేదీ 11-12-85 జారీ చేయడం జరిగింది. ఇవి సభ్యులకు కావాలంటే అందజేయడానికి ఆభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- సోమవారం పెట్టించండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- నాలుగు రోజుల్లో చూద్దాం. రబీ పంట విషయంలో 360 కోట్ల రూపాయలకోసం కేంద్రప్రభుత్వానికి మెమోరాండం పంపించడం జరిగింది.

శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు (భాస్వాడ) :- వరంగలు జిల్లా అనావృష్టికి గురైన జిల్లా. దానికి శాశ్వత పరిష్కారం ఏమన్నా చేపట్టాలి. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ను ఇస్తామన్నారు – ఇంతవరకు ఏమీ లేదు. టిటు చెరువులు, కాల్వల కోసం ఎక్కడికి పంపించే అవసరం ఉండదు. టిటు చెరువులు చేపట్టవలసిన అవసరముంది. పంపుసెట్స్ మంజూరు చేయవలసిన అవసరం ఉంది. పరిశ్రమలు ఎక్కువగా స్థాపించవలసిన అవసరం ఉంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- 1985-86 లో కరువు సహాయ కార్యక్రమాలకు వరంగలు జిల్లాకు రు. 364.868 లక్షలు కేటాయించడం జరిగింది. కేంద్రం ఇచ్చిన 68 కోట్ల రూపాయలు చాలదని 63 కోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది. క్రాంతి పథం అని పెట్టి కరువు సహాయక పనులకోసం 120 కోట్ల రూపాయల పథకాలు క్యాబినెట్ మంజూరు చేసింది. స్ప్రింగ్ ఛానల్స్, సప్లయ్ ఛానల్స్, డైక్స్కు క్రాంతిపథం క్రింద 24 కోట్ల రూపాయల పథకాలను మంజూరు చేయడం జరిగింది. వరంగలు జిల్లా క్రాంతిపథంలో మొదటగా వచ్చింది – ఎక్కువ నిధులు వరంగలు జిల్లాకు మంజూరు చేయడం జరిగింది. ఈ క్రాంతి పథం కరువు నివారణకు బ్రహ్మాండంగా ఉపయోగపడుతుందని భావించబడుతున్నది.

శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు :- క్రాంతి పథంలో 50 శాతం ప్రజలు భరించాలి. ఇది ఒక్క వరంగలు జిల్లాకు సంబంధించినదికాదు. వరంగలు జిల్లా కరువు నివారణకు శాశ్వత పరిష్కారం చేపడితేగానీ ఉపయోగం ఉండదు. అలాంటి ప్రతిపాదన ఏమన్నా ఉందా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీవివాసుల్ రెడ్డి :- ఏ జిల్లాను నిర్లక్ష్యం చేయడం జరగదు. అక్కడ ఉన్న కరువు పరిస్థితులనుబట్టి, కలెక్టరు నివేదికనుబట్టి నిధులు ఇవ్వడం జరుగుతున్నది. వరంగలును తప్పకుండా దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథెని) :- కరువు ప్రాంతాలలో భూమి శిస్తు వసూలు చేస్తున్నారు. దానికి ఒక ప్రొఫార్మా కూడా లేకుండా ముద్ద రసీదుతో వసూలు చేస్తున్నారు. దానికి ప్రొఫార్మా ఉంది. ఆ ప్రొఫార్మా లేకుండా వసూలుచేసే పద్ధతి కరువు ప్రాంతాలలో పెట్టారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- కరువు ప్రాంతాల్లో ఆసరు పసూళ్ళు ఆపి వేయాలని కలెక్టర్లను ఆదేశించాము. ఎక్కడైనా కరువు ప్రాంతాల్లో పసూలు చేస్తుంటే నా దృష్టికి తెస్తే. చర్య తీసుకుంటాను.

శ్రీ డి. శ్రీపాదరావు :- మంథని, మాధాపూర్‌లలో జరుగుతున్నది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- అటువంటిది ఉంటే నాకు వ్రాయండి. చర్య తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (పిఠాపిల్లి) :- కరువు నివారణ గురించి మంత్రి చెపుతున్నారు – ప్రభుత్వం నుంచి విడుదల అయిన నిధులు ఎంత తక్కువగా ఉన్నా యంటే – కలెక్టర్లు, జిల్లా అధికారులు తమ విధులు నిర్వహించడానికి కూడా వీలుగా లేవు. రాష్ట్ర ప్రభుత్వం కరువు నివారణ గురించి మన రాష్ట్రంలో ఉన్న జలాధారా లన్నిందిని ఉపయోగించుకుని ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక ముగించే లోపల శాశ్వత కరువు నివారణకు చర్యలు తీసుకోడానికి ప్రణాళికలో ఏమైనా కార్యక్రమాలు చేపట్టి బోతున్నారా? శాశ్వత కరువు నివారణకు చర్యలు ఏమీ లేవు. శాశ్వర కరువు నివారణ ఉద్దేశంతో 7వ పంచవర్ష ప్రణాళికలో ఇప్పటినుంచే కార్యక్రమాలు ప్రారంభించ డానికి ప్రయత్నం జరిగిందా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- వారికి తెలుసు – శ్రీశైలం రైట్ బేంక్ కెనాల్, తెలుగుగంగ, శ్రీశైలం లెఫ్ట్‌బేంక్ కెనాల్, పోచంపాడు సెకండ్‌స్టేజి పోలవరం ఇటువంటివి చేపట్టి శాశ్వత కరువునివారణకు దోహదం చేయాలని రాష్ట్రప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. కేంద్రప్రభుత్వం నుంచి వాటికి క్లియరెన్స్ రాలేదు. రాకపోయినా కొన్నిపనులు చేపట్టడం జరిగింది. శాశ్వత ప్రాతిపదికన కరువు నివారణపనులు చేపట్టే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- వారు చెప్పినవి సరిపోవు – అవి కాకుండా అనేక నదులపైన ఎత్తిపోతల పథకాలు చేపట్టడం, వీటిని మళ్ళించే ఒక ప్రత్యేక కార్య క్రమం చేపట్టడం ద్వారా శాశ్వత కరువు నివారణకు ప్రయత్నం చేయడం ఎంతైనా అవసరం.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- అనేక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ చేపట్టింది. కరువు ప్రాంతాలలో ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణాలలో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నాము. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల గురించి హైడ్రాలిక్ క్లియరెన్స్ ఉండాలి. గ్రవుండ్ వాటర్ సేవ్ చేయడం కూడా జరుగుతున్నది. ఇంకా విస్తృతమైన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది.

శ్రీ పి. సాంబశివరాజు (సతివాడ) :- కరువు నిధులు విడుదల చేసినప్పుడు ప్రయారిటీస్ కలెక్టర్లు కాకుండా ఇక్కడ హైదరాబాద్‌లో ఫిక్స్ చేస్తున్నారు – ఏది అవసరమో తెలియకుండా ఇక్కడ ఫిక్స్ చేస్తున్నారు. అలా కాకుండా – నిధులు మొత్తం కలెక్టరుకు ఇచ్చి ప్రయారిటీస్ కలెక్టర్సును ఫిక్స్ చేసుకోమంటే బాగుంటుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- కేంద్రప్రభుత్వం విడుదల చేసేప్పుడే హెడ్ వైజ్‌గా-డ్రింకింగ్ వాటర్‌కు ఇంత, ఎంప్లాయిమెంట్ పొటెన్షీకి ఇంత అంటు వివిధ అంశాల క్రింద ఫిక్స్ చేసి ఇస్తుంది. దానిని డైవర్ట్ చేయడం మనకు వీలుకాదు. ఆ పొటెన్షియల్ మీదనే మనమూ జిల్లాలకు విడుదల చేస్తున్నాము

శ్రీ ఎమ్. భాగారెడ్డి (జహీరాబాద్) :- ఎన్ని ప్రాజక్టులు తెచ్చుకున్నా, ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ తెచ్చుకున్నా వీనికి నోచుకోని ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. గ్రవుండ్ వాటర్ దినం దినం భూమి లోపల ఎగ్గిపోతున్నది. బావులమీద బోర్‌వెల్స్ మీద ఆధారపడే ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. వాటర్ లెవల్ పెంచడానికి కాంటూర్ బండ్స్ నిర్మించడం, పర్కొలేషన్ ట్యాంక్స్ నిర్మించడం లాంటివి మహారాష్ట్ర, గుజరాతు ప్రభుత్వాలు ఎంతో డబ్బు కేటాయించి చేస్తున్నాయి. అటువంటి దానికి మహారాష్ట్ర ప్రభుత్వానికి వీమైనా ఆలోచనలు ఉన్నాయా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- పర్కొలేషన్ ట్యాంక్సు నార్మల్ ప్రోగ్రాంలో డ్రవుట్ ప్రోగ్రాంలోకూడా తీసుకోవడం జరుగుతున్నది. గ్రవుండ్ వాటర్ లెవల్ వర్షం పడితే పెరుగుతుంది – వర్షాలు పడకపోతే తగ్గిపోతుంది. ఎక్కువ జలధారాలు ఉన్నచోట గ్రవుండ్ వాటర్ లెవెల్ పెరుగుతుంది. భాగారెడ్డిగారు చెప్పిన దానిమీద తప్పకుండా చర్యతీసుకుంటాము.

శ్రీ ఎం. భాగారెడ్డి :- పర్కొలేషన్ ట్యాంక్స్ కొరకు డబ్బు కేటాయిస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ప్రయత్నిస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :- మంత్రిగారు శాశ్వత కరువు నివారణ పథకాల గురించి చెబుతున్నారు. ఆపథకాలు అమలులోకి వచ్చేటప్పటికి యీ కరువుప్రాంతాలలో ఉండే రైతాంగం శాశ్వతంగా పేదలు అయిపోతున్నట్లు కనపడుతోంది. వారికి పేదిరికం తొలగించే అవకాశం ఉంటుందనే నమ్మకం లేకుండా పోతుంది. అందువల్ల కనీసం మా రాయలసీమకు సహాయం అందించడానికి ప్రత్యేకమైన పథకాలు ప్రభుత్వం ముందు ఉన్నాయా? అంటే ఉన్న బావులకు కరెంటు అందించడం లేక అండర్ గ్రౌండ్ వాటర్ యెక్కడెక్కడ పైకి తీసుకొని రావడానికి వీలు ఉంటుందో అక్కడ ఆ నీరును తొందరగా పైకి తీసుకొనివచ్చి భూములకు అందించడం, యిటువంటి పథకాలు వెంటనే

చేపడితేగాని ఉపయోగం లేదు. లేకపోతే రైతులు నిరుపేదలుగానే ఉండిపోతారు, కనుక ప్రభుత్వం లటువంటి పథకాలు చేపట్టడానికి సిద్ధంగా ఉందా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ముఖ్యమంత్రిగారు విధ్యుక్తమైన బోర్డు అధ్యక్షులు రాఘవాపురంగారితో సంప్రదించడం జరిగింది. ఎక్కడయితే వ్యవసాయ బావులు ప్రభుత్వంలో లక్కడ వాటికి కరెంట్ కనెక్షన్ యిచ్చే యేర్పాటు చేయాలని కోరడం జరిగి ది. ఇదిగాక యిరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌వారు ప్రవ్వేన బావులకు వేసిన బోర్‌వెల్స్‌కు కరెంటు కనక్షన్ యిచ్చే యేర్పాటు చేయమని, ముఖ్యమంత్రిగారు సహకారం యేర్పాటుచేసి ఎక్స్‌ట్రిసిటి బోర్డు అధ్యక్షులు రాఘవాపురంగారికి చెప్పడం జరిగింది. మరి సభ్యులు నర్శిరెడ్డిగారు చెప్పిన విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొనడం జరుగుతుంది.

శ్రీ కె. బయరాం (పింగనమల) : కరువు తీవ్రంగా ఉన్నందువల్ల అనంతపురం జిల్లాలో చాలా ప్రాంతాల నుంచి విశేషంగా ప్రజలు బళ్ళారి, హోస్పేట మున్నగు ప్రాంతాలకు వలసపోతున్నారు. కనుక యీ వలస పోయే వారికి వెంటనే డేబ్ ఓరియంటెడ్ వర్క్స్ విరివిగా చేపడితే తప్ప వీలులేదనే ఆలోచన ప్రభుత్వం తీసుకుంటుందా? తర్వాత యీ సి. ఐ. వెల్స్‌కు 4, 5 సంవత్సరములయినా కాని కరెంటు యివ్వకుండా రైతులను బాధపెడుతున్నారు. ఈ బావులకు కరెంటు యివ్వడానికి సత్వర చర్యలు తీసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- నేను ముందుగానే మనవిచేసినాను. కరెంటు కనెక్షన్ యిచ్చేదానికి ప్రాముఖ్యత యిమ్మని ఆదేశాలు యిస్తారు. అనంతపురం జిల్లాలో ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయని ప్రభుత్వానికి తెలుసు. అందువల్లనే రూ. 500 కోట్లు చిల్లర రాష్ట్ర ప్రభుత్వం అనంతపురం జిల్లాకు ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :- దీనిమీద చర్చ పెట్టండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అధ్యక్షా, యెట్లాగూ 21, 22 తారీఖులలో రెవెన్యూ డిమాండ్స్ వస్తున్నాయి. అప్పుడు యీ డ్రాట్ విషయం చర్చించవచ్చును.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- ఇది చాలా ప్రధానమైన సమస్య. కనుక దీని మీద ఒక పూట చర్చకు అవకాశం యివ్వాలి. ప్రజలు చాలా కరువుతో బాధపడుతున్నారు. ఇది ఒక అర్ధగంట చర్చతో అయ్యేదికాదు. కనుక దీనికి ఒక పూట చర్చించడానికి అవకాశం యిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :- ఇది మొదట్నే సూచిస్తే బాగుండేది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఈ రెవెన్యూ డిమాండ్ మీద చర్చ 21, 22 తారీఖులలో జరుగుతుంది. 27వ తారీఖున అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావాలి. అందుచ్చేత్ యీ డిమాండ్స్ ఎచ్చినప్పుడు చర్చించ వచ్చును.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఈకరువు గురించి చర్చించవలసిన అవసరం యెంత అయినా ఉంది. లేకపోతే యీ శాసన సభ యిన్ని రోజులుజరిగి వారి కరువు గురించి పట్టించుకోలేదని ప్రజలు అనే దానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :- మీరు అర్ధగంట డిస్కషన్‌కు నోటీసు యివ్వండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- ఈ బడ్జెటు అయిపోయిన తర్వాత, యీ శాసన సభ సమావేశం ముగిసే ముందు, మా నియోజక వర్గాలకు మేము వెళ్లకముందు మనకు కేంద్రం యిచ్చిన నిధులెన్ని, మరియు మనకు చెసిన కార్యక్రమాలు గురించి ఒక నోటు యిచ్చి దానిని సమగ్రంగా ఒక పూట చర్చించే అవకాశం కల్పించండి.

మిస్టర్ స్పీకర్ :- మంచిది. Question No. 163. 164, 165 and 166 are postponed at the request of the Members.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :- అన్ని ప్రశ్నలు వాయిదా వేస్తే యివి యెప్పుడు వస్తాయి?

మిస్టర్ స్పీకర్ :- దీనిని సోమవారమునకుగాని, మంగళ వారమునకుగాని యివన్నీ పోస్టు చేస్తాము అప్పుడు ఒకగంట అదనంగా టైము యిస్తాము.

శ్రీ మహమ్మదు జానీ (గుంటూరు-I) :- మంత్రులందరూ టూర్ వెళ్ళిపోయినారు అసంబ్లీ పెట్టకుండా ఉండే బాగుండేది.

మిస్టర్ స్పీకర్ :- ఏవైతే పోస్టుపోన్‌మెంటుకు అడిగినారో అవన్నీ

I will get them posted on Monday or Thursday next.

శ్రీ వీహెచ్. రాజేశ్వరరావు :- గౌరవ సభ్యుల అనుమతి పొందినారా?

మిస్టర్ స్పీకర్ :- అనుమతి పొందినారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :- అసంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు కాని, మంత్రులుకాని జిల్లాలకు టూర్స్ వెడితే యీ సభా కార్యక్రమాలు యేమికావాలి? ఇక్కడ అసంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు యేదైనా ఎమర్జన్సీ అయితే తప్ప .....

MR. SPEAKER :- I will see that they are not postponed hereafter.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- అసంబ్లీ సమావేశం జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు కాని మంత్రులు కాని టూర్ వెళ్లడం భావ్యంకాదు. ఎవరో ముఖ్యమైనవారు భారత ప్రధానిగాని ఇండియా ప్రసిడెంట్ కాని యితరులు కాని వచ్చినప్పుడు వెళ్లవచ్చును.

(యింటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :- జానీగారూ, అందరూ మంత్రులు ఉండవలసిన అవసరం లేదు. ఒకరోజు మంత్రులు పదిమంది, యింకొకరోజు 10 మంది ఉండాలని కేటాయించడం ఒరిగింది.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- మన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక రోజున 4, 5 ప్రశ్నలు సరుసగా వాయిదా పడడం యీ ఒక్కరోజునే అయి ఉంటుంది. ఇటువంటిది చరిత్రలో యెప్పుడూ జరగలేదు. ఇప్పుడు ఆ మంత్రిగారు లేకపోతే యింకొక మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

MR. SPEAKER :- I will see that hereafter it is done. I have taken note of your suggestions.

శ్రీ మహమ్మద్ జానీ :- ఈ ప్రశ్నలు ఆ 10 మందిచేత సమాధానం చెప్పించండి.

MR. SPEAKER :- I have taken note of it. Please take your seat.

యీ క్వశ్చన్‌కు అదనంగా ఒకగంట టైము యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఆర్. చంగారెడ్డి (నగరి) :- మంత్రులు 10 మంది ఉంటే చాలు అన్నారు కదా.

మిస్టర్ స్పీకర్ :- 10 మంది అనికాదు. ఏరోజు యే మంత్రి ఉండాలనేది టైంటేబిల్ ఉంది.

శ్రీ ఆర్. చంగారెడ్డి :- హవుస్‌లో కూడా శాసన సభ్యులుకూడా 20 లేక 30 మంది ఉండండి; మిగిలిన వారు వెళ్ళిపోవచ్చును అనవచ్చును కదా.

శ్రీ మహమ్మద్ జానీ :- ఈ ప్రశ్న వేసిన సభ్యునికి యీప్రశ్నకు యీనాడు

ఫలానా కారణాలవల్ల సమాధానం యివ్వడం లేదని తెలియచేస్తే అది మాకు కూడా సంతృప్తిగా ఉంటుంది.

MR. SPEAKER :- I will take care of it.

SMUGGLING OF GROUNDNUT THROUGH KODUR CHECK-POST

167—

*4280-Q.- Sarvasri J. C. Divakara Reddy (Tadipatri), R. Chenga Reddy, and K. P. Konda Reddy (Markapur) :- Will the Minister for Commercial Taxes be pleased to state :

(a) whether it is a fact that there is a large scale smuggling of groundnut to the border States through Kodur Check-post in Anantapur District; and

(b) if so, the action taken to prevent the same?

వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ పి. ఆశోక గజపతిరాజు)

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జె సి. దివాకరరెడ్డి :- మంత్రిగారు, ఆ చెక్‌పోస్టులో దొంగ రవాణా జరగడం లేదని స్పష్టంగా చెబుతున్నారు. అది కాదని ఆ చెక్‌పోస్టు అధికారులే జనవరి నెలలో పేపర్ స్టేట్‌మెంటు యివ్వడం జరిగింది. ఎందుచేతనంటే మహానాడు సభలకు డబ్బు యివ్వాలని కోహూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు అడగడం, దాని కోసం కొన్ని దొంగగా పంపించడం కూడా జరిగిందని అర్థం వచ్చేటట్లు వారు స్టేటుమెంటు యివ్వడం జరిగింది. ఆది మీ దృష్టికి రాలేదా? ఒకవేళ రాకపోతే నేను ఆ పేపరు కటింగ్‌కూడా యివ్వడానికి సిద్ధంగా ఉన్నాను. దానిపైన యే చర్య తీసుకుంటారు?

9-00 A. M.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- There is no such check post at Kodur.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- కూడేరు చెక్‌పోస్టు కాదు వేరు పేరే ఆంటున్నారు. కాడిగుండ అని. పత్రికలలో అట్లాగని వచ్చింది. యాక్షను తీసుకున్నారా? తెలుగుదేశం మండల అధ్యక్షులకు ఏదైనా స్పెసిఫిక్‌గా ప్రభుత్వము ఏదైనా ఉత్తర్వులు యిచ్చినదా?

SRI P. ASHOK GAJAPATHI RAJU :- As far as this Government is concerned question of dishonest practice does not

arise. We are doing everything to prevent smuggling of groundnut. Approximately Rs. 2.20 crores groundnut has moved out to other States with valim permit and 1.08 lakh worth is being released.

శ్రీ కె. సి దివాకరరెడ్డి :- ఎరుపు ఎప్పుడు, ఏ ప్రభుత్వాలు చేసినారం అనేది కాదు ప్రశ్న. ఈ రకంగా తెలుగుదేశం ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చిందా లేదా? ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? తెలుగుదేశం సభ్యుల మీద చర్యలు తీసుకుంటారా? అధికారుల మీద చర్యలు తీసుకుంటారా?

SRI P. ASHOK GAJAPHI RAJU :- If any specific complain is made, we will certainly take action if it so warrants.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- వేరుశనగ మనరాష్ట్రము నుంచి లారీలలో చెక్‌పోస్టుల అధికారులను లోబరుచుకొని కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు విరివిగా వెళ్ళిపోతున్నాయి. వారిమీద ఏమైనా కేసులు పెడుతున్నారా? యిదివరలో హౌసులో దీని గురించి నేను రైజ్ చేయడం జరిగింది. ప్రక్క రాష్ట్రాలకు పోవడం వలన మధ్య దళారీలు రాగుపడుతున్నారు. రైతులకు లాభం ఉండడము లేదు. కష్టించి పండించే రైతుకు లాభము ఉండడము లేదు. ఎన్‌ఫోర్సుమెంట్ స్క్వాడ్స్ నియమించి చెక్ పోస్టుల దగ్గర కట్టుదిట్టం చేస్తారా? మీరు రైతుల దగ్గరనుంచి వేరుశనగ లెవి తీసుకుని ఇతర రాష్ట్రాలకు ఫ్రీ మూవ్‌మెంటుకు అనుమతిస్తారా?

SRI P. ASHOK GAJAPATHI RAJU :- With regard to movement of groundnut by agriculturists, Government has allowed them 40 kgs, presuming that it belonged to him. As far as the Commercial Tax Department is concerned they have intensified patrolling, and 2 ACTOs and two Inspectors are put on the job.

SRI R. CHANGA REDDY :- The smuggling is on the increase.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- If any specific complaint is brought to our notice, we will take action.

డాక్టరు వి. కేశవన్న (గోరంట్ల) :- సభ్యులు అనవసరంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు మీద అభాండం వేస్తున్నారు. సవాల్ చేస్తున్నాను. నేను యిదివరలో ప్లానింగు బోర్డులో ఈ ఇస్యూ రైజ్ చేయడం జరిగింది. అప్పుడు దివాకరరెడ్డిగారు ఏమీ అభ్యంతరం చెప్పలేదు. అప్పుడు అక్కడ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన

పేపరులో దీనిమీద స్టేటుమెంటు యివ్వడం జరిగింది. అక్కడ ఏమి మాట్లాడకుండా ఇక్కడ ఈ సభలో ఈ ఇస్యూ ఎత్తడం ఏమీ బాగాలేదని మనవిచేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- I have stated earlier also. According to Government's policy farmers are free to move the produce. But to ensure that there is no undue restraint on them, 40 kgs is deemed to be farmers share and they are allowed to move that.

శ్రీ జె.సి. దివాకరరెడ్డిగారు:- డాక్టరు కేశవ్నగారు సవాలు చేస్తున్నారు. పేపరులో వచ్చిన వార్త రేపు గాని ఎల్లుండిగాని మీ ముందు పెట్టడానికి సిద్ధముగా ఉన్నాను. అది నిజమైతే వారు రాజీనామా చేస్తారా? లేకపోతే నేను రాజీనామా యిస్తాను.

MR. SPEAKER :- Challenges and counter-challenges are not good in the House.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- వారే అన్నారు కదా, వారే చాలెంజ్ చేశారు.

శ్రీ ఆర్ చంగారెడ్డి :- ఎంక్వైరీకి ఆర్డరు వేస్తారా? వారు చాలెంజ్ చేస్తున్నారు కదా.

(ఈ సమయంలో చాలామంది సభ్యులు లేచారు)

మిస్టర్ స్పీకరు :- అందరు ఒకసారి మాట్లాడితే ఎట్లాగు? ఒకరి తరువాత ఒకరు మాట్లాడితే విషయం అర్థమవుతుంది.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- ప్లానింగు బోర్డులో ప్రస్తావనకు వచ్చింది. అప్పుడు నేను మాట్లాడలేదు అని సభ్యులు అంటున్నారు. నేను యీ సందర్భముగా ఛాలెంజ్ చేస్తున్నాను. దీనిని స్వీకరించడానికి సిద్ధముగా ఉన్నాను. కాదు అంటే వారు రాజీనామా చేస్తారా? దాను అంటే నేను రాజీనామా చేస్తాను.

మిస్టర్ స్పీకరు :- చాలెంజ్ అనికాదు .....

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- వారు చేశారు కదా.

డా. యం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :- తెలంగాణా, రాయలసీమ కరువు ప్రాంతాలలో పండించే వేరుశనగను బయట రాష్ట్రాలకు తీసుకుని వెళ్లకుండా ఆంక్షలు విధించడం, హరాస్‌మెంటు చేయడం వలన వేరుశనగ పండించే రైతులు యిబ్బందులు పడుతున్నారు. ఇతర రాష్ట్రాలకు ఫ్రీ మూవ్‌మెంటు కోసము ఏర్పాటు

చేస్తే బాగుంటుంది. ఆ ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉన్నదేమో చెప్పమనండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- If restrictions are relaxed, there is apprehension of unscruplous traders taking undue advantage in the name of agriculturists and defeat the purpose.

డా॥ యం. వి. మైసూరారెడ్డి :- 20 ఐస్తాలు ఫ్రీగా పదలివేస్తే దాని వలన రైతుకు ఏమి లాభం కలుగుతుంది. వండించిన పంటఅంతా ఫ్రీగా మూవ్ చేసుకున్నట్లయితే బాగుంటుంది. కరువు ప్రాంతాలైన రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో వేరుశనగ ఎక్కువ పంట పండిస్తున్నారు. లక్షలాది ఎకరాలలో వేరుశనగ పంట వేస్తున్నారు.

SRI CH. VIDYASAGAR RAO (Metpalli) :- We may produce certificate from Tahsildar.

MR. SPEAKER :- The Minister has said some traders would take undue advantage.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :- తహశీల్దారుగాని, సర్పంచ్ సర్టిఫికేట్‌గాని ప్రొడ్యూస్ చేయమనండి.

(మంత్రిగారి సమాధానం లేదు)

శ్రీ యం. బాగారెడ్డి :- ఈ విషయం ఈసభలో ఎన్నోసార్లు చర్చకువచ్చింది. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చెక్‌పోస్టును పెడుతున్నాము అని అంటె అది కరప్షనుకు దారి తీస్తుంది. చెక్‌పోస్టు ఎన్ని పెడితే అంత కరప్షను పెరుగుతుంది. వేరుశనగ ధర విషయములో పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటకలలో 50 రూపాయలా, 100 రూపాయలా అన్నది తెలియదుగాని ధరలో డిఫరెన్సు ఉన్నది. అందువలన రైతుంకు నష్టము వస్తున్నది. అందువలన రాష్ట్రానికి లాభం ఉండడము లేదు రైతులకు లాభం ఉండడములేదు. అనుసరంగా చెక్‌పోస్టులు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతుల ఇంటరెస్ట్‌ను దృష్టిలో పెట్టుకొని చెక్‌పోస్టులు ఎత్తి వేయడానికి మరల ప్రభుత్వం పునరాలోచన చేస్తారా?

SRI P. ASHOK GAJAPATHI RAJU :- The question is about smuggling activity and checkposts. But what Leader of Opposion is asking requires fresh look in the policy of Government. The restriction is placed on the groundnut seeds. Therefore there is no question of interference. Any change in policy

matter is to be made by the Cabinet.

MR. SPEAKER :- Question No 168 (*2986) is postponed.

OVERSEAS EMPLOYMENT CORPORATION

169—

*3668-Q— Sarvasri M. Gopala Krishna (Kakinada), G. Yadagiri Reddy (Ramannapet) and R. Chenga Reddy :— Will the Minister for Labour and Printing be pleased to state :

(a) whether there is any proposal to establish Overseas Employment Corporation ; and

(b) if so, the details thereof?

కార్మిక, ముద్రణ శాఖమంత్రి (శ్రీ పి ఇంద్రారెడ్డి)

ఎ) అవునండీ.

బి) ఈ విషయం పరిశీలనలో వుంది.

ఓవర్‌సీస్ ఎంప్లాయిమెంట్ కార్పొరేషన్ స్థాపించాలని ప్రభుత్వానికి ప్రధాన ఉద్దేశము. ఈనాడు నిరుద్యోగ సమస్యను ఎదురుగా తీసుకొని విదేశాలకు పంపుదామని చెప్పి, నిరుద్యోగుల నుండి వందల రూపాయలు ఉద్యోగంజీతాలపేరిట ఈముద్యదళారులు కాజేస్తున్నారు. ఈ మధ్యదళారులను స్తంభింపచేయడం కోసం ఓవర్‌సీస్ ఎంప్లాయిమెంట్ కార్పొరేషన్ ప్రోత్సహించడంలో వున్నటువంటి ప్రధాన ఉద్దేశము. ఈ విషయంలో ప్రభుత్వ పరంగా తీసుకొన్న చర్యలేవో క్లియర్‌గా ఒక నోటును సభా సమక్షములో పెడతానని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :- అధ్యక్షా, నిరుద్యోగులైన ఎంప్లాయిస్ చాలామంది, అలాగే నిరుద్యోగ కార్మికులు అనేకమంది తప్పుడు మార్గాలు అవలంభిస్తున్నారంటే వాళ్లకు ఈ ఓవర్‌సీస్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ వల్లి రక్షణలేని కారణంగా ఇది జరుగుతున్నది. ఈ తప్పుడు మార్గాలలో ప్రయాణంచేసి, దేశానికి, మనప్రాంతానికి అనర్థకమైన తప్పుడుపద్ధతులు అవలంబిస్తున్నారు. అటువంటివారికి నిరుద్యోగ భృతిని కల్పించడానికి వెంటనే ఓవర్‌సీస్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ ఏర్పాటు చేయటానికి తగు చర్యలు తీసుకొంటారా? తీసుకుంటే ఎప్పటిలోగా తీసుకుంటారు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి : ఓవర్‌సీస్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ స్థాపించాలనిచెప్పి, రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఉద్దేశాన్ని కేంద్రానికి పంపడం జరిగింది. దాని విషయంలో

కేంద్ర ప్రభుత్వ పరంగా యూనిచ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంతో పాటుగానే 84వ సంవత్సరంలో యూనిచెఫ్ పెట్టుకొన్న దరఖాస్తుకు అభిప్రాయాలు యివ్వడంజరిగింది. యూనిచ్ దాదాపు మూడు సంవత్సరాలలోపు వెయ్యి మందికి ఉపాధి కల్పించడం కోసం యూనిచ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. యూనిచెఫ్ కార్యక్రమం సంతృప్తికరంగా వుంటే ఓవర్‌సీస్ ఎ ప్లాయిస్ కార్పొరేషన్ వుల్ఫ్లైడ్డిగా స్థాపించడం కోసము ప్రయత్నము ఒక ప్రత్యేక అధికారిని కూడా పరిశీలన చేయడం కోసం కేరళకు పంపడం జరిగింది. త్వరలో ఈ ఓవర్‌సీస్ ఎ ప్లాయిస్ కార్పొరేషన్ చేపట్టాలని ప్రభుత్వ దృష్టిలో వుంది.

శ్రీ ఎన్. చెన్నారెడ్డి : ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్ని రాష్ట్రాలలో కూడా ముఖ్యంగా తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రంలో ఈ కార్పొరేషన్లున్నాయి. కాని మహారాష్ట్రలో ఒక్క హైదరాబాదు లోనే 17 ప్రయివేటు ఏజెన్సీలు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాయి. మహారాష్ట్ర తమిళనాడులో వివిధంగా ఆ కార్పొరేషన్లు ఏ విధంగా పనిచేస్తున్నాయో చూపిస్తూ, అదేవిధంగా ఇక్కడ కూడా ఓవర్‌సీస్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ పెట్టడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి : తమిళనాడు, మహారాష్ట్రలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను పరిశీలన చేయడంకోసం అధికారులను పంపించడం జరుగుతుంది. మొన్ననే కేరళకు పంపించాము ఆ అధికారి రిపోర్టుకూడా యిచ్చారు. మహారాష్ట్ర, తమిళనాడు కార్పొరేషన్లు కేవలం గల్ఫ్ దేశాలకు సంబంధించినంత వరకే కార్యక్రమం చేస్తున్నారు. అనగా ఈ ప్రభుత్వ ఓవర్‌సీస్ కార్పొరేషన్ యొక్క ఉద్దేశ్యము ప్రపంచ దేశాలలో ఎక్కడయినాసరే ఉద్యోగావకాశాలుంటే వాటిని పరిశీలించి, ఇక్కడున్నటువంటి ఇంటీర్స్, డిప్లొమా హోల్డర్స్ గాని, డాక్టర్లుగాని-వీళ్లకు మధ్య దళారుల నుండి రక్షించి ఈ ఓవర్‌సీస్ కార్పొరేషన్లు కార్డ్‌బేరుగా స్థాపించడానికి ప్రభుత్వము చర్యలుతీసుకొంటున్నది.

శ్రీ మొహమ్మద్ జానీ : మంత్రిగారు ఓవర్‌సీస్ కార్పొరేషన్ ప్రారంభిస్తున్నామని అన్నారు. చాలా సంతోషము. ఇప్పటివరకు నిజాం ఇంటర్నేషనల్ సంస్థలు ఈ హైదరాబాదులో అనేకం వున్నాయి. వేలాదిమంది పేద నిరుద్యోగుల దగ్గరనుండి వేలాది డబ్బులు వసూలుచేసి, వారికి ఉద్యోగాలు యిప్పించకుండా లేదా డబ్బులువాపసు చేయకుండా వాళ్లను సతాయిస్తున్నారు. అలాంటి ప్రయివేటు ఆర్గనైజేషన్స్‌ను ప్రభుత్వము బ్యాన్‌చేసి, వారిచ్చుకున్న డబ్బులు వారికి వాపసుపచ్చేటట్లు ఏదయినా కార్యక్రమాన్ని చేపట్టుటకు సిద్ధంగా వుందా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి : ఈ సంస్థను స్థాపించడంలో ప్రధాన ఉద్దేశ్యము ఈ

దోపిడిని అరికట్టడానికే. ఎక్కడయినా మోసము చేసినట్లు ప్రభుత్వానికి ఆప్లికేషన్ వస్తే తప్పనిసరిగా అలాంటి సంస్థలను...

శ్రీ మొహమ్మద్ జానీ : నిజాం ఇంటర్నేషనల్ సంస్థయని నేను స్పెసిఫిక్‌గా చెప్పినాను - ఒక స్పెసిఫిక్ కేసును చెప్పాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి : ప్రభుత్వానికి అలాంటి సంస్థనుండి ఎలాంటి కంప్లంట్ రాలేదు.

శ్రీ మొహమ్మద్ జానీ : ముఖ్యమంత్రి గారికికూడా లెటరు వ్రాశాను. హైదరాబాదులోని ఈ నిజాం ఇంటర్నేషనల్ సంస్థ హైదరాబాదులో దాదాపు 300 మంది నిరుద్యోగుల నుండి 25 వేల చొప్పున డబ్బులు వసూలుచేసి, డబ్బులు తిరిగి యివ్వకుండా వారికి అన్యాయం చేశారు. దీనిమీద హోం మినిష్టరు గారికి దరఖాస్తు కూడా యిచ్చాను. ఇప్పుడయినా ఈ ఇంటర్నేషనల్ సంస్థను పూర్తిగా నిషేధించడానికితక్షణ చర్యలు తీసుకుంటారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి : తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జానీ గారు ఇంకనూ స్పెసిఫిక్‌గా వ్రాతమూలకంగా ఆ సంస్థపై రెప్రజెంటేషన్ ఇస్తే, సంబంధించిన పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాను.

శ్రీ బి. జనార్దన్ (చెన్నూరు) : నిరుద్యోగుల కోసము హైకోర్టు ఉత్తరువు ద్వారా ఇస్యూ చేయబడిన జి. ఓ. 1262 రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్నదా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి : వారి ప్రశ్నకు దీనికి సంబంధము లేదు. అయినా హైకోర్టు యిచ్చిన ఇంటరిమ్ ఆర్డరు దృష్టి చేశాము. పాత జి. ఓ 535ని రివైజ్ చేయడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్) : ఓవర్‌సీస్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ ప్రతిపాదనలో వుందని అన్నారు. 1986-87లో దానికై ఎంత ఎమౌంటు కేటాయించారు? ఇప్పటివరకు మన రాష్ట్రము ఎంతవరకు నిరుద్యోగులను బయట దేశాలకు పంపింది ? ఆ విషయాలు తెలుపుతారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి : జనార్ధనరెడ్డి గారు వేసిన ప్రశ్న కపరేట్ ప్రశ్న. ఈ ప్రశ్నకు సంబంధము లేదు. ఓవర్‌సీస్ ఎంప్లాయీస్ కార్పొరేషన్ ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ ఎ. నరేంద్ర : ఈ రోజు వేసిన 10 ప్రశ్నలలో ఒకటి పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్

వుంది. ఆందులో ఆరు ప్రశ్నలు పోస్ట్‌పోన్ అయ్యాయి. మూడు ప్రశ్నలకుమాత్రమే సమాధానమిచ్చారు. పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ ఇందులో యాడ్ చేసిందున మాకు యిచ్చే వలసిన 10వ ప్రశ్న మాకు యివ్వకుండా, తమరు కొత్త సాంప్రదాయాన్ని సృష్టిస్తున్నారు. ఈ పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్ మరల ఎపుడో వస్తాయి. అపుడు మాకు ఎక్స్‌ట్రా టైం ఇస్తున్నారా ?

మిస్టర్ స్పీకర్ : ఎక్స్‌ట్రా టైం ఇస్తున్నారు. ట్యూస్ డే అన్నీ వస్తాయి.

శ్రీ బద్దం బాలిరెడ్డి (కారవాన్) : రేపు ప్రశ్నలు వున్నాయి. ఎక్స్‌ట్రాటైం...

మిస్టర్ స్పీకర్ : మిగతాది కూడా అట్లాగే చేస్తాం.

EXEMPTION OF PART - TIME LECTURES FROM COLLEGE SERVICE COMMISISON

71/170-

* 841-Q- Sri Gangineni Venkateswara Rao (Vinukonda) :- Will the Minister for Education be pleased to state :

(a) whether the Government have issued orders stating that the posts of Lecturers in the private aided Degree Colleges have to be filled up through the College Service Commission inly ;

(b) if so, the position of the part - time Lecturers working in the said colleges since many years ; and

(c) whether the Government take action to see that they are appointed in permanent posts by giving exemption of Rules?

విద్యాశాఖ మంత్రి శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు

ఎ. అవునండీ.

బి. పార్ట్ టైం ఉద్యోగులు చేసిన సర్వీసును పరిగణన లోనికి తీసుకొనడానికి వీలు లేదు. ఎంపికనిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ కాలేజీ సర్వీసు కమీషను నిర్వహించే పరీక్షకు వారు హాజరు కావలసి ఉంటుంది.

సి. ఈ ప్రశ్నకు తావులేదు.

[6-5]

శ్రీ గంగిరేని వెంకటేశ్వరరావు : ప్రయివేటు కళాశాలలలోను ప్రభుత్వ కళాశాలలలోను దాదాపు కొన్ని వందల మంది పార్ట టైము లెక్చరర్సుగా పని చేస్తున్నారు. కాజు ల్ లేబరు కన్నింద కనీసం మూడు నెలలు పని చేసిన వారినే రిగ్యులరైజు చేయడం జరుగుతూవుంది. ఇప్పుడు కాలేజి సర్వీస్ కమిషన్‌లో అడిగే ఒకటి రెండు ప్రశ్నలతో వారికి ఆరహత వస్తుంది. మూడు -లుగు సంత్సరాలు సర్వీసుచేసిన వారికి అరహత లేకుండా పోతుంది అనేది చాల న్యాయ విరుద్ధమైన విషయం. కొన్ని వందల మంది ఉన్నారని మనకు తెలుస్తూ ఉంది. ఎన్నివందల మంది పార్టు టైమ్ లేక్చరర్సు ఉన్నారు ? ప్రయివేటు కాలేజీలలో ఎంతమంది పార్టుటైమ్ లెక్చరర్సు ఉన్నారు ? గవర్నమెంటు కాలేజీలలో ఎంతమంది పార్టుటైమ్ లెక్చరర్సు ఉన్నారు ? సర్వీస్ కమిషన్‌కి మించి ఎక్స్‌పీరియన్సు పొందిన వీరిని ఎబ్‌జార్బ్ చేసుకోడానికి మీరు ఉన్న అభ్యంతరాలు ఏమిటి ? ఏదో టెక్నికల్ మిస్ పెట్టి రెండు ప్రశ్నలు, మూడే ప్రశ్నలు వేసిన దానితో ఎంత మాత్రము అరహత రాదు కనక వారిని దయచేసి తీసుకుంటారా లేదా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఈ పార్ట టైమ్ లెక్చరర్సుని గవర్నమెంటు కాలేజీలలో సర్వీస్ కమిషన్ వారు రిక్రూట్ చేసుకుంటారు. వారు రిజెన్ ఎగ్జామినేషన్ ఓరల్ టెస్టూ రెండూ పెడుతున్నారు. సర్వీస్ కమీషన్ ద్వారా ఎ ైతే వచ్చారో వారినే ఫుల్‌టైమ్ లెక్చరర్సుగా చేసుకోడానికి వీలు పడుతుంది. మిగతా వారిని పార్ట టైము లెక్చరర్సుని ఫుల్ టైము చేయాలి అంటే వీలుపడదు. ఇవ్వటిదాకా అదేవిధంగా జరుగుతూ వస్తున్నది. అదేవిధంగా ప్రయివేటు కాలేజీలలోకూడా కాలేజిసర్వీస్ కమిషన్ పెట్టిన తరువాత ఎవరై తే పార్టుటైము లెక్చరర్సుగా ఉన్నారో వారు సర్వీస్ కమిషన్‌కి ఎప్పియర్ కావలసి ఉంటుంది కాబట్టి వారిని రిగ్యులరైజు చేయాలి అంటే వీలుపడదు. కాలేజీ సర్వీస్ కమిషన్ వచ్చిన తర్వాత వారు కాలేజీ సర్వీస్ కమిషన్‌కి ఎప్పియర్ కావాలి తప్పకుండా. వారికే ప్రిఫరెన్సు ఇవ్వబడుతుంది.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు : పార్టుటైమ్ లెక్చరర్సుగా పనిచేసే వారు గవర్నమెంటు కాలేజీలలో ఎంత మంది ఉన్నారు ? ప్రయివేటు మేనేజ్‌డ్ ఇన్‌స్టిట్యూషన్సులో ఎంతమంది ఉన్నారు ? ఇప్పుడు మీరు పెట్టబోయేటటువంటి సర్వీస్‌కమిషన్ నిబంధనలు అన్నీ కూడా రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు కాకుండా ప్రోస్పెక్టివ్ ఎఫెక్టు పెట్టడంలో ప్రభుత్వానికి వచ్చేటటువంటి ఇబ్బంది ఏమిటి ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : గవర్నమెంటు కాలేజీలకు రిక్రుట్‌మెంటు రిగ్యులర్ సర్వీస్ కమిషన్ చేస్తూఉంది. ఈ కాలేజీ సర్వీస్ కమిషన్ ఎయిడెడ్ అన్ ఎయిడెడ్ ప్రయివేటు కాలేజీలకు సంబంధించినంతవరకే. ఇక్కడ 875 మంది ప్రయివేటు కాలేజీలలో పార్టుటైము లెక్చరర్సుగా ఉన్నట్టుగా మాకు సమాచారం ఉంది. దాని

తరువాత గవర్నమెంటు కాలేజీలలో ఎవరైనా రీవు పెడితే ఆ ప్రిన్సిపాల్ పార్టటైము లెక్చరర్సుని వేసుకుంటారు, వాటిట్టి అటువంటి సమాచారం ఇక్కడ ఇప్పుడు నా దగ్గర లేదు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు : దీనికి రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఎందుకు పెట్టాలి? పోస్పెక్టివ్‌గా ఫ్యూచర్ రిక్రూట్‌మెంట్సుకి ఈ సర్వీస్ కమిషన్ పెట్టుకోవచ్చు కదా? సర్వీస్ చేసిన వారికి ఉద్యోగం లేకుండా ఎట్లా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : 10-12-84 నుంచిఆంతకు ముందు ఎవరైతే సెలక్షన్ కమిటీలో సెలక్టు అయ్యారో వారిని డిస్టర్బు చేయలేదు. మరి ఎప్పుడైతే కాలేజీ సర్వీస్ కమిషన్ పెట్టాలి అనుకున్నామో అప్పటినుంచి పరిగణలోనికి తీసుకోవడం జరిగింది. లేకపోతే కొత్త కాలేజీ కమిషన్‌కి పనిఏమి ఉంటుంది? మొత్తం వాళ్లనం దిరిని రిగ్యులరైజు చేయాలి అంటే వీలు పడదు. ఒక కటాఫ్ డేట్ పెట్టాము. ఆ డేటుకి ముందు ఎవరైతే ఫుల్‌టైముగా సెలక్టు అయిఉన్నారో వారిని ఇబ్బంది పెట్టడం లేదు. ఎవరైతే పార్టటైముగా ఉన్నారో వాళ్లని దీని ద్వారా రావాలి అంటున్నాము. వాళ్లకి ఏదైనా పిరిఫరెన్సు ఇచ్చేదానికి మేము ప్రయత్నము చేస్తాము.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు : కొన్ని కాలేజీలలో పార్టటైము లెక్చరర్సుని వేసుకుని రోజు కూలిగా సెలకు 300. 400 ఇస్తున్నారు. అటువంటివారిని దుస్థితినుంచి రక్షించడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయకూడదు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : పార్టటైము లెక్చరర్సునుగురించి కాలేజిసర్వీస్ కమిషన్ కావాలని మనం పెట్టుకున్నాము. లేకపోతే ఇక కాలేజీ సర్వీస్ కమిషన్‌కి పని ఏమి ఉంటుంది? అందువల్ల కాలేజీ సర్వీస్ కమిషన్ ద్వారా వస్తే ఏదైనా ప్రిఫరెన్సు ఇస్తాము.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు : మీరు పెట్టబోయే కమిషనుకి పని లేదు అని చెప్పి వారిని ఇబ్బంది పెడితే ఎట్లా? వారు కూడా ఒక లెక్చరరే. లెక్చరరు ఉద్యోగం కోసము తావత్రయ పడినప్పుడు ఎన్ని ఇబ్బందులు పడ్డారో వారికి తెలుసు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అది పోలసీగా మనం అనుకున్నాము.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు : ఏమి పోలసీ అండి. వారికి కనీసం రు. 400 కూడా జీతంలేదు.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు : ఆ పార్టటైము లెక్చరర్సుగా ఉన్నవారు ఎం. ఎస్. సి. ఫస్టుక్లాసు, ఎం. ఎ. ఫస్టుక్లాసు వచ్చినవాళు 8, 4 ఏళ్ల నుంచి చేస్తూ

ఉన్నారు. ప్రిఫరెన్సు అంటున్నారు. అది ఏ రూపంలో ఉంటుంది ? ఇటువంటి లెక్చరర్సు కొద్ది మందే ఉన్నారు. కాని ఈ వేళ మనకు కావలసిన వారు 1400, 1500 మంది. గవర్నమెంటు కాలేజీలలో ప్రతి పిన్సిపాలు వేసుకుస్నటువంటి వారు కొన్ని వందల మంది ఉన్నారు. ప్రిఫరెన్సు అంటే ఏవిధంగా మీరు ఇస్తారు ? ఒక సంవత్సరం పైన సర్వీస్ చేసిన వారికి అని అంటారా ? కాబట్టి సర్వీస్ కమిషన్‌లో వారికి మార్కులు వచ్చినా రాకపోయినా తీసుకునేటట్లు చేయడం మంచిది. లేకపోతే ఇప్పుడు పాస్ అయిన వారుకూడా సర్వీస్ కమిషన్‌కి వస్తారు. కాని వీరికి ఇచ్చిన తరువాత వారికి ఇవ్వడం మంచిది. ఇది చాల ముఖ్యమైన విషయము. సర్వీస్‌లో ఉన్నవారిని ఇప్పుడు వారు ఏ ప్రశ్నకో సరిగా సమాధానం చెప్పలేదు అని ఉద్యోగం లేదు అనడం న్యాయంకాదు.

మిష్టర్ స్పీకర్ : యూనిఫారమ్ పోలసీ ఉంటుంది. సర్వీస్ కమిషన్ అందరిని కన్సిడర్ చేస్తుంది.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు : సంవత్సరానికి మించి సర్వీస్ ఉన్నవారి నందరిని తీసుకోవాలి అని పోలసీ పెట్టాలి.

డా. కె. వీరయ్య (వేమూరు) : రిగ్యులర్ సెలెక్షన్ కమిటిద్వారాఅప్పాయింటు అయిన పార్ట టైము లెక్చరర్సుకి అవకాశం ఇస్తారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : వారు సెలక్షన్ కమిటీ ద్వారా ఎప్పాయింటు అయినా కూడా పార్టుటైము లెక్చరర్సు అందా కూడా తప్పకుండా కాలేజి సర్వీస్ కమివన్ ద్వారా రావలసిందే. ఫుల్ టైము లెక్చరర్సు అయితేనేప్రిఫరెన్సు ఇస్తాము. దీంట్లో రిజెన్ టెస్టు ఓరల్ టెస్టు రెండూ ఉంటాయి. ఏదో రెండు మూడు క్వశ్చన్సు వేయడం కాదు. వాళ్లకు సంబంధించిన సబ్జెక్టులో వాళ్లకు రిజెన్ టెస్టు పెడుతున్నాము. దాని తరువాత ఓరల్ టెస్టు ఉంటుంది. అంతా కుడా సెలక్షన్ కావల్సిందే. ఆ రోజు కాలేజి సర్వీస్ కమిషన్ పెట్టుకుందాము అనగ్నప్పుడు గౌరవనీయ సభ్యులు అంతా తెలియ జేశారు కాలేజి సర్వీస్ కమిషన్ ఎందుకు పెట్టాల్సి వచ్చిందిఅని. మేనేజిమెంటుకిఇష్టము వచ్చినవారిని వేసుకుంటున్నారని మెరిట్ ఓరియంటెడ్‌గా అప్పాయింటు చేయాలనే ఉద్దేశ్యంతో కాలేజి సర్వీస్ కమిషన్ పెట్టాము. ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యం కాదు. అంతా కాలేజి సర్వీస్ కమిషన్‌కి ఎప్పియర్ అయితే ఇంటర్వ్యూలో వారికి ఏమైనా ప్రిఫరెన్సు ఇస్తాము.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు : మీరు ఇచ్చే ప్రిఫరెన్సు అయినా చెప్పండి. వారికి ఏదో జోళ్ళు ఉండాలి. ఏమి ప్రిఫరెన్సు ఇస్తారు ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : మేము ప్రిఫరెన్సు ఇవ్వమని సర్వీస్ కమీషన్ వారికి చెబుతాము. వారు చూస్తారు. అది ఆటానమస్‌బాడీ కదా.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : సర్వీస్ కమిషన్ ద్వారా సెలెక్టు చేసుకుంటామంటున్నారు. విశ్వవిద్యాలయము ఇచ్చిన డిగ్రీలమీద ప్రభుత్వానికి నమ్మకంలేదా ? విశ్వ విద్యాలయాలలో డిగ్రీలు పొందినవారు కళాశాల లెక్చరర్లుగా పనికిరారా ? మనం నియమించుకున్న విశ్వ విద్యాలయాల మీద ప్రభుత్వానికి నమ్మకం లేదా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఇదిఅన్ని ఉద్యోగాలపై ఆధారపడుతుంది. డిగ్రీలు ప్రభుత్వంవారు యిచ్చినంత మాత్రాన ఉద్యోగాలు వారేయివ్వవలెనని లేదు. ఉద్యోగాలు నియమించుటకు సర్వీసు కమీషను ఉంది. డిగ్రీలు ఉన్నాయి కదా అని ఉద్యోగాలు ఇవ్వాలంటే వీలుపడదు. 9-30 A. M.

డా. ఎం. పి. మైసూరారెడ్డి : ఇప్పుడు ఐ. ఏ. ఎస్. కాడర్‌కు గవర్నమెంటు వారు ఏ విధంగా నియామకాలు చేస్తారో అదే విధంగా యీ లెక్చరర్సు ఎంపికయితే ఎం ఏ., పి. హెచ్. డి.లు చేస్తారో వారికి నేరుగా ఉద్యోగాలు యీయచ్చును కదా ? గవర్నమెంటు వారు యిచ్చిన డిగ్రీలమీద వారికే నమ్మకంలేదా ? మధ్యలో సర్వీసు కమీషన్ ఎందుకు ? పట్టాలు ప్రదానం చేసిన మంత్రిగారే మరల సర్వీసు కమీషను ద్వారా యీ లెక్చరర్సు అప్పాయింటుమెంటు కావాలనడం భావ్యంకాదు.

BUSINESS OF THE HOUSE

శ్రీ వి. రాఘవేంద్ర చౌదరి : అధ్యక్షా, యీ రోజు ప్రభుత్వము వారు తమ స్టేట్‌మెంట్‌ను ఆగస్టగతము : లోయర్ : చేయవలసి ఉంది. ఎందుకంటే స్వీడన్ ప్రైమ్ మినిస్టరు నిన్న హత్యచేయబడినాడు. అటువంటిది యీరోజు చీఫ్ మినిస్టరుగారు జిల్లాలో అఫీషియల్ టూరుకు వెళ్ళినారు. ఇక్కడ రాజధానిలో ప్రభుత్వ కార్యాలయాలలో స్టేట్‌మెంట్‌ను ఆగస్టగతము ; లోయర్; చేయలేదు. కాబట్టి అధ్యక్షులవారు తగు విధంగా ప్రభుత్వములకు సూచనలు యివ్వవలసినదిగా కోరుచున్నాను.

మిస్టర్ స్పీకర్ : సంబంధిత మంత్రిగారు యీ విషయంలో నోట్‌చేసుకొని వెంటనే యాక్షన్ తీసుకోండి.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS
TAKE - OVER OF SICK UNITS

170-A.

SNQ. NO. 4495-B : Sarvasri P. V. Krishna Rao (Kovvur), A. Ramanarayana Reddy (Rapur), M. Venkateswara Rao, M. Kasi Reddy (Kanigiri) and T. Nageswara Rao : Will the Minister for Small Scale Industries be pleased to state :

(a) Whether it is a fact that every new Small Scale Industry is being asked to take over one sick units additionally ;

(b) if so, the reasons therefor ?

చిన్నతరహా పరిశ్రమల శాఖామంత్రి : శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఏ. రామనారాయణరెడ్డి : మనం యీ చిన్నతరహా పరిశ్రమలు స్థాపన విషయంలో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగాలని అనుకుంటున్నాము. ప్రభుత్వం కూడా యీ విషయంతో తీసుకోవలసిన చర్యలు గురించి ఆలోచన చేస్తున్నారు. మంత్రి గారు బి. కి. సమాధానం యిస్తూ ఖాయిలా పడిన పరిశ్రమను కొత్త పరిశ్రమకువర్మిషన్ కొరకు ఆడిగినపుడు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌వారు తీసుకోమని అంటున్నమాట నిజమేనా అంటే యీ ప్రశ్నకు తావులేదని సమాధానం యిచ్చారు. ఎవరైనా ఒక ఇండస్ట్రిని పెట్టుకోవడానికి ఐ. డి. సి.కి అప్లికేషన్ పెడితే రాష్ట్రంలో మూతపడి ఉన్న సిక్ ఇండస్ట్రిని తీసుకోమని అంటున్నారు. దానికి పర్మిషన్ యిస్తామంటున్నారు కాని ఎవరైతే అన్ని విధములైన సర్టిఫికేట్లుతో పరిశ్రమ స్థాపనకు పెట్టుకుంటారో వారికి కావలసిన పరిశ్రమకు పర్మిషన్ యిచ్చే ఏర్పాటు మంత్రిగారుచేస్తారా అనిఆడుగుతున్నాను సిక్ యూనిట్స్ రివైవ్ చేయాలంటే ఆ ఇండస్ట్రిని మరల తెరవడానికి కావలసిన ఆర్థిక స్థోమత్తు, టెక్నికల్ నౌహా కావాలి. కాబట్టి కొత్తగా పెట్టుకున్న పరిశ్రమలవారికి ఆ టెక్నికల్ నో హౌకు సంబంధించిన సలహాలు కూడా యిస్తే మంచిది. కాని సిక్ ఇండస్ట్రిని తీసుకుంటేనే పర్మిషన్ యిస్తామని చెప్పడం మంచిదికాదు. దీనికి మంత్రి గారు వివరణ సమాధానం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : గతములో స్టేటు ఫైనాన్స్ కార్పొరేషన్‌వారు మొ ఆధ్వర్యంలో 350 సిక్ యూనిట్స్‌ను రాష్ట్రంలో డిక్లేర్ చేయడం జరిగింది. కొత్తగా పరిశ్రమను పెట్టుకునేవారు యీ సిక్ ఇండస్ట్రీస్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని నిబంధన ఏమీ లేదు. కాని రాష్ట్రంలో గల సిక్ యూనిట్స్‌ను తెలిపి ఆంధ్రలో వేయించాలి కొత్తగా పరిశ్రమలు స్థాపించేవారు తీసుకోగలరేమో ఆలోచించవలసినదిగా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌వారు పారిశ్రామికవేత్తలకు సలహా యిస్తూండం జరుగుతుంది. సిక్ ఇండస్ట్రీనితప్పనిసరిగాతీసుకోవాలనే నిబంధనేమీలేదు. ఆపైగాసిక్ ఇండస్ట్రీతీసుకోవలసిందిగా ఇన్‌సిస్ట్ చేసిన కేసులు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా ఆ విషయం పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ ఏ. రామకృష్ణారెడ్డి : మన రాష్ట్ర సభలో కొందరు సభ్యులు పారిశ్రామిక వేత్తలుగా ఉన్నారు. వారు చిన్న తరహా పరిశ్రమలను స్థాపించడంకోసం ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ వారివద్దకు వెళ్ళినపుడు సిక్ ఇండస్ట్రీస్‌ను తీసుకోమని చెబుతున్నారు. అటువంటి కొన్ని రిస్ట్రిక్షన్స్ పెడుతున్నారు. మాని నేను చెప్పేది ఏమిటంటే ఆ సిక్ ఇండస్ట్రీని మరల రివైవ్ చేయాలంటే యీ పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక స్థోమత. సాంకేతిక పరిజ్ఞానము కావాలి. అవి లేకుండా వాళ్ళు యీ సిక్ ఇండస్ట్రీని ఏ విధంగా రివైవ్ చేయగలుగుతారు ? ఈ సిక్ ఇండస్ట్రీ మూతపడే ముందు దానిని నడిపిన పారిశ్రామిక వేత్తలు 10 లక్షలు పెట్టుబడితో 80 లక్షల రూపాయలు, 50 లక్షల రూపాయలు లోనులు తీసుకుని ఉంటారు. కొత్తగా వచ్చేవారు ఆ డబ్బు తీర్చాలంటే కొత్తగా పెట్టుకునే పరిశ్రమకు ఏమి లాభం ?

మిస్టర్ స్పీకర్ : సప్లిమెంటరీ మాత్రమే వేయండి.

శ్రీ ఏ. రామనారాయణరెడ్డి : ఈ యిండస్ట్రీని స్థాపన చేయడానికి ఎంతైనా ముందుకు వచ్చినపుడు వారికి సరైన సదుపాయాలు కలుగజేయాలని, ఆర్థిక స్థోమతతో బాటు టెక్నికల్‌గా వారికి ట్రెయినింగ్ ప్రభుత్వము వారు ఏర్పాటు చేయాలని, సిక్ ఇండస్ట్రీని తీసుకోవాలనే నిబంధన ఉండకూడదని వీటన్నింటికి మంత్రిగారు సరైన సమాధానం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : సిక్ ఇండస్ట్రీని తప్పనిసరిగా తీసుకోవాలనే నిబంధనలేదు. ఎవరైనా పారిశ్రామిక వేత్తలు కొత్త పరిశ్రమను స్థాపించుకోవడానికి పర్మిషన్ కోరినపుడు యీ సిక్ ఇండస్ట్రీలో వీరైనా ఒకదానిని తీసుకోగలరేమో ఆలోచించవలసిందిగా మాత్రమే చెబుతున్నాము. తరువాత ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు యీ ప్రశ్నకూ సంబంధంలేదు. ఇది స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు మాత్రమే వరిమితమైనదీ ప్రశ్న.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు : మంత్రిగారు చెబుతూ సిక్ ఇండస్ట్రీస్‌ను రిజైవ్ చేయడానికి చూస్తున్నాము అన్నారు. కాని ఏదైనా ఒక ఇండస్ట్రీని ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేసేవరకు చాలా ఎక్కువుంటుంది. ఇపుడు 400 సిక్ యూనిట్స్ ఉంటే అందులో కనీసం 60 యూనిట్స్ అయినా రిజైవ్ చేయడానికి అధికారులు ముందుకు రావడంలేదు. ఎందుకంటే అందులో అధికారులకు ఆ పారిశ్రామిక వేత్తలకు కూడా ఎక్కువ ఎమోంట్స్ వేయడంలో సంబధం ఉంటుంది. ఆ విషయాలన్నీ బయటపడతాయనే ఉద్దేశ్యంతో సిక్ ఇండస్ట్రీస్‌ను అధికారులు రిజైవ్ చేయడానికి పూనుకోరు. ఈ విషయాలన్ని మంత్రిగారి దృష్టికి వచ్చాయా ? వీటిమీద ఏమి యాక్షన్ తీసుకోబోతున్నారు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : లేబెస్టు చెక్కాలజీ అంతా చూసుకొని మాత్రమే ప్రయివేటు పారిశ్రామికవేత్త ఏదైనా ఇండస్ట్రీని స్థాపించడానికి ముందుకు వస్తారు. వారికి పర్మిషన్ ఇచ్చేవరకే ప్రభుత్వ బాధ్యతకాని యితరవిషయాలతో ప్రభుత్వము నకు సంబంధము ఉండదు.

శ్రీ సి. రామచంద్రయ్య (కడప) : రామచంద్రరావు అనే అతను సాల్వెంట్ ఫ్యాక్టరీలో సక్సెస్‌ఫుల్ ఎంటర్. పునర్‌అతను 13కోట్ల రూపాయల ఖర్చుతో కోరనట్ యూనిట్‌కు అప్లయిచేస్తే అతనిని సర్కార్ డిఫాల్టర్స్ అనే సిక్ యూనిట్‌ను తీసుకొమ్మని చెప్పడం జరిగింది. ఇదిప్రాతపూర్వకంగా తెలియజేయకపోయినా ఓ క్రెడిట్ లైసైన్స్‌కు అప్లయిచేస్తే ఒక సిక్ యూనిట్‌ను తీసుకోవాలనే పాలసీ ఐ. డి. సి. లో పెట్టారు. ఇప్పటికే మూడింట రెండుపంతులు సిక్ యూనిట్స్ ఉన్నాయి కాబట్టి సిక్ యూనిట్స్‌ను పునఃప్రారంభించడానికి ఇది మంచి పద్ధతి, దీనిగురించి ఎలాంటి ఆభ్యంతరం వుండకూడదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : సిక్ యూనిట్స్‌ను తీసుకొనేవారికి లైసెన్సులు ఇవ్వటంలో ప్రయారిటీ ఇవ్వవచ్చు. కాని తప్పనిసరిగా ఒక సిక్ యూనిట్‌ను తీసుకోవాలనేది ప్రాపీజర్‌లో నుంచి తీసినేస్తే బాగుంటుంది. ఇది ఎందుకు చెపుతున్నానంటే ఈరోజులు ఒక ఇండస్ట్రీని నెలకొల్పాలంటే ఎంత కష్టమైపనో మీకు తెలుసు ఈ విధంగా బిందన పెట్టడం అంటే మొదటికే మోషంలేదు అంటే కొడుకు పేరు గోవిందా అనవచ్చుట్లుంది. దయనేసి మంత్రిగారు సిక్ ఇండస్ట్రీని తీసుకోవాలనేది ప్రాపీజర్ నుంచి తీసివేస్తే బాగుంటుంది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : సిక్ ఇండస్ట్రీస్‌ను టేకవర్‌చేస్తే అప్పులు ఇవ్వడం లేదనేది వాస్తవం కాదు. అలాంటి ఆదేశాలు ప్రభుత్వం జారీ చేయలేదు.

శ్రీ సి. వీరారెడ్డి (ముక్తల్) : నష్టపోయిన సిక్ యూనిట్స్‌ను టేకవర్ చేయ

మంచే ఎవరూ డిరికే చేయరు. అందువల్ల సిక్‌యూనిట్స్‌ను తీసుకొనేవారికి ప్రత్యేక ఇన్సెంటివ్స్ ఇస్తున్నారా ? ఇస్తే ఆవిధమైన ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : సిక్ యూనిట్స్‌ను రిజైవ్‌చేసే సందర్భంలో స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇస్తున్నాం. ఉదాహరణకు

Sales Tax arrears to be paid in instalments not exceeding five years with a moratorium of one year; the excess land held by the sick unit is permitted to be sold to meet the financial requirements of the industry; consideration of arrears to APSEB from case to case.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి : భాగస్వామ్యంతో ప్రారంభించబడిన ఇండస్ట్రీస్ ఆర్థిక పరమైన ఇబ్బందులవల్ల సిక్ ఇండస్ట్రీస్‌గా మారితే ప్రభుత్వం తరపున వాటికి ఆర్థిక సహాయంచేసి తెరిపించేందుకు ప్రయత్నిస్తారా ? ఇది నాకు సంబంధించిన ప్రశ్న కాదు, ఈప్రశ్నకు సంబంధించిన సప్లిమెంటరీకాదు అనిచెప్పకుండా స్పెసిఫిక్‌గా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ఇండస్ట్రీస్ సిక్ కావడానికి అనేక కారణాలు ఉంటాయి.

inadequate working capital, disputes among the partners, disinterest of the entreprencur, technical trouble of machinery, raw material. marketing,

ఇలా అనేక కారణాలు ఉంటాయి. దీనికి టెక్నో క్రాట్స్ కమిటీ ఉంది. ఇండస్ట్రీస్ రివైవ్ చేయడానికి వీలున్న సందర్భంలో వాటిని రివైవ్ చేయడానికి కొన్ని కమిటీలు ఏర్పాటు చేశాం. ఉదాహరణకు

State inter-institutional Committes was constituted in 1979 under the Chairmanship of the Principal Secretary, Industries and the Reserve Bank as the Convenor to discuss general issues of sickness and suggest remedial measures.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి : ఆర్థికపరమైన ఇబ్బందులవల్ల సిక్ అయిన ఇండస్ట్రీస్‌కు భాగస్వామి రేషియో ప్రకారం మీరు పెట్టుబడి పెట్టి రివైవ్ చేయడానికి సిద్ధంగా వున్నారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : నేను స్పెసిఫిక్‌గానే జవాబు చెప్పాను. సిక్

యూనిట్స్‌ను రివైవ్ చేయడానికి ప్రిన్సిపల్ సెక్రెటరీగారి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటుచేశాం. వారు సిక్ యూనిట్స్‌ను ఏ పద్ధతిలో రివైవ్ చేయాలన్నది నిర్ధారణ చేస్తారు. ఆ తరువాత అవసరమైన మార్జిన్‌మనీని ఎస్.ఎస్. ఐ. డి. సి. నుంచి ప్రొవైడ్ చేస్తాము, సిక్ ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేస్తామనిచెప్పి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) : 20 వేల రూపాయలు ఖరీదుచేసే సిక్ యూనిట్‌ను మీరు తీసుకొంటే మీరు 5 వేల రూపాయలం విలువచేసే మేమిమి బంగారం ఇస్తామన్నట్లుగా ఉంది. ఏ. పి. ఐ. డి. సి, తీసుకోసే నిర్ణయాల్లో అనేక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పని ప్రారంభించే దశలోనే సిక్ యూనిట్స్ అవుతున్నాయి. చాలా మంది ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ వద్ద డబ్బు తీసుకొని, దోపిడిచేసి కన్‌స్ట్రక్షన్ స్టేజిలోనే ఇండస్ట్రీస్‌ను మూసివేస్తున్న విషయం వాస్తవమేనా ? సిక్ యూనిట్స్‌ను నడపడానికి ముందుకువచ్చేవారికి ఇన్సెంటివ్స్ ఇచ్చి సహాయం చేయడం మంచిది కాని ఈ రకంగా కొత్త ఇండస్ట్రీస్‌కు. సిక్ యూనిట్స్‌కు లింక్ పెట్టే పద్ధతిని మానివేస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ఇదే జవాబు చెప్పడం ఇది మూడవసారి. సిక్ ఇండస్ట్రీస్‌ను తీసుకోవాలనే ఆదేశాలు ప్రభుత్వం జారీ చేయలేదు. ఏ ఇండస్ట్రీస్‌కి అయినా డబ్బు సాంక్షన్ చేసేటప్పుడు ఒకేసారి డబ్బు ఇవ్వడం జరగదు. మొదట కొంత డబ్బు ఇచ్చాక అది సక్రమంగా ఖర్చు అయిందా లేదా చూసాకేరెండవ ఇన్‌స్టాల్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ రకంగా ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో డబ్బు ఇవ్వడం జరుగుతుంది తప్ప ఒకేసారి ఇవ్వడం జరగదు. సిక్ యూనిట్స్‌ను రివైవ్ చేయడానికి కమిషనర్ ఫర్ ఇండస్ట్రీస్‌కు కొన్ని అధికారాలు ఉన్నాయి. ఎస్. ఎస్. ఐ. డి. సి. ఆధ్వర్యంలో కూడా మార్జిన్‌మనీ ప్రొవైడ్‌చేసి ఆర్థిక సహాయం అంద జేయడం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి) : పేపర్ మీదే ఇండస్ట్రీస్ సిక్ అయిపోతున్నాయి, ఇందులో ఆఫీసర్లు కూడా ఇన్‌వాల్వ్ అవుతున్నారని గౌరవ సభ్యులు అంటున్నారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : హిందూ దేశంలోనే మన స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అప్పులు ఇవ్వడంలోగాని, యుటిలైజేషన్‌లోగాని, రికవరీలోగాని ఫస్ట్‌న ఉంది. వాళ్ళు వ్యాపార శైలిలోనే అప్పులు ఇస్తున్నారు. పేపర్ మీదే డబ్బుఇస్తున్న విషయం వాస్తవం కాదు.

శ్రీ మహమ్మద్ జానీ ; స్టీల్‌రీరోలింగ్ మిల్స్ ఏర్పాటుకు దరఖాస్తులుపెడితే బ్యాన్ ఉందనే మెపంతో వారికి లై సెన్సులు ఇవ్వడం లేదు. అయితే సిక్ యూనిట్‌ను

తీసుకొంటే ఇస్తామంటున్నారు. రికోలింగ్ మిల్స్ సెక్టారులో సిక్ యూనిట్‌ను తీసు కొంటే ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ఏమిటి ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : సిక్ యూనిట్‌ను తీసుకొన్నని ఐదంతం చేసే ప్రసక్తిలేదప్పుడు రాయితీలు ఏమిటి ?

శ్రీ మహమ్మద్ జానీ : రీకోలింగ్ సెక్టారులో బ్యాన్ ఉంది. అయితే సిక్ యూనిట్‌ను తీసుకొంటే పర్మిషన్ ఇస్తామన్నారు. అలాంటప్పుడు సిక్ యూనిట్‌ను తీసుకొంటే ఇచ్చే రాయితీలు ఏమిటి ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : స్మాల్ స్కేల్ యూనిట్స్‌కు సంబంధించి బ్యాన్ వున్న మాట వాస్తవమే. సిక్ యూనిట్‌ను తీసుకొంటే రిలాక్స్‌చేసి ఇస్తామని చెప్పిన మాట వాస్తవమే.

170-B. NON-RELEASE OF GRANTS TO PRIVATE JUNIOR COLLEGES.

SNQ. NO. 4495-Q : Sarvasri A. Dharma Rao (Duggirala), Ch. Jayaram Babu (Guntur - II), M. V. Mysoora Reddy, B. Sundararami Reddy (Atmakur), R. Chenga Reddy, Y. S. Rajasekhara Reddy (Pulivendula), R. Damodara Reddy, (Thungathurthy) and P. Janardhan Reddy :- Will the Minister for Education be pleased to state :

a) whether it is a fact that the Government have issued orders in September, 1985 admitting several Junior Colleges into Grants-in-Aid ;

b) if so, whether any grants have been released so far for any college in persuance of the said Government Orders; and

c) whether the Government are aware that the managements of the Colleges so admitted have not been paying salaries to their staff eversince the issue of said Government Orders?

విద్యాశాఖామంత్రి (శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు) :-

ఎ) అన్ ఎయిడెడ్, ప్రయివేటు కళాశాలలను 1-9-1985 తేదీ నుండి సహాయక

గ్రాంటును అనుమతించాలని 19-9-85 తేదీ విద్యా (సి ఇ) శాఖ ఎం. ఎస్. నెం 424 జి.ఓ లో ఉత్తరువులు జారీ అయ్యాయి.

బి) లేదండి. కొన్ని ప్రయివేటు జూనియరు కళాశాలను సహాయక గ్రాంటును అనుమతించే నిమిత్తం ఉన్నత విద్యా శాఖ డైరెక్టరు పంపిన ప్రతిపాదనలు 1986, జనవరిలో అందాయి, వాటిని పరిశీలించి, ప్రాసెసు చేస్తున్నారు.

సి) ఆ విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు.

శ్రీ ఎ. ధర్మారావు :- కొత్తనీళ్లు వచ్చి పాత నీళ్ళు కొట్టుకుపోయినట్టుగా ఉంది. అంతకు ముందు మేనేజ్‌మెంట్‌వారు స్టాఫ్‌కు జీతాలు ఇస్తున్నారు. స్టాఫ్‌కు గ్రాంట్-ఇన్-ఎయిడ్ మేము ఇస్తామని మీరు జి. ఓ. జారీ చేశారు. జి. ఓ ఇచ్చాక మేనేజ్‌మెంట్‌వారు జీతాలు ఇవ్వడం మానివేశారు. జీతాలు ఇవ్వక 7 మాసాలైంది. గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవ్వడానికి ఎడ్యుకేషన్ స్థాయి దాగావుంటే ఇస్తామనే కండీషన్ పెడితే బాగుంటుంది కాని కార్పస్ ఫండ్ పూర్తిగా వుండాలి. బిల్డింగ్ బాగుండాలి అనే కండిషన్ పెడితే అన్యాయం జరుగుతుంది. కార్పస్ ఫండ్ అనేది సంస్థ ప్రారంభించాక కొన్నాళ్లపాటు స్టాఫ్‌కు జీతాలు ఇవ్వడానికి ఉద్దేశించింది. ఆ టైం అయిపోయింది. ప్రభుత్వం జీతాలు ఇవ్వవలసిన సమయం వచ్చిన్నా కార్పస్ ఫండ్ కోసం ఇన్‌సిస్ట్ చేయడం న్యాయం కాదు. జీతాలు లేక 7 మాసాలుగా స్టాఫ్ ఇబ్బందిపడుతున్నారు. కార్పస్ ఫండ్‌లో కొంత బకాయిపడితే అది మేనేజ్‌మెంట్ తప్పుకాని స్టాఫ్ తప్పు కాదు. మామగారు కట్నం ఇవ్వకపోతే భార్యను అన్నంపెట్టకుండా బాధపెట్టినట్టుగా ఉందిఇది. అందుచ్లి కార్పస్ ఫండ్‌కోసం ఇన్‌సిస్ట్ చేయకుండా పూర్తి గ్రాంట్-ఇన్-ఎయిడ్ వెంటనే రిలీజ్ చేస్తారా? క్రితంసారి బడ్జెట్ సందర్భంలో చెప్పారు. జి ఓ. కూడా జారీ చేశారు. 48 కాలేజీలలోని టీచింగ్ మరియు నాన్-టీచింగ్ స్టాఫ్ 7 మాసాలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి మార్చినెల లోగా డబ్బు రిలీజ్‌చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చేలోపల మేనేజ్‌మెంటుకు ఇవ్వవలసిన బాధ్యత ఉంది. వారు తప్పకుండా యివ్వాలి. మేము వీమైనా ఇచ్చినా రికవరి చేయాలి. వారు ఇవ్వకుండా ఉండే ప్రశ్నలేదు. ఆ విధంగా ఉంటే వారిమీద చర్యలు తీసుకుంటాం. మేము ఇన్నీ కూడా ప్రాసెస్ చేయాలి, కండిషన్స్ చక్కగా ఉన్నాయో లేదోయని ఆడిట్‌చేసుకోవలసి ఉంటుంది. ఎందుకంటే, ప్రభుత్వం మొద్దమొదటిసారిగా అడ్మిట్ చేస్తున్నది కనుక. స్టార్టుచేసిన తరువాత, వర్కులోడ్ సమానంగా ఉందా టీచర్స్ ఉన్నారా లేదా? ఎక్స్‌ట్రాగా వేసుకున్నారా? రెగ్యులర్‌గా ఎప్పాయింటు చేశారా? అవి చూడకుండా బ్లయిండుగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం, కోటానుకోట్లు ఇవ్వాలంటే ప్రభుత్వానికి వీలుపడదు. దీన్ని అంతా తప్పకుండా

ప్రాసెస్ చేయడంవలన గ్రాంట్ ఇన్ ఎయిడ్ డిలే అవుతుంది. ఈ సంవత్సరంలో మొట్టమొదటగా గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు రిచ్చినపుడు బ్రేక్ తీసుకోవడం ఒడుగుతుంది. వారికి సాధ్యమైనంత తొందరగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ రిలీజ్ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :- అధ్యక్షా, స్టూడెంట్స్ ఉన్నారా లేదా వర్క్‌లోడ్ ఉందా లేదా అని, టీచింగు దాగుందా లేదా అని వారుచెప్పింది కరక్టే. అందులో తప్పు లేదు. కాని అవి చూడకుండా దేనికోసం ఆగిందంటే, కార్పస్ ఫండు డెఫిసిట్ ఉందని, రెండు లక్షలు కట్టవలసిన చోట ఒక లక్ష కట్టడం, కొన్ని చోట్ల అసలు కట్టకుండా ఉన్నచోట్ల ఆపుచేస్తున్నట్లు తెలిసింది. Weigh చేసి రిలీజ్ చేయండని అడుగుతున్నాను. ప్రైవేటు వారు చెల్లించే మాట మంత్రిగారు చాలా సులభంగా చెప్పారు. కాని ప్రైవేట్ వారు ఖచ్చితంగా చెల్లించబడాలని జీవో ఇస్యూ చేశారు. 1-9-85 నుంచి ఇంతవరకు చెల్లించడం లేదు. తిరిగి వారికి చెల్లించే స్థోమత గవర్నమెంటుకు లేదు. అయినప్పుడు లెక్చరర్స్‌ను ఈవిధంగా బాధపెట్టడం బాగుండదు. మీరు జీవో ఇచ్చి సహాయం చేసే దానికన్నా స్టాప్ చేస్తున్నారు. అంతకని వెంటనే గ్రాంట్ ఇన్ ఎయిడ్ రిలీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను. మేనేజ్‌మెంటు ద్వారా ఇప్పించినచో కొంత మేలు జరుగుతుంది. ఈ చర్య మీరు తీసుకొని వారు నష్టపడకుండా లెక్చరర్స్‌కు కనీస న్యాయం చేయాలని కోరుతున్నాను.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- స్పీకర్ సార్, గ్రాంటు ఇన్ ఎయిడ్‌ను ఇస్తామంటున్నారు. కాని 'పొమ్మనలేక పొగపెట్టినట్లు' కండిషన్స్‌పెట్టారు. రాయలసీమలో 2 లక్షల రూపాయలు కార్పస్ ఫండు కట్టడానికి వీలులేదు. ఏ మేనేజ్‌మెంటు కట్టను కూడా కట్టలేదు. ఏ కాలేజీ అయినా కట్టలేదు. 20 ఎకరాల స్థలం అన్నారు అది ఏమీ దొరకదు. కాలేజీ అయినా మూసుకోండి, ఎందుకంటే మీరు చేయగలిగింది ఏమీ లేదు అని చెప్పలేక ఈపని చేశారని అనిపిస్తుంది. ఈకండిషన్స్ వేరేవిధంగా కనిపించడం లేదు. తరువాత విద్యార్థులకు ఫీజులు రద్దుచేశామన్నారు, కరువు ప్రాంతాలుగా ఎక్కడ అయితే డిక్లేర్ చేశారో అక్కడ విద్యార్థులకు ఫీజులు రద్దు చేశారు. అంటే, కాలేజీ విద్యార్థులనుంచి ఫీజులు వసూలు చేయడానికి లేదు. ప్రభుత్వంనుంచి గ్రాంటు ఇన్ ఏయిడ్ రాదు. ఈ రెండు లక్షల రూపాయలు కట్టనూలేరు, 20 ఎకరాల స్థలం చూపనూ లేరు. లెక్చరర్స్ ఇంట్లో తినిపిచ్చి పనిచేయాలా లేక బజారులో అడుక్కుతినివచ్చి కాలేజీలో పనిచేయాలా మేము ఎయిడ్ ఇవ్వలేము చూసి ఇస్తాం అంటే ఎట్లా మీరు కాలేజీ ఇచ్చినప్పుడే చూడాలి. ఫిజిబిలిటీ, వయబిలిటీ ఉందా అవి చూడాలి. ఇచ్చినప్పుడు ఉంది. గ్రాంటు ఇన్ ఎయిడ్ అడ్మిట్ చేయడానికి ప్రాసెస్ కావాలి. ఈ కండిషన్స్ కావాలంటే ఎట్లా, పొమ్మనకుండా పొగ పెట్టినట్లుగా మూసుకుండే, మూసుకోండంటారు. రాయలసీమలో ఈ కండిషన్స్ ఎవరైనా పూర్తి చేస్తారా

తెలంగాణా ప్రాంతంలో అయినా వెనుకబడిన ప్రాంతాలలో రు. 10 వేలు డొనేషన్స్ కావాలంటే వసూలుకాదు. రెండు లక్షల రూపాయలు ఎలాకడతారు? 20 ఎకరాల భూమి ఎవరు చూపించగలరు? కనీసం, పర్మిషన్ ఇచ్చి కాలేజీ నడపడానికి బరువుగా ఉంటే వెనుకబడిన ప్రాంతాలలో ఈ కండిషన్స్ పెట్టి గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇవ్వకుంటే ఎట్లా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అధ్యక్షా, డ్రాట్ ఎఫెక్టు ఏరియాలో ఫీజులు రద్దుచేసి రీఇంబర్స్ ప్రభుత్వం చేస్తున్నది. వెంటనే అన్ని కాలేజీలకు ఇస్తున్నారు. ఫెరిపై చేస్తున్నారు. దాన్ని పరిశీలించిన తరవాత ఏదోఒక నిర్ణయం తీసుకుంటాము.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- 1982-83 ప్రాంతంలో రద్దుచేశారు. 1988-84 సంవత్సరంలో రద్దు చేశారు. కాని ఇంతవరకు రీఇంబర్స్ చేయలేదు. వెనుకబడిన ప్రాంతం, రీఇంబర్స్ చేస్తాము, పరిశీలిస్తాము అని అంటున్నారు. రామారావుగారు రాయలసీమ అభివృద్ధి నా ధ్యేయమన్నారు మరి పరిశీలించడం అంటారు గాని కార్పస్ ఫండు రిలాక్సు చేసి చేస్తామని చెప్పండి?

మిస్టర్ స్పీకర్ :- మొత్తం ప్రాంతానికా? లేక ఇండివిడ్యుయల్ కేసా?

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- వెనుకబడిన ప్రాంతాలన్నింటికి అడుగుతున్నాను కరువు ప్రాంతాలు ఏవి అయితే ఉన్నాయో, రాయలసీమగాని, తెలంగాణా గాని ఆ ప్రాంతాలలో కార్పస్‌ఫండు మినహాయించాలని కోరుతున్నాను. ఇమ్మిడియేట్‌గా గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇవ్వండి? రీఇంబర్స్ తొందరగా చేయాలని అడుగుతున్నాను. కాలేజీలు రన్ అవుతాయి.

మిస్టర్ స్పీకర్ :- ఆ కండిషన్స్ కొన్ని కాలేజీలకుమాత్రమే పెడుతున్నారా?

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- మొత్తం అన్ని కాలేజీలకు ఉన్నాయిసార్.

శ్రీ జి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, బ్యాకువార్డు ప్లేసెస్‌లు చాలాఉన్నాయి. వాటిలో కాలేజీలు రావలసిన అవసరం ఉంది. వినుకొండ, ఈపురు తాలూకాలు ఉన్నాయి. విచ్ ఆర్ డిక్లేర్డ్ బ్యాకువార్డు. అలాంటిచోట్ల 20 ఎకరాలు, రెండులక్షల రూపాయలు కట్టాలంటే జరిగే పనికాదు. ఒక్కకాలేజీకూడా ఈపురు తాలూకాలో లేదు. వినుకొండలో ప్రభుత్వ కాలేజీ నామకః ఉంది ఈ పద్ధతుల్లో కొత్త కాలేజీలు ఎట్లా వస్తాయి.

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు ఈ పరిస్థితిచూస్తే పాపం విద్యా మంత్రిగారు ప్రైవేటు కాలేజీలో ఉద్యోగంలో చేరినప్పుడు వారు ఏమైనా బాధలు అనుభ

వించారో ఏమో అందుకని ఈ ప్రైవేటు కాలేజీలమీద కడుపుమండిపోట్లుగా ఉంది. లేకపోతే గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇచ్చి, అప్పటి ప్లానులో ఇన్‌క్లూడ్ చేసి ఇంతవరకు రిలీజ్ చేయలేదంటే దీనికి కారణం ఏమిటి? సెంట్రల్ గవర్నమెంటు దీనికి 80 శాతం నిధులు ఇస్తున్నది. కాని దీన్లో రాష్ట్రప్రభుత్వం ఇవ్వడానికి ఏమి ఇబ్బంది? పోనీ కార్పస్ ఫండులో ఇబ్బంది ఉంటే, జీతాలు ఇవ్వండని చెప్పండి? ఉపాధ్యాయులు లెక్చరర్లు అలమటిస్తుంటే, మీరు కార్పస్‌ఫండునుతగ్గించుకుని ప్రైవేటువాళ్ళతో నెగొషియేట్ చేసి మిగతా డబ్బు రిలీజ్ చేసి ఇస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- నేను బాధపడ్డాను అన్నారు. నేను అదృష్ట జాతకుడిని. అది గుర్తు పెట్టుకోవాలి. నేను ఏమీ బాధపడలేదు. నేని బాధపడ్డానని చెంగారెడ్డిగారు బాధపడుతున్నారు. ఇంకొకటి, సెంట్రల్ గవర్నమెంటు 80 శాతం ఇస్తున్నదని బ్రహ్మాండంగా చెప్పారు. మీరు కనుక తెస్తే మేము ఎంతమందికి అంతే అంతమందికి ఇస్తాము. ఏదో ప్రతిదానికి మేము ఇస్తున్నామని అంటారు. ఒక్కపైస ఇస్తున్నట్లు చెప్పండి? మేము దాదాపు రు. 40 కోట్లు ఖర్చుపెడుతున్నాము. మీరు 10 కోట్లు ఇవ్వండి, మిమ్మల్ని సన్మానిస్తాము. ఇది మొత్తం రాష్ట్రప్రభుత్వం భరిస్తున్నది. కాని 80 శాతం సెంట్రల్ గవర్నమెంటు ఇవ్వడం లేదు. కాబట్టి ఈ కండిషన్స్ సరిగా ఉన్నాయో లేదో, ఎడ్యుకేషన్ బాగున్నదా లేదా, స్థలం ఉందా, బిల్డింగు ఉందా, స్టూడెంట్స్ ఉన్నారా లేదా చూడకుండా గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇవ్వడం మంచిదికాదు. సభ్యులు చెప్పింది అంతా గ్రహించాను. తప్పకుండా కేబినెట్‌లో పెడతాము. వారు ఏది చెపితే అది చేస్తాము.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- అధ్యక్షా, ప్రైమ్‌లిమిట్ పెట్టమనండి? జీతాలు ఎప్పుడు ఇస్తారో చెప్పమనండి?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అధ్యక్షా, ఆడిట్ చేస్తున్నారు. ఆడిట్ చేసిన తరువాత, రిపోర్టు వచ్చిన తరువాత ఇవ్వడం జరుగుతుంది. ప్రాసెస్ చేస్తున్నాము. ప్రైమ్ లిమిట్ పెట్టడానికి వీలులేదు. దాదాపు ఎయిడ్‌ఇవ్వవలసిన కాలేజీలు 202 ఉన్నాయి. దానికి ఆడిట్ చేయవలసి ఉంటుంది. ఆడిట్ చేయాలంటే 10 నుంచి 12 రోజులు పడుతుంది. ఎప్పుడు అయినాసరే ఇప్పుడే కాదు, కొత్తగా కాలేజీలు అడ్మిట్ చేసే సందర్భంలో గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇవ్వడంలో ఆలస్యం అవుతుంది. 1-9-1985 నుంచి బకాయిలతో సహా ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు :- ఎంతకాలం జీతాలు లేకుండా ఉంటారు?

మిస్టర్ స్పీకర్ :- ధర్మారావుగారు రిటైర్‌మెంట్‌గా ఇస్తున్నారు కదా?

శ్రీ ఎ. ధర్మారావు :- 7 మాసాలు ఇప్పటికే గడిచాయి. అడ్‌హాక్ గ్రాంటు ఇవ్వాలని కోరుతున్నాను.

(సమాధానం లేదు)

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :- అధ్యక్షా, రూల్స్, నిబంధనలు ఏవిధంగా ఉన్నప్పటికీ మానవతా దృక్పథంతో యీ విషయాన్ని పరిశీలించాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. 7 మాసాలు, 8 మాసాలు గడచినా, అధికారం లేకుండా, ఏమీ హక్కులు లేకుండా పోస్టులు లేకుండా ఉన్నారు. మీకు వారం రోజులకంటే ఎక్కువ పట్టదు. అర్హతగల వారికి తక్షణమే బ్యాక్ వేజెస్‌ను కూడా ప్రభుత్వం రిలీజ్ చేసి ఇప్పించగలరా? అట్లా వెంటనే ఇప్పించడానికి వారికి ఉన్న ఇబ్బంది ఏమిటో చెప్పండి?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అధ్యక్షా, నేను ఇంతకు ముందే తెలియ చేశాను. దీనికి ఆడిట్ జరగాలి. ఆడిట్ జరగకుండా మీరు అనుకున్నంత తొందరగా ఇవ్వడానికి వీలులేదు.

శ్రీ పి. వెంకటపతి :- అధ్యక్షా, ఆడిట్ జరిగిన వాటికి ఇప్పించండి?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- ఆడిట్ జరిగాక తప్పకుండా వెంటనే వాటిని ఇప్పించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. వెంకటపతి :- మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరుతున్నాను.

10-00 A. M.

BUSINESS OF THE HOUSE

SRI V. RAMBHUPAL CHOWDARY :- Sir, we have given an Adjournment Motion quoting G.O.Ms. No. 534. In that G.O. the Government has instructed that the photo of the Chief Minister should be displayed in all Government institutions including panchayat raj institutions and local bodies.

ఇది మంచి సాంప్రదాయం కాదు. ఈ విధముగా ముఖ్యమంత్రుల ఫోటోలు అన్ని ఆఫీసులలో పెట్టడం మొదలుపెడితే ఇక ఆఫీసులలో స్థలంకూడా మిగలదు. ఈ పద్ధతికి స్వస్తి చెప్పి ఇవ్వడయినా .....

MR. SPEAKER :- Your G. O. concerns to 21-11-1985. Now, you are raising for the first time. The Adjournment Motion is already disallowed.

(Many Members from the Congress-I benches stood up and interrupted)

(అంతరవ్యవ్)

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :- ఇది ముఖ్యమంత్రిగారిపైన, ఈ ప్రభుత్వం పైన కుట్ర అనుకొనే విధముగా జరుగుతోంది. మన ముఖ్యమంత్రి గారు చెప్పారో లేదోకాని ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఒక జి.వో ఇస్యూ చేశాము. ఆ జి.వో ఆధారముగా ప్రతి ఆఫీసులోను విధిగా ఫొటోలు పెట్టడం, వాటిల్లో ముఖ్యమంత్రిగారి ఫోటో కాకుండా ఆయన ఇదివరకు సినిమాలలో ఉన్న ఫోటోలు, కేలండరు ఫోటోలు పెట్టడం జరుగుతూ ఉంది. ప్రభుత్వమే ఈ విధముగా ఆదేశాలు ఇవ్వడం. అనేది కనీవినీ ఎరుగము. నిజముగా ముఖ్యమంత్రిగారికి తెలిసి చేశారో, తెలియక చేశారో కాని మీరు ప్రిన్సిపల్ సెక్రటరీగారి ద్వారా తెలుసుకొని దీనిమీద వెంటనే ఏక్షన్ తీసుకోవాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎమ్. భాగారెడ్డి :- ఈ ఇస్యూని ఫమరు డిజెలో చేస్తారని మేము అనుకోలేదు.

మిస్టర్ స్పీకర్ :- పాత ఇస్యూ. What is the urgency in it?

శ్రీ ఎమ్. భాగారెడ్డి :- పాత ఇస్యూ కాదండి. మీరు నిర్ణయంతీసుకున్నారు, డిజెలో చేశారు. చేస్తారని మేము అనుకోలేదు. మనకు కొన్ని ట్రెడిషన్స్ ఉన్నాయి. మనమే శాసనసభలో కూర్చోలేదు. గత 40 సంవత్సరాల నుంచి ఈ శాసనసభ కూడా నడుస్తూ ఉంది. ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చారు, వెళ్ళాము. మరి భవిష్యత్తులో ముఖ్యమంత్రులు రాబోతున్నారు. ప్రజా ప్రభుత్వాలకు ఫుల్‌స్టాప్, అంతము అనేది కాదు. ఈ రథం నడుస్తూనే ఉంటుంది. నడుస్తూ ఉంటే ముఖ్యమంత్రులు ఇదివరలో ఎంతమంది వచ్చినా ఈ ఫోటోలు పెట్టుకొనే పద్ధతి లేదు. దీనివల్ల ముఖ్యమంత్రిగారికి పేరు, ప్రఖ్యాతి పెరుగుతుందని వేనుఅనుకోను. ముఖ్యమంత్రిగారి దృష్టిలోకిపోయిందో లేదో తెలియదు, కాని ఇటువంటి ఆర్డర్ ఇవ్వడం అనేది మంచిది కాదు, సబబు కాదు. ప్రభుత్వం దీనిని విత్‌డ్రా చేసుకోవాలని నేను కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ నర్రా రాఘవరెడ్డి :- ఇలా జి.వోలు పెట్టి ఫోటోలు పెట్టించడంవల్ల ప్రయోజనం లేదు. జి.వో ఇచ్చి పెట్టిస్తే రేపు వచ్చే ముఖ్యమంత్రి తీయడం, దీనివల్ల ప్రయోజనం లేదు. వారు అభిమానముతో పెట్టుకోవాలి తప్ప ఈ జి.వో ఇచ్చి పెట్టే పద్ధతి మంచిదికాదు. ఈ జి.వోను విత్‌డ్రా చేసుకోవాలి. ఇదివరకు పెట్టిన ముఖ్యమంత్రుల ఫోటోలు తక్కువేమీ లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- ఈ జి.వో ఇస్యూచేశాక అసెంబ్లీ సమావేశం జరగరేదు.

మిస్టర్ స్పీకర్ :- జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిమాండ్ మీద డిస్కస్ చేసే టప్పుడు మీరు ఖచ్చితముగా మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- మోషన్ ఎలా చేయండి.

మిస్టర్ స్పీకర్ :- ఆల్‌రెడీ డిజెలౌడ్.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :- ముఖ్యమంత్రి గారికి తెలిసి జి.వో ఇస్యూ చేశారో, తెలియక చేశారో గాని దీనిని మాత్రము ఉపసంహరించుకుంటే సర్వదా మంచిగా ఉంటుంది. ఇంతకు ముందు ముఖ్యమంత్రుల ఫోటోలు ఎవరికి లేవు. ఈవేళ ఈ ముఖ్యమంత్రి అందరికన్నా గొప్పవాడేమీకాదు. ఈయనఫోటో పెట్టవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రులందరికి సమానమైన గౌరవం ఉంటుంది. కాబట్టి ఈ జి.వో ను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER :- I Will enquire. Why are you excited?

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- విత్‌డ్రా చేయమని చెప్పండి.

MR. SPEAKER :- I will find out Sir.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- దీనివల్ల చెక్స్‌పేయర్ మనీ వృధాఅవుతుంది. మా అమలాపురం మున్సిపాలిటీతో ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రిగారి ఫోటో పెట్టాలని ఆదేశాలు వచ్చాయని జి.వో కమ్యూనికేట్ చేస్తే ఆ మునిసిపాలిటీ వారు ఒక రిజల్యూషన్ పాస్ చేశారు. ఒక్క ఎన్.టి రామారావుగారి ఫొటోయే కాకుండా ఆంధ్రప్రదేశ్ వచ్చి నప్పటినుంచి రైట్ ఫ్రమ్ కర్నూలు దగ్గరనుంచి ఎంతమంది ముఖ్యమంత్రులు మారారో వారందరి ఫొటోలు పెట్టాలని నిర్ణయం చేశారు. ఈ విధముగా చేసుకుంటూపోతే చెక్స్ పేయర్స్ మనీ వృధా అవుతుంది. ఈ జి.వో ఇచ్చినపుడు అసెంబ్లీ లేదు. ఈవేళ అసెంబ్లీ సమావేశం వచ్చాక.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారామ్. (అమదాలవలస) :- ముఖ్యమంత్రిగారి ఫొటో ఉండడములో, తప్పు ఏమి ఉందిఃా వాటీజ్ ది రాంగ్ఃా ఫొటో అంటే ఏమైనా భయాందోళనలు ప్రారంభం అవుతున్నాయాఃా

(Many Members from B. J. P. and Congress-I stood up and interrupted)

SRI P. JANARDHAN REDDY :- G. O cancel చేయండి.

SRI KUDUPUDI PRABHAKARA RAO:- Why one C.M.? Why not all C.Ms.?

మిస్టర్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి.

(At this stege one member from T. D. P. Stood up)

MR. SPEAKER :- Are you telling on behalf of the Government? You are not representing the Government. Sit down.

(ఇంటరప్షన్స్)

శ్రీ నాయని నరసింహారెడ్డి :- ముఖ్యమంత్రిగారి ప్రతిష్టమ తెలుగుదేశం వారే దెబ్బతీస్తున్నారు.

శ్రీ సి వెచ్. విద్యాసాగరరావు :- ముఖ్యమంత్రిగారు లేరు. శ్రీనివాసుల్ రెడ్డి గారిచేత జవాబు ఇప్పించండి

శ్రీ మహమ్మద్ జానీ :- నోటీసు రిజెక్ట్ చేశారు, దీనికి కారణాలు కావాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- నేను కూడా ప్రతిపక్షములో ఉన్నటువంటి వ్యక్తిని. నేను ఇండిపెండెంట్‌గా శాసనసభలో ప్రతిపక్షములో ఉండేటప్పుడు జలగం వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రభుత్వ కార్యాలయాలలో, పంచాయతీ కార్యాలయాలలో పటాలు పెట్టాలని ఇనస్ట్రక్షన్స్ ఇచ్చారు. నాకు బాగా గుర్తుంది. జలగం వెంగళరావుగారి పటాలు గ్రామపంచాయతీ కార్యాలయాలలో కూడా తగిలించుకొన్నారు.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(Many members from the Congress-I benches stood up and interrupted)

(ఇంటరప్షన్స్)

ఆనాడు సర్కులర్ ఇస్యూ చేశారు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- గౌరవ మంత్రి శ్రీనివాసుల్ రెడ్డిగారికి బాగా తెలుసు.

ఆ రోజులలో పంచాయతీరాజ్ చాంబర్స్ అధ్యక్షులుగా యతిరాజారావుగారు ఉన్నప్పుడు యతిరాజారావుగారు ఒక ఆర్డర్ ఇవ్వడం జరిగింది. కాని ఈరోజు జి.వో ఇస్యూ చేశారు. పంచాయతీరాజ్ చాంబర్స్ ఇచ్చిన దానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్‌కి డిఫరెన్స్ శ్రీనివాసుల్ రెడ్డి గారికి తెలుసు. ఆరోజు జి ఓ ఇస్యూచేయలేదు. యతిరాజారావుగారు ఇన్‌వాల్వ్ అయ్యారు కాని, గవర్నమెంటు ఇన్‌వాల్వ్ కాలేదు. ఈ రోజు గవర్నమెంటు ఇన్‌వాల్వ్ అయింది. పంచాయతీరాజ్ చాంబర్ ఈజ్ అసోసియల్ బాడి. ఈ రోజు గవర్నమెంటు ఇన్‌వాల్వ్ అయింది. ఇది గవర్నమెంటు జి ఓ కాబట్టి దానికి, దీనికి సంబంధం లేదు, అని మనవి చేస్తున్నాను.

SRI KUDUPUDI PRABHAKARA RAO :- G. O. కి Circular కి difference లేదా?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- జి.ఓ. అయినా, సర్క్యులర్ అయినా ఆర్డరే.

(LAUGHTER FROM THE CONGRESS-I BENCHES)

(T. D. P. సభ్యులు చాలామంది లేచి నిలబడినారు)

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషను కోరుతున్నాను. శ్రీనివాసులురెడ్డిగారు ఇండిపెండెంటు సభ్యులుగా ఉన్నప్పుడు, వెంగళరావు గారిది కూడా ఉంది జి.ఓ. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇప్పించారు అనిఅంటున్నారు. వారి స్టాండ్ అప్పుడు ఏమిటి? ధానినిపక్షపాతిరేకించారా? సమర్థించారా? ఈ జి.ఓ ప్రకారం విధిగా ప్రతి ఆఫీసులో రామారావుగారి ఫోటో పెట్టుకుండా, పెద్దపెద్దవి సినిమా వేషాలు వేసినది, అపకారాల ఫోటోలు పెట్టుకుంటున్నాము. ఇది గౌరవ ప్రదంగా లేదు. ప్రభుత్వం వారికి సూచన నిస్తున్నాను. కాబట్టి దయచేసి ఇప్పటికయినా శ్రీనివాసులు రెడ్డిగారు తమస్టాండ్ ఏమిటి అనేది చెప్తే? ముఖ్యమంత్రిగారు హౌసులో లేరు. సీనియర్ మంత్రిగా శ్రీనివాసులురెడ్డిగారు ఉన్నారు. ఆయనది అప్పటి స్టాండ్ ఏమిటి? ఇప్పటి స్టాండ్ ఏమిటి? వారి అనన్య సందేశాన్ని వినదల్చుకున్నాను.

మిస్టర్ స్పీకర్ :- అటువంటివి ఏమీ ఉండదు. I cannot give any suggestion.

SRI CH. VIDYASAGAR RAO :- He has criticised the Congress Government. What is his stand? The Chief Minister is not available and he is the only available Minister.

MR. SPEAKER :- Sufficient comments have been made against this G.O. I think, no further discussion is needed.

SRI CH VIDYA SAGAR RAO :- Once for all thrash out the issue. You are avoiding the issue.

MR. SPEAKER :- No. No. I am not avoiding anything. For the last fifteen minutes you have been discussing.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, కాంగ్రెసు పరిపాలనలో ఉన్నప్పుడు వెంగళరావుగారి ఫొటో పెట్టాలని ఒక సర్క్యులర్ ఇస్యూ చేశారు. అది పంచాయతీరాజ్ వారు ఇస్యూ చేసారు. అది తప్పు జరిగిందని బహుశః ఈరోజు ఒప్పుకుంటున్నారు. అయితే ఆ తప్పును, వారు చేసిన దానిని మేము కూడా చేస్తాము అని మీరు ఎందుకు పోటీ పడుతున్నారు? వారు చేసిన తప్పులు మీరు చేయడం మానరుంచే మంచిది. వారు చేసిన తప్పులు మీరు చేయడం మంచిదికాదు. అందువల్ల దానిని విరమించుకుండే మంచిది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- అధ్యక్షా, శ్రీనివాసులురెడ్డిగారు ఆరోజు ఇండిపెండెంటు సభ్యులుగా ఉన్నప్పటి స్టాండ్ ఏమిటీ? ఈ రోజు ఈ గవర్నమెంటులో మంత్రిగా ఉన్నప్పటి స్టాండ్ ఏమిటీ?

శ్రీ నన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- వెంగళరావుగారి ఫొటో పెట్టినవి ఉత్తరువులు జారీ చేసినప్పుడు నేను ఇండిపెండెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు, ఆయన హెడ్ ఆఫ్ ది స్టేట్ కాబట్టి పెట్టుకుంటున్నారు అనుకున్నాను. నా ఆక్షేపణను తెలియజేయలేదు.

శ్రీ ఏ. ధర్మారావు :- అధ్యక్షా, వెంగళరావుగారి ఫోటో పెట్టుకున్నారు అని శ్రీనివాసులురెడ్డి గారు అన్నారు. ఆరోజు యతిరాజారావుగారు పంచాయతీరాజ్ ఛాంబర్స్ అధ్యక్షుడిగా ఉంటూ, వారి స్వామి భక్తిని నిరూపించుకోవడానికి, వారు ఆర్డర్సువేసారు. ఈరోజు గవర్నమెంటు ఆర్డర్సు వేసింది. రామారావుగారి ఫోటో అయితే పర్వాలేదు. భరించవచ్చు. జయమాలిని ఫొటోకూడా ఆయన ఫొటో ప్రక్కనే పెడుతున్నారు. దానికి ఆబ్జక్షను తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి అండర్ రూల్ 304 తీసుకుందాము. ఆ నోటీసు ఎప్పుడో డిసలో అయిపోయింది.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఇది ఎలాఉంది అంటే ఈ ఫొటోలు పెట్టుకునే విషయం, ఒక విధంగా పర్వనాలిటీ కల్ట్ పెంచుకొనే ఉద్దేశంగా ఉంది. హిట్లర్ కాలంలో గోబల్స్ ప్రచారాన్ని గుర్తుకు తెస్తున్నాయి.

MR. SPEARE :- Let us not go to Gobel and all those things. Be brief.

[6-10]

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- గోబల్స్ 100 అబద్ధాలు 1000 సార్లు ఎంత గట్టిగా చెప్పగలిగితే ప్రజలు అంత ఎక్కువగా నమ్ముడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది అనే సిద్ధాంతాన్ని నమ్మేవారు. అదే విధంగా ఈరోజు ముఖ్యమంత్రి రామారావుగారు తాను చేస్తున్న మొత్తం అడ్వర్‌టైజ్‌మెంట్సు, ఇప్పుడు చేస్తున్న ఫుల్ పేజ్డ్ అడ్వర్‌టైజ్‌మెంట్సుగాని, బడిపిల్లలకు పచ్చ గుడ్డలు ఇచ్చే విధానం కానివ్వండి, ఆఖరికి ఈ రోజు ఆర్.టి.సి బస్సులుకూడా ఎక్కడ పడితే అక్కడ కలర్ మారిపోతున్నాయి. అసెంబ్లీలో వచ్చే కాగితాలుగాని, బడ్జెట్ పేపర్సు, బుక్స్ కాని, ప్రతిచోట పసుపురంగు వస్తున్నది. దేవుడి దగ్గర ఒకమంచి కార్యక్రమం చేసుకోవడానికి పసుపు రంగు ఉపయోగపడుతుంది. ఈరోజు రామారావుగారి ఫొటోలు ప్రతిఆఫీసులో పెట్టుకొనే సంప్రదాయం మంచిదికాదు. అప్పుడు యలిరాజారావుగారు చేసారు అంటున్నారు. యతిరాజారావు గారు ఏ పద్ధతికో ఈ పనులు చేసారో.....

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER :- I am not allowing any discussion on this.

వీదో అబ్జెక్షన్సు పెట్టారు అంతవరకే కానీ ఎట్లా విత్‌డ్రా చేసుకుంటారు?

శ్రీ నాయని నరసింహారెడ్డి :- అధ్యక్షా, మీరు ఆడేశాలు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- నేను ఎలా ఆదేశాలు ఇస్తాను? I am not the person to decide. No, that is beyond my jurisdiction absolutely. That is not my business.

శ్రీ ఎం. కాగారెడ్డి :- అఫర్మేటివ్ యాక్షన్‌కు ఎలా చేయండి.

మిస్టర్ స్పీకర్ దీనిమీద ఇంక డిస్‌కషన్ అనవసరం. ఆల్‌రెడీ డిసలో అయింది. I have already disallowed it. RAGHAVA REDDY garu, please speak on 304 issue.

శ్రీ వి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, మాపార్టీ తరపున మేము కోరేది ఒక్కటే. మహాత్మాగాంధి గారి ఫోటోలను మాత్రం రక్షించండి. ఇది మాత్రం మర్చిపోకండి.

MR. SPEAKER :- I will take care of it.

శ్రీ కుమూడి ప్రభాకరరావు:- ఆ జి.ఓ వచ్చినప్పుడు అసెంబ్లీ సమావేశాలు

లేవు. ఇప్పుడు అసెంబ్లీ ఉంది. అప్పుడు డిసలో చేసారు. ఇప్పుడు అడ్మిట్ చేయమని కోరుతున్నాము.

MR. SPEAKER :- I do not find any point in it and also you are getting an opportunity to discuss it on the Demands on General Administration.

శ్రీ ఎం. బాగారెడ్డి :- అధ్యక్షా, ఆ జీ.ఓ ఇచ్చి చాలా రోజులు అయింది. కాబట్టి అర్జంటు లేదని చెప్పివిచ్చారు.

MR. SPEAKER :- On other grounds also. Anything which is likely to come up you cannot anticipate and move adjournment motion. Rule prohibits that. The only thing is you can discuss at the time of the General Administration Demands. How can I admit it?

శ్రీ ఎం. బాగారెడ్డి :- అధ్యక్షా, అదికాదు. ఈ విషయం వచ్చింది. ఆలస్యంగా జీ ఓ వచ్చింది. అందుకు నేను చెబుతున్నది ఏమంటే జీ ఓలు ఆన్నీ ఇస్యూ అయి తెల్లవారే వస్తున్నాయా ఎం.ఎల్ ఏసుకు?

MR. SPEAKER :- I respectfully tell you that you had opportunity in the beginning it self, when the G. O. has come in January. What were you doing then?

SRI M. BAGA REDDY :- Has the G.O. come to us then?

మాకు నోటీసులు వచ్చిన రోజు తెలుస్తున్నది. లేకపోతే మాకు ఎలా తెలుస్తుంది? మా నోటీసుకు వచ్చినప్పుడు తెలియాలి. జీ.ఓలు అన్నీ మాకుపంపుతున్నారా? ఇక్కడ చెప్పకపోతే ఎక్కడ చెబుతాము?

(No reply)

శ్రీ ఏ నరేంద్ర :- అధ్యక్షా, మీద్వారా నేను కోరేది ఒక్క చిన్న క్లారిఫికేషన్. ప్రభుత్వం వారు ఈ జీ ఓలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఈ ఫోటోలు పెట్టాలని అన్నారు. అయితే రేపు అసెంబ్లీలో కూడా పెడతారా? గాంధీగారిఫోటో తొలగిస్తున్నారా?

మిస్టర్ స్పీకర్ :- లేదు. లేదు. తొలగించడం లేదు. గాంధీ గారి ఫోటో ఉంటుంది.

శ్రీ ఏ నరేంద్ర :- దానిపైన రామారావుగారిఫోటో పెడుతున్నారా? ఏమిటి?

(ఇంటరప్షన్స్)

SRI CH. VITTAL REDDY :- Point of order.

MR. SPEAKER :- No point of order.

SRI M. BAGA REDDY :- What is the solution?

MR. SPEAKER :- You have raised enough of protest against the subject.

శ్రీ ఎం. బాగారెడ్డి :- అధ్యక్షా, ఇది మంచి సంప్రదాయం కాదు. రాబోయే ముఖ్యమంత్రులెందరో ఉన్నారు. ఇంతటితో డెమాక్రసీ అంతంకాదు. ముఖ్యమంత్రు లందరి ఫోటోలు పెట్టాలంటే ఈ హౌసు సరిపోదు. పూర్వంపచ్చిన ముఖ్యమంత్రులు, భవిష్యత్తులో వచ్చేవాళ్ళు ప్రతి స్కూలులో, ప్రతి ఆఫీసులో వారి ఫోటోలు పెట్టాలను కోవడం మంచి సంప్రదాయం కాదు.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నప్పుడు మీరు విని దానికి వివరణ ఇచ్చి, డిసలో చేసే అధికారం మీపు ఉంది. కానీ అసలు పాయింటు వినకుండా మీకు ఉన్న హక్కును కాదని గర్జిస్తే ఎలా?

మిస్టర్ స్పీకర్ :- మీరు రూల్ పొజిషన్ చెప్పండి. సభ సరిగా జరజకపోతే చెప్పండి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి చెప్పండి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించే చెబుతున్నాను. ఇప్పుడు రామారావుగారు వారి ఫోటోలను పెట్టాలని జి.ఓ. ఇస్యూ చేసారు.

మిస్టర్ స్పీకర్ :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పండి రూల్ పొజిషన్ చెప్పండి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- చెబుతున్నాను. ఇప్పుడు ఏ జి ఓ ఇస్యూ చేశారో, ఆ జీ.ఓ ఇస్యూ చేసే అధికారం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఎందుకు లేదూ అంటే దేశంలో ఎవరయితే జాతీయ నాయకులు ఉంటారో, ఆ జాతీయ నాయకుల ఫోటోలు పెట్టాలనే ఆదేశాలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా దానిని మన్నించాలి. కానీ రాష్ట్రప్రభుత్వానికి, ముఖ్యమంత్రులకు ఆ ఫోటోలు పెట్టాలని జీ ఓ ఇస్యూ చేసే అధికారం లేదు. కాబట్టి ఆ జీ.ఓ ఉపసంహరించుకోవలసిన అవసరం ఉంది. ఇది నా పాయింటు ఆఫ్ ఆర్డరు. కాబట్టి జీ.ఓ. ఇస్యూ చేసే అధికారం లేదు.

MR. SPEAKER :- There is no violation of any rule here.

SRI KUDUPUDI PRABHAKARA RAO (Amalapuram) :- Point of order Sir, Under what rule the Chief Secretary is competent to issue that G. O.?

Matters under Rule 304
re. Demolition of huts erected in Govrnment Land in Vinukonda, Gunter Distriet by the Revenue Officials.

MR. SPEAKER :- You are raising a point of order. What is the violation of rule here made in the is House? I am not concerned with the Secretariat. I over-rule it.

SRI KUDUPUDI PRABHAKARA RAO:- At the time of the issue of the G.O. the House was not in Session Speaker, Sir.

MR. SPEAKER :- There is no point of order. I do not allow. I over-rule your point of order.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, సభ్యులపు మీద్వారా మనవి చేస్తున్నాను. ఈరోజు రాష్ట్ర బడ్జెటులో చాలా కీలకమయిన ఇరిగేషన్ డిమాండు ఉంది. బ్రైమ్ వేస్ట్ చేయకుండా దానిమీద కాన్‌సెన్‌ట్రేట్ చేయవలసిందిగా కోరుతున్నాను. హోటోల విషయం ముఖ్యమా నీటి పనరుల విషయం ముఖ్యమా మీరే ఆలోచించండి.

(SRI R. CHENGA REDDY AND SRI P. JANARDHANA REDDY Interrupted)

MR. SPEAKER :- Let us go to matter under Rule 304 Venkatapathi garu.. .....

MATTERS UNDER RULE 304

re. demolition of huts erected in Government land in Vinukonda Guntur District by the Revenue Officials.

శ్రీ పి. వెంకటపతి : అధ్యక్షా, ఈనెలకవతేదీన గుంటూరు జిల్లా, వినుకొండలో సుమారు 400 మంది గుడిసె వాసులను బలవంతంగా తొలగించడం జరిగింది. ఈ సందర్భంలో అందులో అర్హత కలిగిన వారు. అనర్హులు అనేక మంది ఉండి ఉండవచ్చు ఏమయినప్పటికి చాలా ఎక్కువ మంది పేదవారు అందులో ఉన్నారు. ఆ స్థలం ప్రభుత్వ స్థలం. ఈ స్థలాన్ని కాలేజీ కోసం కేటాయించామని అక్కడి అధికారులు చెప్పారు. ఆయితే ఈ కాలేజీ 10 సంవత్సరములనుంచీ వేరే బిల్డింగులో నడుస్తున్నది ఆ కాలేజీకి ఈరోజు ప్రత్యేకంగా ఈ స్థలమే అవసరంగా లేదు. అయితే ఈ స్థలాన్ని కాలేజీకి ఉపయోగించకుండా 10 సంవత్సరములుగా మర్చిపోయిన కమిటీవాడు, ఇప్పుడు కిప్పుడు దానిని అవసరం ఉన్నా లేకపోయినా అమానుషంగా కూడిసెలు పీకేయడం జరిగింది. దీనివల్ల చాలా మంది నివాసం లేకుండా ఇబ్బంది పడుతున్నారు. ఆయితే

[6-11]

కాకుండా ఈ కాలేజీకి బిల్డింగు కావాలని ప్రజలు వసూలు చేసి ఇచ్చిన రెండు లక్షల రూపాయలు కమిటీ వారి దగ్గర ఉందగా, ఈ బిల్డింగు నిర్మాణానికి స్థలం చుట్టూ కంచె వేయడానికి కానీ, ఈ స్థలాన్ని కాపాడడానికి కానీ ఏ రకంగానూ శ్రద్ధ తీసుకోకుండా ఆకస్మాత్తుగా ఈ గుడిసెలు పీకివేసారు. దీనివల్ల అనేక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కొందరిని అరెస్టు చేసారు. ఇప్పుడు ఆ గ్రామంలో కాలేజీకి బిల్డింగు కావాలంటే చాలా స్థలాలు ఉన్నాయి. అలాకాకుండా ఒకవేళ ఈ స్థలమే కావాలి అనుకున్నట్లయితే, ప్రత్యామ్నాయమయిన స్థలం పేదలకు నిరసించేదానికి ఏర్పాటు చేయకుండా, పేదవారిని తొలగించడం న్యాయం కాదు. అందుకని వారికి ఆ స్థలాన్నికానీ, మరొక స్థలాన్ని కానీ, ఆశ్రిత కలిగిన వారుంటే వారిని కదలి వేసి ఆశ్రిత కలిగిన వారికి తక్షణమే నివాస స్థలాలను ఇప్పించే ఏర్పాటు చేయగలిగినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి) :—

అధ్యక్షా, వినుకొండ గ్రామంలోని సర్వే నెంబరు 829/2ఎ లో 21 ఎకరాల 15 సెంట్ల భూమి ఉంది అది చెరువు పోరంబోకు. ఆ చెరువు పూడిపోయి నిరుపయోగంగా ఉన్నందువల్ల అందులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్థాపించేందుకు దానిని కళాశాల కమిటీకి కేటాయిస్తూ 15-10-1981 తేదీగల రెవిన్యూ శాఖ ఎం ఎస్. నెం. 1547 జి ఓ. ఉత్తర్వులు జారీ అయ్యాయి ఆ కమిటీవారు భూమిని స్వాధీనం చేసుకున్న తరువాత, దాని చుట్టూ కంచె వెయ్యలేదు అందువల్ల ఆ భూమి తరచుగా ఆక్రమణకు గురి అవుతూ ఉంది.

ఐదుగురు వ్యక్తులు ఆ భూమిని అనధికృతంగా ఆక్రమించుకొని తాత్కాలిక నిర్మాణాలను వేసుకున్నట్లు 1986 ఫిబ్రవరి మొదటివారంలో గమనించారు. ఆభూమిని ఖాళీ చేయవలసిందని చెప్పగా, వారు ఖాళీచేసి వెళ్ళిపోయారు. మళ్ళీ ఫిబ్రవరి 2వ పక్షంలో, వినుకొండలో స్వార్థపరులైన ధనిక వర్గాలవారి ప్రేరణలో పరిసర గ్రామాలకు చెందిన వ్యక్తులను జట్లుగా ఏర్పడి, వినుకొండకు వచ్చారు. వారు అనధికృతంగా ఆ భూమిని ఆక్రమించుకొని, తాత్కాలిక నిర్మాణాలను వేసుకున్నారు. వీలువైన ఆ భూమిని కబ్జాచేసి, అమ్మివేసుకోవాలన్నదే వారి ఉద్దేశం. వారు దౌర్జన్యంతో మూకుమ్మడిగా ఆ భూమిని ఆక్రమించుకుని చీకట్లోనే తాత్కాలిక నిర్మాణాలు చేసుకున్నారు. స్థానిక భూకాసుందులు, వారిఅనుచరుల కార్యకలాపాలవల్ల గ్రామంలో కాంతి భద్రతలు సమస్య ఏర్పడింది. రోజు రోజుకు అక్రమణలు, తాత్కాలిక నిర్మా

Matters under Rule 304

re. Demolition of huts erected in Government Land in Vinukonda, Gunter District by the Revenue Officials

బాలు పెరిగిపోతున్నందున, ఆక్రమణలను తొలగించడంలో ఆటంకం అయితే పోలీసుల సహాయంతో తమకు తోడ్పడాలసిందని రెవిన్యూ అధికారులను కళాశాల కమిటీవారు కోరారు. దరిమిలా, పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరుతో పాటు సబ్బావుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి, వినుకొండ మండల రెవిన్యూఅధికారి 5-3-1986 తేదీన ఆస్థలాన్ని సందర్శించారు. రెవిన్యూ, పోలీసు అధికార్లను చూడగానే చాలామంది ఆక్రమణదారులు తమకు తామే చాలాకాలిక నిర్మాణాలను కూల్చివేసి, తమ సామానులను తీసుకొని వెళ్ళిపోయారు. మిగిలిన వారిని కూడా అక్కడనుండి ఖాళీ చేయించసిందిగా కోరడమయింది అయితే, 8 మంది మహిళలతోసహా, 86 మంది సంఘ విద్రోహులు ఎదురు తిరిగి, ప్రతిఘటించినందున అధికారులు వారిని కస్టడీలోకి తీసుకొన్నారు. ఆదేరోజు 2 గంటల తరువాత చూపులను వదిలిపెట్టారు. వుదయమను 6-3-1986 తేదీన వదిలి పెట్టారు. రెవిన్యూ, పోలీసు అధికారులు సకాలంలో స్థలానికి చేరుకొని గ్రామంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా కాపాడగలిగారు. ఆవాంఛనీయ సంఘటనలు ఏవీ జరగలేదు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు తెలిసింది.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఆ భూమిని ధనికులైన సంఘ విద్రోహులే ఆక్రమించుకోవడానికి భాధ్యులని తెలిసింది. భూమిని కబ్జాచేసుకొని అధిక ధరలకు అమ్మివేసుకోవాలన్న ఉద్దేశంతో చుట్టు ప్రక్కల గలపమిడిపాడు, వెల్లటూరు గ్రామాలలోని కొంతమంది దుండగులన్ను ఆ భూములను అనధికారికంగా ఆక్రమించు కోవలసి-దిగావారు ప్రేరేపించారు. ఇప్పుడు ఆ భూమి యావత్తూ ఎవ్వరి ఆక్రమణలో లేదు.

ప్రభుత్వ భూమి లభ్యంగా ఉన్నట్లయితే, ఆక్రమణదారులలో అర్హులయిన వారికి అందులో ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని కలెక్టరుకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది.

10-30 A. M.

శ్రీ పి. వెంకటపతి : అధ్యక్షా, ఇక్కడ వాస్తవాలకు సంబంధించిన ఒకటి, రెండు మాటలు చెప్పాలి. సంఘ వ్యతిరేక శక్తులను పీరు 36 మందివి అరెస్టు చేసినట్లుగా మంత్రిగారు చెప్పారు. వినుకొండలో కానీ, మరొకచోట కానీ అక్కడ సంఘ వ్యతిరేక శక్తులు ఎవరయినా వుంటే వారు ఆక్రమించుకొన్న భూములలోకి ప్రభుత్వం వెళ్ళలేదు. అందులను సంఘ వ్యతిరేక శక్తులుకాదు, సంఘ వ్యతిరేక శక్తులు వుంటే వుండచ్చు కొంతమంది. కాని వీరు భూస్వాములు వీరందరిని ప్రోగుచేసుకువచ్చారనేది 'కుక్కను కొట్టబోయే ముందు పిచ్చికుక్క' అన్నట్లుగా వుంది తప్ప మరొకటి కాదు. వాస్తవంగా భూస్వాములకు ఇక్కడ నిమిత్తం లేదు. భూస్వాముల స్వంతప్రయోజనాల

కోసం చేసే పనులు ఏవయినా వుంటే వారు వేరే చేస్తారు. ఇక్కడ ఒక నాలుగు ఎకరాల పొలం మొన్నటి వరకు వ్యవసాయం చేయబడుతూ వుందో, లేదా ? కొన్ని ఎకరాల భూమి కుండలు చేసేటటువంటి మంటికి వుపయోగించుకుంటున్నారా, లేదా ? ఈ కాలేజీ కమిటీ వారు ఇప్పుడు వారు వుపయోగిస్తున్న బిల్డింగ్‌లోనే ఈ కాలేజీనడుపు కోవాలనే వుద్దేశ్యంలోనే వుంటే ఈ స్థలాన్ని ఇంతవరకు పట్టించుకోక పోయిన మాట వాస్తవమా, కాదా ? దరిద్రంలో వుండి ఎక్కడ నివాస స్థలం లేని వారు సహజంగా బైలుదేరి కాళీగా వున్న చోట ఆక్రమించడం అనేది పెద్ద అసహజంకాదు. అలా గనుక అయితే సత్తెనపల్లి పట్టణంలో మునిసిపాలిటీకి అవసరమైన అతి ముఖ్యమైన స్థలాన్ని ప్రభుత్వం మునిసిపాలిటీ వేర్పడిన తువాత దానికి అవసరమని కోరుతూ వుండగా పాత పంచాయతీ తీర్మానాన్ని అడ్డము పెట్టుకొనివున్న ఆర్థికులకు 80 సెంట్ల స్థలాన్ని నామినల్ రేటుకు ఇచ్చి వదిలిపెట్టారు. దీనిలో వారి అన్నా, అనర్హతనుబట్టి కాదుకదా వారి పలుకుబడినిబట్టి, డబ్బునుబట్టి ఈ విధంగా స్థలాల ఆక్రమణ జరుగుతుంది. దురాక్రమణ జరిగితే డబ్బు వున్నవాళ్ళు వ్యాపారం చేసుకొనే వారుమరోరూపంలో ఆక్రమణ జరుగుతుంది తప్ప మరొకటి కాదు. సర్వ సాధారణంగా ఈ సందర్భంలో కూడా నేను మనవిచేసేది ఏమిటంటే ఇక్కడవున్న వారు సంఘ విద్రోహులు అని చెప్పి పేర్కొనడం న్యాయంకాదు. వీరు అత్యధికులు పేదలు. ప్రతిచోట తిరుగుబాట అయినప్పుడల్లా సంఘ విద్రోహులు, జేబు దొంగలు చేరుతారు. అలాంటి వారు కొందరు వుంటే వుండవచ్చు. వారి పేరుతో వీరందరిని చెప్పుతీయాలనే పద్ధతి న్యాయం కాదు. మొత్తాన్ని వుపయోగించే పరిస్థితులలో కాలేజీ కమిటీ లేదు. నిన్నటివరకు కూడా దానిని పట్టించుకోవటంతో కాలేజీ కమిటీ వారు వసూలు చేసిన రెండు లక్షల రూపాయలకే లెక్క చెప్పని కాలేజీ కమిటీ ఈ పూట బిల్డింగులు కట్టబోతుందనేది సరికాదు. దీనికి న్యాయం కలిగించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఇప్పుడు మంత్రిగారు తెలిసి చెబుతున్నారో, తెలియక చెబుతున్నారో మాకు కొంచెము అనుమానంగా వున్నది. ఎందుకంటే 1981వ సంవత్సరంలో దీనిని కాలేజీ కమిటీకి అప్పజెప్పినామన్నారు. అప్పజెప్పిన తరువాత ఆభూమి కాలేజీది అవుతుంది. అసలు రెవిన్యూ అధికారులు ఏ రూలు క్రింద మరలపోయి ఆ భూమిని తీసుకోడానికి ప్రయత్నం చేస్తారు ? ఎందుకంటే ఒక ప్రవేటు యజమాని ఒకరికి అప్పజెప్పిన తరువాత అది ప్రవేటువారి భూమి అవుతుంది. వారు తమ భూమిపైన ఎవరయినా ఎన్‌క్రోచర్స్ వస్తే వారు కోర్టుకు పోవలసివుంటుంది కానీ రెవిన్యూ అధికారులు ఏ రూలు క్రింద పోయి కూలగొట్టారు? 1981వ సంవత్సరం నుంచి ప్రభుత్వ

Matters under Rule 304
re. Demolition of huts erected in Government Land in Vinukonda, Gunter District by the Revenue Officials

ఏ రూలుసు అయినా ఎఁఫ్రైస్ట్ చేస్తే మూడు సంవత్సరాం లోపల దానిని ఆక్రమించకపోతే అటోమాటిక్‌గా రద్దు కాఁలసింది అని రూలు ఉండగా 1981వ సంవత్సరం నుంచి 1986వ సంవత్సరం వరకు ఆక్రమించనూ లేదు. ఇలా లేపిన దానిని కూంగొట్టడానికి రెవిన్యూ ఆఫీసర్లు పోయినారని మంత్రిగారే చెబుతున్నారు. చేసిన వారేమో దుండగులు, దుర్మార్గులు, సంఘ విద్రోహ శక్తులని వ్రాసిపంపిన వారివుద్దేశ్యమే చేబుతూ వున్నది. ఇది అధికారులయొక్క లాయాచి, వారి దుర్మార్గము అదేది వేరే చెప్పఁలసిన అవసరం లేదు. మంత్రిగారికి ఆ మాత్రం అర్థం కాకపోతే చాలా కష్టం. ఇది ఎంత వరకు సాగు చేయబడుతుంది. రెండవది, అసలు దుండలకు ఈ మన్ను వుపయోగ పడుతున్నది. అలాంటిది కూడ వారు ఆరు సంవత్సరాలుగా స్వాధీనపరచుకోలేదు గనుక ఇప్పటికయినా దానిని రద్దుచేసి వారికి ఆవసరముంటే ఎన్నడో స్వాధీన పరచుకొనేవారు. దీనిని ఇప్పటికయినా రద్దుచేసి - ఖచ్చితంగా ఇండ్లు లేని పేదలకు, అర్హులయిన వారికి ఇప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయవలసివుంటుంది మీ రూలు ప్రకారం ఎవరికి ఇవ్వకుండా రద్దు అయిపోయింది. మూడు సంవత్సరాలలో ఆ భూమిని స్వాధీనం చేసుకోకపోతే ప్రభుత్వం యిచ్చిన రేటు కూడా ఆపలు నిలువదనేది మంత్రిగారికి తెలియదా అని అడుగుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) : అధ్యక్షా, ఈ తీర్మానసందర్భంలో వెంకటపతిగారు చెప్పారు. ముఖ్యంగా నాలుగు ఎకరాల పొలము ఆ నాటినుంచి ఈనాటి వరకు పేదలు సేద్యం చేసుకొంటున్న మాట వాస్తవమా, కాదా ? రాఘవరెడ్డి గారు చెప్పోట్లు ప్రతి ఒక్కరినీ సంఘ విద్రోహ శక్తులుగా చిత్రీకరించే వైఖరి, అధికారులు వ్రాసిపంపించే ఈ రకమైన రిపోర్టు ఇందులోముఖ్యంగా అధికారులలాయాచి మస్తత్వం వుందని స్పష్టంగా అర్థం అవుతుంది. ఇప్పుడు ఆ రకంగా కూడా 1981వ సంవత్సరం నుంచి ఈనాటి దాకా (5 సంవత్సరాలనుంచి) కాలేజీ కమిటీకి పొలం వుందనే ఆలోచన కూడా లేకుండా వుందనేది స్పష్టమవుతుంది. అవసరం దృష్ట్యా ప్రభుత్వం పనికి రాని భూమిని, పేదలకు ఇచ్చే పొలాన్ని తమకు కావాలనే పేరుతో కాలేజీ కమిటీ తీసుకొని ఏ రకమైన చర్య తీసుకోకుండావుండిపోతే వారు ఇండ్లు వేసుకోకుండా, వీరు సంఘ విద్రోహ శక్తులు. నిన్న హైదరాబాదులో ఆవేక విషయాల గురించి చర్చ జరిగింది. వీరందరికి సంఘ విద్రోహ శక్తులనే ముద్ర వేయడం ప్రభుత్వానికి పరిపాటయింది. మా విజ్ఞప్తి ఏమిటంటే - మొట్టమొదట తీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యులు చెప్పారు. అర్హులైన వారికి - అక్కడ వున్న పొలాన్ని అక్కడవున్న వారికి ప్రేమాన్యాయ పర్చాలి. గుడిసెలు వేసుకొనేందుకు అవకాశం కల్పిస్తారా ? ముఖ్యంగా

సేద్యం చేసుకొంటున్న మాట వాస్తవం కాదా ? ఈ విషయం కూడా మంత్రిగారు చెప్పాలని పిజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, అది ప్రభుత్వకళాశాల. ప్రవేటు కళాశాలకాదు. అందువలన ప్రభుత్వ కళాశాలకు వున్న భూమిని కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద వుంది. అది ప్రభుత్వ కళాశాల కాబట్టి అది ప్రభుత్వ ఆస్తి. గవర్నమెంట్ కాపాడవలసిన బాధ్యత వుంది. వారిని తిరస్కరించాలనికాదుఅబ్బాది పెట్టాలని కాని రాష్ట్ర ప్రభుత్వ వుద్దేశ్యం కాదు. ల్యాండ్ గ్రాబింగ్ చేస్తూ వుంటే చూస్తూ వూరుకోవడం మంచిది కూడా కాదు. అందువలన నేను మనవిచేశాను. కలెక్టరు గారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము. ప్రభుత్వ భూమి వేరే వున్నట్లయితే ప్రర్యామ్నాయంగా అర్హులైన వారికి.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : సంఘ విద్రోహ శక్తులు ఆక్రమించుకున్న దానిని ప్రభుత్వం ఏమీ చేయలేదు. పేదలు ఆక్రమించుకున్న దాని మీద...

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఎక్కడయినా సంఘ విద్రోహ శక్తులు ఆక్రమించుకున్నట్లు సభ్యులు తెలుపగలిగితే వెంటనే చర్యలు తీసుకోడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ పి. వెంకటపతి : ఆక్రమంగా అమ్మిన స్థలాన్ని గురించి రెండు సంవత్సరాలనాడే ప్రభుత్వానికి ప్రాసి యిచ్చాము. మరల మూడు రిమైండర్స్ కూడా యిచ్చాము.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : ప్రాసే వుండవచ్చు. ప్రాసి ఇస్తే తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము. అంతే కాని దురాక్రమణ చేస్తూ వుంటే ప్రభుత్వం చూస్తూ వూరుకోదు. నేను ఒకటి మాత్రం చెబుతున్నాను. తప్పకుండా మీ సలహాను పాటించే ప్రర్యామ్నాయంగా అక్కడ ప్రభుత్వ స్థలం వున్నట్లయితే అర్హులైన ఎంక్రోచర్స్ ఎవరిని ఆయితే తీయడం జరిగిందో వాడికి అక్కడ ఏర్పాటు చేయాలని కలెక్టర్ గారికి వుత్తర్వు పంపించడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటపతి : అధ్యక్షా, ఒక విజ్ఞప్తి. అక్కడ పబ్లిక్ బిల్డింగ్స్ వున్నాయి. ఇప్పుడు కాలేజీ నడుస్తున్నది పబ్లిక్ బిల్డింగులోనే. ఆ స్థలం ప్రభుత్వానిదే. బిల్డింగ్సు ప్రభుత్వానివే. కాలేజీకి బిల్డింగు కడతాం అనడం సరికాదు. ప్రభుత్వం

Matters under Rule 304
re. Demolition of huts erected in Government Land in Vinukonda, Gunter District by the Revenue Officials

యిప్పట్లో బిల్డింగు కట్టలేదు. అందుకు డబ్బు ఇవ్వలేదు డబ్బు ఇవ్వలేమని పదేపదే విద్యాశాఖామంత్రి గారు, ముఖ్యమంత్రిగారు ఒక ప్రక్కన చెబుతున్నారు. అందువల్ల అక్కడమళ్లీ బిల్డింగ్సు కట్టడం అసంభవం. కట్టించే ఆలోచన లేని పరిస్థితిలో యిప్పుడు అక్కడ నుంచి పీకెయ్యాలసిన అవసరమేమిటి? దయచేసి దీనిని పరిశీలించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు : మిస్టర్ స్పీకర్ సర్, ఆన్ ఎ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. ఇది నా టౌన్‌కు సంబంధించిన విషయం. అది కమిటీ క్రింద యిచ్చారు అన్న మాట నిజం అయినప్పటికి, ఆ కమిటీ యింతవరకు ఎలాంటి యింటరెస్టు ఆ స్థలం విషయంలో తీసుకోలేదు. ఇది గవర్నమెంటు డిగ్రీ కాలేజి, ఆ డిగ్రీ కాలేజి

The Degree college is actually situated in government buildings called Nagarjunasagar sheds.

అలాంటి స్థితిలో అది వుంది. దీనిలో ఎవరైతే ఎంక్రోచర్స్ వున్నారో వారిపై చర్య తీసుకుంటున్నామని మంత్రిగారుచెప్పారు. ఆన్‌ఫాక్ట్-యీకాలేజి స్థలంఅన్నదానిలో ఆక్రమణ జరగడం యథార్థమే. అయితే, పేరే - రాజీవ్‌గాంధీ నగర్ అన్న పేరుతో కొంత ఆక్రమణ జరిగింది. అక్కడ ఇళ్ళు యిట్లాగేవున్నాయి. ఆ యిన్‌స్పిరేషన్‌తో యిక్కడా బీదవారు వేసుకోవడం జరిగింది. దాదాపు 400 యిళ్లదాకా యిట్లా వేస్తే మొదటనే యాక్షన్ తీసుకోవలసిందిపోయి, రెవిన్యూ అధికారులుగాని, పోలీసు అధికారులు గాని అంతా చూస్తూ కాలక్షేపం చేస్తూ వూరుకున్నారు. పైపెచ్చు యింతకు ముందు వున్న తహసిల్దారు గవర్నమెంటు లాండ్‌లో పట్టాలు యిచ్చారు. ఆ పట్టాలు పనికిరాని యింకో ఎం. ఆర్. ఓ అంటున్నారు ఈ విధంగా వారిని రెచ్చగొట్టడం, బీద వారికి ఎక్కడయినా స్థలం వుంటే ఆక్రమించు కుందామనే ఆలోచనకు కొంత మంది రెవిన్యూ అధికారులు దిగడం జరుగుతున్నది. ఇక్కడ కూడా యీవిధంగానే జరుగుతున్నది. కోర్టుకు కూడా పంపించారు. కోర్టులో కూడా వుంది. నేను మీద్వారా మంత్రిగారికి మరొక విషయం కూడా మనవిచేయదలచుకున్నాను. ఇప్పుడు ఆ డిఫెన్స్ యింకా అనేక ఆక్రమణలు వున్నాయి. వాటి జోలికి ఎంత మాత్రం పీరుపోవడం లేదు అది కాంగ్రెసు జెండా పేరుతో వుండడంవల్లనో, లేక మరొక కారణం వల్లనో, ఎందుకని వాటి జోలికి పోవడంలేదు?

ఇక్కడ సంఘ విద్రోహ శక్తులు అనే పదాలను వుపయోగించడం - కేవలం కమ్యూనిస్టు పార్టీ జెండా వుండడంవల్లనే వుపయోగిస్తున్నారని నా అనుమానం. ఇక్కడ

మార్కాపురం కార్యకర్తలు, కమ్యూనిస్టు కార్యకర్తలు, యీ కాలేజి గ్రౌండులో పనికిరాని స్థలంలో యిళ్లు వేసుకుంటే వారిని సంఘ విద్రోహ శక్తులు అని పిలుస్తూ ఆ ఇళ్లను పీకివేసే కార్యక్రమం చేపట్టారు, తక్కిన వారిని సంఘ విద్రోహ శక్తులు అనడం లేదు. అసలైన సంఘ విద్రోహ శక్తులు గవర్నమెంటు స్థలంలో మంచి ఇళ్లు కట్టుకుని సుఖంగా వున్నారు. విపల్‌రాజుపల్లి వెళ్ళేదారిలోను వెల్లటూరు వెళ్ళే రోడ్డురోను యివివున్నాయి. వారు అనేక రకాలుగా ఆక్రమణలు చేసిన తరువాత, కొత్త ఆక్రమణలు వీరు చేసిన ప్పుడు పేరికి కనీసం ప్రత్యామ్నాయంగా చూపింది లేదు. కనీసం వారికి నోటీసులు యిచ్చించలేదు. అనేక విధాలుగా ఆ ఇళ్ళు పనికిరాకుండా లాగిపారెయ్యడం జరిగింది. వారికి దాదాపు 30-40 వేల రూపాయల నష్టం కలిగించారు, వారిలో కొంచరు మీరు చెప్పిన వారు కూడా వుంటే వుండ వచ్చు, లేకపోవచ్చును. వారిని తీసిపారెయ్యడం వాస్తవంగా ఇవ్వలేనివారు, స్థలంలేనివారు వారికి యిప్పటికయినా యిళ్లస్థలాలను యిచ్చే ఏర్పాటు చేస్తారా ? అని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఇక్కడ వున్న తతిమ్మా ఆక్రమణలను కూడా తీసివేస్తారా ? తీసివేయదలచుకుంటే వివిధంగా ఏ ప్రొపోజల్ పైన చేస్తారు ? పట్టాలు యిచ్చి పది, పదిహేనేళ్ళు అయినప్పటికి యింత వరకు ఇళ్ళులేని వాడుకూడా వున్నారు. విజయవాడ టౌన్‌లో యిటువంటి పరిస్థితులు న్నాయి. అటువంటి వాటికి పట్టాలు రద్దు చేస్తారా ? ఈ విషయాలన్నీ ప్రధానంగా ఆలోచించి, వీటిపై తగిన చర్య తీసుకుంటామని మంత్రిగారు సమాధానం చెప్పడం చాలా అవసరం.

శ్రీ వల్లభనేని వెంకటేశ్వరరావు : రాజీవ్‌గాంధీనగర్ గురించి చెప్పాను...

శ్రీ వల్లభనేని శ్రీనివాసులురెడ్డి : అవన్నీ కాగితంపై వ్రాసియిస్తే ఎంక్వయిరీకి, పీపుల్ వుంటుంది. ఎక్కడెక్కడ ఎవిక్షన్ చెయ్యాలో వ్రాసియిస్తే. అనాథరైట్స్ ఎంక్రోచ్‌మెంట్స్ వుంటే, ఎవిక్ట్ చెయ్యడానికి ప్రయత్నిస్తాము.

రెండవది - ఎవిక్ట్ చేసిన వారిని, యీ డిగ్రీ కాలేజి స్థలంలో వుండిన వారు ఎవరినైతే ఎవిక్ట్ చేశామో, అందులో ఎవరైతే అర్హులుగా వుంటారోవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయ్యవలసివచ్చినట్లయితే, గవర్నమెంటు స్థలం వుంటే, కలెక్టరుకు ఆదేశాలు యిస్తాము

re. Shortage of drinking water in Rayalaseema area.

(Mr. Deputy Speaker in the Chair)

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి : ఆధ్యక్షా, రాయలసీమలో ప్రతి సంవత్సరం మార్చిరిగానే, యీ సంవత్సరంమాడా కష్టం పడలేదు. నాకు జ్ఞాపకం వున్నంత వరకు మా ప్రాంతాంలో కర్షం పరిస్థితి యిదే విధంగా వుంది. అక్కడ బావులలో నీరులేదు. మేమెప్పుడో చిన్నప్పుడు చూశాం నీరు. ఈ దినం బావులన్నీ ఎండిపోయి, బావుల్లో పచ్చగడ్డి మొలిచింది. ఈ దినం మాకు బోర్లు వేశారు. అయితే 70 అడుగులు, వంద, నూటయాభై అడుగుల లోతుకు వేసిన బావులన్నీ ఎండిపోయివి. 200 అడుగుల లోతువరకు వేసినవి మాత్రమే కొద్దిగా వున్నవి. జనాభా ప్రాతిపదికపై యీ బోర్లు వేస్తున్నారు. ఇంక, యీ సెన్సస్ తీసిన విధానానికి, అక్కడ వుండే జనాభా వాస్తవ పరిస్థితికి చాలా వ్యత్యాసం వుంది. 200 మంది జనాభాకు ఒక బోర్ఆన్నారు. ఇది మాకు ఏ మాత్రం సరిపోవడంలేదు. ఇతర ప్రాంతాలకు మా ప్రాంతానికి చాలా తేడావుంది. మాపద్ద సంకలలో నీళ్ళులేవు; కుంటలలో నీళ్ళులేవు, చెరువుల్లో నీళ్ళులేవు, నదుల్లో నీళ్ళులేవు. ఆ బోర్ నుంచి వచ్చే నీరే త్రాగాలి. ఆందులోనుంచే బట్టలు ఉతుక్కోవాలి. ఆ బోర్ నుంచే పంటకు, ఆబోర్ నుంచే పశువులకు - మొత్తం అన్నీ అవసరాలకూ ఆ బోర్ నుంచే వాడవలసి వస్తున్నది. కాబట్టి, 200 మందికి ఒకబోర్ నేక్రైటీరియా మాకు ఏమాత్రం చాలడంలేదు. వున్న బోర్లు చెడిపోతున్నవి. ఇప్పుడు కొత్తగా వేస్తున్నవి 200 మందికి ఒకటి ఏమాత్రం చాలడంలేదు. ఇటువంటి పరిస్థితి మాకు వుంది. మేము ఏ గ్రామానికి వెళ్ళినప్పటికి, మాకు బోర్లు కావాలని అడుగుతున్నారు కలెక్టర్లు మా వద్ద డబ్బులేదు; మీరు ప్రభుత్వం వద్దకు వెళ్ళి డబ్బు తీసుకురమ్మని అంటున్నారు. ఇక్కడ - కరువు పరిస్థితి వల్ల 600 కోట్లు నష్టం వచ్చింది. మేము కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము, డబ్బు రాలేదు; మీరు కేంద్రప్రభుత్వం వద్దకు పోయి డబ్బు తీసుకురండి అంటున్నారు. మేము కేంద్రప్రభుత్వం వద్దకుపోయి తీసుకురావడానికి, మేము యీ బెంచెస్‌పై కూర్చోవలసిన అవసరం లేదు. మమ్మల్ని ఆ బెంచిలో కూర్చోపెట్టండి, మేము కేంద్ర ప్రభుత్వం వద్దకుపోయి డబ్బు తీసుకువస్తాము. ఒక్క మద్రాసు పట్టణానికి మంచినీళ్ల సరఫరా చెయ్యడానికి తమిళనాడు ప్రభుత్వం కొన్ని వందల కోట్ల రుపాయలు ఖర్చుపెట్టి నీటిని శ్రీశైలం నుంచి తరలించుకుపోతున్నది. ఇక్కడ కొట్లమంది ప్రజానీకం నీటికోసం ఆర్తనాదం చేస్తుంటే వారికి మంచినీరు అందించడానికి, కనీసం బోరెవెల్స్ వెయ్యడానికి కూడా సక్రమంగా డబ్బు మంజూరుచెయ్యడం లేదు. వెంటనే యుద్ధప్రాతిపదికపై మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవలసిందిగా నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

[6-13]

శ్రీ వి. రాంభూపాల చౌదరి (కర్నూలు) : అధ్యక్షా, మిత్రులు వైసూరారెడ్డి గారు చెప్పినట్లుగా, రాయలసీమలో వున్న పరిస్థితి ఒకసారి చూస్తే - అక్కడ వేసిన బోర్‌వెల్స్ డ్రైఅప్ కావడం, ఓపెన్‌వెల్స్ కూడా డ్రైఅప్ కావడం జరిగింది. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో పత్తికొండ, ఆలూరులాంటి మండలాలలో ప్రజలుముఖ్యంగా ఆగ్రికల్చర్ లేబర్ వైఐరింగ్ రాష్ట్రానికు, ప్రాంతాలకు మైగ్రేట్ అయిపోతున్నారు. పరిస్థితి అక్కడ ఇంత దారుణంగా వుంది కాబట్టి. ప్రభుత్వం 250 – 400 మంది జనాభాకు మించి వుంటేతప్ప బోర్‌వెల్ వెయ్యం అనే కనరల్ నార్మ్స్ ప్రక్కనపెట్టి స్పెషల్ యింపరెన్సు తీసుకుని ఎక్కువగా బోర్లు వెయ్యవలసి వుంది.

అధ్యక్షా, మీకు తెలుసు - 1982 వ సంవత్సరంలో విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మూడు నాలుగు మాసాలలో దాదాపు వెయిబోర్లు ఒక్క కడప జిల్లాలోనే వెయ్యడం జరిగింది. మీద్వారా వారిని అడుగుతున్నాను. యిప్పుడు యిచ్చిన మెమొరాండంలో కర్నూలుకు 474, చిత్తూరు 864, అనంతపురం 708, కడప 668 అని అన్నారు. ఈ రేషియోను యింకా పెంచవలసిన ఆవశ్యకమున్నదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల చౌదరి : అధ్యక్షా, నీటి సమస్యను తీర్చాలంటే బోర్ వెల్స్ కార్యక్రమం చేపట్టడంతోబాటు ఇంటిగ్రేటెడ్ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమును చేపట్టవలసిన అవసరం వుంది. ఒక రీసోర్స్ కృష్ణా వాటర్‌గాని ఏదో ఒక వాటర్ డైవర్ట్‌చేసి పైపుల ద్వారా పంపింగ్ చేయవలసిన అవసరం వుంది. గ్రౌండ్ వాటర్ టేబుల్ ప్రతి సంవత్సరం తగ్గిపోతున్నది. బోర్‌వెల్స్‌మీద ఆధారపడడం అంత సమంజసముగా ఉండదు నెదర్‌లాండ్ సహాయంగాని, వరల్డ్ బ్యాంక్ సహాయంద్వారాగాని ఇంటిగ్రేటెడ్ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమును పేక్‌అప్ చేయవలసి వుంది. కర్నూలు జిల్లాలో మద్దికర గ్రామం ఉంది. గ్రామం కంటె టౌన్ అని అనవచ్చు. 30 వేల జనాభా వుంది. ఎన్ని ప్రయత్నాలుచేసినా బోర్‌వెల్స్‌లో నీరులేదు. టాంకర్స్‌ద్వారా సప్లయి చేస్తే సరిపోవడం లేదు. ఈగ్రామాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటిసమస్యను తీర్చడానికి కృషి చేయాలి. పలసపోతున్న ప్రజలో కాన్సిడెన్స్‌క్రియట్‌చేసి రాయలసీమ ప్రజలకు వీటిని యిస్తామనే ధైర్యాన్ని కలుగజేయవలసిన అవసరం ఎంతైనావుంది దానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. ప్రతాపరెడ్డి (ఆళ్ళగడ్డ) : అధ్యక్షా, రాయలసీమ వాసులుగా ప్రతిసారి కరువు అని చెప్పుకోవడానికి ఒక విధంగా మేము సిగ్గు పడవలసివస్తున్నది. దాదాపు ప్రతి సంవత్సరం కూడా కరువుకు గురవుతున్న ప్రాంతం రాయలసీమ. శాశ్వత

కరువు నివారణ చేయవలసిన ప్రభుత్వం ఈప్రాంతాన్ని నిర్లక్ష్యము చేయడంలన బాధ కలుగుతోంది. ప్రకృతి కూడ మావట్ల నిరాదరణచూపింది. ప్రకృతి వైపరీత్యాలపు మీద ఏమీ చేయలేము దాని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గర్హించవలసివుంటుంది. ఇక్కడ ఇచ్చిన ఆ కొద్ది లక్షలో, వేలో, కోట్లో తెలియడం లేదు. దాని ఎన్నో కోట్లు యిస్తు న్నట్లుగా రన్పిస్తు ది. ఉదాహరణం గుర్తింపు యివ్వకపోవడం రాయలసీమవట్ల వివక్ష తున్న విధానమే తార్కాణం. ఎటువైపు చూసినా ట్టిపోయిన వాగులు, చెరువులు ఎన్నో వున్నాయి. అవన్నీ చూస్తూ వుండే పూర్వం ఆ ప్రాంతమంతా సుభిక్షంగా వుండేదని, వర్షాభావంతో వుండేది వాదని తెలుస్తుంది. నీరు పుష్కలంగా లభ్యమైనట్లు తెలుస్తుంది. ట్టిపోయిన వాగులు చూస్తే ఎడారివైపు ప్రయాణం చేస్తున్నామా అన్పిస్తు న్నది. రోజోయే రోజులలో ఎడారిగా మారే ప్రమాదం వుంది. ఎప్పటికప్పుడు ఈ అంకెలు పెరుగుతూ వుంటాయి యింకా గ్రామాలు నీటి ఎద్దడికి గురయ్యే ప్రమాదం వుంది కాని భగ్గే పరిస్థితి లేదు. ఈసారి 100 గ్రామాలు నీటి ఎద్దడికి గురవుతూవు-ే కనీసం ఈ సంవత్సరం 10 గ్రామాలు ఆ లిస్టునుంచి తగ్గించడానికి ప్రయత్నం జరిగే, మిగతా గ్రామాలను తాత్కాలిక వీర్యాటుజరిగితేనేచ్చే సంవత్సరం మరికొన్నిగ్రామాలను తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారనిపిస్తుంది. కొంతకాలానికి శాశ్వతంనుంచి దూరం చేసే పరిస్థితి వుంటుంది కాని శాశ్వత కరువు నివారణ చర్యలు తీసుకొనబడలేదని మనవి చేస్తున్నాను. దీనికి యిచ్చిన బోర్‌వెల్స్ సరిపోవు. జిల్లా ప్లానింగ్‌బోర్డులో కూర్చొని కలెక్టరుకు లిస్ట్ యిస్తే యింత లిస్ట్ యిస్తున్నారు, యిన్ని యిచ్చే పరిస్థితిలోనేము బ్లాక్‌కు 5, 10 యిచ్చే పరిస్థితి వుంది. అంతమాత్రం డబ్బు యిచ్చే పరిస్థితిపుందని చెబుతు న్నారు. కనీసం మంచినీటిని కూడా యిచ్చే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఆలోచన చేయ డం లేదంటే చాలా బాధాకరంగా వుంది. ప్రజలందరూ చాలా ఆందోళనతో వున్నారు ఇప్పుడే ఈ పరిస్థితి వుంటే రాబోయే ఎండాకాలములో ఘోరంగా వుండేటట్లు వుంది. శాశ్వత మంచినీటి పరిష్కారానికి కృష్ణానీటిని రాయలసీమకు మళ్ళించడం ఎంతైనా ఆవసరమనే దాన్నిగురించి ఆలోచించాలి. తప్పనిసరిగా ఇన్వెస్టిగేషన్ డిజర్వాయర్స్ కట్టాలి. కృష్ణనీటిని మళ్ళించే ఆలోచన చేయాలి. అప్పుడే శాశ్వత కరువు నివారణ అవుతుంది.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, ఒకదానికి ఈ సంవత్సరం మేము చాలా పుణ్యము చేసుకొన్నాం. ప్రతి సంవత్సరం నారి కరువులతో బాధ పడేవారము. కాని ఈ సంవత్సరం ఆ బాధ లేదు. వర్షాలు పడినప్పుడు కొన్ని కుంటలో వీరు విలాసం వల్ల అక్కడ నుంచి నీటిని తీసుకొని ప్రాణగడం జరుగుతూ వుండేది. ఈ సంవత్సరం అది కూడా పోయింది. ఇవాళ రాయలసీమతో ఆనంతపురం జిల్లాలో ఏ ఇంటిద్దగ్గర

చూసినా ప్రత్యేకంగా ఐండి పీపాతో ఉంటుంది. మిగతా చోట్ల పీపాలలో నిల్వ చేస్తే సారా రాని మేము నీటిని నిల్వ చేసుకొంటున్నాం. ఎక్కడైనా నీరు వచ్చే అవకాశం వుండే ఉప్పునీరు, త్రాగడానికి లేదు. 5, 6 వేల రూపాయలలో ఎద్దులబత తీసుకొంటే ఒక సంవత్సరం కూడా పనిచేయడంలేదు. ఈ నీరు ప్రాగడం వల్ల పనిచేయలేకపోతున్నాయి కబేళాలను తోలవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఈ పరిస్థితి ఉన్నప్పుడు రామారావుగారు "నేను రాయలసీమ దత్తపుత్రుణ్ణి అని చెబుతున్నారు. మహా వన్యాసారిస్తున్నారు. జబ్బలు చరుచుకుంటున్నారు. వారి మాటలుచూస్తే వారు కష్ట కాలంలో వున్నప్పుడు రాయలసీమవారు 16 మంది ప్రాణాలను పోగొట్టుకొన్నారు రాయలసీమ వాసులు ఏవిధంగా బాధపడుతున్నదీ చూసి చూడనట్లుగా హైదరాబాదులో ఉంటున్నారు తప్ప మానసంగతి ఆలోచన చేయడంలేదని మనవిచేస్తున్నాను.

11-00 A. M.

మద్రాసువారి ఉప్పు. పులుసు తిన్నారు కాబట్టి మదరాసు నగరానికి కాన్ని కోట్లు ఖర్చుపెట్టి మంచినీరు తీసుకువెడుతున్నారు. మా ప్రతినిధిగా వుంటూ, మాస్థల అధికారంలోకి వచ్చిన రామారావుగారు మా కడగండ్లుమాత్రం గమనించడంలేదు. ఇప్పటికైనా వారు రాయలసీమ ప్రజలకోసం, వారి కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన ప్రాంతం ప్రజలకోసం కృష్ణా జలాలు కానివ్వండి, తుంగభద్ర జలాలు కానివ్వండి, ఎక్కడ్నుంచి అయినాసరే, నెదర్లాండ్ నుండిగాని, వరల్డ్ బ్యాంక్ నుండిగాని, రాజీవ్‌గాంధి నుండికాని, విషమైత్తి అయినా సరే, జోలిపట్టి పాదయాత్ర చేసి అయినాసరే రాయలసీమ వారికి కనీసం త్రాగడానికి మంచినీరు ఇప్పించాలని మీ ద్వారా మంత్రిగారికి, మంత్రిగారి ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ రోజు నాలుగు అంగుళాల బోరింగ్ వేస్తున్నారు. అది వంద మూటయాభయి అడుగులకు మాత్రమే పోతున్నది. అలా కాకుండా 6, 8 అంగుళాల బోరింగు వేసి 400, 600 అడుగులవరకూ వెళ్ళి మెషినరిని తీసుకురావాలని, కోటి రూపాయలు కాకుండా 15, 20 కోట్లరూపాయలు కేటాయించి శాశ్వత కరువునుండి రక్షించలేక పోయినా శాశ్వతంగా మంచినీటి కరువు నుండి రక్షించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వాయని నరసింహారెడ్డి : అధ్యక్షా, మేము మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లోని రూరల్ ఏరియాలలో త్రాగునీటి సమస్య గురించి నోటీసు ఇస్తే మమ్మలను కూడా ఇందులో ఇంక్లూడ్ చేశారు. రాయలసీమ, తెలంగాణా వారం అందరం సోదరులమే. రెండు ప్రాంతాల వారం కరువుకు గురి అవుతున్నవారమే. మిత్రులు చెప్పినట్లు రాయలసీమ ఎప్పటికీ కరువు సీమగానే వుంటున్నది కనుక వర్షాలతో సంబంధం లేకుండా అక్కడ శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరించటానికి ఒక పథకం చేపట్టాలి. నెదర్లాండ్ మండి గాని, ప్రపంచ బ్యాంకునుండిగాని ఆర్థిక వనరులు సమీకరించి మంచి

నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. కరణం రామచంద్రరావుగారు మంచి మంత్రి. వారు డబ్బు విపరీతంగానైనా సమకూర్చి యుద్ధ ప్రాతిపదికపై నిధులు సేకరించి మంచి నీటి సౌకర్యం కలుగచేయాలనీ, అలా చేయకపోతే ప్రజలు క్షమించరని మనవి చేస్తున్నాను. కనుక ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, ఎక్కువ నిధులు సేకరించి అవసరమయిన చోట్లలో బోరింగులు వేసి అయినా త్రాగునీటి సౌకర్యం కలుగ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి : అధ్యక్షా, మిత్రులు రాయలసీమ కరువు ప్రాంతమని చెప్పారు. సంగంపు నీరు ఇచ్చే విషయం అట్లావుంచండి. కనీసం త్రాగడానికి మంచి నీరులేని దుస్థితిలో అక్కడి ప్రజలు వున్నారు. ముఖ్య మంత్రి గారు 40 సంవత్సరాలు మద్రాసులో వున్నారు. కనుక వారికి తెలుగుగంగ ద్వారా నీరు ఇచ్చి రుణం తీర్చుకొంటామని చెప్పారు. రాయలసీమ ప్రజలు వారిని గెలిపించారు, వారు ఆంధ్రదేశంలో వుట్టారు, పెరిగారు. రాయలసీమ ప్రజలు రెండుసార్లు గెలిపించారు. రాయలసీమ ప్రజలు వారు నటించిన సినిమాలు చూశారు. ముఖ్యమంత్రిగారు కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు కూడా. వీరి రుణం తీర్చుకోలేరా అని అడుగుతున్నాను. రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో పెద్దప్రాజెక్టులు లేవు, కాలువలు లేవు. అక్కడ త్రాగడానికి మంచినీరు లేక ప్రజలు నానా బాధలు పడుతున్నారు. బోరింగ్స్, రిగ్స్ వేసినా ప్రయోజనంలేని గ్రామాలు వున్నాయి. మైళ్ళ కొలది దూరం నడచి వెళ్ళి నీరు తెచ్చుకుంటున్నారు. మద్రాసు రాజధానిలో మంచినీటి కరువు వచ్చినప్పుడు యుద్ధప్రాతిపదికపై బోరింగులు వేశారు. ఇక్కడ రిస్ట్రిక్షన్ పెట్టారు. 200 జనాభా వుండాలని రిస్ట్రిక్షన్ పెట్టారు. తక్కువ వుంటే వారికి మంచినీరు లక్ష్యపరచదా అని అడుగుతున్నాను. జిల్లా ప్లానింగ్ బోర్డులో మేము ఆడిగినప్పుడు సైక్ ఈజ్ ఎమిటెక్ అన్నారు. ఒకటి రెండు కోట్లతో మంచినీటి సమస్య పరిష్కారం కాదు కనుక ఎక్కువ డబ్బు కేటాయించాలని, వున్న రిస్ట్రిక్షన్స్ తొలగించి ప్రతి వారికి మంచినీరు సప్లయి చేయటానికి యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వానికి ఒక సూచన చేయాలనుకుంటున్నాను. మంచినీటి సమస్యను రెండు విధాలుగా చూడాలి. మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ సంవత్సరము రాష్ట్రములో వర్షాలు లేనందువల్ల చాలా తీవ్రమైన సమస్య ఏర్పడింది. దానిని వెంటనే పరిష్కారం చేసే విధానం ఒకటి. అయితే యీ సంవత్సరమే మొత్తం సాల్వ్ అవుతుందని అనిపించడం లేదు. పర్మనెంటు మినేన్‌గా మంచినీటి సమస్య తయారు అయింది. ప్రతి సంవత్సరము వర్షాలు తగ్గిపోయి భూమిలో వున్న సబ్‌సాయిల్ వాటర్ దినదినం కిందికి పోతున్నది. తమిళనాడులో ఉత్తర ప్రదేశ్‌లో వాటర్ బోర్డ్సును వేశారు. రూరల్ ఏరియాస్‌కు గాని సిటీస్‌కుగాని వరల్డ్ బ్యాంకునుండి లోన్ తెచ్చుకోవాలంటే మనము వాటరు బోర్డ్సును వేస్తే తప్ప సాధ్యపడదు. ఇలాంటి బోర్డ్సు వేస్తే తప్ప వరల్డ్ బ్యాంకు ఫైనాన్షియల్ ఏడ్ యివ్వదు. ఉత్తర ప్రదేశ్‌వారు తెచ్చు

మన్నాడు, తమిళనాడువారు కోట్ల రూపాయలు లోన్ రూపంలో అసిస్టెన్స్ రూపంలో తెచ్చుకున్నారు. రాయలసీమలో గాని తెలంగాణాలోగాని రూరల్ ఏరియాస్‌లో రెమ్యూనరేటివ్ అవుతుందా లేదా అనేది వరల్డ్ బ్యాంకు వారు చూస్తారు. హైదరాబాదులో రెమ్యూనరేటివ్ కాచ్చు, కాపలసిటువంటి ఆదాయం వస్తుంది. పెద్ద పెద్ద టౌన్స్‌లో వస్తుంది. రూరల్ ఏరియాస్‌లో రెమ్యూనరేటివ్ కానప్పుడు ప్రభుత్వం భరించబడి వుంటుందని. బాధ్యత తీసుకుంటుందని జామీన్ యిస్తే సరిపోతుంది. హైదరాబాదుసిటికి రాష్ట్రములో వుండే పెద్ద పెద్ద టౌన్స్‌లో నీటి సరఫరాకు, అలాగే రాయలసీమ తెలంగాణా ప్రాంతాలలోని రూరల్ ఏరియాస్ కొరకు అటువంటి బోర్డ్స్‌ను వేసి వరల్డ్ బ్యాంకుపు ప్రభుత్వం జామీన్ యిచ్చి యీ పథకము చేపడితే గాని యీ సమస్య సాల్వ్‌కాదు. రెండు మూడు నెలలు యీ సమస్య వుంటుంది. ట్యాంకర్స్, లారీల ద్వారా నీరు సప్లయి చేస్తే సాల్వ్ అయిపోతుంది తరువాత పరిచిపోచాము అనుకుంటే యీ సమస్యపు పరిష్కారం లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంటుంది. కాబట్టి ఒక ప్రణాళిక ప్రకారం ప్రభుత్వము దీనిని సాల్వ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వరణం రామచంద్రరావు : అధ్యక్షా, ర్నాల్‌లో నిరంతరంగా వీస్తుదు తున్న అనావృష్టి పరిస్థితులవల్ల భూగర్భ జలాలు పట్టం తగ్గిపోయి రాయలసీమ ప్రాంతంలో కొన్ని గొట్టపు బావులు ఎండిపోయాయి విషయం నిజమే. వాటిస్థానంలో కొత్త గొట్టపు బావులు వేయవలసిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. కొత్తగా వేస్తున్న గొట్టపు బావులను శాశ్వత వర్యగా భాగా లోతుపు అనగా 150 అడుగులనుండి 200 అడుగుల లోతుపు లేదా డెవలప్‌మెంట్ రాయి తగిలే వరకు త్రవ్వవలసిందిగా కూడా ఆదేశాలు జారీ అయ్యాయి,

2. కొత్త గొట్టపు బావుల త్రవ్వకంలోపాటు రక్షిత నీటి సరఫరా పథకాల అభివృద్ధి / సిన్దరణ / పునరుద్ధరణపు. మంచినీటి రవాణా మొదలైన వాటికి గాను గ్రాంట్లను విడుదల చేయడం జరిగింది.

3 1985-86 సంవత్సరంలో గ్రామీణ నీటి సరఫరా అనావృష్టి సహాయం క్రింద సాధించిన భౌతిక, ఆర్థిక విజయాలను తెలిపే వివరణను సభాసమక్షంలో ఉంచడం జరిగింది. ఈవివరణలో రాయలసీమ జిల్లాల్లోవేసిన గొట్టపు బావులసంఖ్యను అభివృద్ధి కోసం చేపట్టిన పథకాల వివరాలు తెలియజేయడమయింది.

4. చేతి పంపులకు అవసరమయిన చిన్న, పెద్ద మరమ్మత్తులను చేపట్టడానికి చేతివంపులు పని చేసే స్థితిలో ఉండేలా చూడడానికి 1-11-85 నుండి 30-11-85 వరకు ఒక ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. రాయలసీమ ప్రాంతాలలోని నాలుగు జిల్లాలకు సంబంధించిన ఈ కార్యక్రమం వివరాలను కూడా సభా సమక్షంలో ఉంచడం జరిగింది.

5. అంతే కాకుండా మార్చి ఆఖరు వారంలోను, ఏప్రిల్ మొదటి వారంలోను మంచినీటి సమస్యను గురించి జిల్లా వారిగా కానన సభ్యులతోను, సంబంధిత అధికారుల తోను చర్చిస్తానని కూడా గౌరవనీయ సభ్యులకు తెలియ జేస్తున్నాను. మంచి నీటి సమస్యను తీర్చడానికి ప్రభుత్వం కాయశక్తులా కృషి చేస్తుంది.

STATEMENT SHOWING THE PHYSICAL & FINANCIAL ACHIEVEMENTS UNDER R. W. S. DROUGHT DURING 85-86,

S. No.	Name of the District.	Transportation of water	Improvements to Drinking water tanks.	Aug/Extn/ Restoration of PWS etc.	Drilling of new bores, repairs to HPS etc.	Total	Expenditure incurred	Bores drilled under drought	No. of schemes taken Augumentation / extension
1	2	3	4	5	6	7	8	9	10
1.	Cuddapah	4 380	6 934	9.245	74 686	95.245	83 686	256	. .
2.	Ananthapur	7.423	13.174	17.565	150 414	188.162	140.414	517	
3.	Cnittoor	5.056	8.321	11.094	78.178	102.649	68.425	470	. ..
4.	Kurnool	3.142	4.391	5.855	47.476	61.864	49.477	382	2

Total Bores drilled from 1 . 4 . 85 to 31 . 1 . 1986.

	Under Normal Programme	Under drought	Total
Cuddapah	410	256	666
Ananthapur	186	517	703
Chittor	394	470	864
Kurnool	92	382	474
Total	1082	1625	2707

BOREWELL CRASH PROGRAMME CONDUCTED FROM 1.11.1985 to 30.11.85.

S.No.	Name of the District	Total No. of Bore wells	No. of HP's found in working condition during crash programme	Repairs attended during crash programme		No of H. P.s could not be repaired.		No. of Bores for which HPs to be fixed
				Major	Minor	Require flushing	Proposed for condemnation	
1.	Cuddapah	10271	9194	503	393	29	865	Nil
2.	Ananthapur	10917	8525	743	200	96	789	68
3.	Chittor	9761	9485	-	-	-	-	Nil
4.	Kurnool	7097	5882	130	298	-	778	Nil

re. Shortage of Drinking water in Rayalaseema area

శ్రీ యం. చాగారెడ్డి :- పర్మనెంటు సొల్యూషను కొరకు వాటర్ బోర్డును వేసి వరల్డ్ బ్యాంకు ఏడ్ పొందాలని చెప్పాను. మొత్తం రాష్ట్రములోనే రూరల్ ఏరియాస్‌కు సిటి, టౌన్స్‌కు వాటర్ బోర్డును వేస్తారా అటువంటి ఆలోచన ప్రభుత్వానికి వుందా

శ్రీ కరణం రామచంద్రరావు :- శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరించాలనే కృత నిశ్చయములో యిదివరకు ఐదెంటిపై చేసిన ఫస్టు, సెకండ్ లిస్టుతో గాకుండా థర్డ్ లిస్టును కూడ శాస్త్రీయంగా తయారు చేయడం జరిగింది. దానిలో దాదాపు 14 వేల హ్యాబిటేట్స్, రెవిన్యూ గ్రామాలను ఐదెంటిపై చేయడం జరిగింది. వాటి అస్టిమేటికి 202 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. దానికి కావలసిన నిధులు సమీకరించుటకు, కేంద్ర ప్రభుత్వం నుండి కూడ బైలేటరల్ ఎసిస్టెన్సును తీసుకుంటూ వీలయిన ప్రణాళిక ఆఖరువరకు శాశ్వత ప్రాతిపదికపై రాష్ట్ర వ్యాపితంగా యీ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయడానికి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. చాగారెడ్డిగారు చేసిన సూచన వాటరు బోర్డు వేయాలనేది ప్రభుత్వ పరిశీలనలో వుంది. దానిని పరిశీలించి యితోధికంగా వరల్డ్ బ్యాంకు నుండి డబ్బును రాబట్టడానికి ఆ కార్యక్రమం చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తుంది. అంతేగాకుండా జిల్లావారీగా యీ కార్యక్రమాలను చర్చించి – పిడబ్ల్యూ ఎస్ స్కీమ్స్ విషయంలో, అసరమైన బోర్స్ విషయంలో, ట్రాన్స్‌పోర్టేషను విషయంలో జిల్లావారీగా పరిస్థితులను సమీక్షించి – ప్రభుత్వ పరముగా చర్యలు తీసుకోవాలనే కృతనిశ్చయముతో వున్నాము. ఈ నెలాఖరులో గాని ఏప్రిల్ మొదట వారములోగాని అందరు శాసనసభ్యులమ పిలిచి సంబంధిత అధికారులతో కూర్చోబెట్టి జిల్లావారీగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. ఎప్పటికప్పుడు ఆ ప్రమత్తంగా వుండి పరిస్థితులను తెలుసుకొని అన్ని జిల్లాల్లో మంచి నీటికి యిబ్బంది లేకుండా అన్నిచర్యలు తీసుకొని కాంప్రహెన్సివ్ స్కీం ద్వారా శాశ్వత పరిష్కారం కొరకు పథకం సిద్ధము చేసి ఆర్థిక వనరులను సమీకరించుకొని యుద్ధ ప్రాతిపదిక మీద వెంటనే చర్యలు తీసుకోవాలనే కృతనిశ్చయముతో కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. బోర్డు విషయములో ప్రభుత్వం తుణ్ణంగా పరిశీలించి దానివల్ల లాభం కలుగుతుందనే ఆలోచన వచ్చినప్పుడు ఆ ఆలోచనను కూడ పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- మంత్రిగారు వీదేదో చెప్పారు, మహోపన్యాసం యిచ్చారు. కాని అడిగిన దానికి ఒక్క సమాధానం లేదు, స్పెసిఫిక్‌గా చెప్పండి. ఎంత డబ్బును యీ సంవత్సరం జిల్లా వారీగా యీ నాలుగు జిల్లాలకు యిచ్చారు చెడిపోయిన వాటి స్థానములో డ్రైఅయిన వాటి స్థానములో తిరిగి బోర్స్‌వేస్తామన్నారు. అదికాదు మాకు కావలసింది – వంద మందికి, 150 మందికి ఒకబోర్ వేసే ప్రతిపాదన

వుందా? 200 అడుగుల లోతు కాదు. రాయలసీమలో 200 అడుగులు వేస్తే మా కన్నీరు మీ కన్నీరు తప్ప నీరు వచ్చే పరిస్థితి లేదు. 200 నుండి 500అడుగుల వరకు వేయడానికి కావలసిన మెషనరీ మీ దగ్గర వుందా లేకపోతే తెప్పిస్తారా? మినీ వాటర్ స్కీమ్సుకు పి డబ్ల్యూ ఎస్. స్కీమ్సుకు ఎంత డబ్బు సెంట్రల్ గవర్నమెంటు యిస్తున్నది? మొత్తం సెంట్రల్ గవర్నమెంటే యిస్తున్నదా లేకపోతే అందులో స్టేటు గవర్నమెంటుది ఏమైనా వుందా? స్టేటు గవర్నమెంటుది కొద్దిగా వుంటే సెంట్రల్ గవర్నమెంటు యిస్తున్నప్పుడు ఆ స్కీమ్సు అన్ని పూర్తి చేయడానికి ఎంతకాలము పడుతుంది ఒక్కొక్క జిల్లాలో? డబ్బుకు ఎంతో కొరత లేదని మంత్రిగారు చెబుతున్నారు, యిక్కడ. కాని జిల్లా ప్లానింగు బోర్డులో కూర్చున్నప్పుడు కలక్టరు గారు కొసరి కొసరి 10 బోర్స్ అడిగితే ఒక్క బోర్ కూడ యివ్వడం లేదు. ఆ రకంగా గానుడా యం ఎల్ ఏ. లు ఎన్ని బోర్స్ వేయుమని చెబితే అన్ని వేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :- 1986-87 వ సంవత్సరములో మంచినీటి సమస్య పరిష్కారం కొరకు మొత్తం బడ్జెటులో దాదాపు రు. 44 కోట్లు కేటాయించడం జరిగింది. దానిలో స్టేటు గవర్నమెంట్ రు. 17 కోట్ల పైచిలుకు యిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్ డబ్లు ఎస్, మినీ వాటర్ స్కీమ్స్, పి డబ్ల్యూ ఎస్. స్కీమ్సుంకు రు. 17 కోట్ల అంచనా సూచన ప్రాయంగా తెలపడం జరిగింది. వైలేటరల్ ఎసిస్టెన్స్ ద్వారా 22 కోట్లకు నాలుగు పథకాలకు నెదర్లాండ్సు ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అందులో ఒక స్కీముకు క్లియరెన్సు వచ్చింది. మిగతావాటి విషయములో అధికారులు ఢిల్లీకిపోయి చర్చిస్తున్నారు. దాదాపు రు. 41 కోట్లు అంచనాగా పెట్టుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు సూచించినట్లుగా రాష్ట్రప్రభుత్వం ఏ ఖర్చు పెట్టడం లేదనేది న్యాయం కాదు. దాదాపు రు. 20 కోట్లు మంచినీటి పనరుల కార్యక్రమానికి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కేంద్రప్రభుత్వం ద్వారా రు. 17 కోట్లు వస్తాయని సూచనప్రాయంగా తెలిసింది. ఇంకా నిధులు పెంచుకోవడానికి పని చేస్తున్నాము. అయితే పి డబ్లు ఎస్. స్కీమ్సు కొన్నిప్రదేశాలలో జాప్యం జరుగుతుందనేది ప్రభుత్వం గమనించి త్వరగా కార్యక్రమాలు చేయాలనుకుంటున్నది. ఆ జాప్యానికి కారణం రేట్సు తక్కువ వున్నాయని కాంట్రాక్టర్సు ముందుకు రాకపోవడం, ఒకటి, స్కిల్డ్ లేబరు దొరకకపోవడం మరొకటి. బడ్జెటు చర్చపైన నేను సవివరముగా చెప్పడం జరిగింది. ఎస్టిమేటు రేట్స్‌ను 25 పర్సంటు పెంచడానికి ఎస్.ఇ కి అధికారం యివ్వడం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ సాంక్షనింగ్ పవర్ టు ఎస్.ఇ. రు. 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగింది. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను వామిషేషన్‌పైన ఇవ్వడానికి అధికారం ఇవ్వడం జరిగింది.

కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే 40 పర్సంటు పెంచడానికి సి. ఇ. కి అధికారం ఇవ్వడం జరిగింది. ఈ విధంగా సత్వరచర్యలు తీసుకొని ప్రభుత్వం కార్యక్రమాలను చేస్తున్నది.

మంచినీటి సమస్యకు యుద్ధ ప్రాతిపదికమీద కార్యక్రమాలు తీసుకొని పూర్తి చేయాలని ఈ ప్రభుత్వం లక్ష్యం. కనుకనే జిల్లాలవారిగా ఏర్పాటు చేసిన – శాసన సభ్యులతో, అధికారులతో – సమావేశాలలో ఆయా జిల్లాలలోని స్కీములు అలస్యానికి కారణాలేమిటి, అవి సత్వరం జరగడానికి మార్గం ఏమిటనే విషయం చర్చించి ఒక నిర్ణీత కాలంలో పూర్తి కావడానికి ప్రాతిపదిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దానికనుగుణంగా అవసరమైన బోరులకోసం ఈ డబ్బులోనుంచి ఎంత కేటాయించాలనే విషయం ఆలోచన చేసుకొని వేసవి కాలంలో తక్షణం చర్య తీసుకొనడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. ఇప్పుడున్నటువంటి నిధులతోబాటు కరువునిధుల ఎస్సి ఇచ్చినా అన్నీ బోరువెల్లు వేయడానికి ఉపయోగిస్తున్నాము. నార్మల్ ఫండ్సులో ఎమ్ఫోర్సు పరకు బోరువెల్లు వేయడానికి ఉపయోగిస్తున్నాము. పి డబ్ల్యు ఎస్ స్కీమ్ను తీసుకొనడానికి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొంటున్నాము, రిజియన్‌వారిగా, జిల్లాల వారీగా ఒకసారి రెవ్యూ చేయడం జరిగింది. ఆ రెవ్యూలో మంచినీటి పనులకు సంబంధించినంతవరకు డబ్బు కొరత లేకుండా ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. జిల్లాలలో డబ్బు ఉంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : గడచిన 8 డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు బోర్డు సమావేశాలలో బోరులకు డబ్బు రావాలని అంటే లేదు, లేదు అని చెబుతున్నారు. కావాలని అంటే మినిస్టరు శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డిగారిని అడగండి. మాసమస్యను తీర్చడానికి ఏమి చేస్తారో చెప్పండి. ఉపన్యాసములతో లాభం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టరు డెప్యూటి స్పీకరు : రాజశేఖరరెడ్డిగారూ–మీరు సిగ్నెటరికాదు. సిగ్నెటరీస్ కానివారు మాట్లాడద్దు. 304 నిబంధన క్రింద ఇచ్చిన ఈ నోటీసుపైన ఇప్పటికే అరగంటపైన సమయం అయింది. మినిస్టరు గారియొక్క స్టేట్‌మెంటు పూర్తి అయిన తరువాత సిగ్నెటరీస్ క్లారిఫికేషన్స్ అడుగవచ్చును. రాజశేఖరరెడ్డిగారు సిగ్నెటరీకాదు కనుక వారు మాట్లాడడానికి నేను ఎలాచేయను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్. వెంగారెడ్డి : మంచినీటికి ఎంతడబ్బు కేటాయిస్తున్నారు? ఇంతవరకు జిల్లాలవారీగా ఎంతడబ్బు ఇచ్చారు? కడప, చిత్తూరు జిల్లాలలో 8 మీటింగులు

జరిగాయి. ఆక్కడ ఎంతడబ్బు కేటాయించారు?

శ్రీ కరణం రామచంద్రరావు : జిల్లాలవారిగా 1985-86వ సంవత్సరంలో వివిధ పద్దులక్రింద ఇచ్చిన డబ్బు వివరాలుగల స్టేట్‌మెంటు సభలో ఉంచడం జరిగింది కనుక చెప్పలేదు. కడప జిల్లాలో ట్రాన్స్‌పోర్టేషను ఆఫ్ వాటరు, ఇంప్రూమెంట్సు టు డ్రింకింగు వాటర్ ట్యాంక్సుకు, రెస్టారేషన్ ఆఫ్ పి డబ్లు ఎస్ మొదలగు వాటికి, డ్రిల్లింగు ఆఫ్ న్యూ బోర్సు, రిపేర్సు టు హెచ్‌పిఎస్ మొదలగు వాటికి కలిపి మొత్తం రు. 95.245 లక్షలు ఇవ్వడం జరిగింది. దానిలో రు. 88.686 లక్షలు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. దానిలో ఇంకా బ్యాలెన్సు ఉంది. ఆదేవిధంగా అనంతపురం జిల్లాకు రు. 188.162 లక్షలు ఇస్తే సు. 10.414 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఆక్కడ ఇంకా బ్యాలెన్సు ఉంది. చిత్తూరు జిల్లాకు రు. 102.649 లక్షలు ఇవ్వగా 88.425 లక్షలు ఖర్చుచేయడం జరిగింది. ఆక్కడ ఇంకా బ్యాలెన్సు ఉంది కర్నూలు జిల్లాకు రు. 61.864 లక్షలు ఇవ్వగా దానిలో రు. 49.477 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఆక్కడ ఇంకా బ్యాలెన్సు ఉంది కనుక ఆజిల్లాలలో డబ్బులేదని అనడం సరైనది కాదని ఈ స్టేట్‌మెంటు బుజువు చేస్తున్నది. 1986-87 వ 45 కోట్లు కేటాయించాము. దానిని జిల్లాలవారిగా ఖర్చు చేయడానికి శాసనసభ్యుల సంహాయం తీసుకొనడానికి జిల్లాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసాము.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- మంత్రిగారి స్టేట్‌మెంటులో నిజం లేదు. ఆ స్టేట్‌మెంటు తప్పు.

మిస్టరు డెప్యూటీ స్పీకరు : మంత్రిగారు ఆథారిటేటివ్‌గా స్టేట్‌మెంటు ఇచ్చారు. ఇచ్చిన తరువాత అది తప్పు అంటే ఎలాగ?

(ఇంటర్‌ప్షన్సు)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : మేము మంచినీళ్ళు లేక చస్తున్నాము.

(ఇంటర్‌ప్షన్సు)

(ఈ దశలో శ్రీ ఎమ్. వి. మైసూరారెడ్డి, శ్రీ వై. ఎన్. రాజశేఖరరెడ్డి, మరికొంతమంది కాంగ్రెస్ సభ్యులు స్పీకరు ముందున్న వెల్‌లోనికి ప్రవేశించిరి)

మిస్టరు డెప్యూటీ స్పీకరు : పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు స్టేట్‌మెంటు చేసిన తరువాత ఆ విధంగా చేయడం పంచిది కాదు.

ఇప్పుడు కార్ ఎక్సెస్ తీసుకుంటాము .....

(అంతరాయం)

ఎంత డబ్బు ఎలాట్ అయింది వివరాలు కూడా ఇచ్చారు ...

11-30 A. M.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : సమాధానం ఇస్తుంటే – ఉరికే వెళ్ళి పోవడం కాదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : మంత్రి మంచినీటిసమస్య గురించి రాయలసీమకు గత సంవత్సరం, ఈ ఆర్థిక సంవత్సరంలో ఎంత డబ్బు కేటాయించారో స్టేట్‌మెంట్ ఇచ్చారు. అలాగే 31-1-1986 వరకు ఈ నాలుగు జిల్లాలలో మొత్తం ఎన్ని బోర్లు వేశారో అంకెలు యిచ్చారు. కడప జిల్లాలో 666 అనంతపూర్ జిల్లాలో 703 చిత్తూరు జిల్లాలో 864 కర్నూలు జిల్లాలో 474 బోర్లు వేశారంటే – వాటిని ఆపాస్ వాలనీ ఆ ప్లానింగ్ బోర్డు మీటింగులలో వచ్చిన విషయం కూడా మంత్రి రాజగోపాలరెడ్డి గారికి తెలుసు. గౌరవ సభ్యులు అవి తప్పు అని చెపుతున్నారు. నిజంగా అన్నిబోర్లు వేశారా, అవి పని చేస్తున్నాయా, వైల్ అయ్యాయా – ఆ సమాచారం ఎమ్మార్వో ఉంటే వారు కూడా సప్లిమెంట్ చేయవచ్చుకదా.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : ఇచ్చిన డబ్బు అయిపోయింది - అవి చాలలేదు అదే మాట ఉంది.

(అంతరాయం)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఏ జిల్లాలో ఎన్ని బోర్లు వేశారో చెప్పండి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : ఈ శాసనసభలో ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ చెప్పికుండుల్లి సమస్య తీరేది కాదు. గౌరవ సభ్యులు సమస్య పరిష్కారం కాలేదని చెపుతున్నారు. నేను కూడా జిల్లా ప్లానింగ్ బోర్డులో సభ్యుణ్ణి. అక్కడఉన్న పరిస్థితులను ఒట్టిమాస్తే- సమితీకి ఏ నాలుగైదు బోర్లో వస్తున్నాయి అంటే అక్కడ ఉన్న మంత్రిగానీ కలెక్టరు గానీ ఎంతబాధపడుతున్నారో – రాయలసీమ సభ్యులు ఆగ్రహం తెలిపితే అందులో వాస్తవం ఉంది. ఇంకా వేరే ఎందులోనుంచి అయినా ఇస్తామనని చెప్పాలి. ఇంకా డబ్బు కేటాయించాలని సభ్యులు కోరడం – ఇంత సరిపోదు. పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి అని చెప్పినప్పుడు ఆ పరిస్థితిని తట్టుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కేవలం ఇంత డబ్బు కేటాయించాము అంటే సరిపోదు. అక్కడ జిల్లా ప్లానింగ్ బోర్డులో ఎక్కడెక్కడ బోర్లు వేశారో చూపిస్తున్నారు. కానీ అవి వైయల్ అయ్యాయా,

పనిచేస్తున్నాయా, నీళ్ళు పడ్డాయా పడలేదా, ప్రజలకు ఉపయోగ పడుతున్నాయా లేదా అనేది చూసి చెప్పాలి కదా. మొత్తం బోర్లు లెక్క తీసుకుని, ఇన్ని బోర్లు వేశాముఅనే ధోరణిలో కాకుండా ఈ సమస్య పరిష్కారం చేయడానికి ఏమి చేయాలి, ఎలా చేయాలి అనే దోరణిలో ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) : అంకెలు తప్పు అయితే పిర్రివిరిజి మోషన్ పెట్టవచ్చు కదా?

(ఇంటరప్షన్స్)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఇప్పుడు తెలుగుదేశంలో ఉన్న వారికి గాని వారి బాబులకు గానీ అధికారం లేదు 35 ఏళ్ళు కాంగ్రెసు ప్రభుత్వం ఏమి చేసిందని మాట్లాడటానికి. తెలుగుదేశంలో ఉన్నవారు చాలామంది ఇదివరకు కాంగ్రెసువారేకదా?

శ్రీ ఎమ్. భాగారెడ్డి : 35 ఏళ్ల సమస్యాదు—ఇది అసందర్భంగా మాట్లాడటం అవుతుంది — ఈ సంవత్సరం ఉన్న పరిస్థితులనుబట్టి చూసి ...

(ఇంటరప్షన్స్)

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ : ఇంతమంది ఒకేసారి మాట్లాడితే ఎలావి వినాలి? ఒక్కరు మాట్లాడండి — వినగలుగుతాను — పదిమంది ఒకేసారి మాట్లాడితే ఎలా?

శ్రీ నాయని నరసింహారెడ్డి : వారి సంతకాలు లేవు — వారు మాట్లాడటానికి వీలులేదు.

MR. SPEAKER : Unless there is complete silence, the proceedings of the House cannot go on smoothly. I request the Members to observe decorum.

(ఇంటరప్షన్స్)

నేను చెప్పేది ఒకే సైడ్ వారికికాదు - అంచరూ సైలెన్స్ మెయిన్‌టైన్ చేయాలి.

శ్రీ ఎం. భాగారెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో యీసంవత్సరం అనుకోకుండా అసాధారణ పరిస్థితులు యేర్పడినాయి. గత 30, 40 సంవత్సరముల నుండి నేను చూసినంతవరకు నీటి ఎద్దడి, యింత అధ్వాన్న పరిస్థితులు యెప్పుడూ రాలేదు. కాని

దీనిని ఎదుర్కోవలసిన పరిస్థితి వచ్చింది. దీని కొరకు చాలా సభ్యులు రహ నిజాయితీ వర్గములు పోయినప్పుడు అక్కడ ప్రజల పక్షాన్ని తట్టుకోవలసి ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ : ఇంతమంది ఒకేసారి మాట్లాడితే నేను యేమీ వినలేను.

SRI M. BAGA REDDY : What is the wrong I said.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. చంద్రశేఖర్ : మంత్రిగారు విషయాలు చెప్పినారు. మంత్రిగారు విషయాలు చెప్పిన తర్వాత ఆ విషయాలు తప్పు అనుకుంటే .....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. బాగారెడ్డి : ముఖ్యమైన ఉద్దేశ్యం యేమిటంటే యీపరిస్థితిని మనము వచ్చే 8 నెలల్లో యెట్లా తట్టుకుంటాము, ఈ గడ్డు పరిస్థితిని దాటడానికి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి యెక్కువ డబ్బు కేటాయించి, యే జిల్లాకు యెంత ఎలాట్ చేయ బోతున్నారో చెప్పండి.

శ్రీ ఎం. ఈరన్న (ఆలూరు) : అధ్యక్షా, నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీకుకూడా అవకాశం ఇస్తుంది. సభనక్రమంగా నడవాలంటే నేను చెప్పింది కూడా వినండి.

గౌరవసభ్యుడు : పాయింట్ ఆఫ్ ఆర్డరు సార్...

శ్రీ నాయని నర్సింహారెడ్డి : ఎవరయితే 304 మీద సంతకం పెట్టినారో వారికే మాట్లాడటానికి అవకాశం యివ్వాండి.

మిస్టర్ స్పీకర్ : వారినే ఎలా చెస్తున్నాను. వేరే వారిని ఎలా చేయడంలేదు. పాయింట్ ఆఫ్ ఆర్డరు అన్నారు. ఆది వినాలి కదా.

(ఇంటరప్షన్)

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, వారు యిప్పుడు యే రూలుమీద పాయింట్

ఆఫ్ ఆర్డరు లేనెత్తినారో క్లారిఫై చేయండి. తమరు ప్రెబరీ బై చెప్పారు పాయింట్ ఆఫ్ ఆర్డరు లేనెత్తి రప్పుడు చూస్తే యిస్తున్నారు. తమరు అదే ప్రతిపక్షాలు, మిత్ర పక్షాలు పాయింట్ ఆర్డరు లేవనెత్తిరే యే రూలు మీద పాయింట్ ఆఫ్ ఆర్డరు లేనెత్తి నారని అడుగుతారు. వాడు ఏ రూలు ప్రకారం పాయింట్ ఆర్డరు లేవనెత్తినారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : నేను అడుగుతున్నాను. మీరు నాకు చెప్పవలసిన అవసరం లేదు. ఏ రూలు ప్రకారం పాయింట్ ఆర్డరు లేనెత్తినారని వారిని నేను అడగకముందే మీరు నాకు పాఠాలుచెబితే యట్లా. I am well-versed. You need not tell me.

(యింటరప్షన్స్)

డా. ఎం. వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం) : అధ్యక్షా, యీ సభలో ప్రతిసారీ కొంతమంది సభ్యులు లేచి వైల్ప్ పై తిరగబడుచున్నారు. వారి స్థానాలనుంచి ముందుకు నడచి వచ్చి అసీసీస్ బ్రెండ్స్‌లో ఆరుస్తూ ఆకసరంగా గందరగోళం క్రియేట్ చేస్తున్నారు. అటుపంటి పరిస్థితిని నివారించడానికి పార్లమెంటులో కూడా మార్షల్‌ను పంపి వారి విధులను గుర్తు చేస్తున్నారు. తమరు కూడా ఆ విధంగా చేయకపోతే యే పని చేయలేము.

MR. SPEAKER : I will look into it.

(శాసన సభ్యులు డా. ఎం.వి. వైసూరారెడ్డిగారు తమ సీటు మీద లేచి నిలబడినారు)

డా. ఎం. వి. కృష్ణారావు : అధ్యక్షా, తమరు అటువైపు చూడండి ...

(కొంతమంది తెలుగుదేశం సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు.)

(యింటరప్షన్స్)

శ్రీ కరణం రామచంద్రరావు : ఈ ప్రకృతి వైపరీత్యాలల్లో యేర్పడిన పరిస్థితిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని యీ సంవత్సరం కేటాయించిన నిధులను కాని, సాధించిన ఫిజికల్ ఎచీవ్‌మెంట్స్ కాని సభా సమక్షంలో ఉంచడం జరిగింది. అయితే గౌరవ సభ్యులందరికి తెలుసు. అదేమిటుందే యిచ్చిన మొత్తం డబ్బు అంతా బోర్ వెల్స్‌కే పరిపోదు అని. పి.డబ్ల్యు.డి. స్కీమ్స్‌కు కాని, బోర్‌వెల్స్‌కు కాని వీటన్నిటికి కేటాయించిన నిధులను తిల్లా వారీగా చెప్పడం జరిగింది. అందువల్ల యీ సంవత్సరం

అనావృష్టి పరిస్థితులవల్ల యేర్పడిన కరువును దృష్టిలో పెట్టుకొని యీ జిల్లాల్లో బోర్ వెల్స్‌కు, పి.డబ్ల్యు.డి. స్కీమ్స్‌కు యింత ప్రాధాన్యం యివ్వారి, వీటికి యింత డబ్బు అవసరం ఉంటుంది అన్నది సభ్యులతో మాట్లాడాలనే ఉద్దేశ్యంతోనే దీనికి తగినవిధంగా యుద్ధ ప్రాతిపదికమీద ఒక కార్యక్రమాన్ని చేసుకొని, అన్ని జిల్లాల్లో యీ రాబోవు వేసవిలో యీ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికమీద కృషి చేయాలనే ఉద్దేశ్యంతోనే గౌరవ సభ్యులయొక్క సలహాలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతోనే జిల్లావారీగా సమావేశాలు యేర్పాటు చేసినాము. అవసరం అనుకుంటే యీ సంవత్సరం బడ్జెటులో కేటాయించిన నిధులు ఉండనే ఉన్నాయి. అవి కాకుండా ఇంకా నిధులు సమకూర్చుకోవడం కాని తక్షణ అవసరాలు ఉన్నాయి అనుకుంటే పి.డబ్ల్యు.డి. స్కీమ్స్ నుంచి 4వ వంతు కాకుండా యింకా యెక్కువ పెద్ద ఎత్తున డ్రిల్లింగ్ చేయవచ్చు ఎట్లా చేయడం అనేది ఆలోచించుకొని మనందరం సమిష్టిగా యీసమస్యను యేవిధంగా పరిష్కరించాలి, ప్రజలందరికీ మంచినీటిని యివ్వాలనే ఉద్దేశ్యంతోనే యీ సమావేశం యేర్పాటు చేయడం జరిగింది. ప్రతిపక్ష నాయకులు సూచించినట్లు యింకా అవసరమైతే యింకా యీ నిధులు సమీకరించి యుద్ధ ప్రాతిపదిక మీద యీ సమస్యను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ఆర్డర్ యేర్పాట్లు చేస్తుందని మనవి చేస్తున్నాను. దీనికి నిధులను కూడా బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అది కాకుండా అవసరం వస్తే అదనంగా నిధులు యేర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ సమస్యను పరిష్కరించడానికి గౌరవ సభ్యులందరి సూచనలు తీసుకొని యే మాదిరిగా చేస్తే బాగుంటుందనేది ఆలోచన చేయడానికి యీ సమావేశంయొక్క ఆంతర్యం. కనుక అందరియొక్క సలహాలు తీసుకొని అన్ని జిల్లాల్లోని అన్ని ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికమీద బోర్‌వెల్స్ వేయడం కాని పి.డబ్ల్యు.డి. స్కీమ్స్ తొందరగా పనిచేయించడం కాని ఆ విధంగా చేస్తే తొందరగా పరిష్కారం అవుతుందని, ఆవిధంగా వాటిని చేపట్టడానికి కృషిచేయడానికి ప్రయత్నం చేస్తున్నామని, అదనంగా డబ్బులు అవసరం అయితే తప్పకుండా యీ మంచినీటి కోసం నిధులు కేటాయించి ఆ కార్యక్రమాన్ని సత్వరంగా సమర్థవంతంగా చేపట్టి ప్రజల యిబ్బందులను దూరంచేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : మంత్రిగారు పరిశీలిస్తాము, ఆలోచిస్తాము, చేస్తాము' చూస్తాము అంటే యిది చాలా ప్రమాదం. హైదరాబాదు ప్లానింగు బోర్డులో కూడా ఎం. ఎల్. ఏస్. అందరం కూర్చుని 285 బోర్‌వెల్స్ కావాలంటే యిప్పటి వరకు ఒకటి శాంక్షన్ కాలేదు. ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు. రాయలసీమలో కూడా అదే పరిస్థితి ఉంది. ప్లానింగ్ బోర్డుకు పోతే అక్కడ ఒక నయాపైసా కూడా లేదు కనుక కలక్టరు యేమీ చేయలేక పోతున్నారు. కన్సర్వేటర్ మినిస్టరు కూడా యేమీ చేయలేకపోతున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో సరియైన మొత్తం శాంక్షన్‌చేసి పనిచేసే

పరిస్థితిలేదు కేవలం నినాదాలతో ప్రభుత్వాన్ని నడిపించుకొని పోతున్నాడు. వారిని కోరేదేమిటంటే మీరు డబ్బులు కేటాయిస్తామని స్పష్టంగా హామీ యివ్వండి. ఆ విధంగా చేయండి. కాని చేస్తాము, చూస్తాము, అంటే లాభంలేదు. మా నియోజకవర్గాలపుపోతే అక్కడ ప్రజలు మమ్మల్ను తిరుగుకోరు. దీనికి యెంతడబ్బు కేటాయిస్తారో క్లియర్‌గా చెప్పాలి.

శ్రీ కరణం రామచంద్రరావు : అధ్యక్షా, ప్రస్తుతం 1985-86 సంవత్సరానికి జిల్లావారీగా కేటాయింపులు విషయం సభ్యులకు తెలిసిందే. అంచనాలో చాలా ఎక్కువ ఖర్చు అయిపోయింది. 1986-87లో మన బడ్జెట్‌లో రూ. 40 కోట్లు పెట్టుకున్నాము. అది జిల్లావారీగా పెడుతూనే అక్కడ ఉండే సమస్యలు తీవ్రతను దృష్టిలో పెట్టుకొని జిల్లా వారీగా పంపిణీ చేసి యీ నెలాఖరుకు ఆదేశాలు యివ్వడం ఎరుగుతుంది. మొత్తం అన్ని జిల్లాలకు యిచ్చిన డబ్బు బోర్‌వెల్స్ వేయడానికి అని చెప్పలేము. డ్రాట్‌కు యిచ్చిన మొత్తం డబ్బులో బోర్‌వెల్స్ వేస్తున్నాము. వర్కర్ డబ్బులో నాల్గవవంతు డబ్బు లో బోర్‌వెల్స్ వేస్తున్నాము. ఆదీకాకుండా యింకా అవసరంగాడబ్బు సభ్యులందరూ అడుగుతున్న పరిస్థితి చక్కదిద్దే తీవ్రతను దృష్టిలో పెట్టుకొని బోర్‌వెల్స్‌కు యివ్వడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. ఈ నెలాఖరుకు జిల్లావారీగా యే యే కార్యక్రమాలకు యెంత డబ్బు యివ్వడం జరుగుతున్నదో వివరంగా యివ్వడం జరుగుతుంది. యుద్ధ ప్రాతిపదికమీద యీ సమస్యను పరిష్కారం చేయడానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాల కృషి చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఈరన్న : మంత్రిగారు డబ్బు ఎక్కువ కేటాయించడం వల్లనే యీ గొడవ యేర్పడింది. మాకు అటు తెలంగాణాలోను, యిటు రాయలసీమలోను నుయ్యి లేని గ్రామాలు చాలా ఉన్నాయి. రాయలసీమలో మంచినీళ్లు దొరకని గ్రామాలు 40 ఉన్నాయి. ఒక బోర్ వేయాలంటే రూ. 8 వేలు, 9 వేలు, 10 వేలు దాకా కావాలి. దానికి కలక్టరు పర్మిషన్ కావాలి. అట్లాగే మా జిల్లాలో వేసిన బోర్లు 80 దాకా చెడి పోయినాయి. వాటిని గవర్నమెంటు రిపైర్ చేసే పరిస్థితిలేదు. అయితే వీటివిషయంలో...

(అధికారం పక్షం వైపునుంచి కేకలు)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి : ఒక హరిజన శాసనసభ్యుడు సభలో మాట్లాడుతూ ఉంటే అధికార పక్ష సభ్యులు ఆ విధంగా ఎగతాళి చేయడం సరియైన పద్ధతికాదు...

శ్రీ ఎమ్. ఈరన్న : ..... రాష్ట్రపతిలో ప్రభుత్వసొమ్ముతో వేసినటువంటి బోర్లు చెడిపోయిన కారణంగా మంచినీళ్లు సరిగా రావడంలేదు. మా జిల్లాలో 80 పైగా బోర్లు వేశాము. మిగతా జిల్లాలలో కూడా వేసారు. వాటికి రిపేర్లు వచ్చాయి.

వాటి బాగుచేసేవారు లేరు. పిడబ్లు యస్ విషయంలో దాన్నిఆకరకకలు జరిగినవి, నెలకు 15 రూపాయలు సెక్సు పనులు చేస్తూనే ఉన్నారు ఇప్పటికైనా ప్రభుత్వము మంచినీటి ఎద్దడిని గ్రహించి వీటిగురించి ఎక్కువడబ్బును కేటాయించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఏప్రియల్, మే, జూను నెలలను దృష్టిలో పెట్టుకుని రాయలసీమ, తెలంగాణా జిల్లాలకు పిడబ్ల్యు యస్ కు గాను ఎక్కువ కేటాయించాలని తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. యం. వి. మైసూరారెడ్డి : అధ్యక్షా, రాయలసీమలో యింతవరకు 1985-86 సంవత్సరములో మంచినీటి గురించి ఎంత ఖర్చు పెట్టారు? ఇందులో కొంత సొమ్ము ఖర్చు కాలేదు. ఈ పద్దుక్రింద ఉన్నది మాత్రము కనిపుతున్నారు. ఆర్ డబ్లు యస్ లను పెట్టలేని పరిస్థితి ఉంది. ప్లానింగు బోర్డులు కూడా జిల్లాలలో. ఏమి చేయలేక పోతున్నవి. నేను ఎన్నో జిల్లా ప్లానింగుబోర్డు మీటింగులకు ఎదెండు అయ్యాను. ఈ మీటింగులలన ఏమీ లాభంలేదు. అక్కడ ఒక బోరుకూడా వారు శాంక్షను చేయలేక పోతున్నారు. మా ఏరియాలలో మంచినీటి ఎద్దడి బాగా ఉన్నది. ప్రభుత్వం ప్రాంతాలను కనికరించాలి. ఇదిఏమీ కొత్తకాదు, గత ప్రభుత్వాలు చెప్పులో ఉంది, ఈ ప్రభుత్వ కాలములోను మంచినీటి సమస్య ఉంది. మంత్రిగారు మాకు సబ్‌మిట్ చేసిన నోట్‌లో చూసినట్లయితే కడప జిల్లాలో 666, అనంతపురం జిల్లాలో 703, చిత్తూరు జిల్లాలో 864 కర్నూలు జిల్లాలో 474 బోర్లు 1-4-1985 నుంచి 31-1-1986 వరకు డ్రిల్ చేసినట్లుగా ఉంది. ఈలెక్కన చూసినట్లయితే గ్రామానికి 10 బోర్లు కూడారావు. 35 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో ఏమి జరుగలేదు అంటున్నారు, ఈ పరిపాలనలో యింతవరకు ఏమి చేశారు? శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం పెద్దమనుష్యుల ఒడంబడిక ప్రకారం మాకు ముందు ఏర్పాటుచేసి మీరు నీరు మూసుకుని కూర్చోవాలి. మేము నీరుమూసుకుని కూర్చోవలసిన అవసరంలేదు.

(అధికార పక్షము వైపునుంచి కేకలు)

మీరు సిగ్గుఉంటే గెంటించండి. నేను చెప్పేది రాయలసీమలోని ప్రజలగురించి. నేను నా గ్రామము గురించి అడగడము లేదు. రాయలసీమలోని అన్ని జిల్లాలను సంబంధించి — కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సంబంధించి అడుగుతున్నాను. నేను కాంగ్రేసు పార్టీ యం యల్ ఏ గా మంచినీరు కావాలని అడుగుతున్నాను. ప్రజల తరపున ప్రజాప్రతినిధిగా అడుగుతున్నాను. నేకాదు — ఆ జిల్లాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ సభ్యులు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కూడా ఆ జిల్లాలకు మంచినీరు గురించి అడుగవలసిన నైతిక బాధ్యత వారిమీద ఉంది.

రాయలసీమలో ఈ రోజున మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. మూడునెలలకు నీటి సమస్యగురించి ప్రత్యేకంగా రాయలసీమకు ఎంతకేటాయించారు? మీరు యిచ్చిన ఫిగర్సు ఏమిటో? మీరు యిచ్చిన ఫిగర్సు ఏమిటో మాకు అర్థము కాదము లేదు. మాకు చదువురాదు, మేము మొరటోళ్లము, మీరు ఏమి కేటాయిస్తున్నారో స్పష్టముగా చెప్పండి.

మిస్టర్ స్పీకరు : మినిస్టరుగారు యిందాకనే అందరా చెప్పారు. యుద్ధప్రాతిపదిక మీద చర్యలు తీసుకోబోతున్నామని చెప్పారు. ఈ నీటి సమస్య గురించి సకల చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమ్మయి సూచనలుంటే చెప్పండి.

డా. యం. వి. మైసూరారెడ్డి :- ఏ మిళ్లకు నీళ్ల ఉన్నాయో చెప్పమనండి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు - రాయలసీమకు చూసినట్లయితే 10,000 బోర్లు చొప్పున చూసుకున్నట్లయితే రెండుకోట్ల డెబై లక్షల రూపాయలు కూడా ఖర్చు కాలేదు. ఏది ఏమైనప్పటికి రెండున్నర కోట్ల రూపాయలకు మించి ఖర్చు కాలేదు. కాబట్టి యింకా అదనంగా బోరువెల్స్ వేయడానికి అవకాశం ఉన్నచోట్ల రాయలసీమలో వేయించేదానికి 3 కోట్ల రూపాయలు, అట్లాగే తెలంగాణా ప్రాంతములో కూడా బోర్లు వేయించడానికి మొత్తం 10 కోట్ల రూపాయలు కేటాయించి రాబోయే వేసవి కాలము-మంచినీటి సమస్య తీవ్రతను ఎదుర్కొడానికి ఈ మూడు నెలలో యుద్ధ ప్రాతిపదిక మీద ఈ కరువు ప్రాంతాలలో - మంచినీటి సమస్యను ఎదుర్కొవడానికి 10 కోట్ల రూపాయలు కేటాయించే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :- గౌరవ సభ్యులు చేసిన సూచనను గురించి పీలై నంతవరకు నిధులు కేటాయించి ఈ సమస్య పరిష్కారము చేయడానికి ప్రయత్నం చేస్తాను. 10కోట్ల రూపాయలని ఇద్దమిద్దంగా యిప్పుడే చెప్పడం కష్టము. ఈ విషయం అధికారులతో మాట్లాడి నేను ఈ విషయములో ఎంతవరకు చేయగలుగుతామో అంతవరకు చేస్తాము. కరువు నిధులు కోసము రెండవ ఫేజ్ తయారుచేసి కేంద్ర ప్రభుత్వమునకు పంపడం జరిగింది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- రాష్ట్రము అంతటా మంచినీటి సమస్య ఉంటే—మీరు యింకా అధికారులతో మాట్లాడుతాను అంటే ఎట్లాగు—

శ్రీ కరణం రామచంద్రరావు :- కేంద్రప్రభుత్వానికి కరువు నిధులు కోసము సెకండ్ పేక్ మెమోరాండము పంపడము జరిగింది. నేను యిక్కడ రాష్ట్రప్రభుత్వము నిధులు గురించి చెప్పడం జరిగింది. రాయలసీమలో ఈ సంవత్సరములో వేసిన పర్మనెంటు బోరువెల్స్ చూసినట్లయితే కడప జిల్లాలో 10271, అనంతపురం జిల్లాలో

10917, చిత్తూరు జిల్లాలో 9761, కర్నూలు జిల్లాను చూస్తే 7097 బోరవెల్స్ ఉన్నాయి.

డా. యం.వి. మైసూరారెడ్డి :- ఆ ఫిగర్సు మేము ఒప్పుకోము.

శ్రీ కరణం రామచంద్రరావు :- మీరు ఒప్పుకోకపోతే దానికి సమాధానం లేదు. గౌరవ సభ్యులు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు గారు చేసిన సూచనను డ్రాఫ్టులో పెట్టుచుని అవసరమైతే ఇతర పద్దులనుంచి కూడా ఎంతవరకు వీలు అవుతుందో చూసి ఆంతటిరు కేటాయించడం జరుగుతుందని, అందుకు ప్రభుత్వము కృషిచేస్తుందని మనవి చేస్తున్నాను

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- ప్రభుత్వము ఆగ్రహావేశాలకు పోకుండా— ప్రభుత్వము చిత్తశుద్ధితో, ఇద్దమిద్దంగా నుస్పష్టంగా 10 కోట్లరూపాయలు కేటాయించు తున్నామనే మాటచెబితే యిచ్చట గౌరవసభ్యులకు తృప్తికలుగుతుంది, సంతోషపడతాడు. మేము పందల కోట్ల రూపాయలు అడగడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మంచినీటి కరువు సమస్యను తీర్చడానికి బోర్సు వేయడానికి 10 కోట్ల రూపాయలు కేటాయించమని అడుగుతున్నాము. ఇప్పుడు ఇక్కడ ప్రకటించడానికి అనువైన సమయం. వాగ్దానం చేయండి.

శ్రీ కరణం రామచంద్రరావు :- గౌరవ సభ్యులు చేసిన విజ్ఞప్తి విన్నాను. నార్మల్ ఫండ్సు నుంచి నాలుగవ వంతు తీసుకొనవచ్చు. ఏ ఆర్ డబ్ల్యు ఫండ్సు నుంచి తీసుకోవడానికి వీలులేదు. రెండవ ఫేజ్ తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాము. అక్కడ నుంచి కరువు పనులకు ఎంత సహాయం వస్తుందో తెలియదు. ఇద్దమిద్దంగా ప్రకటించడానికి వీలుపడ్డంగా చెప్పడానికి కష్టము. ఈ విషయము గురించి ముఖ్యమంత్రి గారితోమాట్లాడి కేబినెట్‌లోపెట్టి చర్చించి వివరాలు సేకరించి ఎంతవరకు కేటాయించగలుగుతామో అంత సొమ్ము కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని నేను గౌరవ సభ్యులకు సవివరంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు — ఈ చర్చ తీసుకుంటే బాగుంటుంది. ఎల్లుండికి దీనిని వాయిదా వేయండి.

శ్రీ యన్. రాఘవరెడ్డి :- మనం ఎట్లాగు కరువుమీద చర్చించబోతున్నాము. కేబినెట్‌లో ఈ విషయాన్ని పెట్టి కరువుమీద చర్చించినప్పుడు చెప్పండి.

MR. SPEAKER : We are, however, going to have discussion on the subject. But we have spent two hours.

(ఇంటర్వెన్షన్)

[6-18]

12-00 Noon

శ్రీ ఆర్. వెంగారెడ్డి :- రాజేశ్వరరావు చెప్పారు కదా. దానికి మంత్రిగారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :- ఒకసారి హౌస్‌లో అస్యూరెన్స్ యిచ్చారు కదా. He will be held responsible when once the assurance is given in the House.

SRI CH. RAJESWARA RAO :- It is the right cause and it is the right time. The Minister can give an assurance.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు వీకిభవిస్తున్నారు మీతో. The cabinet has to decide the financial commitment. కొన్ని ఇంప్లికేషన్స్ వుంటాయికదా. Anyhow, we are going to discuss.

శ్రీ జి. ప్రతాపరెడ్డి :- రాయలసీమలో పున్న పరిస్థితులు వీమంటే ప్రతి సారి కె.సి. కెనాల్‌లో మే నెల వచ్చేటప్పటికి నీరు వుండదు. రాయలసీమ...

(ఇంటరప్షన్స్)

కె.సి. కెనాల్ నీటి పరిస్థితి గురించి చెబుతున్నాను. కె సి. కెనాల్‌లో నీరుంటే చిన్నచిన్న నదులలో నీరుంటుంది. ఈసారి నీరు లేదు. గ్రామాల్లో బోర్లుపడే పరిస్థితి లేదు. ఈసారి నీటి ఎద్దడి వల్ల రాయలసీమలో ఇంకా ప్రత్యేకమైన పరిస్థితులున్నాయని మనవి చేస్తున్నాను. కర్నూలు జిల్లాకు 7 వేల చిల్లర బోర్లు అని అన్నారు. మిగతా వాటితో కంపేర్ చేస్తే అక్కడక్కడా తక్కువగావున్నా, ఇక్కడ కర్నూలు జిల్లాకు ఇంకా తక్కువగా చూపారు. ఇంకా ఎక్కువ బోర్లు వేయవలసిన అగత్యము ఎంతయినా వుంది. ప్రత్యేకంగా నిధులు రాయలసీమకు కేటాయించాలి. జిల్లాకు ఎంత నిర్ణయిస్తారో స్పెసిఫిక్‌గా జిల్లావారిగా మెన్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER :- We have given sufficient time to this question. Everybody is go on repeating. There should be self-imposed discipline.

శ్రీ ఐద్దం బాలిరెడ్డి (కారవాన్) :- రాయలసీమకు, తెలంగాణాకు మీ ద్వారా ఒక సూచన చేస్తున్నాను. హైదరాబాదుకు త్రాగునీటి విషయంలో – ఇక్కడ సిటీ మెట్రోపాలిటిన్ బోర్డు ఒకటి వుంది. త్రాగునీటి విషయంలో తెలంగాణాలో, రాయలసీమలో, మిగతా కోస్తా జిల్లాలలో కూడా త్రాగునీటికి శపరేట్‌గా ఒక వాటర్ బోర్డును

వేసే ఆలోచన చేయడం మంచిదని అభిప్రాయపడుతున్నాను. ఓ. 10 కోట్లు కాదు 100 కోట్లు యిచ్చినా లాభం వుంటుంది. డబ్బు దుర్వినియోగం అవుతున్నది. ప్రత్యేకంగా త్రాగు నీటి క్రింద దోర్స్ వేసే ప్రతిపాదన వుందా: ...

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రామచంద్రరావు :- కాలిరెడ్డిగారు బోర్‌వెల్స్‌కు గాను వాటర్ బోర్డును పేర్పాటు చేయాలని అన్నారు. దృష్టిలో వుంచుకొంటాను. రాజేశ్వరరావుగారు కూడా సూచన చేశారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి ప్రతాపరెడ్డి :- (ఆవేశంతో) ఒక త్రాగు నీటిని గురించి మాత్రమే అడుగుతున్నాను. మినిమం నీడ్ ఆయిన నీటిని గురించి అడుగుతుంటే మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పడం లేదు. ఇచ్చే ఆదనపు నిధులు ఎంతో చెప్పాలి. ఆదనంగా ఎన్ని బోర్లు వేయబోతున్నారు. ప్రజల గొంతు ఎండిపోతున్నది గొంతు తడిపేటందుకు నీటి బొట్టుకూడా లేదు మా రాయలసీమలో. ప్రభుత్వానికి ఆవసరం లేనట్లుగా కనబడుతున్నది. రాయలసీమకు నీరు యివ్వలేకపోతే రాయలసీమను వదలిపెట్టి వేయండి. కర్నూలు జిల్లా .....

MR. SPEAKER :- I am requesting all the Opposition Leaders to come to my rescue.

శ్రీ ఎం. బాగారెడ్డి :- రాజేశ్వరరావుగారు స్పెసిఫిక్ ప్రపోజల్ ప్రభుత్వం ముందుంచారు. అందుకు మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పవుంటే ఇంత డిస్కషన్ అయి వుండేది కాదు. వారు ఇపుడు ఆదనపు నిధుల గురించి చెప్పే పొజిషన్‌లో లేమని అన్నారు. పోనీ రేపు చెబుతారా ఆ డేట్ చెబితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :- డ్రవుట్ డిస్కషన్ వస్తుందికదా. జి. ఎ. సి. లో డేట్ ఫిక్స్ అవుతుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి :- మంత్రిగారిని ఆరోజు అనౌన్స్ చేస్తామన్నారు. 10కోట్లు కూడా ఇస్తామని అనౌన్స్ చేస్తామని చెప్పమనండి.

MR. SPEAKER :- In the Business Advisory Committee we will allot time.

re : Losses in Hyderabad Chemicals and Fertilisers Limited.

శ్రీ వై. సి. వివాకరరెడ్డి :- మంత్రిగారు కరువు నిధుల గురించి చెబుతూ కేంద్రంనుంచి నిధులుపస్తే కేటాయింపు చేస్తామని అన్నారు. అదిమాత్రం ఎట్లాపుంటుందంటే—

" రాతాచార్యులకు పీర్ల పండుగకు ముడిపెట్టినట్లుంది "

త్రాగు నీటి సమస్యను దానికి ఎందుకు ముడిపెడతారు? నాలుగు లక్షలో లేదా 10 లక్షలో రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా స్పెసిఫిక్‌గా చెప్పుకోండి. మునిసిపల్ ఎలక్షన్లలో ఎవరి ఆలోచన లేకుండా, క్యాబినెట్ డిసిషన్ తీసుకోకుండా మీరు యిష్టము వచ్చినట్లు బోర్డ్స్ వేశారే. ఇక్కడ అదనంగా డబ్బులు అడిగితే క్యాబినెట్ డిసిషన్ కావాలంటా రేమిటీ? ఎలక్షన్స్ వస్తే నీరు అవసరం వుంటుందా? రాకపోతే నీరు అవసరం లేదా?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- ఈ చర్చను సమాప్తము చేయవలసిన సందర్భం వచ్చింది. మనం ఇంతకుండే కొత్తగా చేయగలిగేది ఏమీలేదు. డ్రఫ్ట్ మీద చర్చ ఏరోజు మీరు పెట్టినా దానితో నిమిత్తం లేకుండా ఈ మొత్తం కరువు ప్రాంతాలకు పదికోట్లు రూపాయలు బోడవెల్స్ డ్రిల్లింగుకొరకు ప్రభుత్వం కేటాయించే విషయం మూడు నాలుగు రోజులలో మీరు చెబుతామని స్పెసిఫిక్‌గా చెప్పండి ప్రాబ్లెమ్ సాల్వ్ అవుతుంది.

శ్రీ కరణం రామచంద్రరావు :- ఇప్పటికే 1986-87 సంవత్సరానికి ఇచ్చిన రు. 17 కోట్లలో 1/4 భాగం ఖరచు బోడ్సు వేయవచ్చు. ఇంకా అదనంగా అవసర మున్నంత డబ్బును కేటాయించడానికి నేను కేబినెట్‌తోడిస్కస్‌చేసి డ్రఫ్ట్‌డిస్కషన్‌లో తెలుపుతాను.

CALLING ATTENTION MATTERS

re. Losses in Hyderabad Chemicals and Fertilisers Limited.

వ్యవసాయ, పశు సంవర్ధన శాఖ మంత్రి (శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి) :

అధ్యక్షా, హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ కంపెనీని మొదట 1942 వ సంవత్సరంలో బెల్లంపల్లి వద్ద ఏర్పాటు చేశారు. దీనిని 1962-68లో హైదరాబాదు లోని మౌలాలీకి మార్చారు. కంపెనీలోని అధికభాగాలను పొంది 1969 వ సంవత్సరం నుండి ఈ కంపెనీ యాజమాన్యాన్ని పరిశ్రమలు, వాణిజ్య శాఖ చేపట్టింది. ఈ కంపెనీ వివిధ గ్రేడుల ఫెర్టిలైజర్ మిక్చర్స్‌తో సహా సల్ఫ్యూరిక్ యాసిడ్, పింగిల్ సూపర్ ఫాస్ఫేట్, అమ్మోనియం ఫెరిక్‌లను ఉత్పత్తి చేసి అమ్మకం చేస్తుంది.

2. రాష్ట్రీ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఎరువులను, చీడమందులను ఉత్పత్తి చేసి. ఈ రంగంలో చురుకుగా పాల్గొనాలని ఉద్దేశిస్తున్నందున ఈ కంపెనీలో గల

ప్రభుత్వ వాటాలను అన్నిందిని సమాన విలువతో ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం 1975 జూలై లో బదిలీ చేసింది. ఆ కంపెనీ యాజమాన్యాన్ని ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం వల్ల ఆ కంపెనికి ప్రయోజనం చేకూరగలదనే ఉద్దేశంతోనే ఇలా చేయడం జరిగింది.

3. ఆ కంపెనీ 1973-74లో రూ. 32.15 లక్షలు, 1974-75లో రూ. 12.48 లక్షల మేరకు లాభాలను ఆర్జించింది.

4 1975-76 దరిమిలా ఆ కంపెనీకి నష్టాలు రావడం ఆరంభం అయింది. ఆ కంపెనీకి ప్రధాన ఆర్థిక సహాయం చేస్తున్న స్టేటు బ్యాంకు ఆఫ్ హైదరాబాదు కోరిక మేరకు, కంపెనీ పరిస్థితి మెరుగుపడేందుకు ప్రతిపాదనలు సూచించవలసిందిగా ఇంటస్ట్రియల్ డెవలప్‌మెంటు బ్యాంకు ఆఫ్ ఇండియా సబ్సిడియరి సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఆర్గనైజేషనును 1978-79లో కోరింది.

హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ కంపెనీ స్వయం భరణశక్తి గల యూనిట్ అని ఆ ఆర్గనైజేషన్ సమర్పించిన నివేదికను ఆమపరించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు ఆ కంపెనీకి 1982 జూన్ వరకు ఆర్థిక సహాయాన్ని కొనసాగించింది. కంపెనీ పరిస్థితి మెరుగుపడే చర్యలను పాటించిన తర్వాత కూడా ఆ కంపెనీలో చెప్పు కోతగ్గ అభివృద్ధి కనపడకపోగా, దానికి భారీ నష్టాలు వచ్చాయి. ఆ కంపెనీకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు నగదు పరపతి సౌకర్యాలను కల్పించడానికి నిరాకరించగా ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు ఈ క్రింది ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించారు

1. ప్రయివేటు పారిశ్రామికవేత్తలకు ఈ కంపెనీని అమ్మివేయడం.

2. కంపెనీకి సుమారు రెండు కోట్ల రూపాయలను నేరుగా సహాయాన్ని మంజూరు చేసి పునర్వ్యవస్థీకరించడం.

3. కంపెనీని పూర్తిగా ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లో కలిపివేయడం.

ప్రభుత్వం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజస్ మానేజిమెంటు బోర్డు డైరెక్టరు జనరలతో సంప్రదించి ప్రతిపాదనలను పరిశీలించింది. అంతే కాకుండా దేశమంతటా ఉన్న ముఖ్య వార్తాపత్రికలు ప్రకటించిన తరువాత కంపెనీని అమ్మివేయాలని ఒక దశలో నిర్ణయం తీసుకుంది. ఈ క్రింది మూడు కంపెనీలు దానిని స్వాధీనం చేసుకోవేందుకు ముందుకు వచ్చాయి.

[6-19]

(1) మెస్సర్సు డెక్కన్ సిమెంటు లిమిటెడ్, హైదరాబాదు.

(2) మెస్సర్సు బై హోర్ట్స్ లిమిటెడు. కొత్త ఢిల్లీ.

(3) మెస్సర్సు బుక్సా దూర్వా టీ కంపెనీ (ఇండియా) లిమిటెడు

6. కంపెనీ విలుప మదింపు చేయటానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు, దీనిలో కంపెనీ చైర్మను, కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు, ఆర్థిక సలహాదారు శ్రీ పాడు రంగారావు, నీటిపారుదల శాఖ ప్రాజెక్టు విభాగం మెకానికల్ చీఫ్ ఇంజనీరు శ్రీ మస్తాన్‌రావు, కాస్ట్ ఎక్కౌంటెంటు శ్రీ సుబ్బారావు సభ్యులుగా ఉన్నారు. వీరు కంపెనీ విలువకట్టి, బెండర్లను పరిశీలించి వారిసిఫారసులతో నివేదికను సమర్పించారు. వచ్చిన మూడు ఆఫర్లను కంపెనీ మదింపు చేసింది. కొత్త ఢిల్లీలోని మెస్సర్సు డై ఫోర్ట్సు లిమిటెడ్ వారి నుండి అందిన బెండరు ఒక్కదాన్నే చెల్లుబడి అయ్యే బెండరుగా పరిగణించారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆ విషయాన్ని తిరిగి పరిశీలించాల్సి వచ్చింది. చివరకి దానిని ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌కు అప్పగించాలని నిర్ణయించింది. హైదరాబాదు కెమికల్సు అండ్ ఫర్టిలైజర్సు కంపెనీని పునరుద్ధరించేందుకు రు. 50 లక్షలు రుణం మంజూరు చేసింది. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను ఆ కంపెనీకి వచ్చిన నష్టాలపై పన్ను ప్రయోజనాలు పొందారి. ఆగ్రో ఇండస్ట్రీస్‌కి ఇచ్చారు. అంతేకాక ఆర్థిక సహాయ సంస్థలు ఆకంపెనీని భాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించేటట్లు చూడాలి. అయితే, ఆ కంపెనీ మేనేజింగు డైరెక్టర్ పదవిని ప్రస్తుతం అదనంగా నిర్వహిస్తున్న ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను మేనేజింగు డైరెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పిస్తూ కంపెనీని పునరుద్ధరించటానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 50 లక్షల ఆర్థిక సహాయం సరిపోదని తెలియజేశారు. 31-12-1985 తేదీ నాటికి రూ. 450.57 లక్షల మేరకు ఆ కంపెనీకి నష్టం వచ్చింది.

7. 10-2-1986 తేదీన సచివాలయంలోని నా చాంబరులో జరిగిన సమావేశానికి ఆహార, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మేనేజ్‌మెంట్ బోర్డు డైరెక్టరు జనరలు, ప్రధాన పరిపాలనా శాఖ పదవీరీత్యా ప్రభుత్వ కార్యదర్శి, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను చైర్మను, ఆ కార్పొరేషను బోర్డు ఆఫ్ డైరెక్టర్లు కొంతమంది హాజరయ్యారు. ఆ సమావేశంలో కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. కంపెనీ పరిస్థితిని మెరుగు పరచేందుకు ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను ప్రతిపాదనలను సిద్ధంచేయాలని ఆసమావేశంలో నిర్ణయించారు. ఆ ప్రతిపాదనల ఆధారంగా కంపెనీ భవిష్యత్తుపై ప్రభుత్వం తుది నిర్ణయం 3 నెలల లోపల తీసుకుంటుంది.

శ్రీ కె. సురేంద్ర రెడ్డి (మేడ్చెల్) : ఇది 1975లో ఆగ్రో ఇండస్ట్రీస్‌కి హేండోవర్ చేశారు. ఆ 75లో రు. 3౬ లక్షలు లాభంతో ఉన్న ఇండస్ట్రీ ఆగ్రో ఇండస్ట్రీస్ వారికి హెండోవరు చేసిన తరువాత ఈవేళ రు. 5 కోట్లు లోస్‌కి వచ్చింది. ముఖ్యమైన కారణం ఏమిటి అంటే ఆగ్రో ఇండస్ట్రీస్‌వారు కంప్లీటు మెర్జరు చేసుకోలేదు అని స్టెప్ మదర్లీ ఎటిట్యూడ్‌తో దీనికి కావలసిన రామెటీరియల్‌గాని దీనికి కావలసిన ఫైనాన్సు గాని సమకూర్చడంలేదని తెలిసింది ఆ పరిస్థితిలో, 4 యూనిట్సు నడుస్తున్నటు వంటి ఇండస్ట్రీ ఈవేళ ఒక్క యూనిట్ నడుస్తున్నది. మొన్ననే లే ఆఫ్, గురించి కూడా ప్రయత్నాలు జరిగాయి. ఒక వేళ లే ఆఫ్ అయితే అక్కడ 200 మంది కార్మికులు ఉన్నారు. మరి వారి పరిస్థితి ఏమిటి ? ఆగ్రో ఇండస్ట్రీస్‌లో కంప్లీట్ మెర్జరు చేస్తే ఈ లేబరుని అందులో తీసుకుంటారా ? ఈ కంపెనీని అమ్మే పరిస్థితి వస్తే ఈ లేబరస్సు ప్యూచరు ఏమిటి ? వారంతా పెర్మనెంటు లేబరస్సే. అటువంటి పరిస్థితిలో ఈ లేబరులో ఈ ఎంప్లాయీస్ అందరినికూడా ఆగ్రో ఇండస్ట్రీస్‌లో కంప్లీటుగా తీసుకోవాలి. ఆ కంపెనీని అమ్మినా ఎటువంటి ప్రయోజనం ఉండదు. కాబట్టి ఆగ్రో ఇండస్ట్రీస్‌లో కంప్లీటుగా దీనిని మెర్జి చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : అదే నిర్ణయం చేస్తున్నాము. ఆగ్రో ఇండస్ట్రీస్ లోనే దీనిని మెర్జి చేసి ఆ సంస్థకే లాభాలు వస్తున్నాయి కాబట్టి ఆ లాభాలను ఉపయోగించి దీనిని పునరుద్ధరించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. అందుకొరకే ఎక్స్‌పర్ట్సుతో కన్‌సల్టుచేసి ఒక నివేదిక తయారు చేయమన్నాము. దానిని ఆధారము చేసుకుని దీనిని పునరుద్ధరించే దానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎవరిని రిట్రెంచి చేసే పరిస్థితి ఉదయించదు.

శ్రీ కె. సురేంద్రరెడ్డి : ఇప్పుడు ఎంప్లాయీస్ లే ఆఫ్ చేస్తారని భయ భ్రాంతులు అయి ఉన్నారు. శాలరీస్ రావు అని భయం ఉంది. ఆ కంపెనీ ఒక వెల లోపల మూసి వేసే పరిస్థితిలో ఉంది. రా మెటీరియల్ అయిపోతున్నది. కొత్త రా మెటీరియల్ రాపడంలేదు. ఒక యూనిట్ బంద్ చేసే పరిస్థితి ఉంది కనుక తప్పకుండా దీనిని ఆగ్రో ఇండస్ట్రీస్‌లో మెర్జి చేస్తామని హామీ ఇస్తారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : ఆగ్రో ఇండస్ట్రీస్‌లోనే దీనిని మెర్జి చేస్తాము. దీనిని పునరుద్ధరించే ఆలోచన ఉంది.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి (పర్గి) : లాభాలలో నడిచే ఈ కంపెనీని ఆగ్రో ఇండస్ట్రీస్‌కి మార్చినప్పటి నుంచి కొన్ని లక్షలు ప్రతి సంవత్సరం నష్టం వస్తున్నది. ఈ నష్టము ఎందుకు వస్తున్నది అని విచారించి దానికి బాధ్యతగల అధికారులపైన ఏమైనా

చర్య తీసుకుంటారా ? ఇది కూడా సిక్ యూనిట్ అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ప్రభుత్వం దీని మీద అతిత్వరలో ఏమి చర్య తీసుకుంటుందని హామీ ఇస్తారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : మూడు నెలల లోపల ఎరువుల పరిశ్రమలో ఉండేటటువంటి కన్‌సల్టెంట్సుతో చర్చించి ఒక నివేదిక తయారు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని పరిశ్రమను పునరుద్ధరించేదానికి ప్రతిపాదనలు చేయమన్నామని అందుకు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి : మంత్రిగారు పరిశీలిస్తామని చెబుతున్నారు. కాని చూస్తాము. పరిశీలిస్తాము అని చెప్పేబదులు ఎంత టైములోపల యిది పరిశీలించడం జరుగుతుందో చెబితే బాగుంటుంది.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : నివేదిక అందనిదే ఏమి చర్యయీ తీసుకోలేము. కాని దానికి కావలసిన పెట్టుబడులు యివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రభుత్వ రంగంలో ఉండే పరిశ్రమలను సక్రమంగా నడిపించాలనేదే యీ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం ఆ విషయమునే ఆలోచిస్తున్నదని మనవి చేస్తున్నాను.

re. Death of a Person in Osmania Hospital due to negligence of the Doctors

వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు : డాక్టర్ ఎం. ఎస్. ఎన్. కోటేశ్వరరావు :

అధ్యక్షా, కుడి తొడ చితికి పోయిన గాయంతో శ్రీ వి. శ్రీనాథ్ అనే రోగిని 26-12-85న ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. అతని కుడి తొడ ఎముక విరిగింది. కుడి తొడపై చర్మంకూడా లేచిపోయింది. ఆర్థోపెడిక్ శాఖవారు విరిగిన అతని కుడి తొడ ఎముక భాగంలో 26-12-85న శస్త్ర చికిత్స చేశారు. అతని గాయం సెప్టిక్ అయినందువల్ల దానిని శుభ్రపరచడం కోసం 2-1-86న ఆయనకు మరోసారి శస్త్ర చికిత్స చేశారు. అయనకు పుండు మానినందువల్ల, జ్వరం కూడా ఉండడంవల్ల పలుమార్లు రక్తం ఎక్కించాల్సి వచ్చింది. ఆ పుండు మరింత బాధించకుండా నివారించడానికి అతని శరీరంలో మరో భాగం నుండి చర్మాన్నితీసి ఆ గాయంపై అమర్చాలని ఉద్దేశించారు. 27-1-86న ప్లాస్టిక్ సర్జను ఆ గాయంపై వేరే చర్మాన్ని అమర్చారు గాయంలో ముప్పాతిక భాగాన్ని చర్మంతో కప్పివేశారు. కాని అయనకు ఇంకా జ్వరం తగ్గలేదు. అందువల్ల 10-2-86న మిగిలిన గాయాన్ని కూడా చర్మంతో కప్పి వేయాలనుకున్నారు. 26-12-85, 2-1-86, 27-1-86 తేదీలలో చేసిన మూడు శస్త్ర

చికిత్సలను అయనను సాధారణ మత్తు మందునే ఇచ్చారు. 10-2-86 వరకు అయన 46 రోజులు ఆసుపత్రిలో ఉన్నారు. ఆరోగ్యం బాగుపడడానికి ఆయనకు సుమారు 19 సార్లు రక్తం ఎక్కించాల్సి వచ్చింది. గాయం మిలిగిన భాగాన్ని కూడా పూర్తిగా వేరే చర్మంతో కప్పివేస్తే తప్ప అతని బాధ తగ్గదు.

ప్లాస్టిక్ సర్జరీకు ఇటువంటి కేసులు ఎల్లపుడూ ఎదురవుతూ వుంటాయి. రోగి ఆరోగ్యం క్షీణిస్తూవుంది. ఆయనను కోలుకునేట్లు చేసేందుకు మిగిలిన గాయానికి వేరే చర్మం వేయాల్సి వచ్చింది. అలాంటి పరిస్థితిలో గుండె ఆగిపోవడం కద్దు కాబట్టి ఎల్లపుడూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఎనస్తీషియా ప్రొఫెసర్ కూడా అక్కడే ఉన్నారు. రోగికి ఎరండాలో ప్రి-మెడికేషన్ మాత్రమే ఇచ్చారు. కాని అతనికి మత్తు మందు ఇవ్వలేదు. ఆపరేషను థియేటరులో ఆయనకు గుండె ఆగిపోగా మత్తు మందు ఇచ్చిన తరువాత అది తిరిగి కొట్టుకునేట్లు చేశారు. ఆయన పరిస్థితి కొంత మెరుగు పడిన తరువాత, ఆయనకు కృత్రిమ శ్వాస ఏర్పాటుచేసి, వార్డుకు తీసుకు వచ్చారు. కాని రోగి వార్డులో మరణించాడు.

ఉస్మానియా జనరలు ఆసుపత్రి సూపరింటెండెంటు విచారణ జరిపారు. ఎనస్తిటిస్ట్ గాని శస్త్ర చికిత్స చేసిన వైద్యుల బృందం గాని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయ లేదని ఆయన అభిప్రాయ పడ్డారు.

రోగి బంధువుల నుండి కొన్ని ఆరోపణలతో ఫిర్యాదు అందిన మీదట, ఈ విషయంలో విచారణ జరపడానికి విశాఖపట్నంలోని ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాలు ఎనస్తిషియా ప్రొఫెసరు అయిన డా. ధన్‌రాజ్‌ను రెగ్యులరు విచారణ అధికారిగా నియమించడం జరిగింది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : ఆధ్యక్షా, యిది క్లియర్‌గా ఒక క్రైమ్‌ను యిన్వాల్‌వ్‌డినట్లు చేసిన హత్య. మంత్రిగారి జవాబులో అవాస్తవాలు ఉన్నాయి. అవేమీ కూడా యిపుడు మసాలా తగ్గిన్నాకారి ప్రశ్నకు మంత్రిగారు యిచ్చిన సంబంధంలేని సమాధానాలుగా మాత్రమే ఉన్నాయి. పోలీసులకు ఫిర్యాదుచేసిన యిచ్చిన కంప్లయింటు తరువాతయినా దీనిలోని వాస్తవాలు గుర్తించి [illegible] ఎందుకంటే శ్రీనాథ్ అనే ఆయన స్కూటర్ యాక్సిడెంటులో ఎడ్మిట్ అయిన తరువాత ఆర్థోపెడి సర్జరీ చేసిన తరువాత ప్లాస్టిక్ సర్జరీ చేయమని చెండగా మంత్రిగారి సమాధానం వేరుగా ఉంది పోస్టాపరేషన్ అయిన తరువాత ప్లాస్టిక్ సర్జరీ వద్దయిని విధంగా [illegible] న్నారు. కాని సర్జరీ దగ్గర యీ విధం కాదేదు. అది అవాస్తవం. ప్లాస్టిక్ సర్జరీ

[6-20]

కోసము ఆపరేషన్ థియేటర్‌కు తీసుకువెళ్ళినపుడు మాత్రమే మత్తుమందు యివ్వడం వల్ల లోపం జరిగి యీ విధంగా అతను చనిపోవడంజరిగింది. థియేటరు వద్ద వార్డును తప్ప డాక్టరు ఎవ్వరూలేరు అందువల్లనే యీ ప్రమాదం జరిగింది. అక్కడ ఆపరేషన్ థియేటర్ వద్ద కాకుండా వార్డులో కాకుండా మధ్యలో యీ విధంగా చనిపోవడం జరిగింది. అతని బంధువులను, తల్లి తండ్రులను మభ్యపెట్టడం కోసం బ్రతికి ఉన్నాడని చెప్పి ఆక్సిజన్ యిచ్చినట్లు మభ్యపెట్టినారు తప్ప అంతకు ముందే అతను చనిపోయి ఉంటాడు, డాక్టరు గారు నెగ్లక్టు చేసినందువల్లనే యీ ప్రమాదం జరిగింది. డాక్టరుగారిని సస్పెండు చేయాలి. అలా చేయకపోతే కనీసంఅతనిమీద చర్యతీసుకోవడానికిగాను ఆసుపత్రిలోని కేసుషీటును యిక్కడ సభకు అందిస్తే అసలు విషయం బయటపడుతుంది. మత్తుమందు ఎక్కువ కావడంవల్ల యీ విధంగా అ పేషెంటు చనిపోయాడనే రిపోర్టు ఉంది, ఇందుకు బాధ్యుడు అక్కడ డాక్టరే అని కూడా చెప్పడం జరిగింది. కాబట్టి పేషంటు కేసుషీటును యీ సభముందు పెడతారా ?

SRI CH. VIDHYASAGAR RAO : He has completely neglected the patient.

MR. SPEAKER : Already a Professor is there to enquire into the matter-

SRI CH. VIDHYASAGAR RAO ; Ultimately all efforts are being made by them only to save that particular doctor.

MR. SPEAKER : What do you want ?

SRI CH. VIDHYASAGAR RAO : Let him place the case sheet before the Hon'ble speaker. I am throwing a challenge. There are number of issues that can be pointed out. They are against the doctor.

డాక్టర్ ఎం. ఎవ్. ఎన్. కోదేశ్వరరావు : ఆర్థోపెడిక్ సర్జరీ చేసే డాక్టరు ఎముకలు ఏమయినా విరిగితే సర్జరీ చేస్తారు. యాక్సిడెంటులో పేషంటుకు చర్మం పోయినందున. తొడి ఎముక విరిగి పోయినందువల్ల రక్తం పోయి పేషంటు పరిస్థితి క్షీణించింది. కావి యిపుడు చర్మం పోయినందువల్ల వేరొక భాగంలోనుంచి తీసి అతికించవలసి వచ్చినప్పుడు మత్తుమందు ఉపయోగించడం జరుగుతుంది, అవన్నీ సరిగా జరిగినట్లు రిపోర్టులో తెలింది అయినా కాని యీ కేసు షీటు సభముందు ఉంచినందు వల్ల మీకు ఉపయోగం ?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు : ఈ కేసుషీటు సభముందు ఉంచితే అందులో విషయం అంతా బయటపడుతుంది, దానికి మంత్రిగారి అభ్యంతరము ఏమిటి ?

డాక్టర్ ఎం. ఎస్ ఎన్. కోదేశ్వరరావు · ఈ కేసులో 75 పెర్సంటు ముందు కవర్ చేయడం జరిగింది. తరువాత 25 శాతం మాత్రం వరకు చేయడానికి గాను ప్రీ మెడికేషన్‌కు మాత్రమే డ్రగ్ ఉపయోగించడం జరుగుతుంది. కాని అంతకు ముందు ఆ మెడిసిన్‌ను ఆ పేషంటుకు యూజ్ చేసినపుడు ఏమీ రియాక్షన్ రాలేదు. ఎనస్తిషియా యిచ్చడానికి ఆపరేషన్ థియటర్‌కు తీసుకొని వెళ్లారు. అపుడు మత్తుమందు యివ్వాలి. ఆ మత్తుమందు 2000 కేసులలో 2,3 కేసులు మాత్రం పెయిల్యూర్ అవవచ్చు కాని ఆస్ని సక్సెస్ అపుతాయి గౌరవనీయులైన విద్యాసాగరరావుగారు కేసు షీట్ ఎసంబ్లీ ముందు ఉంచమని అడిగారు. ఎసంబ్లీముందు ఉంచినా, సభ్యులకు దానిని అందించినా జరిగేది ఏమీ లేదు. ఎందు కంటే వాటిని ఎక్స్‌పర్ట్స్ మాత్రమే పరిశీలించగలరు. ఇపుడు యీ కేసు విషయంలో ఎక్స్‌పర్ట్స్ అయిన డాక్టరును ఎంక్వయిరీకి వేయడం జరిగింది. ఆయన ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత డాక్టరు రిపోర్టు వచ్చిన తరువాత బాధ్యత ఎవరిదో తేలిన తరువాత సరైన యాక్షన్ తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ (మంత్రి గారిని ఉద్దేశించి) : కేస్ షిట్‌ను చూపడానికి అభ్యంతరం ఏమిటి ?

డాక్టర్ యం. ఎస్. ఎన్. కోదేశ్వరరావు : నాకు ఎమీ అభ్యంతరం లేదు. అయితే కేస్ షీటు మన ముందు పెట్టడం కంటే ఎక్స్‌పర్ట్స్ ముందు పెడితే వారికి తెలుస్తుంది.

MR. SPEAKER. As Mr. Vidhyasagar Rao is saying that there is something wrong with the Doctor who has administered aneas the sia.

డాక్టర్ యం. ఎస్. ఎన్. కోదేశ్వరరావు : ఏ సర్జన్ అయినా బాడ్ పేషెంట్ వున్నప్పుడు రిస్క్ తీసుకోక తప్పదు. ఆ విధంగా రిస్క్ తీసుకొని 90 పర్సెంట్ వరకు ఆయన్ సేవ్ చేయగలిగారు. ఈ పేషెంటు 45 రోజులపాటు హాస్పటల్‌లో ఉన్నారు. ఆప్పుడు ఏ కంప్లెయింట్ లేదు. కాని తరువాత జరిగిన దురదృష్టకరమైన సంఘటనలవల్ల పేరెంట్స్ కంప్లెయింట్ చేశారు. వారు కంప్లెయింట్ ఇచ్చాక నిజా నిజాలు తెలుసు కొనేందుకు ఎక్స్‌పర్ట్‌ను ఎంక్వయిరీకి వేయడం జరిగింది. పోస్ట్‌మార్టం కూడా చేశారు. కేసుషీటు మీ ముందుంచడానికి నాకు అభ్యంతరం లేదు.

re. Death of a person in Osmania Hospital due to negligence of the Doctors

శ్రీ ఎ. నరేంద్ర : మంత్రిగారి సమాధానం సరిగా లేదు. రోగి అయిన శ్రీనాథ్‌కు నాలుగవసారి ఆపరేషన్ చేయడానికి ముందు చాలా తీవ్రమైన జ్వరం వుండింది. ఆయనకు జ్వరం వుంది కాబట్టి ఆపరేషన్ చేయవద్దని పేషెంటు బంధువులు ఎంత వారించినా వినకుండా డాక్టర్లు ఆయనను ఆపరేషన్ థియేటర్లోకి తీసుకువెళ్లారు. అక్కడ డాక్టరు ఆయనకు మత్తుమందు ఇచ్చి బయటకు వెళ్ళిపోవడం జరిగింది, డాక్టర్ స్పాట్‌లో లేడు. 15, 20 నిముషాల తరువాత బయటకువచ్చిన డాక్టరు తిరిగివచ్చాడు అప్పటికే పేషెంటు మరణించి ఉన్నాడు. ఆ డాక్టరు ఒక అపెండరును పీకి మరణించిన రోగిని స్ట్రెచర్‌పై పడుకోబెట్టి ఆయనకు ఆక్సిజన్ ఇస్తున్నట్టుగా పంపు కొడుతూ బయటికి తీసుకువచ్చారు. డాక్టరు బయటకువచ్చి పేషెంటు పరిస్థితి ప్రమాదకరంగా వుందని పేషెంటు బంధువులతో చెప్పాడు. బంధువుల ముందునుంచే శవం పోతుంటే బంధువులలో ఒకరను రోగి చేయిపట్టుకొని చూశాడు. అప్పటికే అతను చనిపోయాడు. రోగి వార్డులో చనిపోలేదు, ఆపరేషన్ థియేటర్‌లోనే చనిపోయాడు. ఈ విషయం వాస్తవమేనా ? ఇది మానవత్వానికి సంబంధించిన విషయం. అందుల్ల ఎక్స్‌పర్ట్‌కు చూపించడం కాదు. న్యాయమైన పద్ధతిన న్యాయవిచారణ జరిపించడానికి అవకాశం కల్పించాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి : పేషెంటు 46 రోజులపాటు హాస్పిటల్‌లో ఉన్నాడు. అలాంటప్పుడు జ్వరం వచ్చినప్పుడు అంత త్వరపడి ఆపరేషన్ చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందో తెలియడం లేదు. ఆపరేషన్ థియేటర్లోకి తీసుకువెళ్ళాక మత్తుమందు ఇచ్చిన డాక్టరు అశ్రద్ధతో బయటకు వెళ్ళిపోవడం జరిగింది. అతను చనిపోయాడు. చనిపోయిన రోగి ప్రతికి వున్నాడనే భ్రమ రోగి బంధువులకు కల్పించడానికి శవాన్ని స్ట్రెచర్‌పై పడుకోబెట్టి ఆక్సిజన్ ఇస్తున్నట్టు పంపుకొడుతూ ఆపరేషన్ థియేటర్‌నుంచి వార్డుకు తీసుకు వెళ్ళారు. అందువల్ల దీనిపై సమగ్ర విచారణ జరిపించడానికి మంత్రి గారు హామి ఇస్తారా ?

డాక్టర్ యం. ఎన్. ఎస్. కోటేశ్వరరావు : విచారణ జరపడానికి ఒక అనెస్తీషియా ప్రొఫెసర్‌ను వేయడం జరిగింది. ఆయన ఇక్కడి వ్యక్తికూడా కాదు. విశాఖపట్టణంలో ప్రిన్సిపాల్‌గా వున్నాడు. ఆయన రిపోర్టులో వివరాలన్నీ తెలియ జేస్తారు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : పేషెంట్ టిస్యూస్‌ను ఫొరెన్సిక్ ఎక్స్‌పర్ట్ టెస్ట్ చేయడానికి పంపించారు. ఆ రిపోర్టు మీ దగ్గర ఉంది.

re. Death of a person in Osmania Hospital due to negligenco of the Doctors

డాక్టర్ యం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు : ఫొరెన్సిక్ ఎక్స్‌పర్ట్ ఇచ్చిన రిపోర్టు నా దగ్గర లేదు. విచారణ జరిపే ఆఫీసరు అవన్నీ పరిశీలిస్తారు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : మత్తుమందు ఎక్కువ కావడంవల్లే చనిపోయాడా లేదా అన్నది ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్ మాత్రమే చెప్పగలడు, పేరెంట్స్ రిక్వెస్టు మీద శవం డిస్పోజ్‌ను ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్‌కు పంపడం జరిగింది. సిటీలో స్కూటర్ యాక్సిడెంట్‌లో గాయపడిన ఒక యువకుడు ఏ విధంగా చంపబడ్డాడో చూడండి. అందు వల్ల కేసు షీటును, ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్ రిపోర్టును సభ ముందు ఉంచండి.

MR. SPEAKER . That is what he has agreed.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి ; చివరిసారిగా ఆపరేషన్ చేసిన డాక్టరు ఎవరు ? ఆ డాక్టరు నిర్లక్ష్యంవల్లనే రోగి చనిపోయాడు కాబట్టి విచారణ రిపోర్టు వచ్చేదాకా అతనిని సస్పెండ్ చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ : మొదటి ఎంక్వయిరీలో ఏమీ పొరపాటు లేదని నిర్ధారణ చేయడం జరిగింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి : పొరపాటువల్లనే ఇలా జరిగింది. విచారణ రిపోర్టు వచ్చేవరకు అతనిని సస్పెండ్ చేయమనండి.

ఉస్మానియా హాస్పటల్‌లో రక్తం లేకుండా ఆపరేషన్ చేస్తున్నారని మేముచెపితే సరైన రక్తం ఇస్తున్నాం. పేషెంట్స్‌ను చక్కగా చూస్తున్నాము అని నిన్న సమాధానమిచ్చారు. ఈ రకంగా నిర్లక్ష్యం చేసిన డాక్టరుపై ఎందుకు చర్యతీసుకోరు? కనీసం విచారణ రిపోర్టు వచ్చేవరకైనా ఎందుకు సస్పెండ్ చేయరు ?

మిస్టర్ స్పీకర్ : రెండో ఎంక్వయిరీ జరిగింది. నరేంద్రగారు చెప్పినట్లు మంచి వ్యక్తులతో ఎంక్వయిరీ చేయిస్తే పోతుంది కదా ?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి ; రోజూ ఇదే జరుగుతోంది, ఆక్సిడెంట్‌లో గాయపడి వచ్చినవారు చనిపోతున్నారు. ఉస్మానియా హాస్పిటల్‌కు వెళ్ళినవారు బ్రతకడం కష్టమై పోతోంది.

మిస్టర్ స్పీకర్ : అలాంటి పరిస్థితిలో ఉస్మానియా హాస్పిటల్‌కు పోనేవద్దు.

(నవ్వులు)

[6-21]

శ్రీ బద్దం బాల్‌రెడ్డి : పోనుగాక ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ : వేరే హాస్పిటల్‌ను సెలక్ట్ చేసుకోవాలి.

శ్రీ ఎ. నరేంద్ర : దానిగురించి బడ్జెట్‌లో కోట్ల రూపాయలు రేటాయించారు. ఉస్మానియా హాస్పిటల్‌లో రోగులకు సరైన చికిత్స జరటడంలేదు, డాక్టర్ల నిర్లక్ష్యం వై ఖరి ఎక్కువై పోతోంది. ఇది అందుకు ఒక మచ్చుతునక. అందుకు డాక్టర్‌ను సస్పెండు చేయవలసిన అవసరం ఉంది, మంత్రిగారు సమాధానం చెప్పవలసిన పరిస్థితిలో ఉన్నారు. రోగిని ఉదయం పడకొండున్నర గంటలకు ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకుపోతే అతను చనిపోయాడని మధ్యాహ్నం మూడంబావుకు డిక్లేర్ చేశారు. అంటే దీనిమధ్య 5 గంటల సమయం ఉంది. రోగి చనిపోయింది ఆపరేషన్ థియేటర్‌లోనే అన్న విషయం రోగిని బయటకు తీసుకురానే తెలిసిపోయింది. కాని డాక్టర్లు మధ్యాహ్నం మూడుంబావు దాకా ఏమి చేశారు ? అంటే డాక్టర్లు తమ తప్పును కప్పిపుచ్చు కొనడానికి, తమ తప్పు ఏమీ లేదని చెప్పుకోవడం కోసం జాప్యం చేశారు. దీనివల్ల సస్పిషన్ ఏర్పడుతోంది. కాబట్టి డాక్టరును సస్పెండ్‌చేసి విచారణ జరిపించండి.

మిస్టర్ స్పీకర్ : ఎంక్వయిరీ ఎగ్జిక్యూట్ అయింది కదా ?

శ్రీ ఎ. నరేంద్ర : ఇలాంటి డాక్టర్లవల్ల ఇంకా అనేక మంది ప్రాణాలుపోయే ప్రమాదం ఉంది.

మిస్టర్ స్పీకర్ : మీరు చేసిన సూచనను మంత్రిగారు దృష్టిలో పెట్టు కొంటారు.

డాక్టరు యం. ఎన్. ఎస్. కోదేశ్వరరావు : అధికారం వుంది కదా అని డాక్టర్లను సస్పెండ్ చేయడం కాదు. ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేసిన డాక్టరు తప్పు లేదని చెప్పారు. ఈయన కాక

Professor of Aneasthesia. Chief of that Ward was by the side of the patient.

కార్డియాక్ అరెస్ట్ అనేది జనరల్ అనెస్తిషియా వల్ల వచ్చే కాంప్లికేషన్ 2 వేల కేసుల్లో 2 కేసులో ఇలా జరుగుతుంటుంది. అతను కాక అనెస్థిషియా చీఫ్ ఉన్నాడు ప్లాస్టిక్ సర్జరీ చీఫ్, ఇతర డాక్టర్లు అక్కడ ఉన్నారు. దీనిపై సూపరింటెండెంట్ విచారణ చేసి ఇది అనిస్తిషియావల్ల వచ్చిన కాంప్లికేషన్ అని నిర్ధారణచేశారు. రెండవ

సారి ఎంక్వయిరీకి ఆదేశించిన తరువాత ఎంక్వయిరీ రిపోర్టు రాకుండా డాక్టర్‌ను సస్పెండ్ చేయడం మంచి పని కాదు. ఈ రకంగా డిమోరలైజ్ చేయడం కూడా మంచిది కాదు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : అధ్యక్షా. మంత్రిగారు ఏవిధంగా సరైన సమాధానం ఇవ్వలేదో ఒక దృష్టాంతం చెప్పుతున్నాను. ఫారెన్‌సిక్ ఎక్స్‌పర్టు రిపోర్టు, రానిదే అసలు మీరు ఏమీ చేయడానికి వీలు లేదు. దట్ ఈజ్ ది ఓన్లీ బేస్. అది రానిది మీరు విచారణలో తేలిందని ఏవిధంగా చెప్పగలుగుతున్నారు ? ఫొరెన్‌సిక్ రిపోర్టు వచ్చిన తరువాత మళ్ళీ ఎప్పుడు ఇచ్చారో లేదో అని తెలుస్తుంది. కాని ఆ రిపోర్టు ఇంత పరపు రాలేదు.

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు ; ఫోరెన్‌సిక్ ఎక్స్‌పోర్ట్స్ రిపోర్టులో గాని, ఎంక్వయిరీలోగాని డాక్టర్ను వల్ల ఏ మాత్రం లోపం ఉందని లేక ఏ మాత్రం అతని యొక్క నిర్లక్ష్యం ఉందని తేలినా డాక్టరును సస్పెండ్ చేయవచ్చు. ఇంకా ఎక్కువ పనిష్‌మెంటు ఇవ్వడానికి ప్రభుత్వం వెనుకాడదు.

డా. జి. మత్తాహలం (వేపంజెరి) : అధ్యక్షా, నాలుగు సార్లు ఆపరేషన్‌చేశారు. స్టెప్‌వైజ్ అని చెప్పారు. ఆ నాలుగుసార్లు ఆపరేషన్ టైమ్‌లో మత్తుమందు ఇచ్చిన డాక్టరు అతనేనా ? నాలుగుసార్లు ఆపరేషన్ చేసినప్పుడు మత్తు చేయడానికి ఇచ్చిన మందు ఒకటేనా అని తెలుపాలని కోరుతున్నాను.

స్పీకర్ : కేసు సీటులో తెలుస్తుంది.

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు : కేసు షీటులో ఉంటుంది. గౌరవ సభ్యులు కూడా డాక్టరు కాబట్టి వారికి కూడా తెలుసు. ఆ టైమ్‌నుబట్టి డోస్ తక్కువగా ఇస్తారు. అనెస్తెసియా ఓవర్ డోస్ ఇవ్వడానికి అవకాశం లేదు.

PAPERS LAID ON THE TABLE

MR. SPEAKER : All the papers are deemed to have been laid on the Table.

G.O.Ms. No. 395, Education, dated 10-8-1984

"A copy of the Andhra Private Teachers Training Institute (Regulation and Control) Rules, 1984 issued in G.O.Ms. No. 395 Education, dated 10-8-1984 and published in the rules supplement to Part-I Extraordinary of the Andhra Pradesh Gazette dated 18-8-1984, as required under sub-section (3) of Section 99 of the Andhra Pradesh Education Act, 1982."

G.O.Ms. No. 72, Education, dated 6-2-1986

" A copy of G.O.Ms. No. 72, Education, dated 6-2-1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of india. "

G.O.Ms. No. 324, Irrigation (P.W.D.) Dept.; D/30-9-1985

" A copy of the G O Ms. No. 324, Irrigation (P.W.D.) Department, dated 30-9-1985 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1986-87. DEMANDS FOR GRANTS

Minor Irrigation
Power Development
Multipurpose River Projects
Irrigation

శ్రీ సి. నర్సిరెడ్డి : ఆధ్యక్షా, ఇరిగేషన్ మరియు పవర్‌కు సంబంధించిన డిమాండ్లు సభకు అందించడం జరిగింది. ఈ సందర్భంలో మనవి చేసేదేమిటంటే, ఆంధ్రరాష్ట్రంలో పెద్దపెద్ద నదులు ఉన్నప్పటికి, కావలసినంత నీరు ఉన్నప్పటికి, సెంట్రల్ వాటర్ కమీషన్‌వారు మనకు వాటర్ ఎలొకేషన్ చేసినప్పటికి, శతాబ్దాలు గడచినప్పటికి, నేటి వరకూ కనీసం మనకు కేటాయించినటువంటి నీరునుకూడా ఉపయోగించుకోవడానికి వనరులను ఏర్పాటు చేసుకోలేకపోవడం చాలా విచారకరమైన విషయమని మనవి చేస్తున్నాను.

(శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్‌గారు ఆధ్యక్షస్థానంలో ఉన్నారు)

హస్తవంగా చెప్పాలంటే, 'అన్నీ ఉన్నాయిగాని అల్లానినోట్లో శని ఉంది' అన్నట్లుగా ఆంధ్రరాష్ట్రానికి ఈరోజు కృష్ణా, గోదావరి నదులపై, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు, కృష్ణా బ్యారేజ్, పోచంపాడు మొదలైన ప్రాజెక్టులు ఎన్నో ఉన్నాయి. వాటన్నిటి నిర్మాణం పూర్తి చేసుకున్నట్లయితే చాలావరకు మన రాష్ట్రంలో స్థవ

సాయాన్ని అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, దారిద్ర్యాన్ని కూడా దూరం చేసుకునే అవకాశం లేకపోలేదు కాని స్వాతంత్ర్యం సంపాదించి 38 సంవత్సరాలు గడచినప్పటికీ కూడా, కాంగ్రెసువారు ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికి కూడా రాష్ట్రాభివృద్ధిపై వీరి పరధానాన్ని తొలగించడానికిచేసిన ప్రయత్నంమాత్రం చాలాతక్కువని నేను మనవి చేస్తున్నాను. దాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ మూడు సంవత్సరాలలో కూడా వీరు ఏమైనా అభివృద్ధిని సాధించడానికి ప్రయత్నం చేశారా? కాంగ్రెసు వారి మాదిరిగా కాకుండా వాస్తవంగా ప్రజల మేలుకోరి, రాష్ట్రంమొత్తం మేలుకోరి అభివృద్ధిని సాధించి ఈ ప్రాంతానికి ఏమైనా లాభాన్ని చేకూరుస్తారా? అని చూస్తుంటే అది ఎక్కడా కనిపించడం లేదు. వీరుకూడా అదే తత్వాడకే దుస్తున్నారు. కాంగ్రెసు వారు ఏవిధంగా పరిపాలన సాగించారో అదే విధంగా సాగిస్తూ వారు చేసిన పొరపాట్లు, తప్పులు వీరుకూడా చేస్తున్నట్లు మాత్రం కనిపిస్తుందని మనవి చేస్తున్నాను. ఉదా :- ఈరోజు నాగార్జునసాగర్ ఆంధ్రరాష్ట్రంలో చాలా ముఖ్యమైన ప్రాజెక్టు అని అందరికి తెలుసు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే దాదాపు 22 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించడానికి అవకాశం ఉంది. అయితే నేటి వరకు కూడా ఇది పూర్తికాలేదు. ప్రాజెక్టును ప్రారంభించి 30 సంవత్సరాలు గడచినా నేటివరకూ ఇంకా 5 లక్షల ఎకరాలకు నీరు అందించాల్సిన అవసరం ఉంది. అనుకున్న విధంగా లక్ష్యాన్ని మాత్రం 30 సంవత్సరాలు గడచినా సాధించ లేకపోయాము. నాగార్జునసాగర్‌కు రెండు కాలువలున్నాయి. ఒకటి ఎడమ కాలువ, రెండవది కుడికాలువ. కుడికాలువ దాదాపు 11 లక్షల ఎకరాలకు నీరు అందించవలసిన అవసరం ఉంది. దాదాపు 11 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లుగా వారి రికార్డు ద్వారా తెలుస్తున్నది. కాని ఎడమ కాలువ క్రింద ఎళ్లప్పుడు కరువు కాటకాలకు గురయ్యే మెట్ట ప్రాంతం, చాలా వెనుకబడిన ప్రాంతం. వీరిదికం తాండవిస్తున్నటువంటి ప్రాంతం అయిన నల్లగొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాలలో ఉండే మెట్ట ప్రాంతాలకు దాదాపు 10 లక్షలకు పైగా నీరు అందించవలసిన అవసరం ఉంటే 7, 8 లక్షలకు మాత్రమే ఈరోజు నీరు అందిస్తున్నారు. ఈ తేడా ఎందుకు వచ్చిందో వారికు అర్థం కావడం లేదు ఒకవైపు బాగా ఉండే ప్రాంతాలు, గుంటూరు, ఒంగోలు లాంటి ప్రాంతాలకు అనుకున్న రీతిగా 11 లక్షల ఎపరాలకు నీరు అందించడం జరుగుతున్నది. ఎక్కడ వీదతనం ఉందో, అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలున్నాయో, ఈరోజు వరకు కూడా, 30 సంపత్సరాలు దాటినా కూడా మొట్టమొదట ఈ ప్రాంతానికి నీరు అందించే ప్రయత్నం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వెనుకబడిన ప్రాంతాలను

మూలకునెట్టి, మరచిపోవడం జరిగింది. ఇంకా ఈ ప్రాంతాలకు 3-4 లక్షల ఎకరాలకు నీరు అందించవలసిన అవసరం ఉంది. ఎందుకు ఈ విధంగా ఈ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని తమద్వారా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఎందుకు ఈ ప్రభుత్వాన్ని అడిగేవారు లేరనా ఈ ప్రాంతంలో ఏమి చేసినా ఏమి కాదు, నీరు కదలరు, మెదలరు కాబట్టి, ఎక్కడ అయితే అడుగుతారో, ఎక్కడ అయితే హుషారుగా ఉన్నారో, జాగృతి ఉందో ఆప్రాంతాన్ని చేయకపోతే దీనుకోరు అనే ఉద్దేశ్యం ఏమైనా ఈ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నిస్తున్నాను. ఆది మంచి పద్ధతి కాదు. ప్రభుత్వ ధర్మం కాదు. ప్రభుత్వ విధానం ఆ విధంగా ఉంటే అది సరైన విధానం కాదు. ప్రజలకు ద్రోహం చేసే విధానమవుతుంది. ఇది ప్రభుత్వంగమనించాలని తమద్వారా కోరుతున్నాను. ఇప్పటికైనా ఆతి తొందరగా ఎడమకాలువ క్రింద నీరు ఈరోజు వరకు అందకుండా ఉండో ఆ ప్రాంతాలకు నీరు అందించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా శ్రీశైలం ప్రాజెక్టును సంబంధించిహుదా ఎడమకాలువ ఒకటి ఉంది. దానిద్వారా ఎల్లప్పుడు ప్రమాపీడిత ప్రాంతాలైన నల్లగొండ, దేవరకొండ మహబూబ్‌నగర్ జిల్లాల్లో కల్వకుర్తి, మిర్యాలగూడ (నల్లగొండ) మెట్ట ప్రాంతాలన్నింటికీ కూడా నీరు అందించవలసిన అవసరం ఉంది. ఏమీ చేశారు ఈ ప్రాజెక్టును 6వ పంచవర్ష ప్రణాళికలో చేర్చారు అభ్యంతరం. 6వ పంచవర్ష ప్రణాళిక కూడా పూర్తి అయిపోయింది. కాని ఆ ప్రాజెక్టుపై ఖర్చు పెట్టింది ఒకసారి చూస్తే ఆ ప్రాజెక్టు అంచనా మొత్తం రు. 480 కోట్లు కాగా దీనిని 6వ పంచవర్ష ప్రణాళికలో చేర్చినప్పటికి 6వ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయిపోయేసరికి రు. రెండు కోట్ల 70 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. ఎంత విచారకరమైన విషయం. వాస్తవంగా మీరు ఆ ప్రాంతాలను ఆలోచిస్తున్నారా ప్రమాపీడిత ప్రాంతాలను గురించి వెనుకబడిన ప్రాంతాలను గురించి ఆలోచిస్తున్నారా తెలంగాణా గురించి కనీసం మీరు ఆలోచించే ప్రయత్నం చేస్తున్నారా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఎందుకు ఇంత జాప్యం జరుగుతున్నది 6వ పంచవర్ష ప్రణాళికలో ఈ ప్రాజెక్టును చేర్చినప్పటికీ కూడా కనీసం పనికూడా ప్రారంభించకుండా ఇంత వెనుకబడిన అవసరం ఏమి ఉంది నిజంగా చెప్పాలంటే, చాలా అన్యాయం తెలంగాణా ప్రాంతానికి చేస్తున్నారు. ఇది సహించడం చాలా కష్టంగా ఉందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఎంతచక్కని అయితే ఈ వెనుకబడిన ప్రాంతాలగురించి ఆలోచించదో, అన్యాయాన్ని ఆరికట్టేటట్టుంటి ప్రయత్నం చేయదో అప్పుడు గడ్డురోజులు కూడా వస్తాయనే విషయాన్ని గమనించాలని తమద్వారా తెలియచేస్తున్నాను. ఇప్పుడు అయినా గాని ఈ హెచ్చరికను గమనించాలని కోరు

తున్నాను. నిజంగా ఈ ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఏమీ చేయలేకుండా ఉన్నారు, మీకి చేసినా, చేయకపోయినా అడిగేవాళ్ళు వీరికిలేదు, పెంచిలపై నిలబడే శక్తి లేదు, అల్లరి స్పష్టించే శక్తి లేదనుకోవడం, ఎవరైనా మంచితనాన్ని పిచ్‌నెస్‌గా తీసుకుంటే అది పొరపాటు. పిల్లినిగూడా ఒంటించి కొడితే పిల్లి పులి అయి విజృంభిస్తుందనే విషయాన్ని మర్చిపోకూడదు.

(చైర్మన్‌గారు గంట కొడచారు)

అధ్యక్షా, క్షమించాలి. చాలా ఇంపార్టెంటు విషయం స్పీకరుగారిని కోరి ప్రత్యేకంగా సమయాన్ని తీసుకున్నాను. మీరు క్షమించాలి. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలి. .

చైర్మన్ : బాగారెడ్డిగారు, రాఘవరెడ్డిగారు, నర్సింహారెడ్డిగారు ఉన్నారు. అందరూ ఉన్నారు. ఈ రోజు డిమాండ్సు కంప్లీట్ చేయాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి : ఇది కంప్లీట్ చేయాలి నిజమే. క్వశ్చన్ టైమ్‌లో అడగాలంటే డిమాండ్ మీద డిస్‌కస్ చేయమంటారు. డిమాండ్ మీద మాట్లాడుతూ ఉంటే 10 నిమిషాలయింది టైమ్ లేదంటారు. జవాబు చెప్పించాలంటే టైమ్‌లేదంటారు. మనము ఆషామాషీ చేసుకోడానికి అసెంబ్లీకి వస్తున్నామా ప్రజలు మమ్ములను ఇక్కడకు ఎందుకు పంపించారు – మీరు కూర్చున్నది. మేము చెప్పేది ఈ ప్రభుత్వం వినేటట్టుగా అవకాశం కల్పించాలని, ఆ బాధ్యత మీ మీద ఉంది.

చైర్మన్ : మీరు కంప్లీట్ చేయండి.

శ్రీ సి. నర్సిరెడ్డి : అందుకని నేనుచెప్పేది ఏమిటంటే ఎవరినయినాకాని, ఎంత ఐలహీనులను అయినా కాని, ఎంత సామాన్య మనుష్యులను అయినాకాని, ఎంత సత్తువ లేకున్నా కాని, వారి పట్ల ఈ ప్రభుత్వం ఎంతపక్షపాతం వహిస్తోందో, ఎంత నిర్లక్ష్య వైఖరి వహిస్తోందో అది సహించేదికాదని ఇకముందయినా కనీసం న్యాయం చేకూర్చాలనే ప్రయత్నముతో ఈ ప్రభుత్వం ముందుకు వెడితే వారికి మంచిరోజులు వస్తాయి. వారికి న్యాయం చేసినవారు అవుతారనేటట్టుగా విషయాన్ని వారు గుర్తించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఇకపోతే అదే విధముగా శ్రీశైలం ఎడమ కాలువ వేదైతే ఉందో దానికి గత సంవత్సరం అంటే 1985-86లో రు. 15 కోట్లు కేటాయించారు. ఈ రు. 15 కోట్లు ఖర్చుపెట్టి ఆ ప్రాజక్టు నిర్మాణం మొదలుపెట్టాలంటే దానికిగాను రు. 8 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. దీనినిబట్టి చూస్తే ఈ ప్రభుత్వం

యొక్క వై ఖరి ఎంత నిర్లక్ష్యముగా ఉందో, ఈ ప్రాంతం వారిపై ఎలా ఉ దో ఆనేది కనపడుతూ ఉంది. కమీసం కేటాయించిన డబ్బు – బడ్జెట్‌లో కేటాయి చిన డబ్బు కూడా ఖర్చు పెట్టలేదంటే అది ఎంతవరకు న్యాయం, ఎంత అన్యాయం చేస్తున్నారు. ఈ ప్రజలు ఇకముందు ఈ విషయాన్ని సహించరు అనే సంగతి గమనించవలసిన అవసరం ఉంది. ప్రజలే కనుక వాస్తవముగా దీనిని గుర్తించినట్లయితే, మీకు గత అనుభవాలు గుర్తుండే ఉంటాయి, కాంగ్రెసు వారు ఇదే విధముగా అన్యాయం చేస్తూ ఉండే రోజులలో తెలంగాణా మూవ్‌మెంట్ ఎలా విజృంభించిందో, తెలంగాణా ప్రజలు ముందుకు వచ్చి ఆరోజు జరిగిన అవ్యాయాలను ఎదుర్కొడానికి ల్యాగాలు చేయడం, చనిపోవడం అందరికి తెలుసు. ఈ తెలంగాణా ప్రాంతములో మళ్ళా ఒకసారి అలాంటి సీన్ చూడాలని ఏమైనా ఈ ప్రభుత్వానికిఉందా అని చెపుతున్నాను. నాయొక్క ఉద్దేశం ఈ ప్రాంతం యొక్క ప్రజలను రెచ్చగొట్టాలన్ని కాదు, ఈ ప్రాంతాన్ని రెచ్చగొట్టాలని కాదు. కాని వాస్తవాలు ఈ ప్రభుత్వం తెలుసుకోవాలి. ఇలాంటి అవకాశం మళ్ళా ఈ ప్రాంతములో ఎచ్చేటట్లు చేయకుండా, ఇలాంటి రెచ్చగొట్టేటటువంటి పరిస్థితి ఈ ప్రాంతములో లేకుండా సక్రమముగా, న్యాయము చేసేదానికి న్యాయం చేకూర్చడానికి ప్రయత్నం చేయాలని తమద్వారా మనవి చేస్తున్నాను. అదే విధముగా జూరాలప్రాజక్టు తీసుకుంటే పెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న ప్రాజక్టు ఇది. ఈ ప్రాజక్టు చాలా పెనుకబడిన ప్రాంతములో, ఎక్కువుడు కరువు కాటకాలను గురయ్యేటటువంటి ప్రాంతములో నీటి సరఫరా చేసి ఆ ప్రాంతానికి కొంతలో కొంత లాభం చేకూర్చాలనే ఉద్దేశముతో సి.డబ్ల్యు.సి కేపలం ఈ కరువు ప్రాంతానికి అనేటటువంటి ఉద్దేశముతో నీరు కేటాయించడం జరిగింది. ఆ నీరు 17.84 టిఎంసి ఈ ప్రాజక్టుకు కేటాయించడం జరిగింది. అయితే ఈ ప్రాజెక్టును 1981లో ప్రారంభించడం జరిగింది. మరి ఈ ప్రాజక్టు అంచనా అప్పుడు రు. 74.40 కోట్లుఉండినది. కాని ఈరోజువరకు నత్తనడక నడుస్తూ ఉంది. పోయిససారి నేను అసెంబ్లీలో ప్రశ్న వేసినప్పుడు మన ఇరిగేషన్ శాఖామాత్యులు జవాబు చెప్పారు. రు. 74 కోట్లు ఉండేటటువంటి అంచనా నేటికి రు. 181 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఈ ప్రాజెక్టుకూడా ఆరవ పంచవర్ష ప్రణాళికలో ఉన్నది. ఆరవ పంచవర్ష ప్రణాళికలో పూర్తి కావలసి ఉండినది. కాని ఈరోజు వరకు చూసినట్లయితే ఈ ప్రాజక్టు చాలా నెమ్మదిగా, నత్తనడక నడుస్తూ ఉంది అని ఈ ప్రభుత్వం వారు అందించిన ఫిగర్స్ ద్వారానే తెలుస్తోంది. మరి ఈ ప్రాజక్టుకు 17.84 టిఎంసి వాటర్ ఎలాకేట్ చేసినప్పటికి రిజర్వాయర్ మాత్రం 10.5 టిఎంసి కి సరిపోయేంత మాత్రమే కట్టుతున్నారు. 18 టిఎంసి వాటర్ ఎలాకేట్ చేసినప్పుడు

10.5 టిఎంసికి దించి చిన్నదిగాకట్టడానికి కారణంఏమిటని తమద్వారా ప్రశ్నిస్తున్నాను.

(చైర్మన్ గారు బెల్ కొట్టారు)

వాస్తవముగా చూస్తే ఇది అన్యాయం కాదా, తమరు చెప్పండి అధ్యక్షా గంటకొట్టేబదులు. ఈ అన్యాయాన్ని చెప్పవద్దంటారా? అయితే ఎందరాల ప్రాజక్టుకు ఎలాకేట్ చేసినటు వంటి 18 టిఎంసి వాటర్‌ను 10.5 టిఎంసి కి తగ్గి చి ఇప్పుడు నిర్మాణం చేస్తున్నారు. చాలా అన్యాయం జరుగుతోందన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ ప్రాజక్టును గత సంవత్సరం కేటాయించినటువంటి రు. 8 కోట్లలో సగం డబ్బు ఖర్చయిందోలేదోకూడా ఈ లెక్కలద్వారా తెలియడంలేదు. ఎందుకు ఖర్చు కావడం లేదు? ఒకపక్కన కేటాయించిన దానికంటె ఎక్కువ డబ్బులు ఖర్చుపెట్టి చాలా త్వరితగతిన ప్రాజక్టుల నిర్మాణం జరుగుతూ ఉంటే ఈ వెనుకబడిన ప్రాంతములో కేటాయించిన డబ్బు కూడా ఖర్చు కాకుండా పోతోంది అంటే ఇది ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరా లేకపోతే ఈ ప్రాంతములో ప్రాజక్టులు నిర్మించకూడదనే ఉద్దేశమా, ఏమిటని మాత్రమే నేను తమరి ద్వారా అడుగుతున్నాను. మూడు సంవత్సరానికి రు. 1 కోటి మాత్రం పెట్టుకుంటూ పోతూ ఈ సంవత్సరం రు. 8 కోట్లు, పచ్చే సంవత్సరం రు. 9 కోట్లు అయితే ఈ రు. 181 కోట్లతో పూర్తి అయ్యే ఈ ప్రాజెక్టు ఈ ఎనిమిది, తొమ్మిది కోట్లతో మా హయాములో కాదుకదా మా పిల్లల హయాములోకూడా పూర్తి అవుతుందా లేదా అనే నమ్మకం లేకుండా పోతోందనే విషయాన్ని తమకు మనవి చేస్తున్నాను.

ఇదే విధముగా నిజాం కాలములో నైజాం రాష్ట్రం ఉన్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలో అప్పర్ కృష్ణా, భీమా అనే రెండు ప్రాజక్టులనిర్మాణం చేయాలనే ఉద్దేశముతో ఆరోజు మొత్తం సర్వే జరిపి ఎస్టిమేట్స్ తయారుచేయడం జరిగింది. ఆ ప్రాజక్టుల ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 7 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయాలనే ఉద్దేశము ఉండినది. దురదృష్టవశాత్తు ఆంధ్ర ఏర్పాటుఅయిన తరువాత ఈప్రాజక్టులను అన్నిటిని కూడా మొత్తం మూసి వేయడం జరిగింది. ప్రాజక్టులకు ఉండే నీరు అంతా క్రింద నాగార్జునసాగర్‌కో, శ్రీశైలం ప్రాజక్టుకో తరలించడం జరిగింది. కాని పైన ఉండే జిల్లాలను ఎప్పుడు ఎండిపోయి కరువుకాటకాలకు గురయ్యే విధంగా ఉంచరం జరిగింది. ఇది చాలా అన్యాయమైన విషయం. ఈ మధ్యనే మహబూబ్‌నగర్ జిల్లాతో భీమా ప్రాజక్టుకు ఫీజిబిలిటి రిపోర్టు తోసం సర్వేజేసి గవర్నమెంటుకు పంపించాలనే ఉద్దేశముతో ఒక సర్వే డివిజన్‌ను వేయడం జరిగింది. ఆ డివిజన్‌వారు మొత్తం సర్వే

చేసి ఫీజిబిలిటీ రిపోర్టు గవర్నమెంటుకి పంపించారు. ఆ రిపోర్టు గవర్నమెంటుముందు ఉంది. ఈరోజు వరకు గవర్నమెంటువారు దీనిపైన నిర్ణయం తీసుకోలేదు. ఈ ప్రాజక్టు అవుతుందా లేదా అనేటటువంటి విషయం అనుమానాస్పదముగా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వము వారు ఈ రిపోర్టు గురించి ఆలోచించి ఒక సత్వరమైన తీర్పు తీసుకోవాలని నేను వారికి మనవి చేస్తున్నాను. ఆర్.డిఎస్. కెనాల్ ఉంది. ఆర్ డి ఎస్. కెనాల్‌నుంచి ఆలంపూర్ రాయికాల్‌లో 87వేల ఎకరాలకు నీరు అంది చాలసిన అవసరం ఉంటే 50 వేల ఎకరాలకు మాత్రమే అందించడం జరుగుతోంది. 80 వేల ఎకరాలకు బదులు 50 వేల ఎకరాలకు మాత్రమే అందించడంవల్ల 30 వేల ఎకరాలకు నీరు అందించడం లేదు. ఇందులో కూడా అన్యాయం జరుగుతూ ఉంది. మరి ఈ 30వేల ఎకరాలకు నీరు అందించడానికి త్వరితగతిన అవసరమైన చర్యలుచేపట్టి ఈ రాజోలిబండ ప్రాజక్టును కూడా సరిదిద్ది ఆన్ని అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను.

1-00 P. M.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, ఇరిగేషన్, పవర్ బడ్జెట్ చూస్తే చాలా దయనీయంగా వుంది మన రాష్ట్రములో అన్ని నీటి వనరులున్నాయి. ఖనిజ సంపద వుంది. కాని ఉపయోగించుకోవలసిన పరిస్థితిలో వున్నాం. ప్రారంభించిన ప్రాజక్టులను ఎప్పటికి పూర్తి చేస్తారు? కేటాయించిన డబ్బును ఖర్చు పెట్టలేని పరిస్థితి కన్పిస్తున్నది. ఈ ప్రాంతాలను, ప్రాజక్టును కాంగ్రెస్ ప్రభుత్వాలు యింతకాలము పొడిగించడం వల్ల వ్యయం పెరిగిందని చెబుతున్నారు. కాని ఈ ప్రభుత్వ కాలములో వీటిని పూర్తి చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటనేది అర్థం కావడంలేదు. తుంగభద్ర ఎగువ కాలువ వుంది. కరువుకు గురవుతున్న ప్రాంతము. దీనికి రు. 117 కోట్లు 70 లక్షలు అవసరమని డిమాండ్‌లో చూపించారు. ఇప్పటికి రు. 49 కోట్ల 70 లక్షలు ఖర్చు అయింది. పోయిన సంవత్సరం రు. 8 కోట్ల 25 లక్షలు మాత్రమే ఖర్చు చేశారని చూపించారు. ఇప్పుడు రు. 6 కోట్లు కేటాయించారు. ఇది ఎప్పటికి పూర్తవుతుంది? అనంతపురం జిల్లా కరువుతో బాధపడుతోంది. పూర్తయ్యే పద్ధతిలో కేటాయింపులు లేకపోతే ఎట్లా పూర్తి చేయడం సాధ్యమవుతుందనేది చర్చించుకోవలసిన అవసరం వుంది. శ్రీశైలం ఎడమ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ సొరంగం ద్వారానా అనేది తరువాతి సంగతి కాని పోయిన సంవత్సరం కేటాయింపు రు. 15 కోట్లను, 8 కోట్ల 14 లక్షలు ఖర్చుపెట్టేశట్లు చూపిస్తున్నారు ఇది ఎక్కడి అన్యాయం? అంతకుముందు రు. 2 కోట్ల 70 లక్షలు, ఇప్పుడు రు. 8 కోట్ల 14 లక్షలు ఖర్చుపెట్టి, 15 కోట్లు కేటాయించినట్లు చూపిస్తే ఎప్పటికి పూర్తవుతుంది? ఏ ఆటంకాలవల్ల తక్కువ ఖర్చు పెట్టడం జరుగుతోంది? సింగూరు హైదరాబాదుకు మంచినీరు యిచ్చే ప్రాజక్టు కేటాయింపులు చూస్తే

10 సం॥త్సరాలైనా పూర్తయ్యే పరిస్థితి కన్పించుటలేదు. ఈ పద్దుకు 2, 8 వందలు కేటాయిస్తే సమస్య పూర్తికాదు. ఏ ప్రపంచ బ్యాంక్ సహాయము తీసుకొనో పూర్తి చేయాలసి వుంటుంది. 10 ప్రాజక్టులు కేంద్రం దగ్గర క్లియరెన్స్ కోసం వున్నాయి. 27 ప్రాజక్టులు ఇన్వెస్టిగేషన్‌లో వున్నాయి. 15 ప్రాజక్టులు మొదలుపెట్టి నడుస్తున్నాయి. 8 ప్రాజక్టులకు తల రోజ లేదు. ఇచ్చంపల్లి ప్రాజక్టు 8 రాష్ట్రాలకు సంబంధించి ట్రిబ్యునల్ బోర్డ్ వేయాలసిన అవసరం వుంది. వేయకపోతే ఎట్లా పూర్తివుతుందిః చనదులను ఉపయోగించుకొనకనే పరిస్థితిలో ఎందుకు వుండాలిః అవసరమైతే 5, 6 వందల కోట్లు ప్రభుత్వమైనా తీసుకోండి. అదనంగా కేంద్రాన్ని అడిగి 5, 10 సంవత్సరాలలో 5, 6 వేల కోట్లు కేటాయించకపోతే ఈ ప్రాజక్టులు పూర్తికావు. వాడు చేసిన వాగ్దానం ప్రకారం శ్రీశైలం ఎడమ కాలువ, శ్రీరామసాగర్ రెండవ దశ, పూర్తికావు. తెలుగు గంగను 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. 3వ సంవత్సరంలోకి వస్తున్నాం. ఇక మిగిలినది 2 సంవత్సరాలు. మొదలు కాలేదుఃఎప్పటికి పూర్తివుతుందిఃప్రయత్నం చేయాలి. ఈ ప్రాజక్టుల నిర్మాణం ఆలస్యమైతే నష్టమవుతుంది. సలహాలున్నాయి. ఉపయోగించుకొనడానికి అవకాశం వుంది అని కేంద్రంతో పోట్లాడి అయినాసరే అదనంగా డబ్బు తెచ్చుకొనడానికి ప్రయత్నంచేస్తే తప్ప సాధ్యంకాదు. పబ్లిక్ రుణాన్ని తీసుకొనడానికి అనుమతి తీసుకోవాలి. చిల్లర కేటాయింపులతో పనికాదు. విద్యుచ్ఛక్తి సంగతి మరీ అన్యాయంగా వుంది. వెంటనే ఫలితాన్ని యిచ్చేది విద్యుచ్ఛక్తి. ఉత్పత్తి, పంపిణీ చాలా అధ్వాన్నంగా వుంది. నాగార్జునసాగర్ ఎడమ కాలువ దగ్గర విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయ్యే అవకాశం వుంది, అన్నారు. అవకాశం వున్నపుడు ఎందుకు సాధ్యము కావడం లేదుఃఎందుకు ఆగిండిఃఃః

అంతేచేస్తే తక్కువ వస్తుంది తప్ప ఎక్కువరాదు. కరువుతో బాధపడుతున్న ఏరియాలలో 150 అడుగుల లోతున బోర్‌వెల్ వేసుకుని కరెంటు మోటారు వుంటేతప్ప నీటిని బయటకు తెలేని పరిస్థితులలో బాధపడుతూ వుంటే విద్యుచ్ఛక్తిని సప్లయి చేయలేని పరిస్థితిలో వున్నాం. విద్యుచ్ఛక్తి పంపిణీలో ఈ సమస్య ఎంతగా ఎదురవుతోందీ ఈ సంవత్సరం విద్యుచ్ఛక్తి పంపిణీకి అదనంగా కేటాయించవలసిన అవసరం వుంది.

మీరు కాంతిపథం కరువు ప్రాంతాలన్నింటికీ పెట్టారు. ఈ క్రాంతి పథం కార్యక్రమం వ్యవసాయ పంపుసెట్లు వేయడానికి కూడా విస్తరిస్తే మంచిది. జ్వం కష్టం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఎంతమేరకు కష్టంచేయాలంటే అంత మేరకు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. తక్కువ అయితే అప్పు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారు. బోర్స్ వేసి ఎదురుచూసేకంటే, కష్టపడితే పశువులకు ఇంతమేత, నీరు దొరుకుతుంది అనే ఉద్దేశంలో ఉన్నారు. విద్యుచ్ఛక్తికూడా వర్తింపచేసి ఏ రూపంలో ఇచ్చినా కూడా మొత్తం వచ్చి తీసుకునే అవకాశం ఉంది. దానినికూడా గమనించమని కోరుతున్నాను. మీడియమ్ ప్రాజెక్టు కూడా అలాగే ఉంది. మీడియమ్ ప్రాజెక్టు కూడా 23 చేపట్టవలసి ఉంది. చాలాభాగం ఇన్వెస్టిగేషన్ స్టేజ్‌లోనే ఉన్నాయి. వాటి యొక్క కేటాయింపులుచూస్తే అవికూడా అక్కడ కొంత, అక్కడ కొంత పెప్పకూడదు కానీ తిరుపతిలాగా తలా ఇంతచేసిపెట్టినట్లుగా ఉంది తప్ప, చాలకుండా పాయసం వండి శతకోటి లింగాలకు పెట్టినట్లుగా ఒక సామెత మాదగ్గర ఉంది, కొంచెంచెండి అందరికీ పెట్టాలంటే సరిపోదు. ఇవన్నీ చూపించడానికి పనికి వస్తున్నాయి తప్ప ప్రయోజనం కలగదు. మైనర్ ఇరిగేషన్ పేరు మీద చాలా భాగం దుర్వినియోగం అవుతున్నది. మీరు వెళ్ళి ఒక్కసారి పరిశీలించమని చెబుతున్నాను. నల్లగొండ జిల్లా ఏపూరుప్రాజెక్టు 28 లక్షల రూపాయలతో కట్టవలసి ఉంది. 17 లక్షల రూపాయలతో కట్టారు. కంట్రాక్టరు చేస్తుంటే అది తెగిపోయింది. రు. 8 లక్షలు పెట్టి మళ్ళీకట్టారు. మళ్ళీ తెగిపోయింది. ఒక్క ఎకరాకు నీరు పారలేదు. రు. 28 లక్షలు ఖర్చు అయింది. గాంధీసాగరు కట్టారు. దాదాపు 10, 15 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు. 1500 ఎకరాలకు నీరు పారుతుంది అన్నారు. 150 ఎకరాలకు మాత్రమే వస్తున్నది. అది కూడా కాలువల క్రింద పంటలుతున్నాయి. కంట్రాక్టర్లు చేసేటటువంటి ప్రాజెక్టులు పూర్తి కాకుండా ఉంటున్నాయి. వాటిలో చాలాభాగం మైనర్ ఇరిగేషన్ ఉన్నాయి. దయచేసి వాటిని మంత్రిగారు పరిశీలించవలసిందిగా కోరుతున్నాము. గతంలో అన్నీకూడా మంత్రి మహోదయులు, వారి అనుచరులే కంట్రాక్టులు చేపట్టినవిగా ఉన్నాయి. ఇక

ముందు ఇలాంటి ఒప్పందాలు జరగకుండా చూడాలి. ఇకముందు ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి. మైనర్ స్కీమ్స్ వ్యర్థంగా పోయేకంటే, మేజర్ ప్రాజెక్ట్స్ నిర్మించాలని, ఏ ఏ ప్రాంతాలయితే కరువు గురవుతున్నాయో వాటికి ప్రయారిటీ ఇచ్చి వాటిని పూర్తి చేస్తారా? కరువుగా ఎడారుల గురయ్యే రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు, మహబూబ్‌నగర్ జిల్లాలకు కేటాయించిన కేటాయింపులు చూస్తే చాలా హాస్యాస్పదంగా ఉంది. త్రైలం ఎదమ కాలువ క్రింద పండే వాటికి మీరు బడ్జెట్‌లో 10 శాతం అయినా కేటాయిస్తారా? డ్రాట్ ఏరియాలకు 10 శాతం కేటాయించి ఆ ప్రాజెక్టులు పూర్తి అయ్యేట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. సుందరయ్య (సూర్యాపేట): గౌరవనీయ అధ్యక్షా, ముందు 4డిమాండ్లు ఉన్నాయి. చిన్నతరహా, మధ్యతరహా, పెద్ద తరహా నీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తి యొక్క అభివృద్ధి గురించి. వీటికి కొన్ని కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ యొక్క ఎనిమిది ఆమోదం కొరకు సభముందు ఉంచారు. ముఖ్యంగా చిన్న తరహా నీటి పనులకు రు. 50,15 81,000 లు కేటాయించారు. అయితే వీటిలో 4 డిపార్టు మెంటులు పనిచేస్తున్నాయి. నీటి పారుదల శాఖ, భూగర్భ జలశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ శాఖ. అయితే ముఖ్యంగా ఇవి చెరువులు, కుంటలు, ఎత్తిపోతల పథకాలు, మంచినీటి బావులు, స్వయంసేవ పథకాలుద్వారా అభివృద్ధి పరచే చిన్న నీటి తరహా శాఖ ఉన్నాయి. ఈనాడుముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు కరువుతో ఉండి, తీవ్రమయిన నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న సమస్య ఉంది. దీనిగురించి గౌరవసభ్యులు ఎందరో చర్చించారు. ఆదే విధంగా పశువులకు మేత పెంచడానికి నీరు లేదు. త్రాగడానికి నీరు లేదు. గడ్డి పెంచడానికి సరయిన నీటి వనరులు లేక బావులు, చెరువులు, కుంటలు ఎండిపోవడం జరిగింది. వీటికి నీటి సౌకర్యం కల్పించడానికి ఎక్కువ బోర్‌వెల్స్ వేసయినా, లేకపోతే పల్లపు ప్రాంతాలలో గుంటలు కాని, చెరువులలో కాని నీళ్ళు ఉన్నప్పుడు 6 ఇంచెల బోర్‌వెల్స్ వేసయినా, పశువుల మేతకు, మంచినీటికి వసతి కల్పించడానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. చెరువులు కుంటలు పరమత్తు చేస్తున్నాము. చెడిపోయిన, తెగిపోయిన గుంటలుంకే బాగుచేసి, ఎక్కువ నీరు ఉండడానికి బోర్‌వెల్స్ వేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈరోజు చెరువులు, కుంటలలో నీళ్ళు లేకపోతే, నీటి వనరులు కల్పించడానికి ప్రభుత్వం ఎక్కువ నిధులను కేటాయించి, బోర్‌వెల్స్ వేయవలసిన పరిస్థితి ఎంతయినా ఉంది. ముఖ్యంగా బావులు త్రవ్వినప్పుడు, ఒక్కొక్క బావి 40, 50 అడుగుల లోతు త్రవ్వినా నీరులేని పరిస్థితి ఉంటున్నది. రైతాంగానికి నష్టం కలుగుతున్నది. 4 1/2, 6 ఇంచెల

బోర్స్ వేసి, కనీసం 50, 100 అడుగుల లోతు వేయాలి. బోర్స్, వేయడానికిముందు భూగర్భ జలశాఖ పరీక్ష నిమిత్తం పంపి, ఇంజనీర్లు చెప్పిన స్థలాలలో బావులు కానీ బోర్‌వెల్స్ కానీ వేసి, రైతాంగానికి, ముఖ్యంగా పశువుల మేతకు, పశువుల నీటి వసతికి ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. వీటిపై సత్వరమయిన చర్యలు తీసుకోవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా చుధ్య తరహా నీటి విషయాలకు వచ్చినట్లయితే మన రాష్ట్రంలో అనేకమయిన ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. ఈ ప్రాజెక్టులకు కొన్ని కోట్ల రూపాయలు కేటాయించారు. కానీ ప్రాజెక్టులలో నీళ్ళు లేక అనేక ఇబ్బందులు పడుతూ, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్య అందరికీ తెలుసు. ముఖ్యంగా నా నియోజక వర్గంలో మూసీ ప్రాజెక్టు రు. 20, 30 కోట్ల విలువతో ఉన్న ప్రాజెక్టు. ఇంతక్రితం 41,800 ఎకరాలకు పంటనీరు ఇచ్చే ఈ ప్రాజెక్టు క్రింద ఈరోజు 400 ఎకరాలకు కూడా నీరు పారే పరిస్థితి లేదు. ఈ ప్రాజెక్టుకు శాశ్వత మయిన పరిష్కారం కావించడానికి ప్రభుత్వం సత్వరమయిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మూసీ ప్రాజెక్టులోకి నీరు రావాలంటే కొన్ని వారు తెలివిచ్చారు. మూసీకి నీరు రావాలంటే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచీ కాకతీయ కాలువ ద్వారా నీరు రావాలని వారి నివేదికలో సమర్పించారు. ఈ యొక్క మూసీ ప్రాజెక్టు గుండా నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు ఒక కోటి 90 వేల హెక్టార్లకు నీళ్ళు ఇస్తామని ఈనివేదికలో సమర్పించారు. మూసీ ప్రాజెక్టులోకి 284 నుంచీ 349 అంటే 65 కి. మీ కాలువ త్రవ్వినట్లయితే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువద్వారా రెండవదశలో తీసుకో బడుతుంది అని చెప్పారు. ఎప్పుడు పూర్తిచేస్తారు? మొదటి దశే పూర్తి కాలేదు. 50 కి.మీ కాలువ త్రవ్వవలసిన పరిస్థితి ఉంది. వరంగల్లు వరకూ 284 వ కి. మీ త్రవ్వబడదు. మిగతా 50 కి.మీ త్రవ్వినట్లయితే రెండవ దశలో రాబోతున్నది. ఈ మొదటి దశ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువ ఎప్పుడు పూర్తి చేస్తారు. రెండవ దశలో ఉన్న కాకతీయ కాలువ పూర్తిచేసి మూసీ కాలువ ఎప్పుడు వేస్తారు? సరయిన జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉంది. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌లో 10,70,000 ఎకరాలకు నీరు పారుతున్నదని వ్రాసారు. కానీ నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌లో 86 లిఫ్ట్‌లున్నాయి. 14 లిఫ్ట్‌లు కోఆపరేటివ్ సంస్థలద్వారా నష్టంతో నడుపుతున్నారు. మిగతా 18 లిఫ్ట్‌లకు మంజూరు జరగలేదు మంజూరు అయినవి కూడా పని పూర్తిగా జరగడం లేదు. దీని విషయంలో మంత్రిగారు వివరిస్తారా?

విద్యుచ్ఛక్తి రంగ రోజు నిర్వాపసర పస్తువు అయింది. దీని ఖర్చుకు గాను 170 కోట్ల రూపాయలు కేటాయించింది. ముఖ్యంగా విద్యుచ్ఛక్తి అభివృద్ధి కొరకు రు. 98,14,09,000 లు కేటాయించినట్లు చెప్పారు.

ముఖ్యంగా విద్యుచ్ఛక్తి అభివృద్ధికొరకు 98 కోట్ల 14 లక్షల 9వేల రూపాయలు కేటాయించినట్లు మంత్రిగారు సెలవిచ్చారు. విద్యుచ్ఛక్తి విషయంలో ఈవాళ జరిగిన అసమతపరలు, లక్షల దరఖాస్తులు ఆగ్రికల్చర్ లోను క్రింద పెండింగులో ఉన్నాయి. వీటిలో సత్వర చర్యలు చేయడానికి మరి విద్యుచ్ఛక్తి మాత్రులుకూడ సరైన కేటాయింపు సరైన పాటింపు చేయడం అవసరం. ముఖ్యంగా ఎక్కువనిధులు జనరేటర్లకే కేటాయించారు కానీ డిస్ట్రిబ్యూటర్స్‌కు కానీ, లైన్స్‌కు కానీ కేటాయింపు పెట్టలేదు. మరి డిస్ట్రిబ్యూటర్స్ లైన్స్ సరైన పద్ధతిలో పనిచేస్తే కరెంటు ఓల్టేజీ పెంచే పరిస్థితి వుంటుంది. ఈవాళ 132 సబ్‌స్టేషన్స్ వున్నవి. ఈ సబ్ స్టేషన్‌లకు ఎక్కువ నిధులు కేటాయించే బాధ్యత విద్యుత్ మంత్రిగారిపైన వున్నది. అంతేగాకుండా ఈవాళ 5 కిలోమీటర్ల పరకు, 8కిలోమీటర్ల వరకు లైన్స్ వేసుకొన్నాము. ఇవాళ ఇష్టము వున్నట్లు కనెక్షన్స్ ఇస్తే ఓల్టేజీ పడిపోతుంది.

* శ్రీ సి. రామచంద్రయ్య : ఇప్పుడు ఇరిగేషన్‌పైన మన సభకు ప్రజెంట్ చేసిన గ్రాంటును సమర్థిస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. దాదాపు ఇప్పుడు వుండే ఇరిగేషన్ ప్రాజెక్టులు అంతా పూర్తి చేయాలంటే 5, 6 వేల కోట్ల రూపాయల వరకు కావలసి వస్తున్నది. ఏడవ పంచవర్ష ప్రణాళికలో దీనికి 17 వందల కోట్ల రూపాయలు అలకేషన్ జరిగింది. అంటే ఇప్పటికి ఎస్కలేషన్ కంట్రిబ్యూషన్‌ను తీసుకోకుండా వుంటే ఇంకా మూడు పంచవర్ష ప్రణాళికలలో కూడ ఇప్పుడు మొదలు పెట్టిన పనులు పూర్తి అవుతాయన్న నమ్మకం లేదు. దీనికి ముఖ్యంగా ఫండ్స్ పెద్ద కాన్‌స్ట్రెయింట్. దానిని ఏ విధంగా అధిగమించాలని, ఓవర్‌కమ్ కావాలని దానికి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఈ సందర్భంగా కొన్ని సలహాలు యివ్వదలచుకొన్నాను. వాటర్ రేటును ప్రతి ఒక్కరు ఆపోజ్ చేశారు. ప్రాజెక్టులు కట్టేదానికి ఫండ్స్ ఎలా తీసుకురావాలి. ఎక్కువ రెయిన్ ఫాల్ వుండే ఏరియాలలో మంచి ప్రాజెక్టులు కట్టి ఎక్కువ వాటర్‌వల్ల అభివృద్ధి చేసే ఏరియాలలో వాటరు రేటు ఎక్కువగా కలెక్ట్ చేస్తే తప్ప వీమీలేదు. ఎప్పుడు కూడా వర్షాభావంతో బాధపడే రాయలసీమ కానీ, మహబూబ్‌నగర్ జిల్లాలు కానీ -

They have been suffering at the expense of these people. The

people of Rayalaseema have been suffering and those people have been enjoying. So, I request the Government to collect more by increasing the water rates so that more projects can be constructed in Rayalaseema and other areas.

There are so many urban properties owned by the Government which have been utilised on a very lavish basis. The Government has to adopt some austere methods. I request the Government to put them into auction and spend those amounts to construct the projects,

As regards the foreign assistance, our Government to a certain extent could succeed in getting financial assistance from agencies like European Economic Community and United States so that there is every possibility and necessity of getting financial assistance for completion of these projects from foreign and international agencies.

The allocation for the medium and major irrigation when compared to last year is not much significant. It is only Rs. 283 crores for medium and major irrigation and the target is 81,000 acres. I am doubtful whether the targets can be achieved with these allocations.

Another issue which has become a controversy and which was discussed day before yesterday also is with regard to Telugu Ganga which can irrigation 2.75 lakh acres. Unfortunately the controversy has been developed for political ends and the suffering party is Andhra Pradesh. It is a decided factory that till 2,000 A.D. we can utilise surplus waters after which it is subject to review.

It is also accepted that nearly 300 Tmcs of surplus water is there in Krishna. As one of the three States can definitely get 1/3 share of the surplus. Waters which can be made allocated surplus. Though we could get permissionfrom the Central Water & Power Commission or other central bodies for which

our friends were not much helpful, I commend the government for continuing the work on Telugu Ganga on the same pace.

With regard to the major works, the filing of tenders especially in our areas has become a dangerous thing. Politicians have been involving in the tenders and they will never allow other contractors to file tenders. Umpteen incidents have accured very recently aspecially at Chittoor with regard to Budda Vanka and at Anantapur, two days back. So, I request the Government to take stern measures and a provision has to be made to file tenders not only at the Circle office but also at the Chief Engineer's office and tenders can be sent by Registered post. This has to be followed clearly. Otherwise, quality of work cannot be maintained. I recommend the proposal for the consideration of the Government.

With regard to the K.C. canal, which is the only source of irrigation to our area, though our areas have an assured ayacut we are not able to get water even for the first crop. K.C. Canal has become a curse for our areas and there is no water in the K.C. Canal. Because of the K.C. canal our areas were not declared as drought prone areas nor are we able to get the privileges that are conferred for backward area. I request the Government to ensure that the water is supplied even to the tail end areas.

With regard to the minor irrigation works, the works are being proposed not for public purpose but works are being created for contractors. It is an universal fact, In our State minor irrigation is a den of corruption. Administration at the minor irrigation level has to be streamlined so that the works can be undertaken which will be more useful and create more irrigation potentiality and which will improve the ayacut in many areas. The minor irrigation schemes will have very small capital and gestation period also is very small. This means the benefits can be derived immediately by the ayacutdars. Major

allocation has to be made for minor irrigation when compared to other subjects.

With regard to the lift irrigation works that has been undertaken by the IDC, only 44 schemes have been set apart as target for this year. This is not at all sufficient. The IDC is doing a good job to certain extent though there is lack of coordination between the Electricity department and IDC. I request the Minister to increase the allocation to the IDC so that the lift irrigation schemes can be increased and irrigation potential can be created.

With regard to the Power, I request the Minister to increase the allocation to the distribution and transmission. We are quite happy with the generation and it is upto the mark and satisfactory, But on the distribution side, there are loopholes, snags in the district level. There is every necessity to reduce distribution and transmission losses,

There is a circle office for every district and for East and West Godavari districts there is only one circle which has to be bifurcated to cater to the needs of the major areas. Energy is a vital infrastructure input. By the end of VII plan, even the
1-30 P. M. Economists have predicated that there will be crisis of power.

Every effort has to be made to improve power generation with regard to Muddanur Power Station. For this, there is no allocation in the budget. It clearly shows that Government have no interest in providing funds for this Maddanur Power Station.

We have to conceive more projects. In that, Nuclear Power Stations have to be located at Nagarjunasagar Left Canal which has already been identified. It is cheaper when compared to thermal Power. I request the Ministar to allocate more funds to generation and conceive more number of projects with the consent of the Central Government.

There is every need to give importance to all kinds of energies viz., Solar energy, Ocean energy etc. so that it can suppliment the total power needs of the consumers. The average industrial consumption in India is 50 KW hereas the national average is 70 KW. The total per capita consumption is 118 KW whereas the national average is 103 kws. It clearly shows that we are not self-sufficient in power.

I request the Minister for power to attach more importance to the generation and distribution of power.

Thank you.

శ్రీ సి.వెంప. విరల్ రెడ్డి (నర్సంపూర్): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంకావాలంటే యీ రెండూ ప్రధానమైన పనులు, విద్యుచ్ఛక్తి, నీరు. ఈశాఖలకు సంబంధించి గౌ. సభ్యులు తమ అమూల్యమైన సలహాలు యివ్వడానికి ఇప్పుడు సమయం ఎక్కువ లేక పోవడం నిజంగా దురదృష్టకరం. అవసరమైతే సమావేశాన్ని మధ్యాహ్నం కూడామీరు పొడిగించడం అవసరమని నేను మనవిజేస్తున్నాను. ఇవి చాలా ముఖ్యమైన శాఖలు, అయినా, మేము ఎన్ని సలహాలు యిచ్చినా మేము ఏమి చెప్పినా యిప్పుడు మీరు బడ్జెట్ ఎలోకేషన్స్ మార్చరని మాకు తెలుసు. కాని, ప్రజల యొక్క, గౌ. సభ్యుల యొక్క అభిప్రాయాలు తెలుసుకుంటే భవిష్యత్తులో బడ్జెట్లు తయారుచేసేటప్పుడు వుపయోగ పడడానికి అవకాశముంది. ఇప్పుడు మీకు మెజారిటీ వుంది కాబట్టి, వీటిని మీరు పాస్ చేసుకుంటారు. ఇప్పుడు బడ్జెట్ ఎలోకేషన్సులో మార్చుచేస్తారనే నమ్మకం మాకులేదు. ఐనా, మేము చెప్పవలసిన అవసరముంది కాబట్టి, నేనుకొన్ని సూచనలు చేస్తాను.

ఎక్కడయితే నదులు లేవో, నీటి వసతులు లేవో, శతాబ్దాల నుంచి బాధపడుతున్నారో వారికి డ్రైకార్పిస్సరు కూడా అదృష్టం లేదో ఆ ప్రాంతాలలో నీటి వనరులు కల్పించడానికి ఏమి చర్యలు తీసుకున్నారు ? అన్నది యీ బడ్జెటులో ఎంత అన్వేషించినా ఆ ప్రాంతాలకు ఏ సౌకర్యాలు కల్పించడానికి యిందులో ఏమీ ప్రొవిజన్ కల్పించలేదు. గోదావరి నదిలో వుష్కలంగా నీరు ప్రవహిస్తున్నది. కాని గోదావరి చుట్టు ప్రక్కల ప్రాంతాలు—కరీంనగర్, వరంగల్లు, మెదక్, నల్గొండ జిల్లాలు ఉన్నాయి. ఇవి డ్రై ప్రాంతాలు. నీటి వసతి లేని ప్రాంతాలు. ఆ ప్రాంతాలలో మీరు పోచంపాడు ప్రాజెక్టు ప్రారంభించారు. దాని ఎగువ కాల్వద్వారా కరీంనగర్ యితర ప్రాంతాలకు నీరు యివ్వవలసిన అవసరం వుంది. అక్కడ సుమారు 500 కోట్ల రూ.లు ఖర్చు

పెట్టినట్లయితే పదిలక్షల ఎకరాలకు మనం నీరు యిచ్చే అవకాశం వుంది. కాని, యిప్పటికి ఎత్తిపోతల పథకం గురించి ఆలోచించడం లేదు. ఇందులో ఎక్కడా అటు వంటి ప్రతిపాదన లేదు.

ఇంక, దిండి ప్రాజెక్టు వుంది. దీనిక్రింద పదివేల ఎకరాలకు నీళ్ళు యిస్తున్నారు. శ్రీశైలం ఎడమకాల్వ, ఎత్తిపోతల ద్వారా అయితే, దేవరకొండ, నాంపల్లి, చెండూరు మొదలైన ప్రాంతాలకు - ఎక్కడ నీళ్ళుచేవో అక్కడ సుమారు లక్ష ఎకరాలకు నీళ్ళు యిచ్చే అవకాశం వుంది. సుమారు 45 కోట్ల రు.లు ఖర్చు పెడితే ఆది సాధ్యమవుతుంది. అది కూడా ఇందులో చేర్చలేదు. అసలు దాని గురించిన ఆలోచన కూడా ప్రభుత్వానికి వున్నట్లు లేదు. ఇక, తీసుకున్న ప్రాజెక్టుల పరిస్థితి ఎవిధంగా వుందంటే నాకు తిరుపతి మంగలి క్షౌరం గుర్తుకు వస్తుంది. క్షమించాలి ఆ విధంగా అంటున్నందుకు, ఏ ఒక్క ప్రాజెక్టు సయినా. కనీసం 20 సంవత్సరాలలో నైనా పూర్తి చెయ్యగలమనే హామీ యివ్వగలరా ? ఏ ప్రాజెక్టు చూసినా, రెండు కోట్లు కేటాయించడం, మూడు కోట్లు కేటాయించడం, నాలుగు కోట్లు కేటాయించడం ప్రారంభించడం, అది ఎప్పటికి పూర్తిగా పరిస్థితిలో వుండడం ఇదీ జరుగుతున్నది. తిరుపతిలో మంగళ్ళు 50 మందిని వరుసగా కూర్చోబెట్టి నెత్తి గొరుగుతూ వుంటారు. ఒక్కొక్కరికి ఇంతంత గొరిగి అట్లాగే కూర్చోబెడతారు. ఎవరికీ పూర్తి చెయ్యకుండా అందరికి అయ్యేటప్పటికి ఏ నాలుగైదు గంటలో పడుతుంది. మన ప్రాజెక్టుల పరిస్థితి కూడా అట్లాగే వుంది. ఏ ప్రాజెక్టు కూడా పూర్తయ్యే విధంగా కేటాయింపులు లేవు. ఇది గమనించాలని నేను మీద్వారా వారికి మనవిజేస్తున్నాను.

ఇంక, విద్యుచ్ఛక్తి గురించి. ఇది చాలా ముఖ్యమైనది, ప్రధానమైన వనరు. ఇది ఎట్లా ఉత్పత్తి చేసుకోవాలి. ఎట్లా వుపయోగించుకోవాలనేది ఆలోచించాలి.

ఇప్పుడు రు. 98 కోట్ల 14 లక్షల 900 కేటాయించాం. మన విద్యుదుత్పత్తి 8568 మె. వాట్లు. వుంటుందని అంచనా మార్చి నాటికి. మనది మిగులు రాష్ట్రమని అంటారు కాని అవసరాలు చూపించరు. మన అవసరాల గురించి కూడా బడ్జెట్టులో చూపించాలి. అవసరాలను చూపిస్తే కొరతలో వున్నట్లు తెలుస్తుంది. వేరే రాష్ట్రాలకు యివ్వవలసిన అవసరం లేదు. వేరే రాష్ట్రాలకు యిచ్చే అవకాశం కూడా లేదు. మీడియాతదల ప్రాజెక్టులతో పాటు విద్యుదుత్పాదన ఎందుకు ప్రారంభించరు ? శ్రీశైలం ప్రాజెక్టును వెంకయ్యగారు ప్రారంభించారు. ఎన్ని

సంవత్సరాలైంది : ఇప్పుడు ఇంకా ఏ దశలో వుంది : నాగార్జునసాగర్ జల విద్యుత్ ప్రాజక్టు ఎట్లా వుంది : నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి అయిన తరువాత విద్యుదుత్పాదన గురించి ఆలోచిస్తున్నారు. సైమల్టేనియస్‌గా ప్రారంభిస్తే అన్ని రంగాలలో పురోగమించే అవకాశం వుంటుంది. అది లోపంగా కన్పిస్తోంది విద్యుచ్ఛక్తి సమృద్ధిగా వుందంటున్నారు. రైతు మోటార్లు వేలకొలది కాలిపోతున్నాయి దానిని గమనించారా. ఈ శాఖలో అవినీతి విపరీతంగా పెరిగింది. దీనిని ఈ ప్రభుత్వం ఆపలేదు ఈ ప్రభుత్వానికి చేవ వుతుందనే విశ్వాసం లేకుండా పోయింది. మోటార్స్‌కి కనెక్షన్ యివ్వాలంటే రైతు డబ్బు చెల్లించాలి. బావికి ఎస్టిమేట్ కావాలంటే డబ్బు చెల్లించాలి. ఒక పోల్‌కు రు. 500/లు చెల్లించాలి. విద్యుచ్ఛక్తి ఎవరికీ ఫ్రీగా రావడంలేదు, అందరూ డబ్బు చెల్లించాలి. రైస్ లాసెస్. విపరీతంగా ఉన్నాయి. దీనిని అపడానికి ఏమి చర్య తీసుకొన్నారు : పారిశ్రామిక వేత్తలు డైరెక్ట్ కనెక్షన్ తీసుకొని అధికారులతో మిలాకత్ అయిపోవడంవల్ల ఈ శాఖకు విపరీతమైన నష్టం సంభవిస్తోంది రైస్ లాసెస్ గురించి ఎవరూ శ్రద్ధ తీసుకోవడం లేదు. నా నియోజక వర్గంలో ఈ మధ్య 2 లక్షల రూపాయల లైన్ లాస్ పట్టించారు. అప్పు తిట్ట పాలు చేయవలసి ఎం. ఎల్ ఏలకు సబ్ స్టేషన్ కమిటీలకు చైర్మన్‌లుగా వేశారు. మెటీరియల్ ఎలాట్ చేసే అధికారం అధికారులదే కాని ఎం. ఎల్. ఏలకు లేదు. దీనిలో మార్పు రావలసి వుంది.

శ్రీ పి. వెంకటేశ్వరరావు (హనుమకొండ) : అధ్యక్షా, నీటి పారుదల పద్దు విషయంలో ప్రభుత్వాన్ని అభినందించవలసి వుంది. 6వ ప్రణాళికా కాలంలో కేవలం రు. 788 కోట్లు ఖర్చు పెట్టగా 7వ ప్రణాళికా కాలంలో నీటి పారుదలకు ప్రాధాన్యత యిస్తూ రు 1700 కోట్లు వెచ్చించడానికి ప్రయత్నించడమనేది చాలా హర్షదాయకమైన విషయం. ఈ విషయంలో ఈ ప్రభుత్వాన్ని అభినందించవలసి వుంది. 7వ ప్రణాళికా కాలములో 5,18 లక్షల హెక్టార్లను నీటిపారుదల క్రిందకు తీసుకురావడానికి ప్రయత్నం చేయడం కూడా ఎంతో అభినందించవలసిన విషయం ఈనాడు రాష్ట్రములో కేవలం 82 శాతం భూమి మాత్రమే నీటిపారుదల క్రింద వుంది. అంటే 1/3 కంటె తక్కువగానే వుంది. ఇంకా 2/3 వంతు వర్షాధారం క్రిందనే పొలాలో వుంది. 1986-87 వార్షిక ప్రణాళికలో అనావృష్టి ప్రాంతాలలో త్వరగా పూర్తయే ప్రాజక్టులకు ఎక్కువ ప్రాధాన్యతయిస్తూ పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నంకల్పించింది. దీనికి కూడా ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం వుంది. 1985-86లో ఆదనంగా

50 వేల హెక్టార్స్, 1986-87లో 82 వేల హెక్టార్స్‌కు నీటిపారుదల సౌకర్యం కల్గించడానికి లక్ష్యంగా పెట్టుకొంది. నీటి పారుదలకు యింత ప్రాధాన్యత యిస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి వుంటుంది. మన రాష్ట్రములో నిర్మాణంలో వున్న 15 మేజర్ ప్రాజక్టులను, 45 మధ్యతరహా ప్రాజక్టును పూర్తి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉండడం కూడా హర్షదాయకమైనదే. తెలుగు గంగ వంటి భారీ ప్రాజక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం లేకపోయినా పని కుంటుపడకుండా పూర్తిచేసి రైతులకు నీటి పారుదల వసతులు కలుగ చేయడానికి దోహదం చేస్తున్నారు. 7వ ప్రణాళికా కాలంలో కొత్త మధ్య తరహా ప్రాజక్టుల క్రింద కడప జిల్లాలోని ఖుగ్గవంత, నిజామాబాద్ జిల్లాలోని కౌలసనాల, శ్రీకాకుళం జిల్లాలోని ఆంధ్ర, కర్నూలు జిల్లాలోని వరదరాజస్వామిగుడి ప్రాజక్టులను చేర్చి పూర్తి చేయాలనుకొంటున్నారు అంటే ప్రభుత్వ చిత్త శుద్ధిని గమనించవలసిన అవసరం వుంది. కొత్త ప్రాజక్టుల నిర్మాణం ఒక దశ అయితే పాత ప్రాజక్టుల విషయం కూడా ఆలోచించవలసివుంది. కొత్త ప్రాజక్టుల క్రింద నీరు లేక యిబ్బంది అయితే పాతవాటిక్రింది ఎక్సెస్ వాటర్‌తో డెల్టాయినేజి సదుపాయాలు లేక యిబ్బందిగా వుంది. దాని విషయంలో పూర్తి బాధ్యతను ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం వుంది. గోదావరి ప్రాజక్టు క్రింద, కృష్ణా ఈస్ట్రన్, వెస్ట్రన్ డెల్టాల క్రింద అనేక భూములు ముంపుకు గురవుతున్నాయి. మురుగు పారుదల సదుపాయాలు లేక పంటలు దెబ్బ తింటున్నాయి. 20, 25 సంవత్సరాలు ఈ ముంపుకు లోనయ్యే భూముల లెక్కలు తీసుకొనకుండా వాటిని పూర్తిగా మరచిపోతే, కావలసిన మురుగు పారుదల సదుపాయాలను కల్పించకపోతే భూమి చౌడుబారి నిరుపయోగమయ్యే ప్రమాదం వుంది. మురుగు పారుదల సదుపాయాల కోసం రు. 5 కోట్లు కేటాయిస్తే 5 కోట్లు ఖర్చు పెట్టి సదుపాయాలు కలుగచేయడానికి శ్రద్ధ తీసుకోవాలి.

నా నియోజక వర్గానికి సంబంధించి ఇది ఒక క్రానిక్ ప్రాబ్లెమ్ అయింది. మంత్రి గారికి, అధికారులకు కూడా తెలుసు. మాకు పార్టి తుమ్మలాకా ఛానల్ వుంది. దానిని 19 వేల ఎకరాలకు 12 సంవత్సరాల క్రితం డిజైన్ చేశారు. 40 కిలోమీటర్ల కాలువ వున్నది. అందులో 21 కిలోమీటర్లు లైనింగ్ వేయడం పూర్తయింది. ఇంకా 19 కిలోమీటర్లు లైనింగ్ చేయవలసి వుంది. లైనింగ్ చేయని చోట నీరు భూములకు అందడం లేదు. కనుక ఆ మిగిలిన 19 కిలోమీటర్లకు కూడా లైనింగ్ చేయవలసిందిగా కోరుతున్నాము. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడు సంవత్సరాల క్రితం పథకం రూపొందించడం, ఎస్టిమేట్స్ వేయడం జరిగింది. అప్పటి ఆర్థిక మంత్రి గారు మా నియోజకవర్గానికి వచ్చి కోటి 16 లక్షలు శాంక్షన్ చేశాము.

వెంటనే లైనింగ్ పని చేపడుతుందని చెప్పారు. కాని మూడు సంవత్సరములు గడచినా ఇంత వరకూ డబ్బు కేటాయించడం కాని, పని చేపట్టడం కాని జరగలేదు. టెక్నికల్ శాంక్షన్ అయి, ఎస్టిమేటన్స్ అయి సిద్ధంగా వున్న దానికి డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. చనీసం రెండు సంవత్సరాంలోనైనా ఆ లైనింగ్ పని పూర్తి చేయాలని కోరుతున్నాను,

అధ్యక్షా, విద్యుచ్ఛక్తి పై ఒక విషయం చెప్పి ముగిస్తాను. దుర్వినియోగం అనేది నిధుల దుర్వినియోగమే గాక అధికార దుర్వినియోగం కూడా జరగడానికి అవకాశం వుంది. విద్యుచ్ఛక్తి శాఖకు సంబంధించి ఒక విషయం ప్రభుత్వదృష్టికి తీసుకువస్తాను ఆ డిపార్టుమెంటులో ట్రాన్స్‌ఫర్స్ విషయం ఒక ప్రహసనంగా తయారైనది. మూడు సంవత్సరాలు నిండిన ప్రతి వారిని ఒక స్టేషన్ నుండి ఇంకో స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయ వలసిందని ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ వున్నాయి. దాని ప్రకారం మూడు సంవత్సరము పూర్తయిన తరువాత ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు. ఆ విధంగా ట్రాన్స్‌ఫర్ అయిన వారు టి. ఎ. లు డ్రా చేసుకుంటున్నారు. కాని నెల తిరగకుండానే తిరిగి రిక్వెస్ట్‌ట్రాన్స్‌ఫర్స్ పెట్టుకుని ఎక్కడ స్టేషన్‌కు వారు తిరిగి వస్తున్నారు. అవిధంగా 15, 16 సంవత్సరాల నుండి ఏ స్టేషన్‌లో పని చేస్తున్నారో తిరిగి అదే స్టేషన్స్‌కు వస్తున్నారు. మూడు సంవత్సరములు దాటిన తరువాత ట్రాన్స్‌ఫర్ చేయాలనే ఆర్డర్ సరిగా అమలు కావడంలేదు. దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటి డిపార్టమెంటులో పని చేసే లైన్ మెన్ ఆ గ్రామంలో పని చేయడంలేదు. హెడ్ క్వార్టర్స్‌లో వుండటం లేదు. ఇరవై, ఇరవై అయిదు రోజులకు కూడా గ్రామాలకు రాని సందర్భాలు వుంటున్నాయి. పచ్చినా కొందరు పని చేయరు. ఎందుకు పనిచేయరు అని అడిగితే యూనియన్ లీడర్స్ పని చేయరు అని చెబుతున్నారు. నేనుఇది సబ్‌కమిటి మీటింగ్‌లో కూడా రికార్డు చేయించాను. లైన్‌మెన్ సరిగా పని చేయక పోవడం వల్ల గ్రామాలలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కనుక వారిని పని చేయించే చర్యలు తీసుకో వాలని అలాగే ట్రాన్స్‌ఫర్స్ కట్టుదిట్టంగా అమలు జరిగే ఏట్లు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రగతి ఎంతవరకూ సాధించింది. గత కాంగ్రెసు ప్రభుత్వం ఎంత సాధించిందీ అని పోల్చి చూస్తే ఈ ప్రభుత్వం పురోగమనంలో వున్నదా లేక తిరోగమనంలో వున్నదా అనేది స్పష్టంగా తెలుస్తుంది. విద్యుచ్ఛక్తి విషయం చూస్తే మంత్రి

మహేంద్రనాథ్ గారు బడ్జెటులో తక్కువ కేటాయింపు చేశారు. వారిచ్చిన అంకెలు చూస్తే వీరు సాధించిన ప్రగతి తిరోగమనంలో వున్నట్లు తెలుస్తుంది. 1979-80లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 80, 87 కోట్లు క్యాపిటల్ ఇన్వెస్టిమెంట్ క్రింద ఖర్చు చేస్తే ఈ ప్రభుత్వం 85-86లో దానిని పది కోట్లకు పరిమితం చేసింది. బడ్జెటు డాక్యుమెంట్ 9లో పేజి 24 చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. 1986-87 లో 229 మెగావాట్స్ విద్యుత్తును మేము సాధిస్తామని బడ్జెటులో తెలిపారు. 1980-81లో అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం 510 మెగావాట్స్ విద్యుచ్ఛక్తిని కొత్తగా ఉత్పత్తి చేస్తామని చెప్పుకొని 410 మెగావాట్లు సాధించారు. కాని ఇప్పటి ప్రభుత్వం పట్టిన తరువాత చూస్తే ప్రగతి పురోగమనంలో కాక తిరోగమనంలో పుందని స్పష్టమవుతున్నది క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ రు. 10 కోట్లు ఖర్చు పెడతామని మహేంద్రనాథ్ గారు తెలిపారు. విద్యుచ్ఛక్తి బోర్డుకు రు. 170 కోట్లు వుంది. బడ్జెటు చిట్టాలో చూస్తే రు. 200 కోట్లు ఖర్చు పెడతామని చెప్పారు. బోర్డు పద్ద రు, 170 కోట్లు పుంటే, మీరు పది కోట్లు ఇస్తే మిగిలిన ఇరవై కోట్లు ఎక్కడ్నుంచి తెస్తారని అడుగుతున్నాను. దాని గురించి మంత్రి గారు తమ సమాధానంలో వివరించాలని కోరుతున్నాను.

ఇరిగేషన్ విషయం చూస్తే ఘనమైన ప్రగతి సాధించటానికి ముందుకు పోతున్నామని మంత్రిగారు చెబుతున్నారు. భారతదేశం యొక్క దురదృష్టం ఏమిటంటే పెద్ద పెద్ద ప్రాజెక్టులను తీసుకుని మైనర్ ఇరిగేషన్‌ను నిర్లక్ష్యం చేయడం, భారతదేశాన్ని. చైనాను పోల్చి చూస్తే అక్కడ పనులు, ఇక్కడి పనులు ఒకే మాదిరిగా వున్నాయి, కాని వారు మైనర్ ఇరిగేషన్‌కుఅధిక ప్రాధాన్యం ఇచ్చి గణనీయమైన ప్రగతిసాధించారు. మనం ఆ విధంగా చేసుకోలేదు.

2-00 P. M. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే స్వర్గీయ నెహ్రూగారు ఏ పుణ్య దినాన నాగార్జునసాగరు ప్రాజక్టుకు ప్రారంభోత్సవం చేశారో గాని యింతవరకు కాలేదు. అంతే గాకుండా మరో పెద్ద ప్రాజక్టు పోచంపాడును పెట్టుకున్నాము. ఈ రెండింటిన్నీ ఆంధ్ర దేశము సస్యశ్యామలం చేస్తామనుకోవడం ప్రథమశ్రేణివంటి పొరపాటు. ఇప్పటికైనా పెద్ద ప్రాజెక్టుల ద్వారా గాకుండా మైనరు యిరిగేషను ద్వారా ప్రగతిని సాధించాలను కుంటే దానికి ఎక్కువ డబ్బును కేటాయించాలి. అప్పుడే గ్రామ లెవలులో తాలూకా లెవలులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వీలుకుంది. అంతే గాకుండా ఆంధ్ర ప్రదేశ్‌ను అన్నపూర్ణగా మార్చడానికి అత్యధిక ధాన్యోత్పత్తిని చేయడానికి అవకాశం కలుగుతుంది. ముఖ్యంగా

యీ ప్రాజక్టుల గురించి చూస్తే – యిందులో వున్న కేటాయింపులు డ్రైలాండు ఫార్మింగ్ కొఱకు 1976-77 లో ఒక కోటిరూపాయలు కేటాయిస్తే 1986-87 లో 4 కోట్ల 76 లక్షం రూపాయలు కేటాయించారు. డ్రై లాండ్ ఫార్మింగ్‌కు కేంద్రం నుండి సహాయం దొరికితే తప్ప మనం అనుకునే ప్రగతిని సాధించలేము. ఇందులో నుండి కేటాయింపులను తీసి కమాండ్ ఏరియా డెవలప్‌మెంటు క్రింద పెడితే ఎక్కువ భూములను ఇరిగేషనులోకి తీసుకురావడానికి వీలుంటుంది. బడ్జెటులో ఫేల్డ్‌వెల్స్ కొరకు కోటి రూపాయలు పెట్టారు, అది సరిపోదు. ఎక్కువ కేటాయించాలి. ముఖ్యంగా కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్‌కు సంబంధించి హోపీం ఆలీ కమీషను గ్రౌండు వాటరు డిపార్టుమెంటు వారికి ఒక రిపోర్టును యిచ్చారు. దాని ప్రకారం దాదాపు 1 కోటి 48 లక్షల 828 బావులకు భూగర్భం నుండి నీళ్ళు తీసుకోవచ్చని చెప్పారు. ఇంతవరకు కూడ ప్రభుత్వం ఆ సూచనలను పాటించక పోవడం చాలా విచారకరమైనటు వంటి విషయము. అందులో వారు స్పష్టంగా ఏమి చేప్పారంటే, యీ బావులను గనుక త్రవ్వకపోతే ఉన్న పైన పేరి మొత్తం పొలాలు నష్టపోయే అవకాశం వుంది గాబట్టి తప్పకుండా త్రవ్వాలని చెప్పారు. 1982 లో వారు ప్రభుత్వానికి నివేదికను సమర్పించడం జరిగింది. ఇంత వరకు త్రవ్వలేదు. కొంత డబ్బును దానికి కేటాయించి యీ బావులు త్రవ్వే కార్యక్రమానికి పూనుకోవాలి. ఈ ప్రభుత్వం చాలా ప్రతాల్నాలు చేస్తున్నది మైనరు యిరిగేషను కొరకు.

instead of grounding the Project immediately they are grounding more problems.

ఎందుకంటే దీనిలోని యిరిజనీరింగు యంత్రాంగములో కొన్ని మౌళికమైనటు వంటి అవకతవకలు వున్నవి. వాటిని అరికట్టి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోతే ప్రాజక్టులను నిర్మాణము చేసుకోలేము. కేంద్ర ప్రభుత్వం నుండి ఫారెస్టు క్లియరెన్సు రాక ఆంధ్ర ప్రదేశ్‌లో అనేక ప్రాజక్టులు మూలుగుతున్నవి. ఈ ప్రాజక్టులను క్లియరు చేయడానికి మన రాష్ట్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకువచ్చి, అటు యిరిగేషను మంత్రిగారితో యిటు ప్రణాళిక మంత్రి గారితో సెక్రటరీయేట్ చేసి ఫారెస్టు క్లియరెన్సు తెచ్చుకోవాలి. లేకపోతే ఆ ప్రాజక్టులు వచ్చే అవకాశం వుండదు. మైనరు యిరిగేషను ప్రాజక్టుల కొరకు ఎన్నో జిల్లాల్లో ఇన్వెస్టిగేషను జరుగుతున్నది. అయితే అందులో ఒక చిక్కువుంది. బెనిఫిట్ కాస్ట్ రేషియో అని లెక్కలు వేస్తున్నారు. దాని వల్ల నష్టం జరుగుతున్నది. ట్రయిబల్ ఏరియాస్‌లో దానిని ఎగ్జంప్ట్ చేశాం. మిగతా

చోట్ల కూడా ఎగ్జంప్ట్ చేస్తే ఎన్నో ప్రాజక్టులు తొందరగా వచ్చే అవకాశంవుంది. సంక్షేమ రాజ్యం కావాలనుకున్నప్పుడు ఆహారోత్పత్తిని పెంచాలనుకున్నప్పుడు యీ ఫార్మాలిటీస్‌కు పోకుండా బెనిఫిట్ కాస్ట్ రేషియో అనే దానిని తీసివేయాలి. పోతే ఇన్వెస్టిగేషను డిపార్టుమెంటు, కనస్ట్రక్షను డిపార్టుమెంటు అని రెండు వున్నవి. ఒకటి రెండు సంవత్సరాలు యిన్వెస్టిగేట్ చేసి ఇన్వెస్టిగేషను డిపార్టుమెంటు పంపిస్తే కనస్ట్రక్షను డిపార్టుమెంటువారు సాటిస్‌పై కావడంలేదు. స్టాండర్డ్సు సరిగా లేవని లిప్సు పంపించడం వల్లి మళ్ళీ యిన్వెస్టిగేట్ చేయడం జరుగుతున్నది. అందువల్ల సర్వే కమ్ కనస్ట్రక్షను డిపార్టుమెంటు అని పెట్టి యివి చేయిస్తే బాగుంటుంది. ఈ సూచనను మంత్రిగారు పరిశీలించాలి. ఈ రాష్ట్రములో పెద్ద పెద్ద ప్రాజక్టులు వున్నవి. భీమాజూరాం ప్రాజక్టులతోపాటు. ఈ డిమాండులో ఒకటి ఏమి చెప్పారు - ఇన్వెస్టిగేషను అనే దానిలో

proposals were sent for the construction of reservoir across Godavari.

ఎల్లంపేట వద్ద బరాజ్ కట్టి జంటనగరాలకు మంచి నీటిని తీసుకు రావడానికి వూనుకున్నారు. సంతోషమే. నీరు తీసుకుని వచ్చేటప్పుడు - కరీంనగరములోని హుస్నాబాదు కరువు ప్రాంతం గాబట్టి - హుస్నాబాదును, మెదక్ జిల్లాకు కూడ నీరు యివ్వడానికి అవకాశం వుంటుంది. మంచినీటినే గాకుండా వ్యవసాయానికి వుపయోగపడే విధంగా దానికి కొన్ని సవరణలు చేయాలి. మళ్ళీ సర్వేలో వ్యవసాయ భూములకు నీరు వుపయోగించుకోడానికి వీలుంటుంది గాబట్టి లెక్కలు సేకరించి రైతుల నుండి దరఖాస్తులు తీసుకొని, హుస్నాబాదుకు, మెదకు జిల్లాకు నీటిని యివ్వాలని కోరుతున్నాను కేంద్ర ప్రభుత్వం రు. 800 కోట్ల గ్రాంటు యిస్ ఏడ్ యివ్వడానికి సిద్ధంగా వుంది. రు. 800 కోట్లలో 600 కోట్లను కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ కొరకు పెట్టి నాగార్జునసాగరు, శ్రీరాంసాగర్ కమాండు ఏరియాస్‌లో యిన్వెస్టిగేషను చేసి మన ప్రభుత్వం సప్లమెంటరీ స్కీమ్సును చేపడితే చేలండ్ రైతుల నీటి సమస్య తీరిపోతుంది. ఈ ప్రాజక్టుల నుండి వృధాగా నీరు పోయి తిరిగి నదుల్లోనే కలుస్తున్నది. అందుకని అట్లా వృధాగా పోయే వాటరును చెక్ డామ్సు ద్వారా రిస్ట్రిక్ చేసి వినియోగించుకోవాలి. వాటి కొరకు ఖర్చు పెట్టడానికి వూనుకుంటే మన ప్రభుత్వం ఒక నయాపైస ఖర్చు పెడితే కేంద్ర ప్రభుత్వం నయాపైస యివ్వడానికి సిద్ధంగా వుంది. మంత్రిగారు ఆ వాటరు యుటిలైజేషను కొరకు కమాండ్ ఏరియా డెవలప్‌మెంటు క్రింద సప్లమెంటరీ

స్కీమ్ను చేర్చితే బాగుంటుంది. కమాండ్ఏరియా డెవలప్మెంట్ట్రాక్రింద ప్రభుత్వంఎంతో డెవలప్మెంటు చేస్తున్నదని అనుకున్నప్పటికి ఎంతోనీరు వృధాగాపోతున్నది. సంకల్పరం నుండి యింజనీర్లతో దాధ పడుతున్నప్పటికి సర్రమంగా నీట్టిని వుపయోగించే పరిస్థితి లేదు. దాని కొరకు పర్సర్వేటివ్ కమిటీని పెట్టండి. నాగార్జునసాగర్, పోచంపాడు కమాండు ఏరియా డెవలప్మెంటు ద్వారా అందులో వున్న సప్లిమెంటరీ స్కీమ్ను యిన్వెస్టిగేట్ చేయడానికి ప్రభుత్వ పరంగా పూనుకోండి.

మీరు ఇన్వెస్టిగేషను చేయించడానికి పూనుకోండి. అది కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశం ఉంది కనుక వినియోగించుకుందామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. రామమోహనరెడ్డి (ఉదయగిరి) : అధ్యక్షా, ఈనాడు ప్రవేశ పెట్టిన ఇరిగేషను, పవర్ డిమాండ్సు యొక్క చర్చలో పాల్గొంటూ మీద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈనాడు పవర్ పొజిషనులో మన రాష్ట్రం ఇంతమాత్రంగా అయినా ఉందని అంటే దానికి గత ప్రభుత్వాలే కారణమని చెప్పక తప్పదు. ఈ సందర్భంగా గత ప్రభుత్వాలకు అభినందనలు తెలుపవలసి ఉంటుంది. ఈనాడు ఇన్స్టాల్డ్ కెపాసిటి 8256 మెగావాట్లు ఉంది. దానిలో థర్మల్ పవర్ 1198 మెగావాట్లు, హైడ్రో పవర్ 2068 మెగావాట్లు ఉంది. ఈ ఫిగర్సు రివర్సు అయితే మన రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి రంగంలో సెల్ఫుసఫిషియన్సి బాగా ఉండేదని నేను అభిప్రాయ పడుతున్నాను. కర్నాటకలో వారు ఎక్కువగా హైడ్రో పవర్ మీద ఆధారపడడంవల్ల చాలా పివియర్ షార్టేజి ఫేస్ చేస్తున్నారు. హైడ్రో పవర్ ఎప్పుడూ ఋతుపవనాల మీద ఆధారపడి ఉంటుంది. అలాగకాకుండా థర్మల్ పవర్ ఎక్కువ చేసుకుంటే సెల్ఫు సఫిషియన్సి కావడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. ఈనాడు మన రాష్ట్రం డెఫిషియన్సీగా ఉందని మనవిచేస్తున్నాను. సెంట్రల్ ఆధిపత్యంలో ఉన్నటువంటి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషనుమంచి 600 మెగ్గావాట్లు ప్రొడ్యూస్ అవుతున్నది. దానిలో ఆంధ్ర ప్రదేశ్కు 162 మెగావాట్లు, తమిళనాడుకు 182 మెగావాట్లు, కర్నాటక అండ్ గోవాకు 150 మెగావాట్లు, కేరళకు 66 మెగావాట్లు ఎవరికి ఎలాట్ చేయకుండా 90 మెగావాట్లు ఉంది. కాని మనకు 162 మెగావాట్లు రావలసి ఉండగా దాదాపు 400 మెగావాట్లు, అంటే 66 పర్సంటు వాడుకొంటున్నాము. ట్రాన్స్మీషను లైన్సు సరిగా లేక బోవరంవల్ల మనం వాడుకొనడానికి అవకాశం వచ్చింది. లేకపోతే మన రాష్ట్రం ఈనాడు డెఫిషియన్సీలో ఉండేదని మనవిచేస్తున్నాను

దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. కల్వాకం నుంచి మనకు 40 మెగావాట్లు రావలసి ఉంది. అది వచ్చినా మనం డెఫిషియన్సీలోనే ఉంటాము. విజయవాడ థర్మల్ స్టేషనుకు జాతీయ అవార్డు వచ్చినందుకు అక్కడున్నటువంటి ఇంజనీర్లను మనం అభినందించాలి. అక్కడ సెకండు ఫేజుకు స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీగారు కొండేపను స్టోను వేసారు. అది 1986కు పూర్తి కావలసివుంది. కాని అది 1988కుకూడా పూర్తిఅయ్యే అవకాశం లేదని నేను భావిస్తున్నాను. దానికికూడా మంత్రిగారు సమాధానం చెప్పాలి. కొత్తగూడెంలో మన లోడ్ ఫ్యాక్టరుచాలా తక్కువగా ఉంది. దాదాపు 35% ఉంది. రాజస్థాన్‌లోనికోటలో, పంజాబులోని బటిండాలో సిమిలర్ యూనిట్స్ లోడు ఫ్యాక్టరు 70 పర్సంటు ఉంది. కాని మన కొత్తగూడెంలో 35 పర్సంటు ఉంది. దీనికి బాధ్యులు ఎవరో మనం ఆలోచించాలి. ట్రాన్స్‌మిషను లైను లాసెస్ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో చాలా ఎక్కువగా ఉన్నాయని మనవి చేస్తున్నాను. దానికల్లి డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫారమ్స్ పెయిర్ కావడం జరుగుతున్నది. ఈనాడు మన రాష్ట్రంలో దాదాపు రు. 50 కోట్ల రెవిన్యూ ఎరియర్సు ఉన్నాయి. అది దాదాపు 3, 4 మాసాల రెవిన్యూ ఎరియర్సు. 15 రోజుల ఎరియర్సు ఉండడం సబబు. రికూర్సిబ్‌మెంటు పాలసిచూస్తే ఎపిఎస్ఇబిలో లోపభూయిష్టంగా ఉంది. రెగ్యులర్‌గా ప్రతిసంవత్సరం రికూర్సిబ్‌మెంటు చేసుకోవడం లేదు. కనుక సమర్థవంతమైన ఇంజనీర్లు ఇతర ఆర్గనైజేషన్సుకు వెళుతున్నారు. మనం 2; 3 సంవత్సరాలకు ఒకసారి రిక్రూట్‌మెంటు చేయడంవల్ల సమర్థత తక్కువగా ఉన్న ఇంజనీర్లు మనకు లభిస్తున్నారు. లోకల్ ఎన్. జి. ఓ. ల ద్వారా ఎపిఎస్ఇబి టాప్ ఎగ్జిక్యూటివ్స్ కాన్‌ఫరెన్సు జరిపిన పాపాన పోలేదు, కనుక లోకల్ ప్రాబ్లమ్సు తెలుసుకునే అవకాశము లేకుండా పోయింది. గత 10 సంవత్సరాలనుంచి ఈ కాన్‌ఫరెన్సు జరిగినట్లు లేదు. కనుక దానిని గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. స్పెషల్ ప్రాజక్టు ఫర్ అగ్రికల్చరల్ క్రెడిట టోటల్ ఫైనాన్సెస్ ఆర్ బియింగు

Special Project for S. P. T., finances are being given by R. E. C. and Banks.

కాని మనం దానిని సరిగా ఉపయోగించుకోకుండా ఉండడంవల్ల ట్రాన్స్‌ఫార్మర్సు పెద్దలైజరులు సరిగా బిగించుకోకుండా ఉండడంవల్ల, ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్సు మీద ఎక్కువ లోడు అయి అవి ఫెయిల్ కావడం జరుగుతున్నాయి. ఈనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఫీజుల ఆఫీసులకు ఒక డైరెక్షను ఇచ్చింది. 8 పోల్సు కవ్వా

ఎక్కువ పోల్చువేసి ఆగ్రికల్చర్‌కు కనెక్షన్లు ఇవ్వవలసి వస్తే అది ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించాలని ఇచ్చారు. అటువంటిదే కసుబ ఎరిగితే అప్‌లాండు ఏరియాలో ఉన్నటు వంటి రైతులకు చాలా నష్టం జరుగుతుంది. అందుచేత అది వెంటనే విత్ డ్రా చేసుకొని రైతులకు సహాయ పడాలని మనవిచేస్తున్నాను, మనం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని వచ్చి మణుగూరు సూపర్ థర్మల్ స్టేషను దగ్గరకాని, నాగార్జునసాగర్ దగ్గర కాని నాగార్జున సాగర్ దగ్గర కాని సూపర్ పవర్ స్టేషనును సాధించుకోవలసిన అవసరం ఉంది.

మా ఉదయగిరి ప్రాంతాలలో సబ్ స్టేషన్లు ప్రపోజు చేశాడు. వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. ఇరిగేషనుకు సంబంధించి ఒక విషయం చెబుదామని నిజానికి ఏవిధంగా పంచదలచుకున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. వాగుపీడిత ప్రాంతమైనటువంటి ఉదయగిరికి నీరు రావడానికి అవకాశం ఉంది. నాగార్జునసాగరు రైట్ కెనాల్ ద్వారా నీరు రావలసి ఉంది. కాని కొన్ని రాజకీయ కారణాలవల్ల, టెక్నికల్ కారణాలవల్ల అది డ్రాప్ చేయబడింది. ఈనాడు తెలుగు గంగ ప్రాజెక్టు నీరు ఉదయగిరి, విందూరు ప్రాంతాలకు రావడానికి అవకాశం ఉంది. అది గవర్నమెంటు పరిశీలనలో ఉందని నాకు తెలుసు. ఆ ప్రాజెక్టులో 10 టిఎమ్‌సి వాటరు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అది అమలు చేయాలని ఈ ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అది అమలుచేస్తే ముఖ్యమంత్రి గారికి, ఇరిగేషను శాఖ మంత్రి గారికి మా ప్రజలు, ప్రజా ప్రతినిధిగా నేను వారికి కృతజ్ఞతలు తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నాము.

వాగుపీడిత ప్రాంతాలకు ఒక అభివృద్ధి సంస్థను ఏర్పాటుచేయాలి. చేసి వాటికి స్పెషల్ పండ్లు ఇచ్చి మిగిలిన ప్రాంతాలతో వాటిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఏంతైనా ఉందని మనవిచేస్తున్నాను. భారీ ప్రాజెక్టులు రావడానికి అవకాశం లేనిచోట్ల ప్రతి ఊరికి ఇరిగేషను సోర్సెస్ ఉన్నాయి, వాగు వంకలు ఉన్నాయి. అటువంటి వాటికి మైనర్ ఇరిగేషను పథకాల క్రింద ప్రతి ఊరికి చిన్న టాంకు కట్టవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమం చేబట్టాలని మనవి చేస్తున్నాను. నా నియోజకవర్గంలో గండిపాలెం అనే మైనరు ఇరిగేషను సోర్సు ఉంది. దాని కెనాల్సు ఎక్జిక్యూషను చాలా లోపభూయిష్టంగా ఉందని, ఎక్జిక్యూషను చాలాతక్కువగా జరిగిందని క్వాలిటీ కూడా తక్కువగా జరిగిందని ఆరోపణలు ఉన్నాయి, దీనిపైన ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకున్నది తెలియజేయాలని మనవిచేస్తున్నాను.

ఈ గౌరవ సభపై అందరికి నమ్మకం ఉంది. కార్మికులు, రైతులు తమ సమస్యలు అన్నీ అసంబ్లీలో చెప్పండి అంటున్నారు. అసంబ్లీలో వాటి ప్రస్తావన తెస్తే సమస్యల పరిష్కారానికి మార్గం ఉంటుందని ఈ గౌరవ సభమీద ఆశలు పెట్టుకున్నారు. ప్రజల నమ్మకం అలాగే ఉండేట్లు – నేను అడిగిన సమస్యలు అన్నింటికీ ఈ సభ పరిష్కార మార్గాలు కనుక్కుంటుదన్న నమ్మకంతో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. వీరయ్యచౌదరి (పొన్నూరు) :- అధ్యక్షా, నీటిపారుదల, విద్యుత్ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు ప్రతిపాదనలు నేను పూర్తిగా బలపరుస్తూ తమరు ఇచ్చిన ఈ అవకాశానికి కూడా ధన్యవాదాలు తెల్పుకొంటున్నాను. ఏ రాష్ట్రం అయినా ఏదేశం అయినా సమగ్రమైన అభివృద్ధి సాధించాలంటే – వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం చక్కగా అభివృద్ధి చెందాలి. ఈ రెండు రంగాలు అభివృద్ధి చెందాలంటే – నీటి పారుదల సౌకర్యాలు. విద్యుచ్ఛక్తి సరఫరా చక్కగా ఉన్నప్పుడే ఆ రాష్ట్రి ప్రజలు సమగ్రమైన అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుంది. ఈనాడు ప్రభుత్వం ఒక కొత్త ఆలోచనతో గతంలో అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయబడిన ప్రాంతాన్ని, మెట్ట దారిద్ర్యాన్ని పరిగణలోకి తీసుకుని – మరు భూములను సస్యశ్యామలంగా చేయడానికి చక్కని పథకాలు రూపొందించినందుకు నేను అభినందనలు తెలుపుతున్నాను. శాసన సభలో అందరు సభ్యులు కేంద్ర ప్రభుత్వం నుంచి నీటి పారుదల కార్యక్రమాలకు ఆమోదం రాకుండా పెండింగులో ఉన్నవాటికి ఆమోదాన్ని పొందడానికి సమిష్టిగా కృషి చేయడానికి అందరు ఆమోదం తెల్పినందుకు కూడా అందరికి అభినందనలు తెలుపుతున్నాను. కేవలం ఎక్కువ ప్రాజెక్టులు నిర్మించినంత మాత్రానసరిపోదు, ఎందుకంటే ప్రాజెక్టుల క్రింద టైల్ ఎండ్‌లో ఉన్నవారికి నీరు పంపులేకపోతున్న విషయం అందరికి తెలుసు. దానికోసం ఎత్తిపోతల పథకాలు పెట్టి, టైల్ ఎండ్‌లోని వారికి కూడా నీరు అందించి, వారుకూడా చక్కగా పంటలు పండించుకోగలిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ విషయంలో అనేక సందర్భాలలో, స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ రూపంగా కార్యక్రమాలు చేసేందుకు – ప్రభుత్వం ఏ కార్యక్రమం తీసుకున్నా అమలు జరగడానికి విపరీతమైన ఆలశ్యం జరుగుతున్నది. ఆలస్యంజరగడానికి కారణం కాగితాలమీద జరుగుతున్న ప్రొసీజర్సవల్లనే. ఆలా ఆలస్యం జరగకుండా గట్టి చర్యలు తీసుకుని పథకాలను సత్వరమే అమలు పరచవలసిన అవసరం ఉంది. నిర్లక్ష్యం చేయబడిన ప్రాంతాలు, నీటిపారుదల సౌకర్యంలేని ప్రాంతాలకు నీటివసతి కల్పించడం మన బాధ్యత, కర్తవ్యం. కాగితాల్లో ఆయకట్టు

అని ఉండి చూడా ఆ ప్రాంతాలకు నీరు దొరకని ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. కృష్ణా నదిలో కృష్ణా డ్యారేజీ చిరిలో ఉంది – ఆ ప్రాంతంలో ప్రతి సంవత్సరం కూడా నాట్లు వేయడంలో ఒక సంవత్సరానికి మరొక సంవత్సరానికి ఆలశ్యం అవుతున్న సందర్భా దాని ల్లి రైతులు ఇబ్బంది పడుతున్న సందర్భం ఉంది కొన్ని సంవత్సరాలలో ఆ ప్రాంతం దుర్భిక్షానికి గురయ్యే ప్రమాదం ఉంది వృధాగా సముద్రంలోకి నీరు పోకుండా పులిచింతల ప్రాజక్టు నిర్మించి, వృధాగా పోయే నీటిని రిజర్వాయర్లలో నిల్వచేసుకుంటే ఇటువంటి ఇబ్బందులు రచ్చినప్పుడు తట్టుకోడానికి వీల్ఫంటుంది. గతంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజక్టులు లేవు ఇప్పుడు పైన ప్రాజక్టులు నిర్మించుకున్నాము. వారి అవసరాలు తీరేదాకా ఈ పథకాలు తీస్తుకోడానికి అవకాశం లేదు. ఆ పథకాలు తీసుకున్నప్పుడే – ఇప్పుడు ఎక్కడైతే చక్కగా అభివృద్ధి చెదాయని అనుకుంటున్నామో – ఆ ప్రాంతాలు భవిష్యత్తులో దుర్భిక్షానికి గురికాకుండా ఉండే అవకాశం ఉంటుంది. గతంలో కంటే ఆయకట్టు నూరు శాతం పెరిగిన ప్రాంతాలు ఉన్నాయి ఆ ప్రాంతాలకు నీటి పారుదలను పరిగణనలోకి తీసుకోనందున, రెవిన్యూ అధికారులు సహకారం ఇవ్వకపోవడంవల్ల, ఆకాల్వలకు మైంటినెన్సు గ్రాంటులులేక వెనకబడి ఉన్నాము. రెవిన్యూ అధికారులు కూడా సహకరించి, ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది నీటి పారుదల సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉంది. విద్యుచ్ఛక్తి కూడా ఎక్కువగా సప్లయ్ చేయవలసిన అవసరం ఎంతో ఉంది. విద్యుచ్ఛక్తి మనరాష్ట్రానికి నిత్యావసర వస్తువులాంటిది. మిగతా రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు విద్యుచ్ఛక్తి ఉత్పాదన శక్తి మన రాష్ట్రంలో పెంచుకున్నాం అనుకొంటున్నాము. కానీ దానికి నిధులు కేటాయింపు విషయం వచ్చేటప్పటికి – నాలుగవ, ఆయిదవ పంచవర్ష ప్రణాళికల్లో ఎక్కువ నిధులు కేటాయించుకున్నాము. ఇప్పుడు ఏడవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన నిధులు – కేవలం 21 శాతం మాత్రమే విద్యుచ్ఛక్తికి కేటాయించడం జరిగింది. తమిళనాడులో 34 శాతం, కర్ణాటకలో 24 శాతం విద్యుచ్ఛక్తికి కేటాయించుకోగా మనం కేవలం 21 శాతం మాత్రమే కేటాయించుకున్నాం. మన రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిచేస్తున్న కేంద్రప్రభుత్వ ధర్మల్ కేంద్రం రామగుండం నుంచి కొంత విద్యుచ్ఛక్తి మనం తీసుకుంటున్నాము. కానీ వారు సప్లయ్ చేసే రేట్లలో తేడాలు ఉన్నాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి రేట్లలో వ్యత్యాసం లేకుండా సమభావంతో, సమతూకంతో విద్యుత్ టారిఫ్‌రేట్లు నిర్ణయించవలసిన అవసరం ఉంది. పరిపాలనా సామర్థ్యం పెంచాలి, వినియోగదారుల అవసరాలు కూడా ఈ శాఖ సరిగ్గా చూడాలి అనుకొన్నప్పుడు – ఈ పది సంవత్సరాల కాలంలో ఏ విధమైన

శీతిపృద్ధి చేశాము అని చూసుకొన్నప్పుడు – వరి పొలాలా సాగుభూమి పెంచడానికి – ఇంకా సిబ్బంది పెంచవలసిన అవసరం ఉంది. ఇప్పుడు పది సర్కిల్లు ఆఫీసులు పెంచుకున్నాము. కరీంనగర్, వరంగల్లు, కడప మొదలైన చోట్ల సర్కిల్లను కొత్తగా పెట్టాము. మా గుంటూరు జిల్లాలో మూడు డివిజన్లు ఉంటే ఒక సర్కిల్లు ఆఫీసు కావాలని అడుగుతున్నాము. అక్కడ ఉన్న పనిని భవిష్యత్తులో పెట్టుకున్నప్పుడు తప్పనిసరిగా అక్కడ ఒక సర్కిల్లు ఆఫీసు ఉండాలి. కొత్తగా కొన్ని డివిజన్లు, సెక్షన్లు ఆఫీసులు కూడా పెంచవలసిన అవసరం ఉంది. ఈ అంశం నాకు ఎచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి. గోవింద్ నాయక్ (ఖానాపూర్) :– అధ్యక్షా, చాలామంది చాలా సూచనలు చేశారు. నేను మూడు సూచనలు మాత్రం చేస్తాను – అందులో కనీసం ఒకదానికైనా, నేను ముందుగా చెపుతున్న దానికైనా బదులు చెప్పగలరని ఆశిస్తున్నాను. ఆదిలాబాదు జిల్లా ఖానాపూర్ తాలూకాలో సగటు మోట్ ఉని ఉంది. ఇంత తక్కువ ఖర్చుతో ఇంత ఎక్కువ పంట పండించే తాలూకా రాష్ట్రంలో ఎక్కడా లేదు. రెండవ పంటకు నీరు ఇవ్వమని రైతులు ఎంతమొత్తుకున్నా నీరు ఇవ్వకుండా రిపేర్ల కోసమని కాల్వ బంద్ చేశారు.

2-30 P. M.

దీనివల్ల రైతాంగానికి రూ. 2 కోట్ల రూపాయల పసుపు నష్టం అయింది. దీనితో పాటు రెండవ పంటకు నీరు ఇవ్వకపోవడం వల్ల రూ. 5 కోట్లు విలువగల వరి పంట పండవలసినది పండకుండా నష్టం అయింది ఇంత నష్టం అయినా దాని వారు పని మొదలుపెట్టలేదు. టెండర్సును పిలవలేదు. వారికి ఈ మూడు నెలల్లో నీరు ఇస్తే ఇంకా రూ. 7 కోట్లు విలువగల పంట పండేదని, అది వెంటనే చేయకపోతే వర్షాకాలంలో రైతులు చాలా నష్టపోతారని, ఇది ప్రభుత్వం మీద ఆర్థికభారమనే దీనిని చేయలేక పోతున్నారని, ఈ నెల లోపల ఈ పని చేయకపోతే ప్రభుత్వాన్ని రైతులక్షమించరని కనుక దీనికి కాంట్రాక్టర్స్ రాకపోతే డిపార్టుమెంటువారు అయినా దీనిని చేస్తారేమో అని ఆశిస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైనది. కనుక దీనికి వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను. తర్వాత సరస్వతి కెనాల్ ఉంది. ఈ కెనాల్ నుంచి నీరు మూడు ప్రాజెక్టులకు ఫీడింగ్ చేస్తున్నారు. ఈ విధంగా సరస్వతి కెనాల్‌నుంచి కడెం ప్రాజెక్టుకు నీరు వచ్చేటప్పుడు అది కట్ చేసి రైతులు ఆ నీటిని దొంగతనంగా చెరువులలో, గుంటలలో నింపుకుంటున్నారు. ఆ విధంగా నింపుకొనే నీరు వారికి అఫీషియల్‌గా ఇచ్చినట్లు చేస్తే ప్రాజెక్టునికి దానిమీద కొంతమేర వస్తుంది. ఈ విషయం వారెట్లాగూ

తీసుకుంటారు. కనుక దానిని వారికి ఆఫీషియల్‌గా ఇస్తే కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి లభిస్తుంది. కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సరస్వతీ కెనాల్‌ద్వారా కడెం ప్రాజెక్టుకో నీరు నింపుతున్నారు. ఆ నీరు ఉపయోగించుకోవడానికి మా కడెం ప్రాజెక్టుకు రివైర్స్ లేవు. అక్కడ మొత్తం కాల్వలన్నీ మట్టితోనిండిపోయి చెడిపోయి ఉన్నాయి ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి యిప్పుడు రాబోయే ప్రాజక్టులు గురించి ఆలోచిస్తున్నారు తప్ప కొన్ని లక్షలు, కోట్లు వినియగల పంటలు గురించి శ్రద్ధ చేయడం లేదు. గిరిజనులకు సంబంధించి యెన్నో ప్రాజక్టులు ఆశ్రద్ధ చేయబడుతున్నాయి. గిరిజనుల పేరుమీద ఫండ్స్ తీసుకొని ఖర్చినా వారికి ఉపయోగించడంలేదు.

అదే విధంగా మా అదిలాబాద్ జిల్లాలో స్వర్ణ ప్రాజక్టు ఉంది. కట్టివాగు, పాద్‌నాక్, పెద్దవాగు ప్రాజక్టులు ఇవన్నీ గిరిజన ప్రాజక్టులు ఇవన్నీ అశ్రద్ధ చేయబడుతున్నాయి. వీటిని తొందరగా టేకప్‌చేస్తే మాగిరిజనులు బాగుపడతారు. ఈపెండింగులో ఉన్న ప్రాజక్టులు కాకుండా కొత్త ప్రాజక్టుల విషయంలో కూడా శ్రద్ధ చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రంగస్వామినాయుడు (కుప్పం) : నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన యీ బడ్జెటును మనస్ఫూర్తిగా సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఉండేటువంటి చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలు యే నదీజలాలు వినియగం లేని ప్రాంతాలు కాబట్టి ఆ ప్రాంతాలలో ప్రజలు తరచు కరువుకాటకాలకు గురి అవుతున్న పరిస్థితి ఉంది. ముఖ్యంగా యీ నదీజలాలు వినియోగం లేని మెట్ట ప్రాంతాలలో ఉండే యీజిల్లాలకు యితోధికంగా నీటిపారుదలశాఖ ద్వారా యీ మైనరు యిరిగేషను పనులు యెక్కువగా చేపట్టవలసిన అవసరం ఉంది. ఎక్కడయితే నదీజలాల వినియోగం తక్కువగాఉందో ఆప్రాంతానికి నదులనుంచి వచ్చే నీటిని ఆందించడానికి కష్టతరంతో కూడుకున్న పని అయినా కాని దానిని సత్వరంగా చేపట్టాలి. ముఖ్యంగా తెలుగుగంగ పథకానికి అతిత్వరగా పని పూర్తి చేస్తోంది. ఆ ప్రాంతానికి నీరు తరలించాలని కోరుతున్నాను. ఎందుచేతనంటే ఆ ప్రాంతంలో ప్రజలు చాలా నిరుత్సాహంతో కరువు కాటకాలకు గురిఅయి యితర ప్రాంతాలకు తరలిపోయే పరిస్థితి ఉంది. ముఖ్యంగా నాగార్జునసాగర్ రైట్ కెనాల్ ద్వారా, అట్లూరి తెలుగుగంగ ద్వారా రాయలసీమ ప్రాంతంలో తలపెట్టిన ప్రాంతానికి నీరు అందించడం చాలాముఖ్యం. అంతేకాకుండా త్రాగడానికి నీరుకూడాలేని ప్రాంతాలు యెన్నో ఉన్నాయి. ఆ ప్రాంతానికి నీరు సత్వరం తీసుకొని రావాలంటే మునుము

మైనర్ యిరిగెషన్ వర్క్స్ చేపట్టాలసి ఉంది. ముఖ్యంగా చిత్తూరు జిల్లా విషయం తీసుకుంటే అక్కడ మధ్యతరహా ప్రాజక్టులు పెద్దేరు, కృష్ణాపురం యీ రెండు ప్రాజక్టులకు దాదాపు రూ. 5 కోట్లు, రూ. 6 కోట్లతో, యీ సంవత్సరం 1986-87 లో అయినా పూర్తిచేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి మాకు యిచ్చిన వనరులలో నుంచి యీ సంవత్సరం అయినా పూర్తిచేయాలి. ఆదే విధంగా మైనరు యిరిగేషన్ విషయాలు చూసినప్పుడు మాజమీందారీ యేరియాలో ఉండే ఎనుపటి చెరువులన్నీకూడా తెగిపోవడం, సిల్ట్‌తో పూడిపోయి యీ విధంగా డిస్‌మేంటిల్ అయిపోయాయి వాటిని పునరుద్ధరించవలసిన అవసరం ఉంది. కనుక రెవెన్యూ డిపార్టమెంటుద్వారా ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి చెరువులన్ని గుర్తి చి వాటిని మరమ్మతు చేయి చి వాటిని ఉపయోగం లోనికి తీసుకొని రావాలి. చెరువులలో ఉండే సిల్టును తీయించి వర్షపు నీటిని బాగా నిల్వచేసే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలి. అంతేకాకుండా విస్తారంగా చెక్‌డామ్స్ నిర్మాణం, ఊటచెరువులు నిర్మాణంకూడా చేపట్టాలి. గతంలో యెన్నడూ జరగనిది యీనాడు కరువు ప్రాంతాలకు చెక్‌డామ్స్ నిర్మాణం, ఊట చెరువులు నిర్మాణం జరుగుతోంది ఈ విధంగా వర్షపు నీటిని మరము నిల్వ చేసుకున్నప్పుడు భూమిలో తగ్గిపోయిన నీట మట్టాన్ని మరల మరము పైకి తీసుకొనిరచ్చి బావిలద్వారా ఆ నీటిని ఉపయోగించుకోవడానికి వీలు ఉంటుంది. కరువు ప్రాంతాలలో దాదాపు 100అడుగులు దిగువ వరకు భూమిలో నీరు లేకుండా ఉన్న పరిస్థితులు యేర్పడినాయి. కొన్ని ప్రాంతాలలో 150 నుంచి 200 బోర్స్ వేసినా కూడా కొన్ని గ్రామాలలో నీరుదొరకని పరిస్థితులు యేర్పడినాయి. అటువంటి ప్రాంతాలలో యేదో విధంగా ప్రజలను ఆదుకోవాలంటే ఆ ప్రాంతాలలో చెక్‌డామ్స్, ఊట చెరువులు నిర్మాణం చాలా అవసరం ఉంది. ఈ మైనర్ యిరిగేషన్ స్కీముకు రూ. 50 కోట్లకు పైగా ఎస్టిమేటెడ్ పద్దు మందు ఉంది. ఇంకా వీలయితే యీ మొత్తాన్ని యెక్కువగా పెంచి కరువు కాటకాలకు గురి అయ్యే యీ రాయలసీమ ప్రాంతాన్ని ఒక ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమంగా తీసుకోకపోతే యిక జరగబోయేటటువంటి రోజులలో త్రాగడానికికూడా నీరుదొరకని పరిస్థితులు యేర్పడుతాయి. ఒక గ్రామాన్ని ఎలక్ట్రిఫై చేసేటప్పుడు ముఖ్యంగా వ్యవసాయ రంగంలో పంపుసెట్లకు కరెంటు యిచ్చే అవకాశాన్ని కూడా కల్పించాలి. ఆర్. ఇ. సి ఉంది. ఈ ఆర్.ఇ.సి ని ప్రజాప్రతినిధులు కాకుండా అధికారులే చూస్తున్నారు. కనీసం రైతులు వారి పరిస్థితి చెప్పుకోవాలంటే అక్కడ వినేటటువంటి పరిస్థితి లేకుండా ప్రజలు చాలా నిరుత్సాహపడుతున్నారు. కనుక అక్కడ రోడ్డు నిర్మాణంకాని, ఒన్ పోల్ ఎక్స్‌టెన్షన్ కాని యివ్వలేని పరిస్థితి యీ ఆర్. ఇ. సి. లో వచ్చింది. కనుక

వీటికి వెంటనే ఎక్స్టెన్షన్స్ జరిపించి యిడుగో ప్రజాపర్తిసిధ్ధిని యిన్వాల్వ్ చేయాలని కోరుతున్నాను అదేవిధంగా కొన్ని వెనకబడిన ప్రాంతాలు ఉన్నాయి. ఆప్రాంతాలలో ఉన్నటువంటి వీడ పరిస్థితిని గమనించి అక్కడ పెట్టోటు ంటి ఎల్ట్రిసిటి సీడింగు తీసి వేసి వారికి ఆర్థిక ప్రాముఖ్యత యిచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. స్పెషల్ కంపొనెంట్ ఏరియాలకు ఈ క్షను చేసి పనులు అమలు పరిస్తే అభివృద్ధిజరిగి అవుతుందని మనవి చేస్తున్నాను. నీటిపారుదల స్కీములు విషయంలో కరువు ప్రాంతాల గురించి వర్షాధారము మీద ఆధారపడి ఉన్నారో అటువంటి ప్రాంతాలలో స్పెషల్ కంపొనెంట్ క్రింద, డ్రై లాండు స్కీము క్రింద కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి. పేద ప్రజానీకాన్ని గుర్తించి ఏ పి ఐ డి సి ద్వారా బోర్సు వేయించి సమిష్టి ప్రయోజనాన్ని ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాను. పంటలు పండించే విషయములో — ఏ పి ఐ డి సి ద్వారా యింకా ఎక్కువ మొత్తాలను ముట్టచెప్పి డ్రైలాండ్సును అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. స్పెషల్ కంపొనెంట్ క్రింద దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. రాయలసీమ ప్రాంతములో అన్ని జిల్లాలకు ఎక్కువ నిధులు కేటాయించి వారిని ఆదుకోవాలని కోరుతూ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. సి దివాకరరెడ్డి :- అధ్యక్షా, ఈరోజున ఇరిగేషను బడ్జెటు మీద అసెంబ్లీ చర్చ జరుగుతూ ఉంది. రాష్ట్రములో ఈ సమస్యపైన ఎంతవరకు దారి తీస్తుందో — మీ చెవిలో పడిందో లేదోకాని — వేర్పాటు వాదానికి ఈ బడ్జెట్టు దారి తీస్తుందనే విషయం మిత్ర పక్షాలు, తెలుగుదేశం ప్రభుత్వం గ్రహించితే బాగుంటుంది. రాయలసీమకు అన్యాయం జరిగింది. 24 పర్సంటు ఇరిగేషను రాయలసీమలోను, 84 పర్సంటు తెలంగాణాలోను జరుగుతున్నది ఇంత ఇంబేలెన్సు ఉందని తెలుసుకున్న తరువాత 50 కోట్ల రూపాయలు కేటాయించితే ఇది ఏ రకంగా ఆ ప్రాంతానికి ఏమూలకు ఎక్కడ సరిపోతుందని నేను అడుగుతున్నాను. తుంగభద్ర డాము గురించి 110 కోట్ల రూపాయలు యింకా కావలసి ఉంటుందని చెబుతున్నారు. 1944 సంవత్సరములో ఈ డాము మొదలు పెట్టారు. కాని ఈనాటి వరకు అప్పుడు ఎక్కడ ఉందో ఇప్పుడు అక్కడే ఉంది. అది కంప్లీటు అయిన పాపాన పోలేదు. 600 కోట్ల రూపాయలు కావాలంటున్నారు. ఇది ఎప్పటికి పూర్తి ఆప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందో మంత్రిగారు ప్రభుత్వము ఆలోచించాలని కోరుతున్నాను. మన ఇంజనీర్సుకు ప్రాజెక్టుల విషయంలో సైంటిఫిక్ నాలెడ్జి లేదేమోనని అనుమానం కలుగుతున్నది. 1955 సంవత్సరములో స్టార్టుచేసిన నాగార్జున సాగరు ప్రాజెక్టుకు 92 కోట్ల రూపాయలు అంచనా వేస్తే ఈనాటికి

600 కోట్ల రూపాయలు పెట్టాము. యింకా 150 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి ఉంది. ఏ ప్రాజెక్టు తీసుకున్నా, స్టార్టుచేసిన తరువాత ప్రతి సంవత్సరము రివైజ్డ్ ఎస్టిమేట్ వేస్తున్నాము, దీనికి ఏదైనా ఒక పద్ధతి ప్రకారం జరిగితే రివైజ్డ్ ఎస్టిమేట్ లేకుండా పోయేదానికి అవకాశం ఉంటుందేమో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. శ్రీశైలం కుడి కాలువ 1981 సంవత్సరములో స్టార్టు చేశారు. యింకా దానిని మొదలు పెట్టడములోనే ఉందితప్ప, దానిని మొదలు పెట్టిన పాపాన పోలేదు. దానిని ఐదు సంవత్సరాలలో పూర్తిచేయాలని అన్నారు. ఇప్పటికే అయిదు సంవత్సరాలై పోయింది. యింకో సంవత్సరములో పూర్తి చేస్తారా? మొదట కేటాయింపు రు. 220 కోట్లు అన్నారు. వరల్డ్ బ్యాంకుకు అప్పుకు పోయినప్పుడు 400 కోట్ల రూపాయలు కావాలన్నారు. కాబట్టి ఎస్టిమేట్స్ మార్పు చేయవలసిన అవసరం ఉన్నది. అందువలన రివైజ్డ్ ఎస్టిమేట్స్ తయారు చేసుకోవలసి ఉంటుంది. ఇది ఎందుకు జరుగుతూఉందంటే మన రాష్ట్రములో ఉన్నటువంటి ఇంజనీర్లు సైంటిఫిక్‌గా ఆలోచించడం లేదని నేను మనవి చేస్తున్నాను. మన టెక్నికాలిటీస్ చాలా పాత పద్ధతిలో ఉన్నాయి. కడప జిల్లాలో చెయ్యేరు ప్రాజెక్టు ప్రారంభించి 9 సంవత్సరములు అయింది. అది ఈ నాటికి పూర్తి కాని పరిస్థితి ఉంది. ఫౌండేషనులో ఏదో లైమ్‌స్టోను పడి స్వీపేజ్ ఎక్కువగా ఉంటుందని దానిని ఎల్లాగనివారించగలుగుతామో ఈనాటివరకు ఇంజనీర్లు ఒకనిర్ధుష్టమైన అభిప్రాయానికి రాలేకపోయారు. ఈ పరిస్థితి ఉన్నప్పుడు ఇతర దేశాల వారిని తెప్పించుకుంటున్నారు. అందుకే మన వారిని ఆక్కడకు ట్రైనింగ్‌కు పంపిస్తే ఈ ప్రాబ్లెమ్ సాల్వ్ అవుతుందని నేను మనవి చేస్తున్నాను. సెంట్రలు గవర్నమెంటు మీద దుమ్మెత్తి పోయడానికి మన తెలుగుదేశ ప్రభుత్వము సిద్ధముగా ఉంది. క్లియరెన్సు కోసము పంపితే క్లియరెన్సు కేంద్రములు గవర్నమెంటు యింతవరకు యివ్వలేదు అని చెబుతున్నది. క్లియరెన్సు వచ్చిన తరువాత మొదలు పెడతామని అంటున్నారు. ఆర్టిఫియరెన్సు తెచ్చుకోవడానికి మా కాంగ్రెసు పార్టికూడా సర్వసన్నద్ధంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. కాని క్లియరెన్సు కోసము మీరు సెంట్రలు గవర్నమెంటుకు పంపినప్పుడు వారి దగ్గర నుంచి ఏదైనా కళ్ళాపైర్ వచ్చిందా, వస్తే వారికి సమాధానం పంపారా వారి మీద మీరు వైట్ పేపరు పబ్లిష్‌చేస్తే మీది సత్యమో, వారిది సత్యమో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. తమరు సరియైన సమాధానం యివ్వని పక్షములో వారి దగ్గర నుంచి ఎట్లాగ క్లియరెన్సు వస్తుంది. తెలుగుగంగ ప్రాజెక్టు విషయములో ఎస్కార్ట్ వారు మూసుకపోయే వీ ప్రాజెక్టుకు ఆయిదా క్లియరెన్సు యిస్తారా? కాంగ్రెసు ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలు గాని, పక్షపాతాలు ఉన్న రాష్ట్రాలుకానివ్వండి ఎప్పుడైనా

ఎక్కడైనా ఈవిధంగాజరిగిందా అనిఅడుగుతున్నాను. ఆంధ్రదేశములో ముఖ్యమంత్రిగారు చెబుతూ ఉంటారు — ఆయన చెక్క ఉరుకోల్లె ప్రజానీకము ఉందని చెబుతూఉంటారు. ప్రపటలు కొంతమంది మిమ్మలను ఎప్పుడొన్నారు. యిక్కడ యం యల్ ఏ లు ఒప్పుకున్నారు తప్ప, ఫైవాంశసంబూత పేరు ఉందని ఆయన ఎలక్టు కాలేదు పార్టిజెక్టు క్లియరెన్సు తావాలంచే కొన్ని నారమ్సు ఉంటాయి, యిక్కడో ఉదాహరణ చెప్పాలి. ఏలేరులో హైయస్ట్ కెపాసిటీ రిజర్వాయరు పెట్టాలని ప్రతిపాదనఉంది. కాని హైయస్ట్ కెపాసిటీ రిజర్వాయరు పెట్టడానికి వీలులేదు. ఎందుకంచే అక్కడ వేలీలో నీరు లేదు అంటున్నారు. ఎప్రూవ్ చేయవలసిన అవసరం ఉందా అటువంటి పరిస్థితులలోో క్లియరెన్సు యివ్వలేదని సెంట్రలు గవర్నమెంటును దుమ్మెత్తి పోస్తామాం మిగుల జలాల విషయంలో ప్రాజెక్టును ఎంతవరకు అవకాశం ఉందో రూపొందించి మన సభలో ప్రపోజలు పెట్టండి.

సెంట్రల్ గవర్నమెంటుతో కాన్ఫ్లిక్ట్ లేకుండా మిగతా రాష్ట్రాలతో సంప్రతింపులు జరిపి, శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవలసిన అవసరముంది. యింకో రకంగా ఆత్మగౌరవమని పేరు చెప్పుకుంటూ, సంప్రతింపులకు సిద్ధం కాకపోవడం సమంజసంగా లేదు ముఖ్యమంత్రిగారు, రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లా, హిందూపురం నియోజకవర్గం నుండి ఎలెక్ట్ అయ్యారు. సంతోషం. ఆరోజున మేమందరం సంతోషపడ్డాము. మా దత్తపుత్రుడు ముఖ్యమంత్రిగారు వారు మా కడగండ్లను తీర్చుతారని సంతోషించాము. ఎలెక్ట్ అయిన రోజున వారిని చూడడానికి వచ్చిన 10మంది కొండల్లో వున్నవారు వాళ్ల ప్రాణాలను బలిగొన్నారు. వారిమీదున్న ప్రేమతో, ఆప్యాయతతో వారు ముఖ్యమంత్రిగా మరొకసారి, గద్దెక్కడానికి కారకులయ్యారు రాయలసీమ ప్రజలు; ముఖ్యమంత్రి అయిన తరువాత 8 సంవత్సరాల నుండి చెబుతున్నారు — నేను మీకు తుంగభద్ర జలాలమ చెప్పిస్తాను, కర్నాటక ముఖ్యమంత్రి హెగ్గడేతో మాట్లాడుతారని చెబుతున్నారు. ఏమి మాట్లాడారో, ఎపుడు మాట్లాడారో దాని ఫలితమేమో మాకు తెలియదు. ఎన్నోసార్లు హెగ్గడేతో మాట్లాడారు ఎప్పుడు మాట్లాడినా ఎలెక్షన్స్ గురించిమో, యిక్కడానిని గురించియో, రాజీగాంధీ ప్రభుత్వాన్ని ఎలా పడగొట్టాలో ఆ ప్రయత్నం గురించియో మాట్లాడి యంపమ్మగాని అనంతపురం జిల్లాకు, చిత్తూరు జిల్లాకు కర్నాటక నుండి నీరు వచ్చే విషయం గురించి మాట్లాడినట్లు కనబడలేదు. ఒకవేళ మాట్లాడిపుంపే, వారు మాట్లాడినట్లే ఎక్కడా కనబడలేదు. ఎపుడు మాట్లాడుతారో తెలియజేయడం లేదు.

పూర్వం శ్రీనివాసులు రెడ్డిగారు ఇర్రిగేషన్ మినిష్టరుగా వున్నప్పుడు కర్నాటకకు పోయారు. ఏదో చెప్పారు. అనంతపురం జిల్లాకు నీరు యివ్వడానికి కర్నాటక ప్రభుత్వము ఒకరకంగా సూత్రప్రాయంగా అంగీకరించిందని అన్నారు. ఆ సూత్ర ప్రాయం ఎక్కడుందో మాకు తెలియకుండావుంది. మా దత్తపుత్రులు నవంబరులో అనంతపురం వచ్చి ప్లానింగు బోర్డులో సెలవిచ్చారు. మమ్మలను సంతోషపెట్టారు. భద్ర హైలెవెల్ పాలెల్ కెనాల్‌నుండి హిందూపురం, పెనుగొండ, కొంత భాగము కడపజిల్లాలో, చిత్తూరులో కొంతభాగము నీరు పారడానికి తప్పకుండా నీరు తెప్పిస్తానని అన్నారు. అదేమైందిగ ఎక్కడుందది ఇపుడుగ దాన్ని గురించి ఆలోచన చేశారాగ ఆలోచన చేస్తే ఎంత నీరు యివ్వాలని అనుకొన్నారుగ మిగులు జలాల్లో 25 టి.ఎం.సి నీరు అనంతపురం జిల్లాకు యివ్వాలని అనుకొంటున్నట్లు నాకు తెలిసింది. ఈ ఫిగర్ ఎట్లా వచ్చిందో అర్థం కాకడంలేదు. ఎస్.ఆర్.బి.సి. సి కంప్లీట్ చేస్తే దాన్ని కె. సి. కెనాల్‌ను కలిపిన రోజున 50 టి.ఎం.సి. నీరు సేవ్ చేయటానికి అవకాశముంది. అలాగే మైలవరంకు 5 టి.ఎం.సి. నీరు సేవ్ చేయడానికి అవకాశముంది. పులివెందులకు 6 టి.ఎం.సి. నీరు యివ్వడానికి ప్రొవిజన్ వుంది. మైలవరం నుండి పంపింగ్‌చేస్తే దాన్ని 20 టి.ఎం.సి. కెపాసిటికి పెంచితే పార్నపల్లి రిజర్వాయరుకు – అక్కడ 6 టి.ఎం.సి.నీరు సేవ్ చేయడానికి వీలుంది. మాకు దగ్గరదగ్గరగా 100 టి.ఎం.సి నీరు రావలసివుంది. దీన్నియివ్వడానికి జాప్యము చేయకుండా త్వరలో వచ్చేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. మా ప్రాంతాన్ని ఎంత నిర్లక్ష్య వైఖరితో ఈ ప్రభుత్వము చూస్తున్నదో ఒక ఉదాహరణ చెబుతాను. 1984 అభినపక్ష పార్టీ సమావేశంలో మూడు ఇన్వెస్టిగేషన్ డివిజన్స్ ఓపెన్ చేయడానికి అంగీకరించారు. ఒకటి రాయల సీమలో, రెండవది జూరాల ప్రాజెక్టు, మరొకటి పులిచింతల ప్రాజెక్టుకు నిర్ణయించారు. జూరాల ప్రాజెక్టు రిపోర్టు తయారైంది, పులిచింతల రిపోర్టు తయారైంది. కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టుకూడా పంపిరు. కొంత ఖర్చు కూడా చేశారు. మేము చేసుకొన్న ఖర్చు ఏమోగాని, మా రిపోర్టు కేంద్రానికి పోలేదు. ఇప్పటికే రెండుపూటలు తింటున్న మా సోదరుడు వారికే మూడవ పూట కూడా పెట్టబోతున్నారు. ఒక పూటకే నోచుకోలేని మా సంగతి చూడడం లేదు. పులిచింతలకోసం ఎందుకు ఇంత ఆతురత. ఇటువంటి పరిస్థితులు కొనసాగినట్లయితే రాష్ట్రము చీలిపోవలసిన దుస్థితి వస్తుందేమోననే భయం మా పార్టీకి వుంది. మేము వేర్పాటు వాదులము కాము. కమక ఈపరిణామాలు రాకుండా నివారించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వము మీదుంది. హైలెవెల్ పాలెల్ కాలువను తీసుకొని వచ్చి మా దుర్భిక్ష ప్రాంతాన్ని కాపాడినప్పుడే రాష్ట్రాము సమగ్రంగా

వుంటుంది. సోచ్.ఎల్.సి. నుండి మాకు 32.5 టి.ఎం.సి. నీరు రావలసి వుంది. మా దురదృష్టమేమో గాని 1982-83లో 24 టి.ఎం సి. లు, 1983-84 లో 27 టి.ఎం.సి నీరు, 1984-85లో 27 టి.ఎం.సి నీరు రాచ్చింది. దీనిలోపం ఎక్కడుంది? ఒక్క తుంగభద్ర బోర్డులోనే వుంది. అక్కడున్న సి.ఇ. తన ప్రాంతానికి, కర్నాటకకు కావలసిన నీరు వదులుకొంటున్నాడు. మనకు కావలసిన నీరు వదలటం లేదు. మన బార్డరు దగ్గర 3200 క్యూసెక్కుల నీరు యివ్వవలసి వుండగా 2,200 క్యూసెక్కుల నీరు ఇస్తున్నారు. ఇదేమిటంటే కెనాల్ గట్లు భద్రంగా లేవని, అందువల్ల నీరు యివ్వ లేకపోతున్నామని చెబుతున్నారు. ఈ విధంగా కుంటిసాకులు చెబుతున్నప్పుడు ప్రభుత్వము ఏమి చేస్తున్నది?

3-00 P. M.

కె. సి. కెనాల్ క్రింద రెండవ పంటకు నీరు యివ్వలేక పోతున్నా ఎగరిది తప్ప. మాకు తెలిసినంతవరకు అలగనూరు ఖ్యాలెన్సింగ్ రిజర్వాయరునిర్మించి 10 టి.ఎం.సి నీరు వదిలి పుంచి ఈ దురవస్థ పట్టివుండేది కాదు.

దీనిని ఇప్పుడైనా 10 టి. ఎం. సి. కెపాసిటీతో అలమనూరుదగ్గర రిజర్వాయరు నిర్మించే ప్రతిపాదన ఉందా? ఎప్పుడు చేస్తారు? అంతేకాదు గత కాంగ్రెస్ ప్రభుత్వం కాన్‌క్షన్ చేసినటువంటి యీడికి కెనాల్, చాగల్లు రిజర్వాయరు ఈవాటికి కూడా మొదలు పెట్టలేదు. మొన్న మంత్రిగారు ఐయట మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎంతో కొంత డబ్బు ఇస్తాముగాని ఇన్‌వెస్టిగేషనుకి డబ్బు ఇవ్వలేము ఏమో అన్నారు. అది నాకు అర్థము కావడంలేదు. మీరు స్టాఫ్ ఇవ్వకుండా డబ్బు ఇచ్చినంత మాత్రాన ఏమి జరుగుతుంది? అధ్యక్షా, మా మీద ఎంత చిన్న చూపు ఉన్నదంటే ఒక ప్రశ్నకి వారుజవాబుఇస్తూ దగ్గరదగ్గర వందసూపర్‌వై జరు పోస్టులుఆంధ్రప్రదేశ్‌లోఖాళీ ఉన్నాయని చెప్పారు. వాటిలో 75 పోస్టులు కేవలం అనంతపూరు డివిజనులోనే ఖాళీ ఉన్నాయి. అంటే ఎంత చిన్న చూపు చూస్తున్నారో అర్థం అవుతుంది. ఈక నీళ్ళు మాకు ఇస్తారో పోతారో మేముగాని మా పిల్లలు గాని అనుభవించడానికి ఈప్రభుత్వం కలగజేస్తుందా? లేదా అనేది సంశయముగానే ఉంది. గత సంవత్సరం ముఖ్య మంత్రి గారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు. అనంతపూరు జిల్లాలో 25 వేల బావులు త్రవ్వుతామని అన్నారు. ఆ బావులు త్రవ్వారా? ఎక్కడ త్రవ్వారు? ఎప్పుడు త్రవ్వారు? పెద్ద ప్రోజెక్టు కట్టాలి అంటే ఈనాడు ఒక ఎకరాకి 20 వేల రూపాయలు రమారమి ఖర్చు అయ్యే పరిస్థితి ఉంది. మాకు నీళ్ళు రావాలి అంటే మీరు ఎన్ని చెప్పినా మేము ఎన్ని చెప్పినా ఇంతా 15, 20 ఏళ్ళు పడుతుంది. ఆ పరిస్థితులలో

ఇప్పుడు ఉన్న ఎ. పి. ఐ. డి. సి. కొంత బాగానే పనిచేస్తున్నది ఆడిషొర్టుమెంటుకి కావలసిన నిధులు ఇచ్చి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి మిగతా వాటిలో రంపేరు చేయకుండా రాయలసీమలో కరువు ప్రాంతాలలో ఎ. పి. ఐ. డి. సి. వారు ఒక ప్రత్యేక మైన కార్యక్రమంతో అక్కడ శ్రామాన్ని నివారించేటట్లు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అనంతపూరు జిల్లాకి ఒక తుంగభద్ర తప్ప వేరే మార్గం కనబడడం లేదు, అది ఏదో ఆ బద్ధిలేరు రివరు ఒకటి చిన్నది కదిరి తాలూకాలో ఉంటే మరి మంత్రిగారు వారి అధికారాన్ని ఉపయోగించి దీనిని కూడా తీసుకుని ఏదో కడప జిల్లాకి పోవాలి అనే ప్రయత్నం ఒకటి జరుగుతూ ఉన్నట్లు మాకు తెలుస్తున్నది. దానిపల్లనే ఇన్వెస్టిగేషను ఆగిపోయింది అని కూడా తెలుస్తున్నది. మంత్రి గారు దీనిని గురించి క్లియర్‌గా చెప్పి మాకు ఉన్న సంశయాన్ని క్లియర్ చేయవలసిన బాధ్యత వారిపైన ఉన్నది కాబట్టి అది అనంతపూరు జిల్లాలోనే కడతారు అని చెప్పాలి. ఇక కరెంటు విషయానికి వస్తేమాకు ఒకే ఒక లైను ఉంది. ఏ పరిస్థితులలోనో మాకు కరెంటు కట్ అయితే మేము చీకటిలో ఉండవలసిందే తప్ప మాకు వెలుగు వచ్చే అవకాశం లేదు. అది వారము పట్టవచ్చు. నెలలు పట్టవచ్చు. ప్రతి మార్గానికి సెకండు లైను తీసుకుంటూ ఇక్కడ మాత్రం ఎందుకు తీసుకోలేదు ? శ్రీశైలము నుంచి ఒక సెకండు లైను ఇవ్వవలసిన ఆవశ్యకత ఉందిని మనవి చేస్తున్నాను. తదుపరి ధర్మవరంలో 220 కె. వి. స్టేషను ఒకటి పూర్తి చేయాలని కోరుతున్నాను. ధర్మవర్ పవర్ విషయానికి వచ్చేటప్పటికి పొంతనూరులో 440 కె. వి. కెపాసిటీ ధర్మల్ స్టేషన్ స్థాపించవలసిన అవసరముంది కాని మీరు విజయవాడతో ఉన్న ధర్మల్ స్టేషనుకి 1000 కిలో వాట్ల కెపాసిటీకి పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని ఇక్కడ మాత్రం ఈ చిన్న కెపాసిటీ ఇవ్వడానికి ఎందుకు ప్రభుత్వం వెనుకంజ వేస్తూ ఉంది ? అది ఏమిటని నిర్మించరు ? మంత్రి గారు చేస్తామని అని చెప్పవచ్చు. ఎప్పుడు స్టార్టు చేస్తారు ? స్పెసిఫిక్‌గా చెప్పాలి అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఏదిఏమైనా కేంద్ర ప్రభుత్వంతో ఈ ప్రభుత్వం కాన్ఫ్లిక్టు పెట్టుకోకుండా ఉండాలి.

శ్రీ పి. మహేంద్రనాథ్ : ప్లానింగు కమీషన్ నుంచి క్లియరెన్సు ఎప్పుడు వస్తే అప్పుడు చేపడతాము.

శ్రీ కె. సి. శివారెడ్డి : మీరు ఎప్పుడు, ఏమి పంపాలో మాకు తెలియ జేయండి. అక్కడ నుంచి వారు ఏమి అడిగారు అది కూడా ఇవ్వండి. అవసరమైతే మేము మీతో ఢిల్లికి రావడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. అనవసరంగా ఇతర

రాష్ట్రాలలో కాన్ఫ్లిక్ట్ పెట్టుకోకుండి మీకు మా మీద ఏమైనా కోపం ఉంటే మాపైన చూపించండి గాని ఇంటర్ స్టేట్ మాకు సిస్టర్ రాష్ట్రాలతో మీరు ఇలా ప్రవర్తించడం మీకు తగదని నా అభిప్రాయం మీలో లేకుండా ఇతర రాష్ట్రాలతోగాని కేంద్రంతోగాని సామరస్యంగా మాట్లాడి ఈ కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేసే దానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటర్వప్షన్స్)

పెద్ద తలహా, మధ్యతరహా నీటిపారుదలశాఖ మంత్రి (శ్రీ కె ఇ. కృష్ణమూర్తి): ఆధ్యక్షా, సేద్యపు నీరు దాని ప్రాధాన్యతను గురించి చెప్పకుండానే నేరుగా నేను సబ్జెక్టు లోనికి వెళతాను. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజాకార్యక్రమంలో నీటిపారుదల రంగానికి ఇచ్చిన ప్రాధాన్యతను గురించి మొదట చెప్పాల్సి ఉంటుంది. ఫస్టు ప్లాన్ ఇయర్ ప్లాను నుండి దాదాపు 6వ ప్లాను వరకు 1200 కోట్లు మాత్రమే మనం ఈ రంగానికి ఖర్చు పెట్టుకున్నాము. 6వ ప్లానులో 800 కోట్లు ఖర్చు పెట్టుకున్నాము. 7వ ప్లానులో దాదాపు ఈ ప్రభుత్వం 1400 కోట్లు ఇర్రిగేషన్ రంగానికి ప్రపోజల్ పెట్టడం జరిగింది. అయితే సెంట్రల్ గవర్నమెంటువారు రు. 1182 కోట్లు మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఆటు తరువాత, మళ్ళీ మేము ఒత్తిడి తీసుకు వచ్చిన తరువాత దాదాపు రు. 1280 కోట్లకు పరిమితం గమిటీ రికమెండేషన్ చేయడం కూడా జరిగింది మాకు అశ ఉంది దీనిని గవర్నమెంటువారు కూడా అంగీకరిస్తారని. ఈ రోజు రాష్ట్రంలో కృష్ణా గోదావరి బేసిన్‌లలో నది జలాలను ఉపయోగించుకుంటూ దాదాపు 15 మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు 45 మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఈ రోజు చేపట్టినామని మీరందరికి తెలుసు.

ఈ ప్రాజెక్టులను పూర్తిచేసుకోవడానికి మరకు గోదావరి నుంచి నీరు ఎలాకేటన్ చేసినది 1495 టి. ఏం. సి. కృష్ణా నది నుంచి 800 టి. ఎం. సి. కాక బ్రాలన్స్ నీరును మిగతా ట్రిబ్యూటరీస్ నుంచి ఉపయోగించుకోవడానికి వీలు ఉంది. ఈ విధంగా యీ రెండు నదులనుంచి 2, 750 టి. ఎం. సి. నీటిని మనం ఉపయోగించుకోవచ్చని ఆంచనా వేయడంజరిగింది. అయితేమొత్తం నీటిలో 1/3వ వంతు భాగమాత్రమే యివ్వటకు మనంఒప్పుకుంటున్నాము. మిగతా నీటిని యీ రోజువరకూ మనకుఉన్న ఆర్థిక సాంకేతిక పరమైన యిబ్బందులవల్ల వాడుకోలేక పోతున్నాము. అయితే అనావృష్టి ప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాల్లోని వారికి యీ మిగులు నీటిని అందించాలనేది యీ ప్రభుత్వ

లక్ష్యం. దానికి అణుగుణంగానే తెలుగుగంగ, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కాలువ, రైట్ బ్యాంకు కాలువలు, నిజామ్ సాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువల విస్తీర్ణ చేపట్టడం జరిగింది. అంతేకాకుండా యిపన్నీ కూడా లోగడ ప్రారంభించినవే అయినా తెలంగాణా వెనుకబడిన ప్రాంత అభివృద్ధికి గాను జూరాలా, ఏలేరు, సింగూరు, సోమశిల యీ ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించడానికి గాను 7వ పంచవర్ష ప్రణాళికలో ఆ ప్రాజెక్టులను చేర్చడం జరిగింది. ఆయితే యీ విషయంలో మన యిబ్బందులు ఏమిటో గౌరవ సభ్యులందరికీ తెలుసు ఈరోజు యీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు మిగతా వాటికి కేటాయింపులు జరిగిన తరువాత యీ ప్రాజెక్టులు నిర్వహణకు, కొత్తగా కట్టడానికి గాను 380 కోట్ల రూపాయలు మించి యీ సేద్యపు నీటి పద్దు క్రింద ఎలాటుమెంటు చేయలేకపోతున్నాము. ఈ సందర్భంలో గౌరవ సభ్యులు మాట్లాడుతూ ప్రతిసారి మాట్లాడుతున్నపుడు కేంద్ర ప్రభుత్వమును మాత్రమే యీ ప్రాజెక్టులకు డబ్బు, పర్మిషన్ యివ్వడంలేదని విమర్శించడం జరుగుతోందని అంటున్నారు.

1980-1981 లో కూడా అపుడు కాంగ్రెసు పరిపాలనలో ఉన్నపుడు అన్ని ప్రాజెక్టులు చేపట్టి వారు క్లియరెన్సు కోసము అపుడే పంపించడం జరిగింది. ఉదాహరణకు జూరాల, ప్రాజెక్టు తీసుకుంటే 1985 సంవత్సరంలోనే దీనికి ఎలాకేషన్ కూడా జరిగింది. 17.84 టి. ఎం. సి. వాటర్‌ను వాడుకోడానికి వీలుగా నీటిని కేటాయించారు ఆ ప్రాజెక్టు ఎస్టిమేటు కాస్ట్ వేయడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంటుకు దానిని పంపించడం జరిగింది. ఇంతవరకూ ఆ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వంనుంచి క్లియరెన్సు రాలేదు. ఆ క్లియరెన్సు రాకపోవడంవల్ల లోపం ఏమి జరిగింది అంటే ఎపుడు అయితే మేము నిధులకోసం ప్లానింగు కమిషనువారికి అడుగామో అపుడు యీ ప్రాజెక్టులు ఆప్రూవ్ అయి క్లియరెన్సు రాలేదు కదా అందుచ్చల్ల ఏదో 8, 4 కోట్లు మాత్రమే బడ్జటులో కేటాయింపులు చేసుకోండి అంతకంటే ఎక్కువ డబ్బు కేటాయింపు చేయడం అనవసరం అంటున్నారు. ఇపుడు ప్రాజెక్టులకు 4 అంశాలమీద సెంట్రల్ వాటర్ కమిషన్ వారి పర్మిషన్ కావలసి ఉంటుంది. ఒకటి, హైడ్రాలాజికల్ అంటే వాటర్ లభ్యంఎంత, రెండు, ఫారెస్టులాండు ఉంటేదానిక్లియరెన్సు, మూడుటెక్నికల్ క్లియరెన్సు నాలుగు ఇంటర్‌స్టేట్‌క్లియరెన్సు యివన్నీ కావాలి. ఈజూరాల ప్రాజెక్టుకు సెంట్రల్ వాటర్ అండ్ పవర్‌కమిషన్ క్లియరెన్సు రాలేదు. టెక్నికల్ క్లియరెన్సు యిచ్చారు. డబ్బుఏలాటు మెంటు చేశాము. కాని యింతవరకూ సెంట్రల్ వాటర్ మరియు పవర్ కమిషన్

క్లియరెన్సు రాలేదు. అందువల్ల వీటికి ఎప్పుడు నిధులు కేటాయించలేక పోతున్నాము తరువాత పుల్ల సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ 17.84 టి. ఎం. సి. జూరాల ప్రాజెక్టు వద్ద నీరు ఎలాగ ఉంటుంది అయిపోయినికి కేవలం 11 టి ఎం. సి. కెపాసిటీ రిజర్వాయరు మాత్రమే నిర్మిస్తున్నారని అన్నారు. దానికి కారణం ఏమిటని సుబ్బారెడ్డిగారు అడిగారు. ఇది మరం కెపాసిటీని పెంచితే కర్నాటక ప్రాంతంలో భూములు సబ్‌మెర్జి అవుతాయని అందుకు కర్నాటక వారితో తగాదాలు వచ్చి యీ ప్రాజెక్టు నిలిచిపోవచ్చని కాబట్టి యీ రిజర్వాయరు కెపాసిటిని 11 టి ఎం. సి. పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. తరువాత 12 మంది సభ్యులు యీ ఇరిగేషన్ డిమాండు మీద మాట్లాడారు. వారు కొన్ని సందేహాలు వెలిబుచ్చడం జరిగింది కొందరు సభ్యులు కొన్ని మంచి సలహాలు కూడా యిచ్చారు. గౌరవ సభ్యులు సుధాకరరావుగారు మాట్లాడుతూ ఎస్కూర్డ్ వాటర్ 10 టి ఎం. సి. కూడా నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం, వెనుకబడిన ప్రాంతాలకు డైవర్ట్ చేయటానికి ఏమి అభ్యంతరమని అడిగారు. మనకు యీ రోజు 281 టి. ఎం. సి. నాగార్జునసాగర్ వాటర్‌ను ఏ విధంగా అయినా వాడుకోవచ్చును కాబట్టి నాగార్జునసాగర్ కుడికాల్వ, ఎడమ కాల్వ పనులు జరుగుతున్నాయి. రాజశేఖరరెడ్డిగారు, సురేంద్రరెడ్డి గారు, మైసూరారెడ్డిగారుకూడా యీప్రాజెక్టులనీరు ఎలాటుమెంటు విషయంలో మాట్లాడారు మైసూరారెడ్డిగారుమాట్లాడుతూ యుటిలైజేషన్‌ఆఫ్ వాటర్ క్రాప్‌పేటరన్ వీవిధంగాఉన్నదీ చూసుకొని నాగార్జునసాగర్ నీటిని డైవర్టు చేయవలసిందిగా, పెన్నానదినీటినిడైవర్ట్‌చేయ వలసిందిగాఅడిగారు. ఎలాటుచేసినవాటర్‌ను కట్‌చేసివేరొక ప్రాజెక్టుకు తరలిస్తే రైతులకు తరువాత సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది. అదే విధంగా సర్‌ప్లస్ వాటర్ గురించి వారు డౌట్ వెలిబుచ్చారు. ఆ విషయంలో వర్కింగు టేబుల్‌ను సెంట్రల్ గవర్న మెంటు వారికి పంపడం జరిగింది. దానికి వారు కాదని గాని అవునని గాని చెప్పడం జరగలేదు. కడపలోరు రిజర్వాయరు 75 టి. ఎం. సి. పెట్టారు. అంత కెపాసిటీ రిజర్వాయరు అక్కడ కట్టడం అనవసరమన్నారు. 20 సంవత్సరాల కాలంలో 8 సం వత్సరాల కొకసారి యీ పెన్నానదికి వరదలు వచ్చి పొలాలు మునిగిపోతాయి. అందు కోసమే యీ ప్లడ్ వాటర్‌ను డైవర్ట చేయడం కోసమే యీ రిజర్వాయరును ఎక్కువ కెపాసిటీతో కట్టడానికి ప్లాను చేయడం జరిగింది.

గౌరవనీయులైన సభ్యులు మరికొందరు యీ కాలవల లోని నీరు స్వీపేజ్ విషయంలో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న కాలవలను పటిష్టం చేసుకుంటే అందులో

ఇంకిపోతున్న, వృధా అవుతున్న నీటిని సేవ్ చేసుకోవచ్చని అన్నారు రెగ్యులేషన్ ఆఫ్ వాటర్‌కు యీ బడ్జటులో ఎక్కువ నిధులు కేటాయించలేదని అన్నారు. కాలాల మరమత్తుకు యితర పనులకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఒక డిపార్టుమెంటును ఏర్పాటు, చేయవలసిందిగా సూచించారు. ఇపుడు శ్రీ రాజారావు గారు స్పెషల్ సెక్రటరీ ఇరిగేషన్‌కు నియమింపబడినారు. తరువాత కొంతమంది సభ్యులు మాట్లాడుతూ చెండర్లు పిలిచిన తరువాత అంచనాలు పనుకు సరించడం జరుగుతోందని అన్నారు. అటు వంటిది ఏమీ జరగతంలేదు. ఒకవేళ అటు ఎడి కనుక జరిగితే అది చాలా పెద్ద విషయం. తప్పనిసరిగా వాటి విషయంలో చర్యలు తీసుపుంటాము. తరువాత యీ ప్రాజెక్టుల యొక్క పని విషయంలో పీరియాడికల్ ప్రోగ్రెసు చేసుకుంటూ రెవ్యూచేస్తూ ఉండవలసిందిగా కొంతమంది గౌరవసభ్యులు సలహా యిచ్చారు. వారు సూచించిన విధంగా యిదివరకే యిటువంటి రెవ్యూలు చేయడం జరుగుతోందని వారికి మనవిచేస్తున్నాను. తరువాత గౌరవసభ్యులు నర్సిరెడ్డిగారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌ను డెవలప్‌చేసారు కాని రైట్ కెనాల్‌ను నెగ్లక్ట్ చేస్తున్నారని అన్నారు. అటు వంటిది ఏమీలేదు. లెఫ్ట్ కెనాల్ క్రింద దాదాపు 1, 20, 000 ఎకరాలు సాగుకారకు నీరు అందివ్వాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పక్షపాతములేకుండా వీలైనంత తబ్బు కేటాయిస్తూ వీలైనంత భూమికి నీటిని అందివ్వడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. తరువాత 10 లక్షల ఎకరాలు దాటితే అదనంగా నీరు సప్లయిచేయడానికి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. తరువాత ఆర్. ఎస్. కెనాల్ విషయం గురించి గౌరవసభ్యులు కొన్ని సూచనలు చేసారు. ఆ కెనాల్ క్రింద దాదాపు 80 లక్షల ఎకరాలకు నీరు అందివ్వవలసి ఉండగా 50, 000 ఎకరాలకు నీరు లభ్యంఅవుతోంది. 80, 000 ఎకరాలకు నీరు అందడంలేదు. శ్రీశైలం లెఫ్ట్ బేంక్ కెనాల్ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని అన్నారు. 1985 లో కాందు సర్కిల్స్ ఏర్పాటుచేశాం. ఇనిషియల్ స్టేజిలో నీటిపంది చేరడం, కొండర్స్‌పిలవడం మొదలైన పనులే ఎక్కువగా వుంటాయి కాబట్టి వచ్చే సంవత్సరంలో ప్రోగ్రెస్ బాగా వుంటుంది, దీనికి 15 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని మనవిచేస్తున్నాను హెచ్. ఎల్. సి. స్టేజ్-II గురించి దివాకరరెడ్డి, రామచంద్రెడ్డి గార్లు మాట్లాడారు. ఇది దురదృష్టకరమైన విషయం. ఇంతకు ముందు వున్న ప్రభుత్వాలను నేను నిందించడం లేదు కాని వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో వున్న ఈ ప్రాజెక్టుపట్ల సరైన కాన్‌సెంట్రేషన్ లేకపోవడంవల్ల ఈ అవస్థ ఏర్పడిందని అనుకొంటున్నాను. ఈ ప్రభుత్వం వచ్చాక ధర్మవరంలో ఒక డివిజన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కెనాల్‌పు రెండు కోట్లు రూపాయలు కేటాయించడం జరిగింది. అదే విధంగా యూడి, చాగల్లు చెరువ్‌లకు రిపేర్‌లకు రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరుగుతుంది. దానికి కూడా ప్రత్యేకంగా ఒక డివిజన్‌ను ఏర్పాటుచేసి కార్యక్రమం మొదలుపెట్టేందుకు ప్రయత్నం చేస్తాం. సెకండ్ స్టేజ్‌లో ఈపనులన్నీ పూర్తి కావాలంటే దాదాపు 67 కోట్ల రూపాయలు కావలసివుంటుంది. దీనికి సెక్టార్ వైజ్ ఎలొకేషన్ చేయడం జరుగుతుంది. వీటైనంత వరకు ప్రతి సంవత్సరం 6 కోట్ల రూపాయలు కేటాయిస్తాం. అనంతపురం, కడప మొదలైన వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని హెచ్.ఎల్. సి. కి వారు ఎంత ఖర్చు పెడితే అంత, ఎంత అడిగితే అంత ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందని నేను చాలాసార్లు ప్రకటించాను. ఇక విద్యాసాగరరావు గారు మాట్లాడుతూ మేజర్ ప్రాజెక్టులపై దృష్టి కేంద్రీకరించే బదులు మైనర్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇస్తే బాగుండేదని చెప్పారు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆవశ్యకత రోజురోజుకూ పెరుగుతున్నది. మేము ఎక్కడకు వెళ్ళినా కూడా అక్కడి ప్రజలు తమకు ఒక చెక్‌డామ్ కావాలనో, లేదా పర్కులేషన్ ట్యాంక్ కావాలనో మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ కావాలనో రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరుగుతోంది. మెట్ట పొలాలు పుష్కలంగా, వాగులు, వంకలపైన ఈ కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అందువల్లే ఐ. డి. సి. ని కలుపుకొనిగా ఈ సంవత్సరం 88 కోట్ల 85 లక్షల రూపాయలు మైనర్ ఇరిగేషన్ కోసం కేటాయించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇప్పటివరకు 164 మైనర్ ఇరిగేషన్ టాంక్స్ 80 సర్కులేషన్ టాంక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. గత సంవత్సరం చేపట్టిన 94 స్కీమ్స్ ఈ సంవత్సరంలో పూర్తిచేసి దానికింద దాదాపు 60 వేల ఎకరాలకుపైగా అందజేస్తాము. ఈ రకంగా మైనర్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. 6 డివిజన్స్‌ను ఏర్పాటుచేసాం. తిరుపతి, బనగానపల్లి, నెల్లూరు జిల్లాలోని అత్మకూరు, విశాఖపట్టణం, కరీంనగర్, మహబూబ్‌నగర్‌లలో ఒక డివిజన్ చొప్పున ఏర్పాటుచేశాం. ఇన్వెస్టిగేషన్, చేయడమే కాకుండా

execution of spring flows, creating new springs, etc.

ఈ విధంగా ప్రభుత్వం మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన కార్యక్రమాలను చేపట్టిందని మనవి చేస్తున్నాను. ఇక విద్యాసాగరరావుగారు ఇది ఫీల్డ్ వెల్ స్కీమా లేక ఫెయిల్డ్ వెల్ స్కీమా అని అడిగారు. ఇది ఫెయిల్డ్ వెల్ స్కీము. పంచాయతీ రాజ్ క్రింద ప్రవేశపెట్టారు. దీనికి 2 కోట్లరూపాయలు కేటాయించడం జరిగింది.

హరిజనులు, గిరిజనులు భావులు త్రవ్వుకొంటే ఒక వేళ బావి ఫెయిల్ అయితే 10 వేల రూపాయలకు మించకుండా వారికి డబ్బు వాసస్ చేయడం జరుగుతుంది. దేశంలో ఈ స్కీము ఎక్కడా లేదు. కొత్తగా మన రాష్ట్రంలో ఈ స్కీము ప్రవేశ పెట్టబడిందని మనవిచేస్తున్నాను. ఇక దివాకర్ రెడ్డిగారు పులిచింతల ప్రాజెక్టుగురించి మాట్లాడారు. అన్నం పెట్టిన వారికే మూడుసార్లు అన్నం పెడుతున్నారు. ఇప్పటికే రెండు క్రాప్స్ వేసుకొంటున్నవారికి మూడవ క్రాప్ వేసుకోవడానికి కూడా అవకాశం కల్పిస్తున్నామని వారు అన్నారు. పులిచింతల ప్రాజెక్టు కట్టుకోవడం మాకు కూడా మంచిదే అని రాయలసీమ వాసిగా నేను అనుకొంటున్నాను. ఎందుకంటే శ్రీశైలం కృష్ణా డెల్టాకు నాగార్జునసాగర్‌నుంచి అప్పుడప్పుడు నీటిని ఇస్తున్నాము. పులిచింతల రిజర్వాయరును కట్టుకొంటే అది ఒక టర్మినల్‌గా ఉండి కృష్ణా డెల్టాకు సప్లిమెంట్‌గా పనిచేస్తుంది. కాబట్టి నాగార్జునసాగర్‌నుంచి కృష్ణా డెల్టాకువచ్చే నీటిని రాయలసీమకు మళ్ళించుకోవచ్చునని ఆలోచన ప్రభుత్వానికి ఉంది. దీనిలో చెడు ఉద్దేశం ఏమీలేదని మనవిచేస్తున్నాను ఇక గోవిందనాయక్ గారు చెప్పిన రిబ్బాయరు రిపేర్స్ గురించి వెంటనే పరిశీలించాము. ఆ కార్యక్రమాన్ని చేపడతామని మనవిచేస్తున్నాను. ఇక కడెం ప్రాజెక్టు క్రింద అనాథరైజ్డ్ ఇరిగేషన్ జరుగుతున్న ప్రాంతాలను లోకలైజ్ చేయాలన్నారు. ఆ విషయం కూడా పరిశీలిస్తాము. ఆదిలాబాదు జిల్లాలో పట్టివాగు, సాత్నాల, పెద్దవాగు మొదలైన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటికి త్వరలోనే సరైన నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను. ఇరబోతే మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు దాదాపు 45 ఉన్నాయని ఇంతకు ముందే మనవిచేశాను. అందులో 9 ప్రాజెక్టులకోసం వెదర్‌లాండ్ ఆసిస్టెన్స్ కావాలని అడగడం జరిగింది. దాదాపు 70 కోట్ల రూపాయలమేరకు ఆసిస్టెన్స్ రావచ్చునని అనుకొంటున్నాము. ఇక మైనర్ ఇరిగేషన్ గురించి అమెరికన్ ఆసిస్టెన్స్ అడిగాం, అదికూడా అడ్వాన్స్ స్టేజ్‌లో వుందని మనవిచేస్తున్నాను. ఎప్పుడైనా ఈ ఆసిస్టెన్స్ రావచ్చునని అనుకొంటున్నాము. ఇక ఐ. డి. సి. ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దాదాపు 72 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తిచేయడం జరిగింది. ఇంతేకాకుండా ఐ. డి. సి. గొట్టపుబావుల కార్యక్రమాన్ని చేయడం జరుగుతోంది. ఇరిగేషన్ విషయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రయారిటీ ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తూ గౌరవ సభ్యులు కట్‌మోషన్స్‌ను ఉపసంహరించుకొని మేము ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను ఐలపరచాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేందర్‌నాథ్ : అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చాక విద్యుత్‌రంగంలో

ఆఖరుంత ప్రగతి చరగలిదర్నట్టు కొందరు గౌరవసభ్యులు తమ ప్రసంగాలలో చెప్పారు. అంకెల్లో ఆ వివరాలను నేను చెప్పదలచుకొన్నాను. మన ఇన్‌స్టాల్డ్ కెపాసిటి 1983లో 2, 606 మెగావాట్లు వుంటే 1986 మార్చి 1 తేదీనాటికి 3, 256 మెగావాట్లకు పెరిగి ది, అంటే 650 మెగావాట్లు ఈ మధ్యకాలంలో పెరిగింది. ఇక ఎనర్జీ మిక్సు లీసుకొంటే 1983లో 10, 246 మెగాయూనిట్లుగా వున్నటువంటిది 1986 సంవత్సరం నాటికి 12, 500 మెగాయూనిట్లకు పెరిగింది

అంటే, మూడు సంవత్సరాల కాలంలో 2,814 మెగాయూనిట్లు పెరిగింది. అట్లాగే డిమాండ్సు మనకు 1983వ సంవత్సరంలో 1658 మె. వా. ఉంటే, అది 1986 సంవత్సరానికి 2260 మె. వా. కు పెరిగింది. అంటే 607 మె. వా. కు పెరిగింది. గ్రామాలలో ఏవైతే విద్యుద్దీకరించబడ్డాయో వాటి సంఖ్య 1983 లో 19,990 ఉండగా 1986 వరకు 23,431 గ్రామాలను విద్యుద్దీకరించడం జరిగింది. అంగా, 3,435 గ్రామాలు అదనంగా విద్యుద్దీకరించబడ్డాయి. పల్లెల్లో (హేమ్‌లెట్స్) 1983లో 8,137 విద్యుద్దీకరించబడి ఉంటే, అవి 1986 వరకు 10619 పల్లెలకు పెరిగింది. అంటే 2,492 పల్లెలు అదనంగా విద్యుద్దీకరించడం జరిగింది. హరిజన వాడలో 1983లో 19968 హరిజనవాడలు ఎలక్ట్రిఫై అయ్యాగా అవి 1986 వరకు 25,833 ఎలక్ట్రిఫై చేయడం జరిగింది. 5,870 హరిజనవాడలు అదనంగా విద్యుద్దీకరించడం జరిగింది. అలాగే, ఎగ్రికల్చరు పంపుసెట్లు 1983 లో 5,15,531 ఉంటే అవి 1986 వరకు 6,99,272 పంపుసెట్లకు పెరిగింది. అదనంగా 1,83,741 పంపు సెట్లకు ఎనర్జైజ్ చేయడం జరిగింది. నీటిపారుదల సర్వీసులు 1983 లో 66,405 ఉంటే 1986వ సంవత్సరానికి 86,284 కు పెరిగింది. అంటే, 19,879 సర్వీసులు అదనంగా ఇవ్వడం జరిగింది. అలాగే, సబ్‌స్టేషన్స్ మనకు 1983లో 405 ఉంటే, 1986లో 615 కు పెరిగింది. అంటే, 210 అదనంగా పెట్టడం జరిగింది. అలాగే పర్కొలేషన్ కనజమ్షన్ తీసుకుంటే, 1983లో 137 యూనిట్లు ఉంటే, అది 1986 కు 160 యూనిట్లకు పెరిగింది. అంటే 28 యూనిట్లు అదనంగా ఈ మూడుసంవత్సరాల కాలంలో మనకు పెరిగింది. కొంతమంది గౌరవసభ్యులు తమ ప్రసంగంలో ఎల్ట్రిసిటీ భవిష్యత్తులో కొరత ఏర్పడి. ఇబ్బందికి కారణం కావచ్చునని అనుమానాలు వెలిబుచ్చారు. అటువంటి అనుమానాలకు అస్కారం లేదు. ఏడవ పంచవర్ష ప్రణాళికాంతానికి 1990 సంవత్సరం వరకు 4,208 మెగావాట్లు అన్‌గోయింగ్ ప్రాజెక్టుద్వారా మనకు లభించడానికి వీలుంటుంది. 680 మె. వా. సెంట్రల్ ప్రాజెక్టు నుంచి మనకు లభించే షేర్

3-30 P. M.

ఉందో అది కాకుండా 4,208 మె. వా. ఉంది. అందుకల్లి ఆస్పటికరపు మరడిమాండు 8,598 మె. వా. ఉంటుందని అనుకుంటున్నాను. కనుక సభ్యులు ఈ ఫిగర్స్‌ను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో మనకు కొరత ఏర్పడుతుందని భయపడవలసిన అవసరం లేదు. మన థర్మల్ పవర్ స్టేషన్స్ అన్నిటిలోనూ కెపాసిటీని పూర్తిగా వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలుతీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఆ ప్రకారంగా 4,887 గ్రామాలు ఇప్పటికీ రాష్ట్రంలో విద్యుద్దీకరణ జరుగకుండా ఉన్నాయో అన్ని గ్రామాలను ఏడవ పంచవర్ష ప్రణాళికాంతానికి విద్యుద్దీకరించడం జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. తరువాత, కొంతమంది సభ్యులు ఇటీవల ఎలక్ట్రిసిటికి సంబంధించి సభలో చర్చకు వచ్చినపుడు, తరువాత దీనికి సంబంధించిన డిమాండుపై జరిగిన చర్చలో గ్రామోదయ కార్యక్రమాలను చేపట్టే నిరుద్యోగ యువకులకు లైను సర్వీసు చార్జెస్ తొలగించాలని కోరడం జరిగింది. దానిని గురించి ఇటీవల ఇండస్ట్రీస్ డిమాండుపై ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్తూ ప్రకటించిన మేరకు ఇప్పుడు గ్రామోదయ పథకాన్ని అనుసరించి నిరుద్యోగులైన యువలు చేపట్టే పరిశ్రమలకు లైను సర్వీసు చార్జెస్ నుంచి మినహాయించడానికి రాష్ట్రప్రభుత్వంనిర్ణయం తీసుకున్నది. అంతేకాకుండా, ట్రైనీ ఇండస్ట్రీస్ కూడా మినహాయించాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా, జాతీయ ప్రాముఖ్యంగల కార్యక్రమాలకు, ప్రధానంగా హరిజన, గిరిజనుల అభివృద్ధికొరకు ఉద్దేశించిన కమ్యూనిటీ ఇరిగేషన్‌వెల్స్‌కు ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషకు వారు వేస్తున్నటువంటి పంపుసెట్స్‌కు, గ్రామీణ మంచినీటి సరఫరాకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలనికూడ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో మొత్తం దేశంలో కంటే అతి తక్కువ ధరకు మనం ఈనాడు వ్యవసాయ రంగంలో వ్యవసాయ దారులకు విద్యుత్ సరఫరా చేస్తున్నాము. ఒక యూనిట్‌ను మనం 74 1/2 పైసలకు ఉత్పత్తి చేసి రైతుకు అందించేవరకు ఇంత ఖర్చు అవుతుంది. ఈ ఖర్చుతో మనం ఈనాడు యూనిట్‌కు వసూలు చేస్తున్నది 7 పైసలు మాత్రమే. ఈ రకంగా గత సంవత్సరంలో ఎలక్ట్రిసిటికి రు. 155 కోట్ల 9 లక్షలు నష్టం, ఈ సంవత్సరం 168 కోట్ల 75 లక్షల రూపాయల వరకూ నష్టం వాటిల్లుతున్నది. అంటే, ఇంత నష్టం వచ్చి నప్పటికీ రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ రంగానికి సదుపాయాలు సమకూర్చాలని, సమకూర్చడం న్యాయమని భావించినందున దీన్ని కొనసాగించడం జరుగుచుంది. అధ్యక్షా ఇక్కడ ఒక విషయం తమరి దృష్టికి తేదలచాను. రైతులు ఈనాడు మొత్తం దేశానికి ఆహారాన్ని సృష్టించి ఆన్నదాత పేరుతున్నారు. వారికి సదుపాయాలు. సహకారాన్ని

అన్ని రంగాలలో రావాలని చర్చలో పాల్గొన్న గౌరవసభ్యులు అంతా తమఅభిప్రాయాలు వ్యక్తంచేశారు. వాటితో రాష్ట్రప్రభుత్వం పూర్తిగాఏకీభవిస్తున్నది. ఈనాడు ఆనేకప్రణాళికా కార్యక్రమాలను ఆసరాగించి ఎరువులను, విత్తనాలకు, ఏ రూపంలో ఆయితే కేంద్ర ప్రభుత్వం వారు సబ్సిడీ అందజేస్తున్నారో అలాగే రైతాంగానికి, వ్యవసాయదారులకు కనీస న్యాయం కలిగించాలని అనుకున్నట్లయితే ఏది ఆయితే సమకూరుస్తున్నామో అది కేంద్రప్రభుత్వం ధరించినప్పుడే ఈనాడు వారికి ఒరవైపు గిట్టుబాటుధర లభిస్తుంది. రెండవది, మొట్టమొదటగా రైతాంగానికి పనరులు, వసతులు కేంద్రప్రభుత్వం కల్పించి, ఈమేరకు ముందుగా ఇచ్చి సబ్సిడీ రూపంలో, రైతాంగానికి ఎంట్రీసిటీ అందించడానికి తోడ్పడినట్లయితే రాష్ట్రప్రభుత్వాన్ని, రాష్ట్రప్రజలను ఆదుకున్నట్లవుతుందని నేను మనవి చేస్తున్నాను.

కనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోనేకాదు మొత్తం యావత్ భారత దేశములో ఉన్నటువంటి రైతాంగానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేసి వారు పంటలు పండించుకొనే దానికి సాయం చేయాలి. దారిద్ర్య రేఖనుంచి ఉద్ధరించాలన్న అన్ని కార్యక్రమాలతో పాటు సాధారణ రైతాంగానికి, ఈ రంగములో జీవిస్తున్నవారి జీవితాలను కూడా మెరుగు పరచడానికి ఇలాంటి బాధ్యతలు కేంద్రప్రభుత్వం స్వీకరించవలసిన ఆవసరం ఉందని, కేంద్రప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచిస్తుందని నేను మనవి చేస్తున్నాను.

ఆ తరువాత ఈ డిమాండ్‌పైన 25 కట్‌మోషన్స్ వచ్చాయి. మొదటిది మిత్రులు జక్కా వెంకయ్యగారు ఇచ్చారు. ముద్దనూరు ప్రాజక్టు విషయంలోకూడా కట్‌మోషన్‌లో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని చేస్తుతుందో లేదో ఆనేటువంటి అనుమానం కూడా వ్యక్తంచేశారు. అనుమానానికి ఎలాంటి ఆస్కారమూ లేదు. ఈ బడ్జెట్‌లో దీనికి టోకెన్‌గా రు. 54 లక్షలు ప్రాథమిక చర్యలు చేపట్టడానికి కేటాయించడం జరిగింది. ప్రాజక్టు రిపోర్టు సిద్ధమవుతోంది. అది వెంటనే కేంద్రప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుంది. వారి ఆమోదం వచ్చిన వెంటనే ఆవసరమైన నిధులు సమకూర్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇచ్చిన ఈ 25 కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకొని డిమాండ్‌ను ఆమోదించమని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఆ వివరాలు ఉన్నాయి. ఈ విషయాన్ని చదవడానికి తమరు అనుమతిస్తే చదువుతాను. రాష్ట్రవ్యాప్తముగా 220 కె వి లైన్స్

[6-33]

ఎక్కడెక్కడ పెడుతున్నామో చదువుతాను. వారు అడిగిన రెండు యూనిట్స్ అక్కడే 210 మెగావాట్స్‌ని పెడుతున్నాము. దానికి అనుమానం అక్కరలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : 1986-87వ సంవత్సరానికి రు. 200 కోట్లు ఖర్చుపెడతామని బడ్జెట్ డాక్యుమెంట్ 8, పేజీ 17లో చెప్పారు. కాని ఎలాకేషన్ చూస్తే రు. 10 కోట్లు కాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్‌లో ఉంది. రు. 170 కోట్లు ఎంట్రీసిటీ బోర్డుది అంటున్నారు. అంటే ఈ డబ్బు మీరు ఎక్కడనుంచి తెస్తారు. లేరపోతే మమ్మలను మోసపుచ్చుతున్నారా, లేకపోతే బడ్జెట్ డాక్యుమెంట్‌లో తప్పు వ్రాశారా? లేకపోతే తప్పు చెపుతున్నారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఈ వివరాలు అన్నీ గ్రాంటుకు సమర్పించ వివరణలో పొందుపరచడం జరిగింది. వివరములు కావాలంటే వారికి అందిస్తాను.

చైర్మన్ : వారు అందిస్తారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : మహేంద్రజాలం అనుకోవలసిందే.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి : ఈ హెచ్. ఎల్. సి. పేరలల్ కెనాల్‌ను చేపట్టే ఉద్దేశం ఏమైనా ప్రభుత్వానికి ఉందా? నిర్దిష్టముగా ఎంత కెపాసిటితో ఎప్పుడు దీనిని ప్రారంభిస్తారు? దీని ఇనీవెస్టిగేషన్ రిపోర్టును మూడునెల్లో తెప్పించగలరా? రెండవది ప్రాజక్టు క్లియరెన్స్ కోసం సెంటర్‌కు పంపిస్తే క్లియరెన్స్ రావడంలేదని చెపుతున్నారు. ఇంతకుముందే చెప్పాను, దీని గురించి వైట్ పేపరు పబ్లిష్ చేస్తారాఅని అడుగుతున్నాను. అదే రకంగా అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సంగతి ఏమీ చెప్పలేదు అడేమైనా ప్రారంభించే అవకాశం ఉందా? ఉంటే దానికి ఎలాట్‌మెంట్ ఏమైనా ఉందా? ఈ మద్దిలేరు రిజర్వాయర్ సంగతి చెప్పండి.

శ్రీ కె. ఇ కృష్ణమూర్తి : మనము ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వెనుకబడిన ప్రాంతాలకు చాలా అవ్‌ల్యాండ్స్‌కు నీరు ఏ విధంగాను గ్రావిటేషనల్ స్లోలో ఇవ్వలేము కాబట్టి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు ఇవ్వమని చెప్పి అనేక విజ్ఞాపన పత్రాలు శాసన సభ్యులనుంచి, రాయలసీమ ప్రజల నుంచి వస్తున్నాయి. దీని గురించి మేము పరిశీలన జరిపించాము. చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ కామపల్లి దగ్గర ఇప్పుడు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ ప్రజంట్లీ 6 టిఎంసి ఉంది. దానిని లిఫ్టుద్వారా పైకి పంపు

ఎన్. ఆర్. డి. సి. పచ్చిగుహ్పడు మైలారం కొన్ని నీళ్ళు అందిస్తామని ప్రామిస్ చేశాము. రాబట్టి ఆర్కడ సుంచి లిస్టు ద్వారా ఇవ్వమని చెప్పి మాకు విజ్ఞాపన పత్రాలు అందాయి. రసనరిగా దానిని వీలైనంత త్వరలో ఇన్‌వెస్టిగేట్ చేసి రిపోర్టు మీకు అందిస్తాము. తరువాత సెంచర్‌కి పంపించిన ప్రాజక్టుల విషయంలో క్లియరెన్స్ రాక పోవడం గురించి దివాకరరెడ్డిగారు అడిగారు. దాదాపు 9 మేజర్ ప్రాజక్టులకు, 6 మీడియం ప్రాజక్టులకు క్లియరెన్స్ పెండింగులో ఉంది. వాటిగురించి ఈ అసెంబ్లీ ముగిసేలోగానే వివరాలు అందిస్తామని మరవి చేస్తున్నాను. హెచ్.ఎల్.సి పేకలల్ హైలెవల్ కెనాల్ గురించి మా అఫీషియల్స్, కర్నాటక అఫీషియల్స్ ఇప్పటికి రెండుసార్లు చర్చించడం జరిగింది. దాని ఆటుతరువాత కొంత స్పష్టత ఏర్పడింది. వచ్చే నెల ఫస్ట్ వీక్‌లో మళ్ళీ అఫీషియల్స్‌ను ఆర్కడికి పంపించడం జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. ఆలమూరు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ కె. సి. కెనాల్‌కు క్రింద ఉంది. దాని ఇన్‌వెస్టిగేషన్ రిపోర్టు తయారవుతూ ఉంది. అది రు. 11 కోట్ల రిజర్వాయర్. నిధులసుబట్టి క్లియర్ చేయడం జరుగుతుంది.

శ్రీ బి. సి. దివాకరరెడ్డి : అధికారులతో మాట్లాడతారని అన్నారు. ఎన్ని రోజులు పడుతుంది? కర్నాటక వారు అంగీకరించారా?

శ్రీ బి. ఇ. కృష్ణమూర్తి : కర్నాటక ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఎందుకంటే ఇది జాయింట్ ప్రాజక్టుకాబట్టి మనము, వారు ఒప్పందాలుకుదుర్చుకోవాలి. రుసుర్చుకున్న తరువాత కెపాసిటీ అఫ్ రిజర్వాయర్స్ విషయం ఆలోచిస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి : నేను ఇద్దరు మంత్రులకు సంబంధించినటువంటి రెండు క్లారిఫికేషన్స్ అడుగుతాను మొదటిది మన రాష్ట్రములో వ్యవసాయ బావుల దాదాపు 12 లక్షలు ఉన్నాయి. వాటికి గాను ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఈరోజు వరకు 6 లక్షల కనక్షన్స్ ఇవ్వలేదు. మరి వీటికి ఎప్పటిలోగా ఇస్తారు? రెండవది, జూరాలప్రాజక్టుకు 17.84 టిఎంసి వాటర్ ఏలాట్ చేయడం జరిగింది. దానికి గాను 10.5 టిఎంసి కి సరిపోయే రిజర్వాయర్ మాత్రం కడుకున్నారు. ఇక భీమా ప్రాజక్టు గురించి సర్వేచేసి ఫీజిబిలిటీ రిపోర్టు గవర్నమెంటుకి పంపించారు. అది ప్రభుత్వం దగ్గర పెండింగులో ఉంది. దీనికి ఏ విధముగా క్లియరెన్స్ ఇస్తారో మాకు తెలియడం లేదు. అయినా కూడా ఒక సందర్భములో అక్కడ ఒక రిజర్వాయర్ ప్రపోజ్ చేశారు. ఒక పెద్ద నది లాంటి వాగు ప్రవహిస్తూ ఉంది. దానిపైన సంగంబండ అనే గ్రామం ఉంది.

అక్కడ ఒక రిజర్వాయర్ ప్రపోజ్ చేశారు. దానిసం ఆ రిజర్వాయర్ కట్టినా కూడా ఆ వాగుగుండా ప్రవహించే నీటిని ఆక్కడ ఆపుకొని వ్యవసాయానికి వాడుకొనే అవకాశం చాలా ఉంది. అదివీలైనా తొందరగా ప్రయత్నం చేస్తారా? ఈ విషయాలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, వారు జూరాల ప్రాజెక్టు కెపాసిటీ గురించి అడిగారు. 11.84 టి.ఎం.సి ల కెపాసిటీ వున్నా కూడా కేటాయింపు 17.84 టి.ఎం.సి. లు అలకేట్ చేసినా కూడా ఇప్పుడేమో కేటాయింపు 11 టి.ఎం.సి. ల కెపాసిటీకి మాత్రమే కథనుతున్నారు. కర్నాటక రాష్ట్రం వారి భూమి దీనిలో సబ్‌మెర్జ్ అవుతుంది కాబట్టి ఆ తగాదాలోకి పోవడం ఇష్టంలేక త్వరగా ముగించాలనే వుద్దేశ్యంతోనే మొదలు పెట్టడం జరిగింది. తరువాత భీమా ప్రాజెక్టు ప్రిలిమినరీ రిపోర్టు అంతా అయిపోయింది, ప్రభుత్వానికి రిపోర్టు యిచ్చారు. డీటైల్డ్ ఇన్వెస్టిగేషన్ జరుగుతూ వుంది. అది కూడా త్వరలో మూడు నెలలలోనే కంప్లీట్ చేస్తామని మనవిచేస్తున్నాను. ఇంక ఆరు లక్షల 40 వేల బావులకు ఇదివరకే మనం విద్యుద్దీకరించడం జరిగింది. ఇప్పుడు మిగిలిన ఈ నాలుగు లక్షల బావులకు కూడ ఏడవ ప్రణాళికాంతం వరకు విద్యుచ్ఛక్తి ఇవ్వడం జరుగుతుందని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వేణుగోపాలాచారి (నిర్మల్) :- అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కానీ, సరస్వతీ కెనాల్ కానీ మా నియోజక వర్గం గుండా దాదాపు 48 గ్రామాలలో పోతున్నది. ఆ 48 గ్రామాలకు ఆ కెనాల్ ద్వారా ఎట్టి సౌకర్యం లేదు. మరి ఆ కెనాల్ ప్రక్కపొడి డీప్ కట్టింగ్ వుండడం వలన నీరు వృధాగా పోతున్నది. మరి ఆ గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టే ప్రతిపాదన ఏమయినా వుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ముఖ్యంగా విలుమలా, వేసంగి, మామిడాల ప్రాంతాలలోని రైతాంగం మొత్తం ఈ విషయంపైన తీవ్ర ఆందోళనగా వున్నారు. దాదాపు 15 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. నిరాహార దీక్షలు కూడా చేస్తున్నారు. మరి మహమ్మదాగ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టే ప్రతిపాదన వుందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, వారు చెప్పిన మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు సర్వే జరుగుతున్నవి. ఒక స్కీమును ఆల్‌రడీ ఇంప్లిమెంట్ చేశాము. ఇంక రెండు స్కీములను త్వరలోనే చేపట్టాము.

శ్రీ ఎం. తిరుపతన్న :- అధ్యక్షా, మాకు వున్న వనరులు తుంగభద్రా బోర్డుకు

గురించి కొన్ని విషయాలు చెబుతామంటే మీరేమో మాకు సమయం ఇవ్వరు. మా దురదృష్టమేమోగాని మేము ప్రశ్న వేస్తామనేసరికి మీరేమోవచ్చి అధ్యక్ష స్థానం వహించి మమ్మల్ను బరి చేస్తారు.

చైర్మన్ :- ఈరన్నగారు మీరు పొరబడుతున్నారు. మీ లిస్ట్ ఇచ్చేటప్పుడు మీ పేరు ప్రధమంగా వుంటే అందరికంటే ముందు మిమ్మలనే పిలుస్తాను. వీళ్ళేమో మీ పేరు రాసి అదే రోజు ఇస్తారు. నాకు మీకు తగవు పెట్టడానికి. మీరు ఒకటే ప్రశ్న తీసుకుంటే అర్ధగంట సమయం ఇస్తాను. సరే ఇప్పుడు మాట్లాడండి.

శ్రీ ఎం. ఈరన్న :- మంచిదండీ. అధ్యక్షా, మంత్రిగారు కర్నాటక గవర్నమెంట్‌వారితో అగ్రిమెంట్స్ లేకుండా వారితో మాట్లాడి ఎల్.ఎల్.సి. ద్వారా కొంత నీరు తెస్తామన్నారు. మాకు వుండేది హెచ్.ఎల్.సి. ఎల్.ఎల్.సి. లే. ఎల్. ఎల్. సి. నుంచి 8ని ని టి.ఎం.సి. ల నీరు హెచ్.ఎల్.సి. కి వస్తాయి. ఎల్ ఎల్.సి కి 24 టి.ఎం.సి.ల నీరు మాత్రమే ఇస్తారు. రాళ్ళపాడు దానికి ఇరిగేట్ అయి కె.సి. కెనాల్‌కు 16.5 టి.ఎం.సి. ల నీరు మాత్రమే ఇస్తారు. మా రాయలసీమ ప్రాంతానికి 60 శాతం నీరు తుంగభద్రా డామునుంచి రావాలి. ఆ 60 శాతం మాకు ఇచ్చేదే లేదు. కర్నాటక వాళ్లు 60 శాతం నీరు తీసుకుంటారు. 40 శాతం మాత్రమే మాకు డ్రెయిన్ చేస్తారు. కాని దానిలోనే తుంగభద్ర నుంచి 1 1/4 డామ్ ధరోజీ ట్యాంక్‌లో నీరు హెచ్.ఎల్.సి కెనాల్‌ను పగులగొట్టి అక్కడ నింపుకొని కర్నాటక గవర్నమెంట్ వారు చేస్తారు. కంప్లీ, బళ్ళారి రహదారి మధ్యలో 21వ కిలోమీటరు దగ్గర ధరోజీ ట్యాంకు వెడల్పు 880.78 చదరపు మైళ్ళు వుంది. దానిలోనే 20 టి.ఎం.సి ల నీరు దగ్గర, దగ్గర వున్నాయి. ఆల్‌రడీ ఆ నీటితో వారు పంటలు పండించుకోవటం వున్నారు. ఈ విషయం మంత్రిగారికి టెలిగ్రామ్ ఇచ్చాను. ఏ అధికారి కాని వచ్చి చూచినది లేదు. ఈ విషయాలన్నీ ప్రెస్ స్టాఫ్‌తో చెబితే కనీసం ప్రెస్ వాళ్లకూడా నామాట నమ్మలేదు. టి.ఎం.సి.ల నీరు అంటే మరి ప్రభుత్వం నమ్మదు. మంత్రులు నమ్మరు. మరి నేను ఎవరికి చెప్పాలి. కర్నాటక గవర్నమెంట్ వారు ఆంధ్రీకరణను మోసగించే పద్ధతి ఎక్కువ చేస్తున్నారు. మాకు అన్యాయం లేకుండా చేస్తున్నారు. మాకు వుండే గుంటకల్ బ్రాంచి కెనాల్‌కు కూడా నీరు లేకుండా పోతున్నది. ఇది వాస్తవమైన విషయం. నేను రుజువు చేస్తాను. దీనిగురించి మంత్రిగారికి టెలిగ్రామ్‌ఇచ్చాను. ముఖ్య మంత్రిగారికి ఇచ్చాను. అఖిలపక్షానికి ఇచ్చాను. ఈవిషయంగురించి ఎవరుపట్టించుకోలేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఇది తుంగభద్రా డామ్ జాయింట్ కంట్రోల్ బోర్డు క్రింద వుంది. అక్కడ చాలా అవకతవకలు జరుగుతున్నాయని రూమర్స్‌గారే కాదు, ఇంకా చాలామంది శాసన సభ్యుల నుంచికూడా రిప్రజెంటేషన్స్ అందుతున్నాయి. మరి వారిచ్చిన అలిగేషన్స్ పైన ఎ.సి.బి.కి రెఫర్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా మా ఇంజనీర్లను అక్కడకు పంపించడం జరిగింది. త్వరలోనే నివేదికను తయారుచేసి అక్కడ రీసెంట్‌గా జరిగిన అవకతవకల గురించి గవర్నమెంట్ వారికి యివ్వడం జరుగుతుంది. రిపోర్టు వచ్చిన తరువాత తగిన యాక్షన్ తీసుకోబడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, నేను చెప్పిన విషయాలు మంత్రిగారు నోటు చేసుకున్నారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ నుంచి ఎత్తిపోతలపరకు తీసుకొని దిండి ప్రాజెక్టులో నీరు స్టోరేజ్ చేసేందుకు మీరేమయినా చర్యలు తీసుకొంటున్నారా అనేది మొదటి ప్రశ్న. రెండవది పోచంపాడు ఎగువ కాలువనుంచి కరీంనగర్, వరంగల్, మెదక్, నల్గొండ జిల్లాలకు నదిలో నీరు పుష్కలంగా వున్నది. ఈయొక్క జిల్లాలకు దుర్భిక్ష ప్రాంతమైన, జిల్లాలను మనం సస్యశ్యామలంచేసే అవకాశాలు వున్నవి కాబట్టి దీని గురించి మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :- రెండవ ప్రశ్న ఆర్థంకాలేదు. మొదటి ప్రశ్నకు సమాధానం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అయితే శ్రీశైలం ఎడమగట్టు కాలువకు వీడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పెట్టాలని వుంది. రెండవ ప్రశ్న అర్థం కాలేదు.

4-00 P. M.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, దిండి ప్రాజెక్టు వున్నదిగదా. ఇప్పుడు అందులో దానిక్రింద 10 వేల ఎకరాలే సేద్యం అవుతున్నది. కానీ మిగతా ఎగువ ప్రాంతాలు దేవరకొండ, నాంపల్లి, చందూర్ మొదలగునవి వున్నాయి. దీనికిఎత్తిపోతల స్కీము వున్నది గదా. ఈ దిండి ప్రాజెక్టుద్వారా నీరు అందించినట్లయితే ఇంకా లక్షల ఎకరాలు సేద్యం అయ్యే అవకాశం ఉంటుంది. అది ఈ ప్రతిపాదనలో.....

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, ఎస్.ఎల్.బి.సి.లో దిండి రిజర్వాయర్‌కు ప్రపోజల్ వుంది. దిండి రిజర్వాయరు కెపాసిటీ కూడా వారు చెప్పినట్లే ఇంక్రీజ్ చేయడం కూడా జరుగుతుంది. వెన్‌వెట్టిగేషన్స్ జరుగుతూ వున్నాయి.

శ్రీ బి. జీవార్డన్ :- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు భరస్వతీ కెనాల్ చెన్నూరు తాలిస్తి

ట్యూయన్నీ పరిశీలించే అవకాశం ఉందా? ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ కమిటీ చైర్మన్‌గా ఎ ఎల్ ఏస్ ను వేశారు. వారికి ఉన్న పవర్స్ ఏమిటి?

శ్రీ కె. ఇ కృష్ణమూర్తి : శ్రీరాంసాగర్ ప్రాజెక్టును చెన్నూరు వరకు పొడిగించే ఆలోచన ఇప్పట్లో లేదు.

శ్రీ బి ఒనార్ధన్ : ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్ కమిటీస్ వేశారు ఎం. ఎల్. ఏస్ ను. వారికి ఉన్న పవర్స్ ఏమిటి?

శ్రీ పి. మహేంద్రనాథ్: అది ఒక అడ్వయిజరీ కమిటీ. దానికి ఎం ఎల్.ఏస్ సబ్‌స్టేషను కమిటీకి అధ్యక్షులుగా ఉంటారు. ప్రభుత్వం వెలిబుచ్చినటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం అమలు జరుగుతున్నవీ లేనిదీ చూస్తారు.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : కమాండు ఏరియాలో గ్రౌండు వాటర్ డిపార్టుమెంటు వాళ్ళు దాదాపు 1 1/2 లక్షల బావులు త్రవ్వాలని అనుమల్లి కమీషన్ నుంచీ ఒక నివేదికలో 1982 లో సమర్పించడం జరిగింది దానిమీద చర్య తీసుకొంటారా? కేంద్రంలో ప్లానింగు కమీషను 500 కోట్ల రూపాయలు సప్లమెంటరీ స్కీమ్స్‌కు ఖర్చు పెట్టడం కొరకు ఎలోకేషన్ చేసారు. మన రాష్ట్రంలో ఒకవేళ ఒక రూపాయి సప్లమెంటరీ స్కీమ్స్ మీద కమాండు ఏరియాలో ఖర్చుపెట్టినట్లయితే కేంద్ర ప్రభుత్వం ఒక రూపాయి ఖర్చుపెట్టడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రాతిపదిక కార్య క్రమం తీసుకొంటారా? వెనివిట్ కాస్ట్ రేషియో క్లియరెన్సు తీసివేస్తారా? కన్‌స్ట్రక్షను డిపార్టుమెంటు, ఇన్‌వెస్టిగేషను డిపార్టుమెంటు కలుపుతారా? వీటికి సమాధానం కావాలి. నా నియోజకవర్గంలో మెట్‌పల్లిలో గంభీర్‌పూర్, రంగాపూర్, ప్రాజెక్టులకు శాంక్షన్ చేస్తున్నారా?

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి : వారు చెప్పిన రెండు ప్రాజెక్టులలో ఒక దానికి ఫౌండేషన్ స్టోన్ వేయడం జరుగుతున్నది.

శ్రీ టి. సీతారాం : శ్రీకాకుళం జిల్లాలో పంశధార స్టేజ్ - 2 సి.తట్టుకి.వి. క్లియరెన్సు వచ్చిందా? లేకుండా ఉంటే ఏవో టెక్నికల్ అబ్జెక్షన్సు ఉన్నాయి అన్నారట్లు ఒరిస్సా ప్రభుత్వానికి మనకు డిస్‌పూట్స్ ఉన్నాయి అన్నారు. టెక్నికల్ అబ్జెక్షన్స్ క్లియర్ అయ్యాయా? ఒరిస్సా ముఖ్యమంత్రిగారు మన ముఖ్యమంత్రిగారు త్వరలోనే

సమావేశం అవుతారని అన్నారు. వీటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రుల సమావేశం ఎప్పటిలోగా జరుగుతుంది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : చంబల్ ప్రాజెక్టు స్టేజ్-2 ప్రాజెక్టు క్లియరెన్సుకు పంపించడం జరిగింది. కేపలం 97 వేల ఎకరాల గురించి మసకూ, ఒరిస్సా ప్రభుత్వానికి అంగీకారం కుదరాలి. ఆ అంగీకారం కోసమే ఒరిస్సా సి.ఎం. గారిని పిలవడం జరిగింది. రెండుసార్లు ఫోన్‌ద్వారా కాంటాక్ట్ చేసి మన సి. ఎం గారు మాట్లాడడం జరిగింది. వస్తారని చెప్పారు. లెటరుకూడా వ్రాసారు. మోస్ట్ ప్రాబబ్లీ ఏ ప్రపోజల్ ఎండింగులో రావడం జరుగవచ్చునని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి : రట్‌మోషన్స్‌లో పేర్లు ఇచ్చిన వాళ్లను మాట్లాడనిస్తారా? లేదా?

చైర్మన్ : మీ వైపు 5మంది లేచి నిలబడితే అందరికీ ఒకేసారి ఇవ్వాలా? ఒక్కొక్కరికీ చాన్స్ ఇస్తాను. అందరికీ చాన్స్ ఇస్తాను. మీరు కూర్చోండి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, గోదావరి డెల్టా ప్రాంతములో రిపర్ ఎరోజన్ చాలా ఎక్కువగా ఉంది. బంగారం లాంటి భూమి నదిపాలవుతున్నది. దానికి ఒక కాంప్రహెన్సివ్ స్కీం ధవళేశ్వరం సర్కిల్ ఎస్. ఇ నుంచి మీకు ఏదయినా స్కీం వచ్చిందా? ఈ మినిట్స్ గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు రిఫర్ చేస్తారా? ఈ ఎరోజన్ స్కీం చెక్ చేయడానికి గ్రాంటు ఎంత పస్తుస్నది? ధవళేశ్వరం బ్యారేజ్ కన్‌స్ట్రక్షను అయినతరువాత పోస్ట్ బ్యారేజ్ బెనిఫిట్స్ టెయిలెండ్ కెనాల్స్‌దాకా రిపీవ్ చేసుకోవాలంటే ఇంప్రూవ్‌మెంటు ఆఫ్ కెనాల్స్ చేయాలి కాబట్టి ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఒడ్డెములో ఎలోకేషన్ ఎంత చేసారు? ఏలేరు రిజర్వాయర్ క్రింద ఉన్నటువంటి కంట్రాక్టర్సుకి యాజ్ ఆన్ టుడే ఇవ్వవలసిన బకాయిలు ఎంత? ఇవి ఏరోజు నాటికి క్లియర్ చేస్తారు?

శ్రీ కె. ఇ కృష్ణమూర్తి : ఈ గోదావరి డెల్టాలో సాయిల్ ఎరోజన్‌కి గానూ, మామూలుగా డ్రైనేజ్ బోర్డు వీటి గురించి చర్చించడం జరుగుతుంది. ఎక్కువ పీరియాడిక్ ఫ్లడ్స్ ఉన్నచోట్ల డ్రైనేజ్ బోర్డు పెకప్ చేస్తున్నది. పాయిల్ ఎరోజన్ ఉన్న సమయాల్లో జనరల్ ఫండ్స్ నుంచి కన్‌స్ట్రక్షనుకు ఇవ్వడం జరుగుతుంది. దీనికి కాస్తా గోదావరి డెల్టాకు ఎంత ఆమౌంటు ఇచ్చాము అనే డీటెయిల్స్ నా వద్ద లేవు. తర్వాత వారికి ఇండజేస్తాను. గోదావరి డెల్టా క్రింది ప్రాంతాలకు టెయిలెండ్‌కు నీరు

అందించడానికి కెనాల్స్ ఇంప్రూవ్‌మెంటు కోసం డబ్బులు కేటాయించారా అని అడిగారు. ఈ సంవత్సరం గోదావరి డెల్టాకు 1986-87లో ఒకకోటి రూపాయలు కేటాయించడం జరిగింది. అదే విధంగా వీలేరు రిజర్వాయరు క్రింద ఇంకా చాలావు రు. 5 కోట్లచిల్లర బకాయిలు ఉన్నాయి. అవి కూడా వీలయినంత త్వరలో పే చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీమతి ఎం. ఇందిర : అధ్యక్షా, నా నియోజక వర్గంలో రెండు గ్రామాలకు విద్యుదీకరణ జరుగుతున్నది. రెండు గ్రామాలకు కాకుండా, 5 గ్రామాలకు చేస్తే నా నియోజక వర్గంలో ఉన్నటువంటి గ్రామాలు అధికంగా విద్యుదీకరణ చేయబడతాయి. కాబట్టి ప్రభుత్వం దీనికి ఆమోదించ గలదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : పరిశీలిస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వర్‌రావు : కాకతీయ కాలువను వరంగల్లు వరకూ పచ్చి అక్కడ ఆపుచేయడం జరిగింది. నల్లగొండ, ఖమ్మం ప్రతిపాదనలో ఉందా ? ఈ సంవత్సరం దాని విషయంలో వీదయినా కార్యక్రమం చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజ్-2 డీటెయిల్స్ సమీకరించడం జరుగుతున్నది. అవి కూడా ప్లానింగ్ కమిషన్‌కు పంపించాలి. అప్రూవల్ వచ్చిన తరువాత వారు చెప్పిన నల్లగొండ, ఖమ్మం జిల్లాల వరకూ పొడిగించడం జరుగుతుంది.

SRI SHIVRAO SHETKAR- Sir, There are three schemes, in my district, to be taken up by the Government, but they are not taken up by the Government for the last 3/4 years. They are: 1. Breached Tank, Vasara, Chapta and Aujlampad Projects. I do not know the reason why the Government have not taken up those schemes. I request the Minister to specifically mention the budget allocation for these schemes and when they are going to be taken up.

SRI K. B. KRISHNA MURTHY. We will try to consider them.

[6-35]

శ్రీ ఆర్. దామోదర రెడ్డి : అధ్యక్షా, పవర్ మినిస్టరు గారిని మీ ద్వారా అడుగుతున్నది ఏమంటే - ఆటమిక్ పవర్ ప్లాంట్ నాగార్జునసాగర్‌లో వస్తున్నది. అది వచ్చినప్పుడు రేడియం యాక్టివిటీ వారు నాగార్జునసాగర్ క్రింద, కృష్ణా డెల్టా క్రింద ఉన్న పంటలు, ధాన్యం చెడిపోతుందని ఒక అనుమానం వ్యక్తం పరిచారు. అది నిజమేనా ?

ఇరిగేషన్ మంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. శ్రీశైలం రెండో బ్యాంకు కెనాల్ టన్నెల్, లిప్ట్ పద్ధతా అని వచ్చినప్పుడు ఈ రెండింటి మధ్య ప్రజలు చాలా అనుమానాలతో ఉన్నారు. దీని పైన ఒక వైట్ పేపర్ పబ్లిష్ చేస్తారా ? శ్రీరాం సాగర్ ప్రాజెక్టు రెండవ దశ 284 కి.మీ నుంచి 849 వరకూ ఎప్పుడూ దీనికి ఇన్వెస్టిగేషను చేసి సి. డబ్ల్యు పి. క్లియరెన్సుకు ఎప్పుడు పంపుతున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ : నాగార్జునసాగర్ వద్ద అణువిద్యుత్ కేంద్రాన్ని స్థాపించే విషయం ఇంకా కేంద్రప్రభుత్వం వారు ఏమీ తేల్చలేదు. ఒక వేళ వస్తే దాని గురించి వంటలకు నష్టం కలుగుతుంది అనే అనుమానం వారికి ఉండవలసిన అవసరం లేదు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి : ఇంతకు ముందు అసెంబ్లీలో తుమ్మలూరు గురించి నవంబరులో ఇన్వెస్టిగేషను చేయిస్తామని అన్నారు. కాని తరువాత ఒక సర్కులర్ ఇస్యూ చేసారు ఇరిగేషను ప్రాజెక్టు నుంచి సి. ఇ మైనరు ఇరిగేషన్ ఇరిగేషన్‌కు 8 టి. ఎం. సి కుదించామని ఆ ఇన్వెస్టిగేషను కంప్లీట్ చేసారా ? దాని కెపాసిటీ 8 టి. ఎం. సి. పెట్టారా ? లేక ఎక్కువ పెట్టారా ? ఎందుకంటే ఇది లింక్ ప్రాజెక్టు. శ్రీశైలం కుడి కాలువనుంచి ఈ ప్రాజెక్టును తుమ్మలూరు నుంచి చెయ్యేరుకు కనక్టు చేసి చిత్తూరు జిల్లాకు నీళ్ళు ఇవ్వవలసిన అవసరం ఉంది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : దామోదర రెడ్డిగారు అడిగిన ప్రశ్న ఎస్.ఎం.టి.సి. టన్నెలా లేక లిప్ట్ అని స్పెసిఫిక్‌గా చెప్పమన్నారు. గతంలోజరిగిన అఖిలపక్ష కమిటి మీటింగ్‌లో రెగ్యులేటర్ నిర్మాణానికి అందరు ఆల్‌కార్టి మెంబర్స్ అడిగారు. ఆవిధంగా రెగ్యులేటర్ నిర్మాణం పనిని చేపట్టినాము. అక్కడ డైరక్టుగా ఎవరయితే పొసిషెట్స్ పొందుతున్నారో ఆ రైతులు, అక్కడి రిప్రజెంటేటివ్స్ ఎం. ఎల్. ఏ. లు అందరు కూడా లిప్ట్ తప్పి త్వరగా వీటి ఫలితాలు సౌకర్యం కలుగజేయమని అడగడం

జరుగుతూ వున్నది. దాని గురించి ప్రభుత్వం పరిశీలిస్తుందని కూడ మనవిచేస్తున్నాను శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజ్ టు ఎప్పుడు టేకప్ చేస్తారని అడిగారు, డీటైల్స్ ప్రిపరేషన్ జరుగుతూ వుంది. త్వరలోనే దానిని పంపిస్తాము.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు) : అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రైట్ కెనాల్ మా ఆలేరు నియోజకవర్గం ప్రక్కనుండి పోతున్నప్పటికీ ఆలేరు నియోజకవర్గం రైతులకు కాని. భువనగిరి, రామన్నపేట, మోదుకూరు డివిజన్ రైతులకు కాని ధీనివలన ఎలాంటి సౌకర్యం లేని పరిస్థితి వున్నది. ఇంతకు ముందు కూడా గతంలో ప్రభుత్వం సర్వే చేసినట్లుగా కూడ నిమేషిక ప్రభుత్వం దగ్గర వున్నది. కాబట్టి మరి ఈ సామీర్ పేట వాగులోకి నీరు ఈ డివిజన్ ప్రాంతం రైతాంగానికి ఆలేరు, భువనగిరి, రామన్న పేట, మోదుకూరు రైతాంగానికి నీరు వచ్చే అవకాశం ఏదయినా వున్నదా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి ; అధ్యక్షా, ఇంతకు ముందే చెప్పాను. ఇది శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజ్ టు క్రింద వస్తుంది. స్టేజ్ టు ఇన్వెస్టిగేషన్ జరుగుతూ వున్నది. కాబట్టి ఈ ప్రాంతాలన్నీ కూడా దీనిలో చేర్చడానికి సభ్యుల సూచన ప్రకారం ప్రయత్నం చేస్తాము.

శ్రీ వి. బాల్‌రెడ్డి తెలంగాణా ప్రాంతాలలో వరంగల్‌లో 220 కె. వి. లైన్‌కు ముఖ్యమంత్రి గారు శంఖు స్థాపన చేయడం జరిగింది. 220 కె. వి. లైన్ పని ఎప్పుడు ప్రారంభిస్తారు ? రెండవది భీమా ప్రాజెక్టు విషయంలో పని ఎప్పుడు ప్రారంభిస్తారు? మూడవది ఇప్పుడు ప్రాజెక్టులన్ని కుంటుపడి పోయాయి, బడ్జెట్‌లో దీని విషయం గురించి ఎంత డబ్బు కేటాయించారు ? పని చేయడానికి కనస్ట్రక్షన్ కార్పొరేషన్ రద్దు అయిందా, లేకపోతే ఆ కార్పొరేషన్ పని చేయదలచుకొనే విషయాన్ని తెలపాలి.

శ్రీ పి. మహేంద్రనాథ్ : కార్వాన్ నియోజక వర్గంలో వారంరోజులలో...

శ్రీ వి. బాల్‌రెడ్డి : అధ్యక్షా, వరంగల్‌లో 220 కె. వి. లైన్‌కు ముఖ్యమంత్రి గారు శంఖు స్థాపన చేస్తే ఆ పని ఎప్పుడు ప్రారంభిస్తారని అడుగుతున్నాను ఆ విషయం చెప్పాలి.

శ్రీ పి. మహేంద్రనాథ్ : నేను మనవి చేసేదేమంటే ఇది కూడా వీలైనంత త్వరగా ప్రారంభిస్తాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి : కార్‌వాన్‌లో సబ్ స్టేషన్‌ను ఎప్పుడు ప్రారంభం చేస్తారు ?

శ్రీ పి మహేంద్రనాథ్ : కార్‌వాన్‌లో సబ్ స్టేషన్‌ను వారం రోజులలో ప్రారంభిస్తాము.

(ఇంటరప్షన్)

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, మైసూరారెడ్డిగారు తుమ్మలూరు ప్రాజెక్టు గురించి అడిగారు, 5 టి. ఎం. సి. ల నీటి గురించి 10 టి. ఎం. సి. ల వరకు పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. డీటైల్స్‌గా పర్టిక్యులర్స్ నాదగ్గర లేవు. వారికి సమాధానం లిఖితపూర్వకంగా పంపిస్తాను. తరువాత వారు భీమా ప్రాజెక్టు గురించి అడిగారు. భీమా ప్రాజెక్టు గురించి ఇంతకు ముందే చెప్పాను. డీటైల్ రిపోర్ట్ గవర్నమెంట్ తయారు చేసింది. డీటైల్‌గా ఇన్‌వెస్టిగేషన్ జరుగుతూ వుంది. కనస్ట్రక్షన్ కార్పొరేషన్ గురించి వారు కోర్టులో కేసు వేసారు కాబట్టి అది విడ్రా చేసుకొంటే ఏదయినా సమావేశం జరుపుతాము.

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం) : అధ్యక్షా, 1977వ సంవత్సరంలో గొట్టా బ్యారేజ్ నిర్మించారు, కానీ దాని నిర్మాణం వలన చొల్లంగి, కుల్లకంపర కల్లికావలి, జిల్లేడుపేట, తుంగకంవర ఈ ఆయిదు గ్రామాలకు ఎగువగట్టు వేసినందు వలన ఇంట్లు కూలిపోయే పరిస్థితి వుంది. ఇంతవరకు వారికి కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు. అందుచేత కాంపెన్‌సేషన్ ఇవ్వడానికి ఏర్పాటు చేస్తారా ? 1980వ సంవత్సరంలో వంశధార నది వరదల వలన ముఖాసా ఎగువన 10 గ్రామాలు, దిగువన 10 గ్రామాలకు విపరీతమైన నష్టం కలిగింది కొంత మంది ప్రజలు కూడా చనిపోయారు. ఆ గ్రామాలకు మరల కట్టలు నిర్మించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, ఎవరయితే సబ్‌మెర్జి అయినారో వారి గురించి కాంపెన్‌సేషన్ అడిగారు. లిఖితపూర్వకంగా డీటైల్స్ ఇస్తే.

శ్రీ డి. నారాయణరావు : ఇప్పుడు సి పేజ్ వాటరు వుంది. సి పేజ్ వాటరు చుట్టూ ఎగువగట్టు దిగువన వున్న గ్రామాలలో వీనోఇండ్లు నష్టపోతున్నాయి. కుటుంబాలకు అయితే కాంపెన్‌సేషన్ ఇచ్చినారు కానీ ఇండ్లకు కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, వారు ఆ డీటైల్స్ ఇచ్చినట్లయితే చూస్తాము

శ్రీ ఎం. కృష్ణారెడ్డి (ఉదయగిరి) : అధ్యక్షా, విద్యుత్ శాఖామాత్యులు విద్యుత్ ప్రొడక్షన్ కాస్ట్ ఎక్కువ పెరగడం వలన రైతులకు తక్కువ ధరకు యూనిట్లు సప్లయి చేయడం వలన 150 కోట్ల రూపాయలు నష్టం వస్తుందని చెబుతున్నారు. దానికి ఎలా సప్లిమెంటు చేస్తున్నారు. ఆ నష్టం రాకుండా ప్రభుత్వం ఏమయినా ప్రయత్నం చేస్తున్నదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : అధ్యక్షా, 168 కోట్ల రూపాయలు ఆదనా వేయబడిందని చెప్పాను. ఇప్పుడు ఆ నష్టం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది.

శ్రీ ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్) : అధ్యక్షా, సదరు మా కెనాల్ సమస్య పై 7 కోట్ల రూపాయలు నష్టపడ్డారు కాబట్టి - ఇప్పుడే టెండర్స్ పిలిచామన్నారు. లో రేటులో టెండర్ పిలవడం వలన కంట్రాక్టర్స్ ఎవరూ రావడం లేదు. అన్‌టైమ్ కంట్రాక్టర్స్ రాకపోతే డిపార్ట్‌మెంట్ వారు చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఈ సారి ఎవరు కాంట్రాక్టర్స్ ముందుకు రాకపోతే డిపార్ట్‌మెంట్ ద్వారా జరిపిస్తాము.

శ్రీ వి. దుర్గాప్రసాదరావు (గూడూరు) : అధ్యక్షా, పునాది రాయివేసి దాదాపు సంవత్సరం కావస్తున్నది - మళ్లీవోలు డ్రెయినేజి స్కీము ఇది ప్రారంభించే వుద్దేశ్యం వుందా, లేదా ? లేక, ఆ రాయిని అలాగే పారేస్తారా ? అలాగే, యీ ప్లడ్ బ్యాంక్సులో యిసుక, మట్టితోసి కాంట్రాక్టు పెంచే వుద్దేశం వుందా ? లేక కన్‌స్ట్రక్టివ్‌గా రివెట్‌మెంట్ చేసే వుద్దేశం వుందా ? ఈ రెండు విషయాలకూ మంత్రిగారు సమాధానంచెప్పాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి పెన్నార్ డెల్టా రీసెంట్‌గా, డ్రెయినేజి బోర్డులో చేర్చడం జరిగింది. వారుచెప్పిన విషయాలు పరిశీలనచేస్తాము.

శ్రీ ఎ. ధర్మారావు : అధ్యక్షా, కృష్ణా నది చివర్లో పది లంక గ్రామాలున్నాయి. అక్కడ పది వేల ఎకరాల సాగు భూమి వుంది. ఆ భూములు యిప్పుడు గొట్టపు బావులద్వారా సాగవుతున్నవి. బాగానే వుంది. అయితే, ఇదివరకు మంచినీళ్ళు వస్తుండేవి, యిప్పుడు ఉప్పు నీళ్ళు వస్తున్నవి. ఆపరిస్థితిని అదుకోవడానికి ఏమైనా కాస్వా

నుంచి, కొల్లేరు లాకు మీదుగా, కృష్ణా వెస్ట్రర్న్ బాంక్ - కెనాల్ - ఆ కాల్వ నుంచి ఆ లంక భూములకు మంచి నీళ్ల, వ్యవసాయానికి సంబంధించి ప్రయత్నం చేస్తారా ? అక్కడ మంచినీళ్ల పోయి, ఉప్పునీళ్ళగా మారిపోయినవి.

(ఇంటరప్షన్స్)

(జవాబు లేదు)

DEMAND NO. XXXV - MINOR IRRIGATION
Rs. 50,15,81,000/-

Mr. Chairman :- The Question is :—

Sri N. Raghava Reddy

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

డిమాండులో మండలాలు లేక పూర్వపు తాలూకా లను వాడకుండా నియమని విరుద్ధంగా "తాలూకాలు" అనే పేరుతో అంకెలు చూపినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

గత సంవత్సరము కంటె కేటాయింపు తగ్గించి నందుకు నిరసనగా.

Sri Md. Rajab Ali :

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

రాష్ట్రంలో వందలాది ఇంజనీర్ల పదవులు కాళీగా వున్నప్పటికీ, భర్తీ చేయడానికి ఉద్దేశించిన ప్రభుత్వజాప్యానికి నిరసనగా;

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

నాగార్జునసాగర్, ఎగువకాల్వపై ఎడమవైపు, ఖమ్మంజిల్లాలో కరువుపీడిత ప్రాంతములైన

ఇల్లిందు, కొత్తగూడెం చర్లుపిల్లి మొదలగు సమస్యల్లో యెత్తిపోతల పథకములను ప్రభుత్వం పాలసీగా నిర్ణయించుటలో, శాసన సభ్యులకు యిచ్చిన హామీలను సఫలం కాగుచేయుచున్న విధానానికి నిరసనగా;

Sri Jakka Venkaiah :

To reduce the allotment of Rs 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

నెల్లూరు జిల్లాలో, 1984, 1985లో సంభవించిన, తుఫాను అధిక వర్షాల కారణంగా తెగిన, అనేక, మైనర్ యిరిగేషన్ చెరువుల మరమ్మతులు పూర్తిగాకుండను, పూర్తిచేయబడ్డవి, మరోమారు తెగిన ఘటనలకు బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు గైకొని అట్టి నీటి మడులన్నింటిని తక్షణం మరమ్మతులు జరిపించమని డిమాండు చేయుటకు...

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

రాష్ట్రంలో అన్ని చిన్నతరహా నీటిపనరులపై విపరమైన నివేదిక తయారు చేయించి వాటిలో స్వతంత్ర ఆయకట్టున్న పనరులను మాత్రం వుంచుతూ ప్రాజెక్టు ఫీడర్ ట్యాంకుల ద్వారా నీరు పొందుతున్న గుంటలను రద్దుపరచి ఆయకట్టు నిజ రూపులుగా మార్చుటను గురించి ...

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

రాష్ట్రప్రభుత్వ చిన్ననీటి పనరులశాఖ నిధులు ఆ కార్యక్రమాల్లో సూచించిన నిబంధనలను పాటించని ఫలితంగా ఒక్కొక్క పనరుపై అనేక దఫాలు, ప్రజాధనం దుర్వినియోగం జరిగినా, నీటిపనరులు ఉపయోగకరంగా లేని విషయమై, ప్రత్యేకపరిశీలక సంఘాన్ని నియమించి, దర్యాప్తు జరిపించి, దర్యాప్తు నివేదిక ఆధారంగా, చిన్న నీటి పనరులను అభివృద్ధిపరచలస్తానని కోరుటకు

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

మెయింట్నెన్స్ డబ్బు సమితులకు సరిగా విడుదల చేయనందువలన చిన్నపాటు చెరువుకు మరమత్తు సరిగా చేయడం లేదుగాన నిరసనగా,

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

మాచర్ల తాలూకా (గుంటూరు జిల్లా) ప్రజా పాడు జలాశయం 1100 ఎకరాల సాగుకు వుద్దేశించగా, 160 ఎకరాలు మాత్రమే సాగుకాడాన్ని మొదటి ఎస్టిమేట్ తొమ్మిది లక్షలుకాగా, చివరకు 11 లక్షలు ఖర్చుకావడాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి నప్పటికీ తగు విచారణ జరిపి, తప్పులకు కారకులపై చర్యలైకొనసందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 50,15,81,000 - for Minor Irrigation by Rs. 100/-

గుంటూరు జిల్లాలోని ఆంధ్రరత్న పంపింగ్ స్కీమును నాలుగు వేల ఎకరాల ఆయకట్టు – తగు మరమ్మతులు లేనందుల్ల 3/4 పంతు సాగుటం లేదు. పూర్తి ఆయకట్టు సాగయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోసందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

For not including the breached tank of wasar, and no executing the sanctioned schemes of ujlampad Chatla (B) of Narayankhed Taluka of Medak District which is a drought prome area in the demand.

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

Criminal neglent of Irrigation Department to order for detailed investigation of the feasible schemes proposed by me longago.

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

శింగరయ్య ప్రాజెక్టు నిర్మాణం చేయలేనందుకు బడ్జెట్టులో ఏమాత్రము కేటాయింపులు లేనందున ఎమ్.ఎమ్.డి. లో ఎత్తిపోతల పధకమును చేపట్టుటకై ఏలాంటిచర్య చేపట్టలేనందులకు నిరసనగా;

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs. 100/-

తెలంగాణా జిల్లాలోని నల్లగొండ జిల్లాకూ నాగార్జునసాగర్ నీరును అన్ని ప్రాంత ములకు ఇంతగారు కాల్వల ద్వారా అందించే పథకము సెక్షన్ అయివున్న పనిని పూర్తిచేయడములకు నిరసనగా;

To reduce the allotment of Rs. 50,15,81,000/- for Minor Irrigation by Rs.100/-

ప్రయోజనకరమైన, ఆచరణ ప్రాజెక్టుగాని వర్గన్నపేట నియోజకవర్గము లోవిది యింతవరకు సర్వేలు ఎస్టిమేట్స్ చేసి, ప్రారంభించకపోయినందుకు నిరసనగా.

DEMAND NO. XLIV - MULTIPURPOSE RIVER PROJECTS
Rs. 87,90,19,000/-

To reduce the allotment of Rs. 87,90,19,000/- for Multipurpose River Projects by Rs. 100/-

శ్రీశైలం, ఎడమగట్టుకాలువపై రెగ్యులేటర్ నిర్మించకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 87,90,19,000/- for Multipurpose River Projects by Rs. 100/-

రాష్ట్రంలోని బహుళార్ధసాధక నదీ ప్రాజెక్టులకు, అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి రాబట్టుకొని, ఆప్రాజెక్టులను పూర్తిచేయని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసించుటకుగాను.

Sri M. V. Mysura Reddy :

To reduce the allotment of Rs. 87,90,19,000/- for Multipurpose River Project by Rs. 100/-

To discuss re-allocation of existing allocated river water resources to the three regions on the basis of sown area.

[6-37]

To reduce the allotment of Rs. 87,90,19,000/- for Multipurpose River Project by Rs. 100/-

To discuss about allotment of assured water supply for 'Telugu Ganga' Project,

To reduce the allotment of Rs. 87,90,19,000/- for Multipurpose River Project by Rs. 100/-

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో చోళరల్లు కాల్వకి ది, కలకోట మేజరు కాల్వ చివరి వరకూ నీరు అందక రైతులు అవస్థలు పడుతున్నప్పటికి, ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కలకోట మేజరు కాల్వ చివరి వరకూ నీళ్ళు అందించుటకు అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టుటకు పలుమార్లు హామీలు యిచ్చి వాటిని అమలు పర్చకుండుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 80,90,19,000/- for Multipurpose River Project by Rs. 100/-

ఎన్. ఎస్. ఎడమకాల్వ క్రిందవున్న బోళరల్లు శాఖా కాల్వలు అనుబంధంగావున్న దామలూరు మేజరు కాలువను నిర్ణయించిన ప్రమాణాలను అనుగుణంగా లేకుండా, త్రవ్వకం కొనసాగించి నందువల్లనూ మరియూ ఆ సంబంధిత రైతులు పలుమార్లు ఈ విషయంలో విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం మరమ్మత్తు పనులు చేపట్టనందుకు నిరసనగా.

Sri Puthumbaka Venkatapathi :

To reduce the allotment of Rs. 80,90,19,000/- for Multipurpose River Project by Rs. 100/-

పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం ఇంతవరకు చేపట్టనందుకు నిరసనగా.

DEMAND NO. XLV - IRRIGATION - Rs. 515,33,95,000/-

Sri N. Raghava Reddy :

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

ప్రజలను సమీకరించి కేంద్ర ప్రభుత్వములో పోరాడి అదనముగా డబ్బు రాబట్టి

మరియు ప్రజా ఉపయోగం నిమిత్తం ఆపరేషన్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ త్వరితముగా పూర్తి చేయడమును నిరసనగా;

Sri Jakka Venkaiah:

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

కృష్ణాజిల్లా అయిలూరుపూడి డ్రైన్ మీద ఎండకుదురు వద్ద వంతెన నిర్మాణం ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాకుండా ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగజేయుచున్న ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు గాను ...

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో ప్రవహిస్తున్న సువర్ణముఖి నది పుట్టుక ప్రాంతం సుడి, సముద్రంలో కలియు ప్రాంతానికి, నదికిరువైపులావున్న ఆయకట్టు చెర్యాలలో నీటి నిలువలను ఎక్కువగా నిలువ చేయుటకు భారతదేశపు పార్లమెంటులోని, పిటిషన్ల కమిటీ, తన నివేదికలో 1977వ సంవత్సరపు పెటిషన్ల కమిటీ తొలినివేదిక రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా యీ ప్రాజెక్టును సర్వేచేయించి రైతులకు తోడ్పడమని సూచించినా యిప్పటిదాకను చర్యగైకొనని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

నెల్లూరు జిల్లా, పెళ్లకూరు మండలంలోని, పెళ్లకూరు, చెంబేడు చెరువులను కలిపి ఒకే రిజర్వాయరుగా చేసి ఆదనంగా నీరు నిలువచేసి, సువర్ణముఖినది నీరును వినియోగించుకొని, అదనంగా అయిదువేల ఎకరాల మేరకు ఆయకట్టును అభివృద్ధి చేయడమును నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

కృష్ణాజిల్లా ఘంటసాల, మొవ్వ చల్లపల్లి మండలాల్లో ప్రధాన డ్రైనీ అయిన గురిదేరు డ్రైన్‌కు దాని ఉపడ్రైన్ అయిన భీమనది, అయినంపూడి డ్రైన్‌లకు

మరమ్మత్తులు చేయించనందుకు నిరసనగా;

Sri C. Narsi Reddy :

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

జూలారీ ప్రాజెక్ట్ నిర్మాణములో చాలా జాప్యము జరుగుతున్న దృష్ట్యా నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

భీమా ప్రాజెక్ట్ నిర్మాణములో చాలా జాప్యము జరుగుచున్న దృష్ట్యా నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

ఆర్. డి. ఎస్. కెనాల్ క్రింద నీరు పొలాలకు సరిగ్గా అందించడం లేదు గాన నిరసనగా తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

మక్తల్ నియోజకవర్గములో ఎత్తిపోతలు పథకాల నిర్మాణములో చాలా జాప్యము జరుగుచున్నది గాన నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

To discuss non-allocation of adequate funds for pulivendala canal in Cuddapah District.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

To discuss non-allocation of adequate funds for cheyyeru project in Cuddapah District,

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

To discuss non-allotment funds to investigate parallel high level canal from Tungabhadra Reservoir for benefit Anantapuram and Chittor Districts.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

To discuss non-allocation of adequate funds for Dharmavaram - Yadiki canal Anantapuram District.

To reduce the allotment of Rs. 515,33,95.000/- for Irrigation by Rs. 100/-

For not alloting the amount for the incungilate channel over the Suddavagu and Pambapur (N) in Bhoopalmanilal in Wargangal District.

To reduce the allotment of Rs. 515,33.95,000/- for Irrigation by Rs. 100/-

For not alloting the amount for diversion of water to kamalapur tank from gandivagu which was gave in way.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

For not alloting the amount for construction of a matu at pambapur (v) in Bhoopeenaly Mandal in Warangal District.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

For not alloting the amount for construction of a matu (Beeravolu) at joikal (v) in Chityal mandal in Warangal District.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

కొత్త గూడెం టాయిా సింగభూపాలెం ప్రాజెక్టు క్రింద సెచిల్ [illegible]

(8200) ఎకరాలు వున్న కేపలం (1200) మాత్రమే సేద్యం అవుతున్నాయీ ప్రాజెక్టు రిపేర్సును గురించి విఫలమైన చర్యా తీసుకోసంచుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 515,33,95,000/-
for Irrigation by Rs. 100/-

నాగార్జున సాగర్ కాలువ కట్టలు ప్రతి సంవత్సరము నాట్లు సమయములు తెగి పోతున్న వాటిని ఆ విధంగా జర్గకుండా తగిన పరమత్తులు చేయుటం చేస్తున్న ఆ ప్రాంతాలు నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/-
for Irrigation by Rs. 100/-

నాగార్జునసాగర్ కుడికాలువ ఆయకట్టు ఏరియా కాలువ చివర భూములకు ఉద్దేశించిన సప్లిమెంటరీ స్కీము, ముఖ్యంగా 'ఊటుకూరు' 'నుదురుపాడు' 'పాకాలపాడు' మొదలగు లిఫ్టు ఇరిగేషన్ స్కీములు, ఉయ్యాందన, గరికపాడు, మక్కపాడు, డైవర్షన్ స్కీములు ఇంతవరకు పని ప్రారంభించనంతకు నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/-
for Irrigation by Rs. 100/-

గుంటూరు ప్రాంచి కాలువ ఎస్. ఎస్. రెట్ కమెండ్ ఏరియా తెగిపోయి వేములూరిపాడు, వీరంగిపురం గ్రామాలకు చెందిన శ్రీయుతులు సుబ్బారావు, శౌరీలు మొదలగు రైతుల భూములు కోతబడి సుమారు 20 ఎకరములు వ్యవసాయయోగ్యం కాకున్నవి. నష్టపడ్డారు. ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టానికి ప్రతిఫలం ఇస్తామని మంత్రిగారు చేసిన వాగ్దానం అమలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/-
for Irrigation by Rs. 100/-

ఎన్. ఆర్. ఎస్. పి. కానాలో వర్ధన్నపేటలోని ఆలేరు ప్రాజెక్టు 284 కిలోమీటరు వరకు డిస్ట్రిబ్యూటరీ చానల్స్ తీసుకొనకపోవుటకు నిరసనగా మరియు రైతులకు కాపర్ చేషన్ యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/-
for Irrigation by Rs. 100/-

భద్రాచలం నియోజక వర్గంకు చుట్టా నాలుగువైపులనుండి, గోదావరి, శబరి సీలేరు, సుకులేరు, వదులు పారుచున్నవి. ఆ నీరు రైతుల పొలాలకు పారకుండా పోతున్నాయి. ఆనకట్టలకు ఎత్తిపోత పథకములు శాంక్షన్స్‌అయి మూడు సంవత్సరములు అయినవి. వాటిని గురించి ఎన్నిసార్లు ఆఫీసర్లకు విన్నవించినా పంపించక పోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

హైదర్‌సాయి వేరు శివారులోగల పడమర తండా ఎస్.టి. వారికి ఉపయోగ పడునట్లు ఆలేరు మీద ఎత్తిపోతల పథకం కట్టినారు. వారికి ఏమి ఉపయోగపడకుండా ఉన్నవి. అధికార్లకు దానిని ఉపయోగపడేటట్లు చేయవలెనని ఆఫీసర్లకు ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్య భావంతోవుంటూ, కాంట్రాక్టుదార్లు ప్రతి సంవత్సరము 40, 50 వేలు ఖర్చు చేస్తు దానిని ఎవరికి ఉపయోగపడకుండా చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 515,33,95,000/- for Irrigation by Rs. 100/-

మేజర్, మైనర్, మధ్యతరహా సీటిప్రాజెక్టుల మెయింట్‌నెన్సుకు గతంలోయిస్తున్న ఎకరము 1కి. 15 లు. చాలువని కనీసం ఎకరము 1కి. 25 రూ. లు యివ్వాలని చాలా రోజులుగా ఆందోళన అవుండి. దానిని రు. 20 లకు పెంచామని జి. ఓ. కూడా జారీ చేయబడింది అని ముఖ్యమంత్రిగారి నుండి నాకు లెటరుకూడా వచ్చింది. కాని యిదిజరిగిన సంవత్సరం కావస్తున్నా యింతవరకు అమలు జరుగనందుకు నిరసనగా.

DEMAND NO. XLVI - POWER DEVELOPMENT
Rs. 93,14,09,000/-

To reduce the allotment of Rs. 93,14.09,000/- for Power Development by Rs. 100/-

రాష్ట్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో, గ్రామాల్లో, విద్యుచ్ఛక్తి సరఫరా జరుగు తున్న, ప్రజావసరాలకు అవసరమైన. మందుల నిల్వచేసే రిఫ్రిజిరేటర్లు, సరఫరా చేయబడిన, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు యివ్వబడికిన్ని విద్యుచ్ఛక్తి సరఫరాచేయని

విద్యుశ్ఖాఖశాఖ వారి నిర్లక్ష్యపై ఖతి ఖండించి, తక్షణంవాటికి విద్యుచ్ఛక్తి సరఫరాచేయమని కోరుటకు నిరసనగా,

To reduce the allotment of Rs. 93,14,09,000/-
for Power Development by Rs. 100/-

రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖలోని కొందరు స్వార్థపరులు, మీటర్లపు విగించిన (వినియోగపు) అధికార సీళ్లను తొలగించి, మీరు ర్లీడింగును తగ్గించి, మరల నూరన సీళ్లను వేసి, యజమానుల నుండి అక్రమాదాయం పొందుతూ సంస్థ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న వారిపై చర్యలుగైకొనక పోయిన విషయమై విరసించుటకు

To reduce the allotment of Rs. 93,14,09,000/-
for Power Development by Rs. 100/-

హైదరాబాదు పట్టణంలో ఎ. పి. ఎస్. ఇ. బి. అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ రెవిన్యూ ఆఫీసు మూడులో, కొందరు వినియోగదారుల బిల్లు మొత్తాలను కార్యాలయంలో, తాము మారు చేసి, అక్రమార్జన పొందిన వెడ్డరు గుమస్తాల చర్యల ఫలితంగా, వినియోదాతులపై, బకాయిలు పేర్కొని వారికిప్రత్యేక పరిస్థితుల దృష్ట్యావకంతుల వాదీగా చెల్లించునట్లు పుత్తర్వులు చేసిన, దోషులపై క్రమశిక్షణా చర్యలుగైకొని, సంస్థకు, వినియోగదారులకు, ఆర్థిక నష్టం కలుగ జేయరాదని డిమాండు చేయుటకు

To reduce the allotment of Rs. 93,14,09,000/-
or Power Development by Rs. 100/-

రాష్ట్రవిద్యుచ్ఛక్తి సంస్థ విద్యుత్ట్రాన్సు ఫార్మర్ల కోరతవల్ల విద్యుచ్ఛక్తి పంపు సెట్లుక నెఱవేర్చను వ్యవసాయ రైతులకు యివ్వడంలో జాప్యం జరుగు తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 93,14,09,000/-
for Power Development by Rs. 100/-

మక్తల్ నియోజక వర్గములోని వ్యవసాయ బావులకు పవరు సప్లయి రాజ్యే హేతికాలేదు గాన నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 93,14,09,000/-
for Power Development by Rs. 100/-

ప్రాజెక్టులు లేని ప్రాంతాలకు వ్యవసాయ బావులకు పవర్ సప్లయి యివ్వటములో మెట్టప్రాంతాలకు ప్రాధాన్యత యివ్వటము లేదు. గాన నిరసన తెలుపనైనాది.

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

ఎ. పి. ఎస్. ఇ. బి. సంస్థలలో వీధి దీపాలకు స్ట్రీట్ లైట్స్ వుపయోగించే ట్యూబ్స్, దాని పరికరాలు అన్నియు నాసిరకముగాయున్న దానిని ఇంతవరకు ఆరికట్ట నందులకు ఆవినీతిని అంతమొందించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజక వర్గములోని వోల్టేజీని తొలగించడానికి అవసరమున్న దగ్గర ట్రాన్స్‌ఫారంస్‌లను ఇంతవరకు వేయ నందులకు

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

తెలంగాణా జిల్లాలో 220 కె. వి. లెన్సులను వేసి పనిని ఇంతవరకు ప్రారంభించ నందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములోని సబ్‌స్టేషన్ పెండింగ్ అయిన వాటికి ఇంతవరకు పనిని ప్రారంభించకు పోయినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

హైదరాబాదులోని గొలుకొండ డివిజన్‌లో చోటాబజార్, ధనలక్ష్మిపూర్ కాటేదాన్ పుర, బాపునగర్, హరిదాన్‌పుర, బాంజావాడి, క్రాంతిభవన్ ప్రాంతాలలో లోవోల్టేజిలో వోల్టేజి సమస్యను తీర్చనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

For 1986-87. Demands for Grants
Minor Irrigation
Power Development
Multipurpose River Projects
Irrigation

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గంలోని జీయాగూడా మున్సిపల్ డివిజనులో "లో వోల్టేజి" సమస్య తొలగించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

To discuss the reduction in this allocation of founds by Rs. 50,00,000/- to wards Middani Thermal Station. (Fifty lakhs)

To reduce the allotment of Rs. 93,14,09.000/- for Power Development by Rs. 100/-

To discuss about non-steeking of adequate transformers etc., to ensure replacement within 48 hours of breakdown.

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

శాసనసభ్యులు యిచ్చిన రెండు గ్రామాల కోటా మినహా కొత్త కనక్షన్‌కు విద్యుచ్ఛక్తి యివ్వవద్దని విద్యుచ్ఛక్తి బోర్డు క్రింది శాఖలకు ఆదేశించినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

గ్రామీణ విద్యుత్పధకం క్రింద ఖమ్మం డివిజన్‌లోని గోవిందాపురం (గొల్లపూడి పంచాయితీ) రంగం ఐంజరు పగైరా గ్రామాలకు కరెంటు మంజూరు అయినప్పటికీ, కరెంటు స్తంభాలు వేయడంగానీ, దానికవసరమైన యితర పనులు గానీ చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

1) గుంటూరు జిల్లా 'సత్తెనపల్లి' మండలంలోని శాతవాహన మూలు మిల్లు కార్మికులుగాపనిజేయుచున్న శ్రీ లంకకాందిశీకులకాలనీకి, ఎలక్ట్రిసిటీ సప్లయిచేయనందుకు నిరసనగాను

2) సరైన సబ్‌స్టేషన్లు, పట్టణంలో లో వోల్టేజీ వల్ల పరిశ్రమలు లైటింగ్ పదే పదే దెబ్బతింటున్నవి. చాలా కాలంగా కోరుతున్నప్పటికీ శక్తివంతంగా ట్రాన్స్‌ఫార్మర్లు తగినన్ని ఏర్పాటు చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

గుంటూరు జిల్లా 'హుదాం' గ్రామానికి చెందిన కందిమళ్ల రామకోటేశ్వరరావు అనుయుపనికి గ్రామోదయ పథకానికిగాను గత 6 మాసాలుగా కరెంటు సప్లయిచేయనందును నిరసనగా

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

హరిజన, గిరిజన ఇండ్లకు ఇంటింటిదీపము క్రింద మరియు వ్యవసాయపుబావులకు ప్రాధాన్యతగా సరఫరా ఇవ్వలేనందుకు నిరసనగా, ఇందుకై ప్రాంతములో కరువు నివారణకు అవసరపు ప్రయత్నాలు కలిగించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

For not alloting the amount for a sub-station at Takumetla (v) in Chityal Mandal in Warangal District.

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

ఖమ్మం జిల్లాలు వ్యవసాయానికి బావులకు కరెంటు ఇవ్వటకు పోల్స్ వైర్లు లేదని ఆనేక సంవత్సరాలు వాయిదా వేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

వర్ధన్నపేట నియోజక వర్గములో ఎం. ఎల్. ఎ. కోటా ఎలక్ట్రిసిటీ 'వల్లంచేల్లు.

ఈకట్లు యింతవరకు పూర్తి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

ఎస్. సి. బి. సి. ఎల్. టి కాలనీలకు కరెంటు ఇవ్వమని నేనుగెలిచిన నియోజకవర్గంనుండి ఆఫీసర్లకు ఎన్ని అప్లికేషన్స్ పెట్టినా ఇవ్వనందుకు నిరసనగా ఉదా : 1 బాగాపురం 2 కమలాపురం 3 వల్లబి మరియు వగైరా కాలనీలకు

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

భద్రాచలం నియోజక వర్గంలోని గిరిజన గ్రామాలకు కొన్నింటికి కరెంటు వచ్చినది. ఉదా : 450 గ్రామాలకు, 100 గ్రామాలు మాత్రమే కరెంటు సప్లయి చేయవలెనని ఆఫీసర్లకు ఏన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా కరెంటు గురించి పట్టించుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 93,14,09,000/- for Power Development by Rs. 100/-

ఆగ్రికల్చరికి వంపుసెట్లు electrical కనెక్షన్ఇవ్వటానికిప్రొటికల్ ప్రొటికల్ పైపుని వాడమని నిబంధన పెట్టటానికి నిరసనగా

CHAIRMAN : The cut motions are negatived

CHAIRMAN : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 50, 15, 81,000 under Demand No. XXXV- Minor Irrigation.

"That the Government be granted a sum not exceeding Rs. 93, 14, 09, 000 under Demand No. XLVI - Power Development"

"That the Government be granted a sum not exceeding Rs. 87, 90, 19, 000 under Demand No. XLIV - Multipurpose River Projects"

"That the Government be granted a sum not exceeding Rs. 515, 33, 95, 000 under Demand No. XLV - Irrigation'

The motion was adopted and the Demands were granted

CHAIRMAN : Now the House is adjourned to meet again at 8-30 a. m. on 17-3-1986.

The House was adjounned at 4-24 p. m. to meet again at 8-30 a. m. on Monday the 17th March, 1986.